ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, జూలై 26, 2002

11శా. స. VIII స. వాల్యూం -- VII సంబరు -- 4

శకసంవత్సరము - 1924, శ్రావణం - 4

**FRIDAY, THE 26th JULY, 2002**

**11 L.A. VIII S. VOL-- VII No. - 4**

***4- SRAVAN , 1924 - S.E.***

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ షాబాప్ఖాన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఎనిమిదవ సమావేశము : పదవరోజు )**
**శుక్రవారము, జూలై 26, 2002**
**సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది**
**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

------

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. సభాసమక్షంలో ఉంచిన పత్రములు
5. సభాసమక్షంలో పెట్టిన పత్రము
6. లఘుచర్చ
 రాష్ట్రంలో ఋతు సంబంధ పరిస్థితుల గురించి

-------

## సభా కార్యక్రమము

(కాంగ్రెస్ శాసనసభ్యులు "రైతుల నుండి బలవంతపు విద్యుత్ బిల్లుల వసూళ్లు ఆపు చేయాలి " అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ ప్రదర్శించారు).

శ్రీ డి.నాగేందర్(ఆసిఫ్‌నగర్) : మేడమ్ స్పీకర్, వాళ్లు రైతులా లేకపోతే దొంగలా? మానవత్వం లేకుండా అలా చితకబాదుతారా మేడమ్?

శ్రీమతి జి.అరుణ కుమారి(చంద్రగిరి)ః మేడమ్ స్పీకర్, ఐదు రోజుల నుండి కరెంట్ బంద్ చేశారు. అదేమని అడిగితే కనీసం ఆడవాళ్లు అనయినా చూడకుండా విచక్షణా రహితంగా లాఠీచార్జి చేశారు.

డా.జి.చిన్నారెడ్డి(వనపర్తి)ః మేడమ్ స్పీకర్, అక్కడ జరిగిన రైతు వ్యతిరేక విధానాల మీద సభ స్పందించవలసిన అవసరముంది. మినిస్టర్ గారిని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

శ్రీ డి.నాగేందర్ః మేడమ్ స్పీకర్, వాళ్లు రైతులా లేక క్రిమినల్సా? అలా చితకబాదుతారా మేడమ్?

MADAM SPEAKER: I have received two Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding brutal lathi charge on the farmers by the police who held peaceful demonstration on 25-7-2002 as the TRANSCO officials forcibly collecting the dues from the farmers by stopping the power supply at Chandragiri, Chief Minister's own Mandal of Chittoor District in view of the prevailing drought situation and suicides by the farmers in the State and

2. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and Sri Sunnam Rajaiah regarding brutal lathi charge on the farmers by the police as the TRANSCO officials forcibly collecting the dues from the farmers by stopping the power supply in the Chief Minister's own Mandal of Chittooor District have been disallowed.

శ్రీమతి జి.అరుణ కుమారిః చాలా అన్యాయంగా కనీసం ఆడవాళ్లు అని కూడా చూడకుండా కొట్టారు మేడమ్. ఈ విషయం పేపర్లలో కూడా వచ్చింది చూడండి అంటూ (వార్తాపత్రికను గౌ.సభాపతి వద్దకు వెళ్లి చూపించారు.) ప్రజా ప్రతినిధులెవరైనా ప్రొద్దున్నే వార్తాపత్రికలు చూడకుండా ఉంటారామ్మా?

MADAM SPEAKER:Please cooperate with the Chair. ఎలాగూ ఈ రోజు సీజనల్ కండిషన్స్ మీద డిస్కషన్ వుంది కాబట్టి ఆ చర్చలో ఈ ఇష్యూ కూడా మాట్లాడవచ్చు. వెళ్లి కూర్చోండి. Please cooperate with the Chair

( శ్రీమతి జి.అరుణ కుమారి తమ స్థానానికి వెళ్లారు)

SRI N.RAGHUVEERA REDDY: This is a separate issue.

శ్రీ వై. రామకృష్ణుడుః-అధ్యక్షా, వాళ్లు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. ఎలాగూ ఈ రోజు సీజనల్ కండిషన్స్ మీద డిస్కషన్ వుంది.కాబట్టి వాళ్లు మాట్లాడదలచుకుంది ఏదైనా అప్పుడు రెయిజ్ చెయ్యొచ్చు. దానికి ఆన్సర్ చేయడానికి గవర్నమెంట్ సిద్ధంగా వుంది.Anyway, we are going to discuss after the Question Hour about the prevailing drought situation and suicides by the farmers in the State.. The Government is prepared to answer.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి(పులివెందుల)ః ఓ.కె. క్వశ్చన్ అవర్ తరువాత సీజనల్ కండిషన్స్ మీద జరిగే చర్చలో ఈ విషయాలు కూడా కలిపి మాట్లాడవచ్చునంటే అలాగే కానివ్వండి. మాకు అభ్యంతరం లేదు.

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్)ః చాలా దారుణమమ్మా. స్వయానా ముఖ్యమంత్రి గారి సొంత జిల్లాలోనే ఈ విధంగా జరగడం చాలా అన్యాయమమ్మా. దీని మీద చర్చించవలసిన అవసరం ఉంది.

MADAM SPEAKER: After Question hour, you can discuss. Narasimhaiah Garu, please listen. The Government is prepared to answer. Please cooperate with the Chair. ఇప్పటికే పది నిమిషాలు అయిపోయింది.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రంగారెడ్డి జిల్లా నాగోలు గ్రామంలో భూ దురాక్రమణ

L.A.Q. No.81 (4909)

**Dr.M.V.MYSURA REDDY AND SRI J.C.DIWAKAR REDDY(Thadipatry)** Will the Minister for Revenue be pleased to state:

a) whether it is a fact that the real estate people have grabbed 26 acres of Govt.land in Sy.No.87 of Nagole village, L.B.Nagar Municipality, Ranga Reddy District; and

b) if so, the steps taken by the Government to resume the Government land by preventing the land grabbing?

**Minister for Revenue (Sri P.Ashok Gajapathi Raju):**

a) Yes, Madam.

b) Action has been initiated under the provisions of Andhra Pradesh Assigned Lands (POT) Act, 1977 to resume the land of Ac.23.07 gts, in favour of the Government. Out of Ac.23.07 gts, orders are already passed under Prohibition of Transfer Act, 1977 in respect of the lands covered by Sy.No.87/4 of Ac.3.25 gts and the land was physically taken over on 13.6.2000 by conducting panchanama. The assignees/pattadars have filed W.P.No.10278/2000 before the High Court and the Writ Petition is at the disposal of the High Court. As the interim orders of the Andhra Pradesh High Court are received on 16.6.2000 and as it was subsequent to 13.6.2000, now the land of Ac.3.25 gts, is in possession of the Government. The possession of the land in Sy.No.87/5 admeasuring Ac.3.27 gts, is to be taken. Necessary instructions have been issued by the Collector, Ranga Reddy District to the Revenue Divisonal Officer/Mandal Revenue Officer in the matter. In respect of the remaining extent of Acres 15.35 gts, Prohibition of Transfer notices have been issued for resumption of land in favour of the Government and the demolition squad is frequently visiting and keeping vigil over the said land.

ఉ 8.40

Sri Y. RAMAKRISHNUDU: Madam Speaker, I have a submission to the Hon'ble Members through you. నిన్న క్వశ్చన్ అవర్ 12.00 గంటల వరకు నడిచింది. ఈ రోజు సీజనల్ కండీషన్స్ మీద స్పెషల్ డిస్కషన్ వుంది. కాబట్టి అందరూ ఒప్పుకుంటే ఈరోజు క్వశ్చన్ అవర్‌ను పది గంటలకు ముగించినట్లయితే ఆ తర్వాత సీజనల్ కండీషన్స్ మీద మాట్లాడడానికి అవకాశం వుంటుంది. ఎందుకంటే సభ్యులందరూ కూడా దానిపై మాట్లాడడానికి చాలా ఆసక్తిని కనబరుస్తున్నారు.

మేడమ్ స్పీకర్: ఓ.కె. అలాగే టేకప్ చేద్దాం .

డా. ఎం . వి. మైసూరారెడ్డి (కమలాపురం)ః స్పీకర్ మేడమ్, మంత్రిగారు 'ఎ' ప్రశ్నకు సమాధానం చెబుతూ ''ఎస్'' అని చెప్పారు. కాని సమస్య ఏమంటే ఇక్కడ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతోంది. మేడ్చల్ నియోజకవర్గం, ఎల్.బి. నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఈ భూమి వుంది. 23 ఎకరాలను 1966లో వీకర్ సెక్షన్స్‌కు అసైన్‌మెంటు ఇచ్చారు. అసైన్‌మెంటు భూములను అమ్మకూడదనే నిబంధనలు కూడా వున్నాయి. ఒక ఎంఆర్ఓ గారు ప్రభుత్వ భూముల గురించి ఇక్కడ యాక్సిడెంటల్‌గా సర్వే చేశారు. 87 సర్వే నెంబరులో 23 ఎకరాల ప్రభుత్వ భూమి వుందని తేల్చారు. మంత్రిగారు సమాధానం చెబుతూ, మూడు ఎకరాలు మాత్రమే మా స్వాధీనంలో వుఉన్నారు. Assignees/Pattadars have filed Writ Petition before the High Court and the Writ Petition is at the disposal of the High Court అని అన్నారు. మిలీనియమ్ యూత్ సంఘం వారు ఈప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయిన విషయం గురించి హోం మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి కూడా రెప్రజెంట్ చేశారు. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతోంది అక్కడ . హైకోర్టు నుంచి మీకు ఆర్డర్స్‌కు కాడా వచ్చాయి. అక్కడ ప్రభుత్వ భూమి ఉందా లేదా తేల్చి చెప్పాలని ఆర్‌డిఓను కోరారు. వారు కూడా ఎంక్వైరీ చేసి అక్కడ ప్రభుత్వ భూమి వుందని తేల్చారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ 28.1.2002 నాడు ఉప్పల్ మండల్, నాగోలు గ్రామంలో గల సర్వే నెం . 87, 88/1 లో గల 23 ఎకరాలను హ్యాండోవర్ చేసుకోవాలని సంబంధిత మండల్ రెవెన్యూ ఆఫీసర్‌ను ఆదేశించారు. కాని సదరు ఎంఆర్ఓ ఆ భూమిని హ్యాండోవర్ చేసుకోలేదు. ఆవిధంగా చర్యలు తీసుకోని అధికారుల మీద మీరు ఏమి చర్యలు తీసుకున్నారు? అన్ని రికార్డులున్నాయి. కేవలం మూడు ఎకరాలను మాత్రమే స్వాధీనం చేసుకున్నామని మంత్రిగారు చెబుతున్నారు,మిగతా భూమి సంగతేంటి? హైకోర్టు ఆదేశాలను బేస్ చేసుకుని ఆర్‌డిఓ గారు ఎంక్వైరీ చేసి 23 ఎకరాలు ప్రభుత్వ భూమి అని తేల్చిన తర్వాత కూడా కేవలం మూడు ఎకరాలను మాత్రమే హ్యాండోవర్ చేసుకోవడం జరిగింది. మొత్తం భూమిని హ్యాండోవర్ చేసుకోమని చెప్పినప్పటికీ కూడా ఆమేరకు చేసుకోని ఎంఆర్ఓ మీద ఏమి చర్యలు తీసుకున్నారు? హైకోర్టు ఏమి ఆర్డర్ ఇచ్చింది? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః అధ్యక్షా, ఇంకా ఇప్పటికీ ప్రభుత్వం తన స్వాధీనం లోకి తీసుకోవలసిన భూమి చాలా వుంది. బిల్డర్స్ ఇప్పటికే ప్రభుత్వ, అసైన్డ్ ల్యాండును చాలా వరకు ప్లాట్లు చేసి ఎంతోమంది అమాయకులకు అమ్మి రిజిస్ట్రేషన్ చేశారు, ఆవిధంగా ఎంతమందికి రిజిస్ట్రేషన్ చేశారు? అలా మోసపోయిన అమాయకులకు డబ్బు ఇప్పించే ప్రయత్నం ఈ ప్రభుత్వం ఏమైనా చేస్తుందా? ఇదొక్క భూమే కాదు. ఈవిధంగా జరుగుతున్న సంఘటలను గురించి పేపర్లలో పుంఖానుపుంఖలుగా వస్తున్న విషయాన్ని మనం నిత్యమూ చూస్తున్నాం . హైదరాబాదు నగర చుట్టుప్రక్కల వున్న మున్సిపాలిటీల పరిధిలో ఇలాంటి భూములను ఎన్నింటిని మీరు ఐడెంటిఫై చేశారు? ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో కూడా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: This is a Government land and it has been assigned to six people in the year 1962-63. వీకర్ సెక్షన్స్ సంబంధించి చేసిన అసైన్‌మెంట్ ల్యాండును అమ్మకూడదని గాని, ట్రాన్స్‌ఫర్ చేయకూడదనే నిషేధం ఆరోజు లేదు. ఆ తర్వాత వీకర్ సెక్షన్స్‌కు ప్రొటెక్షన్ మెజర్‌గా 1977లో ఇటువంటి భూములను అమ్మకూడదు, కొనకూడదని చెబుతూ with prospective effect and retrospective effect తో ఈ హౌస్‌లో ప్రభుత్వం చట్టం తీసుకరావడం జరిగింది. Now, the assignees have illegally sold the land to some others. It has come to notice. Of the six cases, in one case, the land was also resumed. The High Court of Andhra Pradesh has given an interim stay. As soon as we get clearance from the Hon'ble High Court, we will resume the rest of the land. As far as Tahsildars and M.R.Os. are concerned, number of Tahsildars and M.R.Os. were changed from 1962 onwards. The land was resumed on 13-6-2000 and the Interim stay was granted by the Hon'ble High Court on 16-6-2000.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు, సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. హైకోర్టు ఇంటెరిమ్ ఆర్డర్ వుందన్నపుడు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ 28.1.2002 నాడు ఈభూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా ఎంఆర్ఓ గారికి డైరెక్షన్ ఇచ్చారు. He has been directed to demarcate the Government land bearing Sy.No.87-88 Nagole Village, Uppal Mandalam and submit the record duly indicating illegal encroachment on the said land. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోమని కలెక్టర్‌గారు ఎందుకు ఎంఆర్ఓ ను అడిగారు? కంచె వేయమంటే వేయలేదు, ప్రైవేటు వాళ్లు ఆక్యుపై చేసుకుంటున్నారు. ఇప్పుడు మేము అడుగుతున్నది కేవలం మూడు ఎకరాల గురించి కాదు, మిగతా 20 ఎకరాలు ఎందుకు స్వాధీనం చేసుకోలేదు? హైకోర్టు ఇంటెరిమ్ ఆర్డర్ వుందని చెబుతున్నారు. అది వెకేట్ అయింది. ఆర్‌డిఓ గారు ఎంక్వైరీ చేసి ప్రభుత్వ భూమి అని తేల్చి చెప్పారు. చెప్పిన తర్వాత కూడా ఆ ల్యాండును స్వాధీన పరుచుకోకుంటే ఎలా? సభను తప్పుదారి పట్టిస్తే ఎలా?

SRI P.ASHOK GAJAPATHI RAJU: It is nobody's case that this was not a Government land. It is a Government land. Dr.Mysoora Reddy has read over something about demarcation. Demarcation is totally different angle of it. Madam Speaker, we believe in the rule of law. We will go according to the law of land. Definitely, this is a Government land and we have resumed Ac.3 of land and we will resume the rest of the land.

డా.ఎం .వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం బాగానే వుంది. హైకోర్టు ఆర్డర్ ప్రకారం ఆర్‌డిఓ గారు ఎంక్వైరీ చేసి 23 ఎకరాలు మొత్తం ప్రభుత్వ భూమి అని తేల్చారు. ఎందుకు మీరు దాన్ని స్వాధీనపరుచుకోలేదు? ఈ భూముల్లో పాట్లు చేసి అమాయక ప్రజలకు అమ్ముతున్నారు, వాటిని కొని సామాన్య ప్రజలు మోసపోతున్నారు. గవర్నమెంటు భూములను అన్యాక్రాంతం చేసుకుని ప్లాట్లను చేసి అమాయకులకు రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు రియల్ ఎస్టేట్ వాళ్లు. పరిస్థితి ఈవిధంగా వుంటే, ఆ భూమిని స్వాధీనం చేసుకోకుండా మంత్రిగారు ఏమి సమాధానం చెబుతున్నారు?

SRI J.C.DIWAKAR REDDY: He has not given reply to any of my questions. Let him reply. Then, I will ask. He has not touched my questions at all.
ఉ.8.50

SRI P.ASHOK GAJAPATHI RAJU: It is illegal to buy or sell a Government land. This is the protection given to the assignee. వీకర్ సెక్షన్ పర్సన్‌కు ప్రభుత్వం ఇచ్చిన భూమిని no monied person can just buy it and walk off. It is the duty of the administration to restore it. If they don't want, it has to come back to the Government. This is the position. అందరూ చెబుతున్నారు. ఇది ప్రభుత్వ భూమి అని మేము చెబుతున్నాము, వారు చెబుతున్నారు. ఆర్‌డిఒ గారు కూడా చెబుతున్నారు. We will take steps to vacate the stay granted by the High Court. However, we are preventing the illegal activities. అక్కడ డిమాలిషన్ స్క్వాడ్ ఉంది. కూలగొడుతున్నారు. కేసులు నడుస్తున్నాయి. ఇవన్నీ జరుగుతున్నాయి.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః బేసిక్‌గా క్వశ్చన్ టచ్ చేయలేదు. మరల అడగమంటే అడుగుతాను. షల్ ఐ ఆస్క్ వన్స్ అగైన్. ఈ ల్యాండ్స్ ఎంతమందికి రిజిస్టర్ చేశారు? వారు మోసపోయారు. వారికి డబ్బు ఇప్పిస్తారా? ఎన్ని ఎకరాలు ఎంతమందికి అమ్మారు? వారికి డబ్బు ఇచ్చేది ఉందా? ప్రక్కనే సర్వేనెంబర్-88 ఉంది.ఈ మధ్య మున్సిపల్ కమీషనర్‌గారు లే అవుట్ అప్రూవల్ చేశారు. Survey No.88 is also a Government land. But the Municipal Commissioner has given permission for lay out and other things. ఈ రకంగా చుట్టూ ఉన్న మున్సిపాలిటీలలో ఉన్న ప్రభుత్వ భూములు

అన్యాక్రాంతం జరుగుతుంటే, ఈ రకంగా జరగకుండా నిరోధించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? My question is very specific. Let the Minister reply.

శ్రీ పి.అశోక్ గజపతి రాజుః అధ్యక్షా, ఇవి ఆరు ఏరియాస్ ఉన్నాయి. 87/1 సర్వే నెంబర్‌లో 4 ఎకరాల 38 గుంటలు, దీనికి 1962-63 ప్రాంతంలో Mohd.Shamsheer and Rehman Nizam are the original assignees. They sold the land to Antula Janga Reddy and Antula Pratap Reddy. Rahula Eswaraiah was the original assignee of the land to the extent of Ac.3.26 gts in Sy.No.87/2 and he sold it to Ananta Veera Reddy. All these sales are illegal. An extent of Ac.3.25 cents land in Sy.No.87/3 was allotted to one Ratnaiah during 1960s. An illegal sale was done to Pramodini Devi. In Sy.No.87/4, Bagiri Somaiah was the original assignee over the land admeasuring Ac.3.25 cents. He sold the land to P.Harinath Reddy and this is the plot that has been resumed by the Government. Chittula Gandhaiah was the original assignee of the land to an extent of Ac.3.27 gts in Sy.No.87/5 and he sold the land illegally to one A. Veera Reddy. P.Chandraiah was the original assignee of the land to the extent of Ac.3.26 gts in Sy.No.87/6 and he sold the land to A.Janga Reddy and A.Veera Reddy. All these sales are illegal. The illegal transactions are going on. This is the fact. The Government has stepped up its vigilance and any construction in the area is being demolished. Once the case gets settled and the land comes back to the Government, then the Government will take a decision as to whether it has to be re-asssigned.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః ఇటీజ్ అసైన్డ్ లాండ్, ఇల్లీగల్ సేల్ అన్నారు. ఇది ప్రభుత్వ భూమి అని మంత్రిగారు ఒప్పుకున్నారు. ఇల్లీగల్ యాక్టివిటీ గోయింగ్ అని కూడా ఒప్పుకున్నారు. మున్సిపల్ కమీషనర్, కలెక్టర్ వ్రాసిన ఆర్డర్, ఎమ్ఆర్ఒ వ్రాసిన ఆర్డర్‌లను మీ ద్వారా మంత్రిగారికి పంపుతున్నాను. వాటిని పరిశీలించమనండి. ప్రభుత్వం అక్కడ ఇల్లీగల్ యాక్టివిటీ జరగకుండా చూడలేకపోతుంది. అంటే అది వారి అసమర్థతకు ప్రత్యక్ష నిదర్శనం . ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయితే కాపాడలేని దీనావస్థలో ఉంది. హోమ్ మంత్రి నియోజక వర్గంలో ఉన్న భూమి అన్యాక్రాంతం అవుతుంటే చూడలేని దీనావస్థలో ఉంది. ప్రభుత్వం ఎంత దీన స్థితిలో ఉందో చూడండి.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ఎంక్రోచ్ అయింది అంటున్నారు. మిలినియమ్‌సిటీ నల్గొండ, రంగారెడ్డి జిల్లా మధ్య ఉండే 800 ఎకరాలకు సంబంధించి హైకోర్టులో ఉందంటున్నారు. కాని ఆ ల్యాండ్‌ను అమ్ముకుంటున్నారు. దాని గురించి 100 పిర్యాదులు వచ్చాయి. అయినా ప్రభుత్వం దాని వైపు చూడడం లేదు. 800 ఎకరాల భూమిని భూ బకాసురులు తింటున్నా, కంప్యూటర్ యుగంలో ఇంత అన్యాయం జరుగుతున్నా ప్రభుత్వానికి కనపడడం లేదు .ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్నారు. దీని మీద రెవిన్యూ మంత్రిగారు , ప్రభుత్వం కాని రియాక్ట్ కావలసిన అవసరం ఉంది.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ఎంక్రోచ్ అయింది అంటున్నారు. మిలినియమ్‌సిటీ నల్గొండ, రంగారెడ్డి జిల్లా మధ్య ఉండే 800 ఎకరాలకు సంబంధించి హైకోర్టులో ఉందంటున్నారు. కాని ఆ ల్యాండ్‌ను అమ్ముకుంటున్నారు. దాని గురించి 100 పిర్యాదులు వచ్చాయి. అయినా ప్రభుత్వం దాని వైపు చూడడం లేదు. 800 ఎకరాల భూమిని భూ బకాసురులు తింటున్నా, కంప్యూటర్ యుగంలో ఇంత అన్యాయం జరుగుతున్నా ప్రభుత్వానికి కనపడడం లేదు .ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్నారు. దీని మీద రెవిన్యూ మంత్రిగారు , ప్రభుత్వం కాని రియాక్ట్ కావలసిన అవసరం ఉంది.

SRI P.ASHOK GAJAPATHI RAJU: There are some unscrupulous elements in the society. There is no doubt about that. Narasmihaiah Garu has just now spoken about another piece of land. Those details can be gathered. There is no problem in gathering those details. We will take action as per law. Here, in the instant case, this was an assigned land and the assigned lands were sold illegally. When it came to notice, people have approached the High Court and the Hon'ble High Court has given interim stay. It was applicable to five of them. Now what the Hon'ble Members are saying is that the High Court has given its decision. If that is correct, we will definitely act.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః మీరు శాటిస్‌ఫై అయితే ఐ విల్ సిట్.

శ్రీ నోముల నర్సింహయ్య: మీరు చర్య తీసుకోండి చాలు. నాకు చెప్పనక్కర లేదు.

## ప్రయివేటు సహకార బ్యాంకులలో గిరిజన సంక్షేమ శాఖ సొమ్మును డిపాజిట్ చేయుట

ప్రశ్న నెం . 82 (4548 – ఒ)

సర్వశ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం), సిహెచ్. వివేకానంద(ముమ్మిడివరం) – గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా?

అ) గిరిజన సంక్షేమ శాఖ ట్రైకార్‌కు చెందిన రు.3కోట్ల మొత్తాన్ని జాతీయ బ్యాంకులో డిపాజిట్ చేయడానికి బదులుగా 1994-99 సంవత్సరంలో ప్రయివేటు సహకార బ్యాంకులలో డిపాజిట్ చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అందుకు బాధ్యులైన వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?
ఇ) డిపాజిట్ చేసిన మొత్తాన్ని తిరిగి వసూలు చేయడం జరిగిందా?

**గిరిజన సంక్షేమ శాఖా మంత్రి తరఫున సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ జె.ఆర్.పుష్పరాజ్)**

అ) అవునండీ. 1998, 1999 సంవత్సరాలలో వివిధ సహకార బ్యాంకులలో రూ.11.25 కోట్ల మొత్తాన్ని డిపాజిటు చేయడమైంది.
ఆ) బాధ్యులైన వ్యక్తులను గుర్తించి, వారిపై క్రమశిక్షణా చర్యను తీసుకోవడమయింది. మాజీ డిప్యూటీ జనరల్ మేనేజరు అయిన శ్రీ సిహెచ్.చంద్రశేఖర్ గారిని సర్వీసు నుండి డి స్మిస్ చేయడమైంది.

ట్రైకార్ మాజీ జనరల్ మేనేజరు శ్రీ ఎ.వెంకట రాయుడు గారిపై క్రమ శిక్షణా చర్య తుది దశలో ఉన్నది.

సహకార శాఖకు చెందిన మేనేజరు, (అకౌంట్లు) అకౌంటెంటుగా పని చేస్తున్న శ్రీమతి ధాత్రి దే, శ్రీ ఎన్. సీతారామయ్యలపై సహకార సంఘాల రిజిస్ట్రారు క్రమశిక్షణా చర్య తీసుకున్నారు.

ఇ) రూ.11.25 కోట్ల మొత్తం డిపాజిటుకుగానూ, రూ.8.35 కోట్లను తిరిగి రాబట్టడమయింది. జవహర్ సహకార బ్యాంకు నుండి రూ.2.90 కోట్ల మొత్తాన్ని ఇంకా తిరిగి వసూలు చేయలేదు. ఇందుకోసం సివిలు, క్రిమినల్ చర్యను ప్రారంభించడమైంది.
ఉ. 9.00

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు : మేడమ్ స్పీకర్, ఈ సంఘటన జరిగి మూడు సంవత్సరాలు అవుతోంది. మూడు సంవత్సరాలనుంచి కూడా డిప్యూటీ జనరల్ మేనేజర్ మీద చర్య తీసుకొన్నారు కాని జనరల్ మేనేజర్ మీద ఎందుకువ చర్య తీసుకోలేదు? ఇంకా తుది దశలో ఉంది అంటున్నారు. గిరిజనులకు 20 పర్సెంట్ సబ్సిడీ క్రింద ఇచ్చే ఎమౌంట్ ఇది. ఇట్లా చేయడం వల్ల గత మూడు సంవత్సరాలనుంచి గిరిజనులకు సరిగా రుణ సౌకర్యం కల్పించలేకపోతున్నారు. అసలు సహకార శాఖకు చెందిన ధాత్రీ దేవి, సీతారామయ్యలపై క్రమశిక్షణ చర్య తీసుకొన్నారు అన్నారు, అంటే ఏం చర్య తీసుకొన్నారు? మూడు సంవత్సరాలనుంచి ఏ చర్యా తీసుకోకుండా , డబ్బు రికవర్ చేయకుండా జాప్యం చేస్తున్నారు. అసలు ఈ జవహర్ సహకార

బ్యాంకు ఉందా లేదా? ఉంటే సివిల్, క్రిమినల్ కేసులు ఎవరిమీద వేసారు? సహకార శాఖ మీద వేసారా? జనరల్ మేనేజర్ మీద వేసారా, డిప్యూటీ జనరల్ మేనేజర్ మీద వేసారా? కేసు ఎవరి మీద వేసారో వివరంగా చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ : అధ్యక్షా, జనరల్ మేనేజర్‌గా ఉన్న వెంకట్రాయుడుగారి మీద చర్య తుది దశలో ఉందని చెప్పాను. యాక్చ్యువల్‌గా గవర్నమెంట్ వారి డిస్మిసల్ కోసం సిపారసు చేసింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ కంకరెన్స్ తీసుకొని వారిని సర్వీస్‌నుంచి తొలగించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. అదేవిధంగా సహకార శాఖకు సంబంధించిన శ్రీమతి ఎన్. ధాత్రీ దేవి, శ్రీ ఎన్. సీతారామయ్యలపై డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవలసిన కాంపిటెంట్ అథారిటీ రిజిస్ట్రార్ ఆఫ్ కొఆపరేటివ్ సొసైటీస్. అందువల్ల వారికి అప్పజెప్పడం జరిగింది. వారికి మూడు యాన్యువల్ గ్రేడ్ ఇంక్రిమెంట్స్ ఆపివేయడమే కాకుండా సస్పెన్షన్ పీరియడ్‌ను కూడా నాట్ ఆన్ డ్యూటీగా ట్రీట్ చేయడం జరిగింది. ఇక ఇందులో రెండు రెండు క్రిమినల్ కేసులు, రెండు సివిల్ కేసులు నేషనల్ కన్‌జ్యూమర్ రిడ్రెసల్ కమిషన్, న్యూఢిల్లీ, వారి ముందు పెట్టడం జరిగింది. ఇంకో సివిల్ కేసు ఆర్బిట్రేషన్‌కోసం డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కొఆపరేటివ్ సొసైటీస్, రంగారెడ్డి జిల్లా వారిని ఉద్దేశిస్తే వారు కూడా ఆర్బిట్రేటర్‌ను నియామకం చేయడం జరిగింది. క్రిమినల్ కేసుకు సంబంధించి సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేయడం జరిగింది. దానిమీద బ్యాంకు చైర్మన్, నలుగురు డైరెక్టర్లను కూడా అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది. ఛార్జ్‌షీట్ కూడా ఎడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, ఈస్ట్ అండ్ నార్త్, రంగారెడ్డి జిల్లా,ముందు పెట్టడం జరిగింది. ఇక జవహర్ కొఆపరేటివ్ అర్బన్ బ్యాంకువారు ఇచ్చిన చెక్కులు కూడా బౌన్స్ అయ్యాయి, కాబట్టి దానిమీద కూడా 9వ మెట్రొపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు క్రిమినల్ కేసు పెట్టడం జరిగింది.

శ్రీ డి. నాగేందర్ : మేడమ్ స్పీకర్, గౌరవ మంత్రిగారు సమాధానమిస్తూ ప్రైవేటు కొఆపరేటివ్ బ్యాంక్సులో సుమారు రు. 11.25 కోట్లు డిపాజిట్ చేస్తే అందులో రు. 8.35 కోట్లు రికవర్ చేసారు అన్నారు. ఇంకా 2.90 కోట్లు రావలసి ఉందని మంత్రిగారి సమాధానం . వెంకట్రాయుడుగారి మీద డిసిప్లినరీ యాక్షన్ తీసుకొన్నామన్నారు. వెంకట్రాయుడుగారు ఇక్కడినుంచి పోయిన తరువాత ఏ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నారు? మీరు చర్య తీసుకొన్నాక వేరే డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నట్టు మాకు సమాచారం వచ్చింది. వాట్ యాక్షన్ యు హావ్ టేకెన్? మీరు సరైన చర్య తీసుకొని ఉంటే అతను వేరే డిపార్ట్‌మెంట్‌కు పోగలుగుతాడా? ఇక రెండవది ఏమిటంటే గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్, కార్పొరేషన్స్ డిపాజిట్స్‌ను నేషనలైజ్డ్ బ్యాంక్స్‌లోనే పెట్టాలని స్పెసిఫిక్‌గా గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఆ గైడ్‌లైన్స్ పాటించని డిపార్ట్‌మెంట్స్ ఎన్ని ఉన్నాయి, వాటిమీద ఏం చర్య తీసుకొంటున్నారు. వెంకట్రాయుడుగారి మీద మీరు డిసిప్లినరీ యాక్షన్ తీసుకొన్న తరువాత వారు వేరే డిపార్ట్‌మెంట్‌కు ప్రమోషన్ మీద వెళ్లినట్టు సమాచారం ఉంది. శ్రీమతి ధాత్రీదేవి మీద డిసిప్లినరీ యాక్షన్ తీసుకొన్నారన్నారు, సీతారామయ్యమీద డిసిప్లినరీ యాక్షన్ తీసుకొన్నామన్నారు. మీరు స్టర్న్ యాక్షన్ తీసుకోకపోవడంవల్ల ఆ ప్రభావం బలహీనవర్గాల మీద పడింది.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, ట్రైకార్ గిరిజన యువకులకు మార్జిన్ మనీ ఇచ్చే సంస్థ. ఆ సంస్థ దాదాపు 9 కోట్ల రూపాయలు సహకార బ్యాంకులో పెట్టడం జరిగింది, అందులో ఇంకా మూడు కోట్ల రూపాయలు రికవర్ కాలేదు అంటే 4 సంవత్సరాలు గడిచినా కూడా అప్పటి జనరల్ మేనేజర్ మీద ఎందుకు చర్య తీసుకోలేదు. ఈ పరిస్థితి వల్ల గడచిన రెండు సంవత్సరాలుగా గిరిజన యువకులకు ఉపాధి కల్పన కోసం ట్రైకార్ ఆర్థిక సహాయం చేయడంలో జాప్యం జరుగుతోంది . ఇలాంటి వారిని ప్రభుత్వం ఎందుకు వెనకవేసుకువస్తోంది? ఇప్పటికైనా ప్రభుత్వం వారిపై చర్య తీసుకొంటుందా? ఏదో తూ తూ మంత్రంగా కాదు, వేరే చోట చిన్న వారిపై సస్పెన్షన్ వేటు వేసారు. వీరి మీద ఎప్పటిలోగా చర్య తీసుకొంటారో చెప్పాలి.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ : అధ్యక్షా, ఇందాకా మనవిచేసినట్టు వెంకట్రాయుడుగారిని సస్పెండ్ చేయడం జరిగింది. అతను ఏ ఇతర శాఖలలో కూడా పని చేయడం లేదని స్పష్టంగా తెలియజేస్తున్నాను. వెంకట్రాయుడి మీద క్రమ శిక్షణ చర్య తీసుకోవడం చివరి స్టేజ్‌లో ఉంది. గవర్నమెంట్ హాజ్ రికమండెడ్ ఫర్ హిజ్ డిస్మిసల్ ఫ్రం సర్వీస్. అయితే ఎ.పి.పి.ఎస్.సి. కంకరెన్స్ రావలసి ఉంది, దానికోసం పంపించడం జరిగింది. 6 కొఆపరేటివ్ అర్బన్ బ్యాంకులలో డబ్బు డిపాజిట్ చేస్తే మిగతా వాటన్నింటినుంచి కూడా రాబట్టడం జరిగింది. ఒక్క జవహర్ కొఆపరేటివ్ అర్బన్ బ్యాంకునుంచి మాత్రం రూ. 2.9 కోట్లు రాబట్టవలసి ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఆంధ్రప్రదేశ్ పార్టిసిపేటరీ ట్రైబల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పొడిగింపు

ప్రశ్న నెం . 83 (5054)

సర్వశ్రీ రమేష్ రాథోడ్(ఖానాపూర్) మరియు దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ) : గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి నిధి (ఐ.ఎఫ్.ఎ.డి) ద్వారా నిధులను పొందిన ఆంధ్ర ప్రదేశ్ భాగస్వామ్య గిరిజనాభివృద్ధి ప్రాజెక్టు కొనసాగింపును పొడిగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్న విషయం వాస్తవమేనా?

ఆ) రోమ్‌లోని అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి నిధి నుండి ఆర్థిక సహాయాన్ని పొందుతూ, 1994-95 సంవత్సరంలో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ ప్రాజెక్టు కొనసాగింపు ప్రక్రియ ప్రస్తుతం ఏదశలో ఉంది?

**గిరిజన సంకేమ శాఖా మంత్రి తరపున సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ జె.ఆర్. పుష్పరాజ్) :**

అ) లేదండి

ఆ) అవునండి

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ రమేష్ రాథోడ్ : అధ్యక్షా, ఐఫాడ్ ప్రాజెక్టు పట్ల రాష్ట్రంలోని గిరిజన గ్రామాలలో మంచి అభిప్రాయం ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామాలలో ఒమంచి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. చిన్నతరహా నీటి పారుదల సౌకర్యాలు కల్పించడం, పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించడం, పరిశ్రమలను నెలకొల్పడం వంటి కార్యక్రమాలే కాకుండా సామాజిక కార్యక్రమాలను కూడా పెద్దఎత్తున చేపట్టడం జరిగింది. ముఖ్యంగా గిరిజనుల కొరకు ఈ ప్రాజెక్టు తీసుకువచ్చిన ముఖ్యమంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే ఈ 2002 వ సంవత్సరంలోనే ఈ ప్రాజెక్టు ముగుస్తుందని గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. అందువల్ల ఐఫాడ్ ప్రాజెక్టును పొడిగించి దాని ద్వారా గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయడానికి కృషి చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి హైమవతీ దేవి శోభ(శృంగవరపుకోట) : అధ్యక్షా, ఐఫాడ్ ప్రాజెక్టులు అమలు జరుగుతున్న తీరును పరిశీలించడానికి రోమ్ బృందం గిరిజన ప్రాంతాలలో పర్యటించి జరుగుతున్న అభివృద్ధిని చూసి సంతృప్తిని వ్యక్తం చేసింది. ఐఫాడ్ ప్రాజెక్ట్ క్రింద ఎన్ని ఐ.టి.డి.ఏ. ప్రాంతాలలో కార్యక్రమాలను అమలుచేసారు? ప్రాజెక్ట్-1 లో ఎన్ని ఐ.టి.డి.ఏ. ప్రాంతాలను

తీసుకొన్నారు, ప్రాజెక్ట్–2 లో ఎన్ని ఐ.టి.డి.ఏ. ప్రాంతాలను తీసుకొన్నారు? విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో గత రెండు సంవత్సరాల క్రితం ఈ ప్రాజెక్టు పూర్తి అయింది. మొత్తం నాలుగు జిల్లాలలో 213 గ్రామాలను ఈ ప్రాజెక్టు క్రింద తీసుకోవడం జరిగింది. అయితే ఇంకా చాలా గిరిజన గ్రామాలు మిగిలిపోవడం జరిగింది, అవన్నీ చాలా వెనుకబడిన ప్రాంతాలు. కాబట్టి ఈ ప్రాజెక్టును పొడిగించి ఆ గ్రా మాలలో కూడా కార్యక్రమాలను చేపట్టడానికి అవకాశం ఉందా? దీనికి సమాధానం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 9.10

శ్రీ డి. ఉమా మహేశ్వరరావు – ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంటు ప్రాజెక్టు కింద ఎంత డబ్బు ఖర్చు చేశారు? గిరిజన సంక్షేమం కింద ఎన్ని కుటుంబాలు లబ్దిపొందాయి . ఏ బేసిస్‌మీద ఎన్ని జిల్లాలలో , ఎన్ని గ్రామాలలో గిరిజనులకు ఈ పథకం ఉపయోగపడింది . మంచి పథకం – చాలా బాగా వుంది అని సోదర శాసనసభ్యులు చెప్పుతున్నారు . కాబట్టి, రాష్ట్రప్రభుత్వం శ్రద్ధ తీసుకుని ఈ ప్రాజెక్టును ఎక్సుటెండు చేయడానికి మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటున్నారు .

శ్రీ డి. శ్రీధర్ బాబు (మంథెని)– అధ్యక్షా, కరింనగర్ జిల్లాలోని మహదేవపురం ప్రాంతం, కాటారా ప్రాంతంలోని వివిధ గిరిజన గ్రామాలకు ఐఫెడ్ ఫండ్సు ప్రభుత్వం వారు ఎక్సుటెండు చేయగలిగినట్లయితే తప్పకుండా ఇక్కడ వుండె గిరిజనులకు ఉపయోగకరంగా వుంటుంది . మాడా ఏరియా కింద ఐడెంటిఫికేషన్ చేయడం జరిగింది . చాలా సంవత్సరాల నుంచి కూడా మాడా ప్రొగ్రామ్ కింద చాలా నిధులు రాలేదు . అక్కడ వున్న గిరిజనులు ఏ విధంగా కూడా బాగుపడే అవకాశం లేకుండా పోతున్నది . మొత్తం కరింనగర్ జిల్లాలో ఈ ప్రాంతానికి సంబంధించినవారు మాడా కింద వున్నారు . మడా ఏరియా కింద లేని గ్రామాలను ఐటిడిఎ ప్రొగ్రామ్ కింద తీసుకోవలసిన అవసరం వుంది . దీనిని కూడా రెవ్యూచేసి ఈ గ్రామాలను మాడా ఏరియా కింద తీసుకురావాలని మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ సున్నం రాజయ్య – ఇది మంచి ప్రొగ్రామ్ . రాష్ట్రప్రభుత్వం 1994 – 95 సంవత్సరంలో మారుమూల ప్రాంతంలో వున్న గిరిజనుల వ్యవసాయాభివృద్ధికి దోహదపడడానికి దీనిని ప్రారంభించడం జరిగింది . ఇది ఎంతో ఉపయోగకరంగా వుంది . చెరువులు, కుంటలు, పండ్ల తోటలుగాని, ఐఫెడ్ ఫండ్సుతో అభివృద్ధి జరిగింది . 50 పర్సెంటు మిగిలినవి . ఈ సంవత్సరం సెప్టెంబరుతో ఎండు అవుతున్నది. జిల్లాలలో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు . ఇది ఆగిపోతే లిఫ్టు ఇరిగేషన్ రాదు . దీనిని ఇంకొక 7 సంవత్సరాలు పొడిగించినట్లయితే అన్ని గిరిజన గ్రామాలలో వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతుంది . ఐటిడిఎ ఫండ్సు ఐడిల్‌గా వుంటున్నాయి . టార్గెట్స్ తీసుకోవడం తప్ప ఏమీ జరగడం లేదు . కాబట్టి, ఐఫెడ్ కార్యక్రమం ఇంకా 5 సంవత్సరాలు పొడి గించాలని కోరుతున్నాను .

శ్రీ కె . అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం)ః –అధ్యక్షా, ఐఫెడ్‌గాని, మాడా గాని ఏజెన్సి ప్రాంతంలో ఈ ప్రత్యేకమైన గిరిజనుల గురించి ఏర్పాటు చేసిన ప్రాజెక్టు ఇది . ఐఫెడ్ ప్రాజెక్టు కింద వుండే గ్రామాలలో అమలు జరుగుతున్నది . ఏజెన్సి ప్రాంతంలో 60 పర్సెంటు నొటిఫైడ్ ఏరియాలో వుంది . 40 పర్సెంటు ఏరియా ప్లేన్ ఏరియాలో వుంది . ప్రత్యేకమైన ప్రాజెక్టులు ఏవీ కూడా ప్లేన్ ఏరియాలో గిరిజన గ్రామాలలో అమలు కావడం లేదు. కాబట్టి, ఐటిడిఎ పరిధిలో వున్న ప్రతి గిరిజన గ్రామాలలో అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్. దివాకరరావుః – రాష్ట్రంలో ఐటిడిఎ సంస్థ వుంది . ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ ఈనాడు ఐటిడిఎ ద్వారా ఎలాంటి కార్యక్రమాలు చేయని సందర్భం వుంది . ఆ సమయంలో ఐఫెడ్ నిధులతో మారుమూల గ్రామాలలో అన్ని ప్రాజెక్టులు తీసుకున్నారు . ఆ ప్రాజెక్టులతో, ఆ ప్రాంతంలో వున్న గిరిజన ప్రాంతంలో వ్యవసాయరంగం,

ఇరిగేషన్ సైడు కార్యక్రమాలు తీసుకున్నారు. ఈ సంస్థను ఉపయోగించుకోవాలి . వాస్తవంగా ఎన్నో టాంకులు కట్టారు . కాని, కట్టిన తరువాత వారికి ఆర్థిక స్థోమత కల్పించాలి . లాండు డెవలప్‌మెంటుకు ప్రభుత్వ పరంగా బ్యాంకుల ద్వారా సహాయం చేయాలి . టాంకుల ద్వారా ఇరిగేషన్ సౌకర్యం కలదు . వాస్తవంగా కాస్రా మండలంలో ఎన్నో టాంకులు కట్టారు . టాంకు కింద వున్న రెండు,మూడు ఎకరాలు సాగు కావడం లేదు . ఆ ప్రాంతంలోని భూమిని బాగు చేసుకోవడానికి బ్యాంకు లోను ఇప్పించి డెవలప్‌చేయడానికి కృషిచేస్తే తప్ప లాభం లేదు . ఈ సంస్థ ను ఉపయోగించుకోవాలని కోరుతున్నాను .

శ్రీమతి ఆర్ . శోభ (మదనపల్లి)– ఐటిడిఎ ప్రాజెక్టు చాలా మంచి ప్రాజెక్టు . ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం పెట్టడం జరిగింది . ఈ ప్రాజెక్టును పెట్టకముందు ఎంత మంది ట్రైబల్స్ బిలో పావర్టీలైన్ వున్నారు? పెట్టిన తరువాత ఎంత మంది పావర్టీలైన్ ఎబౌకు వచ్చారు? గౌరవమంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను .

శ్రీ జె . ఆర్ . పుష్పరాజ్ – అధ్యక్షా, ట్రైబల్ డెవలప్‌మెంటు ప్రాజెక్టు – ఐఫెడ్ సహకారంతో 1994 – 95 సంవత్సరంలో 5 జిల్లాలలో అమలులో వుంది . ఈ ప్రాజెక్టు 31.3.2001 సంవత్సరానికి ముగుస్తుంది . రెవ్యూ చేసి ఒకసారి మధ్యలో ఐఫెడ్ వారిని కోరడం జరిగింది . రెండు సంవత్సరాలు ఎక్సుటెండు చేయండి, ఈ ప్రొగ్రామ్ బాగా అమలు జరుగుతోంది అన్నాము . అయితే, వారు రెండు సంవత్సరాలకు బదులుగా ఒకటిన్నర సంవత్సరం ఎక్సుటెండు చేయడం జరిగింది . అంటె, సెప్టెంబరు 2002నాటికి ఈ కార్యక్రమం ముగుస్తుంది . ఫైనాన్షియల్ కోడ్ మార్చి 2003 సంవత్సరానదికి ముగిసే విధంగా మాత్రం ఎక్సుటెండు చేశారు . సూపర్‌వైజరి మెషిన్ ఇటీవల గ్రామాలలో పర్యటించినప్పుడు మరొక్కసారి రెక్వెస్టు చేయడం జరిగింది . సెకండ్ టైమ్ ఎక్స్టెండు చేయాలని అడిగితే ఐఫెడ్‌వారు నిరాకరించడం జరిగింది . సభ్యులకు మనవి చేసేది ఏమిటంటె, ఈ ప్రాజెక్టు ఎక్సుటెండు చేసినందువల్ల అధికంగా వచ్చే డబ్బులు ఏమాత్రం కూడా లేవు . టైమ్ మాత్రం వస్తుంది . అదనంగా డబ్బులు మాత్రం రావని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను . ఈ ప్రాజెక్టు అవుట్‌లే రు. 185.50 కోట్లు వుంది . అందులో రాష్ట్రం విడుదల చేసింది రు. 156 .07 కోట్లు అయితే, ఇప్పటిదాకా ఖర్చు చేసింది రు.153 .42 కోట్లు. 30.6.2002 వరకు అని తెలియచేస్తున్నాను . 1016 గ్రామాలలో ఉట్నూరు ఐటిడిఎ, ఏటూరు నాగారం, భద్రాచలం , టి.ఆర్ . పురం, శ్రీశైలం , చెంచుప్రాజెక్టు కింద అమలు చేయడం జరుగుతా వుంది . ఈ ప్రాజెక్టును మంచి ఉద్దేశ్యంతో పెట్టాము . గణనీయంగా ఫలితాలు ఇస్తున్నది – యధార్థం . నేచురల్ రిసోర్సెస్ డెవలప్‌మెంటు, సాయిల్ మాయిస్చర్ కన్‌జర్‌వేషన్, క్రాప్ డెవలప్‌మెంటు, హార్టికల్చరు డెవలప్‌మెంటు, లైవుస్టాకు డెవలప్‌మెంటు ఈ విధంగా అనేక కార్యక్రమాలు ఈ ప్రొదెక్టు కింద చేపట్టడం జరిగింది . దీంట్లో కమ్యూనిటి పార్టిసిపేషన్ డెవలప్‌మెంటు ప్రధానంగా పెట్టుకున్నాము . మార్కెటింగు క్రెడిట్ సపోర్టు కూడా ఇస్తున్నాము . ఇప్పటిదాకా సాధించిన ప్రగతి ఏమిటని శ్రీ ఉమా మహేశ్వరరావుగారు అడిగారు . ఈనాడు 2,565 స్మాల్ స్కేల్ ఇరిగేషన్ హెక్టార్సులలో క్రియేట్ చేశాము . 43390 హెక్టార్లు సాగులోకి తెచ్చాము . సాయిల్ కన్‌జర్‌వేషన్‌లో 12,545 హెక్టార్లు చేయడం జరిగింది . డెమాన్‌స్ట్రేషన్ ప్లాట్సు 4239 చేశాము . హార్టికల్చరు డెవలప్‌మెంటు కింద 12344 హెక్టార్లు సాగులోకి తెచ్చాము . లైవు స్టాకు డెవలప్‌మెంటు కింద, లాకడులెస్ గిరిజనులకు చేపట్టడం జరిగింది . ఇది కాకుండా, ఇంకా ప్రధానాంశం ఏమిటంటె, ఆర్గనైజేషన్ ఆఫ్ క్రెడిట్ అండ్ త్రిఫ్టు సొసైటీస్ 2267 ఫారమ్ చేయడం జరిగింది .

ఉ.9.20

అదే విధంగా ఈ ఐ.ఎఫ్.ఎ.డి ప్రోగ్రామ్ అయిన తరువాత, ఇంతకు ముందు మనం చూసిన 6 జిల్లాలలో వెలుగు–11 క్రింద ఎ.పి.ఇ.ఆర్.పి క్రింద రాష్ట్రంలో 22 జిల్లాలలో కూడా ఈ వెలుగు కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. దీనిలో భాగంగా పావర్టీ ఎలిమినేషన్ కార్యక్రమం టేకప్ చెయ్యడం జరుగుతుంది.

## నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్లతో ట్రాన్సుపోర్టు లారీలు

ప్రశ్న నెం. 84 (4923 )

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల)– గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) నకిలీ రిజిస్ట్రేషన్ నెంబర్లతో అనేక లక్షల రూపాయల విలువ గల సరుకుతో లారీలు మాయమవుతూ రవాణా శాఖను ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?
ఆ) అట్టి నకిలీ రిజిస్ట్రేషన్ నెంబర్లతో నడుస్తున్న లారీల ఓనర్లు, డ్రైవర్లు మన రాష్ట్రానికి చెందిన వారే కాకుండా ఇతరులు కూడా వున్నారా?
ఇ) ఈ కుంభకోణాన్ని పటిష్టవంతంగా అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

**హోం శాఖ మంత్రి ( శ్రీటి. దేవేందర్ గౌడ్)**

అ) అవునండీ. గత మూడు సంవత్సరాలుగా 29 కేసులు నమోదయ్యాయి.
ఆ) ఇతర రాష్ట్రాలకు చెందిన వాహనాల కేసులు కొన్ని దృష్టికి వచ్చాయి.
ఇ) అట్టి సంఘటనలు జరిగినట్లు తెలియగానే యూనిట్ అధికారులు సత్వరం చర్య తీసుకుంటున్నారు. అట్టి సంఘటనలను నివారించడానికి వాహనాల డాక్యుమెంట్లు, ఇతర వివరాలను పరిశీలించకుండా అపరిచిత డ్రైవర్లకు సరకును ఉన్న లారీలను అప్పగించవద్దని జిల్లాలోని లారీ ఓనర్లకు, రవాణా రంగంలోని వ్యక్తులకు సలహా ఇవ్వడమయింది. అట్టి ఫిర్యాదులు అందగానే సత్వర చర్య తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: మేడమ్ స్పీకర్, హోం మంత్రిగారు మూడు ప్రశ్నలకూ కూడా సమాధానాలు కొంత అస్పష్టంగా చెప్పారు. నకిలీ రిజిస్ట్రేషన్ నెంబర్లతో లక్షల విలువ గల సరుకుతో లారీలు అదృశ్యమవుతున్న పరిస్థితి అతలాకుతలం అవుతోంది. మూడు సంఘటనలు చెబుతున్నాను. ఒకటి, ఇటీవల ఒక లారీ డ్రైవర్ కాకినాడ నుండి లక్షల విలువ గల సరుకుతో నిజామాబాద్‌కు చేర్చడానికి సరుకును నింపి, లారీతో పాటు తాను కూడా పత్తా లేకుండా పోయాడు. విజయవాడలో రిజిస్టర్ అయిన లారీ అని తెలిసి విచారిస్తే, అటువంటి నెంబరు రికార్డ్‌లోలేదని కూడా అక్కడ చెప్పారు. అది తెలుసుకుని లారీ యజమాని అవాక్కయాడు. మరొక లారీ డ్రైవర్ చిత్తూరు నుంచి ఒరిస్సాకు సుగంధ ద్రవ్యాలు చేరవేయాలి. వెళ్లలేదు. అది గుంటూరులో రిజిస్టర్ అయిందని తెలుసుకుని ఎంక్వయిరీ చేస్తే ఆ నెంబరు మోటర్ సైకిల్‌దని తెలిసింది. యజమాని అవాక్కయినాడు. చెన్నయ్ నుండి పాండిచ్చేరికి వెళ్లవలసిన లారీ లక్షల విలువ గల వస్త్రాలతో ఉన్న లారీ ఆచూకీ ఇంత వరకూ దొరకలేదు. ఈ రకంగా నకిలీ నెంబర్లతో అదృశ్యమయిన లారీలకు సంబంధించిన కేసులు పోలీస్‌స్టేషన్స్‌లో రిజిస్టర్ అయినవి చాలా ఉన్నాయి. ఇంతవరకూ నిందితులను ఆచూకీ తీయలేదు. వారి చిరునామాలు దొరకవు. నకిలీ రిజిస్ట్రేషన్ నెంబర్లతో, నకిలీ లైసెన్సులతో వాహనాలను అందచేసే వారు అదృశ్యంగా వారి కార్యకలాపాలు సాగించడమే ఇందుకు కారణం. ఒక రాకెట్‌గా ఇది సాగుతోంది. ఇటువంటి నకిలీ వాహనాల యజమానులు, డ్రైవర్లు మన రాష్ట్రంలోనే కాదు, ఇరుగు పొరుగు రాష్ట్రాలయిన మహారాష్ట్ర,, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో కూడా ఉన్నారు. గడచిన మూడు సంవత్సరాలలో మన రాష్ట్రంలో ఇటువంటి కేసులు ఎన్ని నమోదయినాయి అంటే 29 అన్నారు. వాటిలో ఎన్నిటి ఆచూకీ తెలుసుకోగలిగారు. 29 అన్నారు కానీ ఇంకా చాలా ఉన్నాయి. సభలో 29 అని చెప్పారు కనుక

నమ్ముతున్నాము. వాటిలోనే ఎన్నిటి ఆచూకీని తెలుసుకోగలిగారు? ప్రధానంగా విజయవాడలో నకిలీ రిజిస్ట్రేషన్ నెంబర్లు స్పెసిఫిక్‌గా వస్తున్నాయి. నకిలీ లైసెన్సులు అందచేయడమే కాకుండా వాహనాలను కూడా సమకూర్చిపెడుతున్న సందర్భాలు ఉన్నట్లు తెలిసింది. అటువంటి రాకెట్స్‌కు సంబంధించి పోలీసులు కూడా అరెస్టు చేశారు విజయవాడలో. మన రాష్ట్రంలో ఇటువంటివి ఇంకా ఎన్ని చోట్ల ఎక్కడెక్కడ ఉన్నాయో ఆచూకీ తెలుసుకోగలరా? అటువంటి వ్యక్తులను పసిగట్టడానికి ప్రయత్నాలు చేస్తారా? మూడవ ప్రశ్నకు వారు చెప్పారు. లారీ యజమానులను ఎన్‌లైటెన్ చేస్తున్నామన్నారు. అపరిచితులకు లారీలను ఇవ్వరాదని సలహా ఇచ్చామన్నారు. అయితే పోలీసు వారు ఒక ప్లాన్ వేస్తే, వారు అంతకంటే మరొక రకమైన ప్లాన్ చేసి, అనేక ఎత్తులు వేస్తున్నారు. లారీ యజమానులు నేటివ్ ప్లేస్‌లో ఉండరు. మరొక చోట ఉంటే లారీని పోలీసులు ఎవరికి ఇస్తారు? అటువంటి రాకెట్‌ను, ఆ వ్యక్తులను పసిగట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? విజయవాడలోనే కాకుండా ఇంకా ఎన్ని కేంద్రాలలో ఉన్నాయో స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్‌ః అధ్యక్షా, మంత్రిగారు మొదటి ప్రశ్నకు అవునని చెప్పారు. గత మూడు సంవత్సరాలుగా 29 కేసులు నమోదయినాయని చెప్పారు. ఏ ఏ ప్రాంతాల నుంచి అనేది చెప్పగలరా? హైదరాబాద్ సిటీలో నా నియోజక వర్గంలోని బేగంబజార్,ఉస్మాన్‌గంజ్ ఈ ప్రాంతాలలో ఈ మధ్య కాలంలో అన్‌రిజిస్టర్డ్ వెహికిల్స్, లారీలు కానీ గూడ్స్ క్యారియర్స్ కానీ లక్షల విలువ చేసే గూడ్స్‌ను తీసుకు వెళ్లడానికి ఉన్నవి ఎన్ని ఉన్నాయి? హైదరాబాదులో ఇటువంటివి ఎన్ని ఉన్నాయి? ఇసుక లారీలు సిటీకి వస్తున్నాయి. వారు సకాలంలో ఇన్‌స్యూరెన్స్ చెయ్యనందున, జరుగుతున్న యాక్సిడెంట్స్ వల్ల థర్డ్ పార్టీ ఇన్‌స్యూరెన్స్ రావడం లేదు. దీని మీద ఏం చర్యలు తీసుకుంటున్నారు? హైదరాబాదు సిటీలో మార్నింగ్, ఈవినింగ్ ఇసుక లారీలు సిటీకి రావచ్చని పోలీస్ వారు పర్మిషన్ ఇచ్చారు. దానిలో డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ ఏదయినా ఉందా? 29 కేసులు రిజిస్టర్ చేశామన్నారు. ఏ ప్రాంతంలో ఎన్ని? సిటీలో ఎన్ని కేసులు ఉన్నాయి?

శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి)ః అధ్యక్షా, ఈ మధ్యన లారీల ద్వారా దొంగ రవాణా కేసులు చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. లారీలో లోడ్ తీసుకోవాలంటే, లారీ డ్రైవర్‌తో కానీ ఓనర్‌తో కానీ మాట్లాడే అవకాశం ఉండదు. మధ్యలో బ్రోకర్స్ ఉంటారు. ఈ లారీ ఈ లోడ్‌ను ఇక్కడ నుంచి ఇక్కడకు తీసుకుపోవాలని చెప్పడం ఉంటుంది. మన రాష్ట్రంలోలోడ్ ఎక్కించడం, దించడం వద్ద జరగదు. మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు పోతున్న సందర్భంలో ఎక్కువగా ఇటువంటివి జరుగుతున్నాయి. కొన్ని సజెషన్స్ ఇస్తాను. ఇతర రాష్ట్రాలకు సరుకు పంపేటప్పుడు దగ్గరి పోలీస్ స్టేషన్‌లో వారు ఆ డ్రైవర్‌ను లారీ పక్కన నిలబెట్టి ఫొటోలు తియ్యాలి. కొంత వరకూ విజయనగరంలో దీనిని అమలు చేశాము. లారీ ఇంజన్ నెంబరు, ఛాసిస్ నెంబరు, అడ్రెస్‌లు ఉండాలి. దానికి పెద్ద ఎక్కువ ఖర్చు కాదు. వివరాలు నోట్ చేసుకోవాలి. ఏ ఏజెంట్ ద్వారా లారీ పంపారోకూడా నోట్ చేసుకోవాలి. దాని వల్ల చాలా వరకూ ఈ రకంగా లోడ్‌తో పోయే లారీల దొంగతనాలు ట్రేస్ అవుతాయి. వీటిని అమలు చేస్తారా? దీని వల్ల చాలా వరకూ నేరాలు తగ్గే అవకాశం ఉంటుంది. లేకపోతే ఎట్టి పరిస్థితిలోను దొరకవు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్‌ః రామకృష్ణా రెడ్డిగారు స్పెసిఫిక్ ఇష్యూస్ చెప్పారు. రాష్ట్రంలో 29 కేసులు గత మూడు సంవత్సరాలుగా రిజిస్టర్ అయినాయి. వాటిలో ఒకటి కూడా పట్టుకోలేదన్నారు. 12 కేసులను మనం డిటెక్ట్‌చేశాము. ఆల్‌రెడీ వాటి మీద కేసులు పెట్టాము. 29 కేసులలో 7 కేసులు పెండింగ్ ట్రయల్‌లో ఉన్నాయి. 4 కేసులు ఆల్‌రెడీ కన్విక్ట్ అయ్యాయి. అండర్ ట్రయల్‌లో 13 వరకూ ఉన్నాయి. 4 కేసులు అన్‌డిటెక్టెడ్. లారీ యజమానులను డిటెక్ట్ చేస్తున్నాము. హైవే చెకింగ్ బాగా పెట్టమని చెప్పాము. ఈ మధ్యనే కొత్తగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. నాగేందర్‌గారు అడిగారు. ఎక్కడెక్కడ జరిగాయన్నారు. అదిలాబాదులో 9 కేసులు, కరీంనగర్‌లో 5, కర్నూలులో 1, ప్రకాశంలో 1, విజయవాడలో 4, నల్గొండలో 7, విశాఖపట్నం రూరల్‌లో 1, సిటీలో 1 ఆ విధంగా ఉన్నాయి. ఈ ప్రశ్న వచ్చిన తరువాత రాత్రి కూర్చుని రెవ్యూ చేశాము. ఇటువంటివి కొన్ని స్పెసిఫిక్ ఏరియాస్‌లో జరుగుతున్నాయి. గతంలో మా దృష్టికి రాలేదు. దాని మీద పెద్దగా దృష్టి పెట్టలేదు. స్పెసిఫిక్ ఏరియాస్‌లో జరుగుతున్నాయి కనుక

తప్పకుడా ఎఫెక్టివ్ స్టెప్స్ తీసుకుంటాము. బాబూరావుగారు కొన్ని విషయాలు చెప్పారు. హైవేల మీద లారీ డ్రైవర్స్ ఫోటోలు తియ్యాలన్నారు. అయితే మనకు హైవేల మీద టోల్స్ వద్ద ఏ రకంగా బ్లాక్ అవుతోందో, లారీలు ఆపి ఫొటోలు తీసి, ఐడెంటిఫికేషన్ చెయ్యాలంటే అదే రకంగా ఇబ్బందికరమైన పరిస్థితి వస్తుంది. అయితే టెక్నాలజీ బాగా పెరిగింది. హైసెక్యూరిటీ ప్లేట్స్ ఇంట్రడ్యూస్ చెయ్యాలని నిర్ణయించాము. 2005 నాటికి వస్తాయి. అవి కనుక ఇంట్రడ్యూస్ చేస్తే, ఆ ప్లేట్స్‌ను తొలగించడం సాధ్యం కాదు. ఒకసారి ఫిక్స్ చేసిన తరువాత దాన్ని మరొక దానికి ఫిక్స్ చెయ్యడానికి వీలు ఉండదు. అవి కనుక వస్తే చాలా వరకూ కంట్రోల్ చెయ్యవచ్చు. జి.ఐ.ఎస్, జి.పి.ఎస్ సిస్టం మనం చేసుకోవచ్చు. అయితే వాటి కాస్ట్ కాస్త అఫర్డ్‌బుల్‌గా ఉండాలి.అది వస్తే, తెలుసుకోవచ్చు. ముందు పోలీస్ శాఖలోని వెహికిల్స్‌కు ఇంట్రడ్యూస్ చేస్తాము. తరువాత తరువాత హైవే వెహికిల్స్‌కు, అన్ని వాహనాలకు ఈ సౌకర్యం కల్పించే అవకాశం ఉంది. లారీ మూవ్‌మెంట్స్‌ను మానిటర్ చెయ్యడానికి వీలుంటుంది. ఆ స్థాయికి ఎదగాలంటే కొంత కాస్ట్‌లీ కనుక ప్రస్తుతం చెయ్యలేకపోతున్నాము. తెఫ్ట్ కాకుండా, మిస్‌యూజ్ కాకుండా రెగ్యులర్‌గా మానిటర్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఆ సిస్టిమ్‌ను ఇంట్రడ్యూస్ చేసే ప్రయత్నం చేస్తాము.

ఉ. 9.30

మేడమ్ స్పీకర్: గం. 9.30 అయింది. సింగిల్ సప్లిమెంటరీస్.

## రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలలో సామాజిక త్రాగునీటి పథకాలు

ప్రశ్న నెం. 85 (4543 క్యు)

శ్రీ ఎస్.ఎ. ఖలీల్ బాషా(కడప), శ్రీమతి కె. విజయమ్మ(బద్వేల్)), శ్రీ పి. బ్రహ్మయ్య(రాజంపేట్)) – గౌరవనీయులైన పంచాయతీరాజ్ గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలలో నాబార్డ్ నిధులతో కమ్యూనిటీ నీటి పథకాలు పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఏవేని చర్యలు తీసుకున్నదా?

ఆ) నాబార్డ్ నిధుతో అసంపూర్తిగా ఉన్న సి.పి.డబ్ల్యు పథకాలను పూర్తి చెయ్యడానికి ఏదేని ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందా?

ఇ) అసంపూర్తిగా ఉన్న ఒంటిమిట్టు, పొందులూరు సి.పి.డబ్ల్యు పథకాలను పూర్తి చెయ్యడానికి ఏవేని ప్రతిపాదనలు ఉన్నాయా?

ఈ) అయితే, 128గ్రామాలకు ఎప్పటిలోగా మంచినీటిని సరఫరా చెయ్యడమవుతుంది?

**పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ( శ్రీ పి. శ్రీనివాస రెడ్డి)**

అ) అవునండీ. నాబార్డ్ నిధులతో త్రాగడానికి అనువుగా లేని, నీరు పొంగుతున్న జనావాసాలకు సురక్షిత నీటిని సరఫరా చేయడం కోసం సి.పి. డబ్ల్యు పథకాలను పూర్తి చెయ్యడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నది.

ఆ) అవునండీ. పూర్తి కాని ప్రాజెక్టులను పూర్తి చెయ్యడానికి ప్రాధాన్యత ఇవ్వడమయింది.

ఇ) పొందులూరు, ఒంటిమిట్టలకు వరుసగా రు. 150.00 లక్షలు, రు. 140.00 లక్షల ఖర్చుతో సి.పి డబ్ల్యు పథకాల పునర్‌నిర్మాణానికి ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

ఈ) ప్రత్యామ్నాయ చర్యల ద్వారా మంచి నీటి సరఫరా కోసం ఏర్పాట్లను ఇప్పటికే చేయడం జరిగింది.

శ్రీ ఎస్.ఎ. ఖలీల్ బాషాః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా కరవు ఉంది. దాని వల్ల చాలా ప్రదేశాలలో త్రాగునీటి సమస్య ఉంది. ముఖ్యంగా రాయలసీమ జిల్లాలలోఈ తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. అనంతపూర్ జిల్లా తరువాత కడప జిల్లాలో ఎక్కువగా కరవు కాటకాలను ఎదుర్కొంటున్నాయి. మా జిల్లాలో చాలా ప్రదేశాలలో త్రాగు నీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. నా జిల్లా నుంచి చాలా మంది శాసన సభ్యులు, మంత్రులు ఉన్నారు. ఇంత వరకూ ఎవరూ కూడా మంచినీటి సమస్య గురించి మాట్లాడలేదు. సేద్యపు నీటి గురించే మాట్లాడారు. మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. కడప మండలం అంటే మునిసిపాలిటీ కాదు. రూరల్. మైదుకూరు, లక్కిరెడ్డిపల్లి, రాయచోటి, వంటిమిట్ట, ఇటువంటి ప్రాంతాలలో చాలా చోట్ల త్రాగు నీటి సమస్య ఉంది. ట్యాంకర్స్‌తో నీరు సప్లయ్ చేస్తున్నారు. ఈ పరిస్థితులలో నీటి వ్యాపారం కూడా తీవ్రంగా ఉంది. కడప మండలంలో దాదాపు 80 వేల జనాభా ఉంది. ఈ జనాభాకు రోడ్‌సైడ్ బోర్స్ వెయ్యడం వల్ల హార్డ్ వాటర్ సప్లయ్ చెయ్యడం జరుగుతోంది. వర్షాలు వచ్చినా కూడా వారానికి రెండు సార్లు నీరు ఇవ్వడం గొప్పగా ఉంది. సమ్మర్‌లో అయితే వారం, పది రోజులకు నీరు ఇస్తున్నారు. ఈ మండలానికి సంబంధించి రు. 4 కోట్ల, 60 లక్షలతో సి.పి.డబ్ల్యు.ఎస్ స్కీము చాలా రోజుల నుంచీ పెండింగ్‌లో ఉంది. ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని, ఈ స్కీము ఎప్పటిలోగా క్లియర్ చేస్తారు? చేసే ఆలోచన ఉందా? వంటిమిట్టలో 1992-93లో దాదాపు రు. 2 కోట్ల 20 లక్షలు ఖర్చు చేసి ఒక సి.పి.డబ్ల్యుఎస్ స్కీమ్ ప్రారంభించారు. 1996లో పూర్తయింది. ప్రారంభించినా కానీ నీరు రావడం లేదు. ఈ స్కీము దాదాపు 48 గ్రామాలకు అప్పుడు ఏర్పాటు చేశారు. నాసి రకం మెటీరియల్ ఇవ్వడం వల్ల, టెక్నికల్ డిఫెక్ట్స్ వల్ల పని చెయ్యడం లేదు. ఎప్పటిలోగా రిపెయిర్ చేసి, ఆ ప్రజలకు నీరు ఇస్తారు? ఎన్ని గ్రామాలకు నీరు ఇస్తున్నారు?

మేడమ్ స్పీకర్ః సప్లిమెంటరీకి ఎంత టైం తీసుకుంటారండీ?

శ్రీ ఎస్. ఎ. ఖలీల్ బాషాః ఇది త్రాగునీటి సమస్య. అందరికీ సమస్య ఎక్కువగా ఉంది.

(ఇంటరప్షన్)

చాలా చోట్ల ఆర్.డబ్ల్యు.ఎస్ స్కీమ్స్ ఇచ్చారు. కొన్ని పూర్తయినాయి, కొన్ని కాలేదు. సప్లయ్ పైప్‌లైన్స్, బోర్స్ లేక పూర్తి కాలేదు. ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది కనుక డబ్బు ఇచ్చి పూర్తి చెయ్యాలని కోరుతున్నాను.

ఉ.9.40

శ్రీ. పి. శ్రీనివాసరెడ్డి :- అధ్యక్షా, గౌ. సభ్యులు ఖలీల్‌బాషాగారు అడిగిన దానికి, కడప రూరల్ మండలంలో 80 వేల జనాభా ఉంది. అక్కడి మంచి నీటి సమస్య గురించి చెప్పారు. నీటి సమస్యను తీర్చడానికి తీసుకోవలసిన చర్యల గురించి అన్ని గ్రామాల హ్యాబిటేషన్స్‌ను సర్వే చేయిస్తున్నాం . ఆ జిల్లాకు ఈ మధ్యనే కొంత డబ్బు కేటాయించాం . ఆ సర్వే పూర్తయిన తరువాత ప్రాబ్లమ్యాటిక్ విలేజెస్‌ను ఈ స్కీమ్ క్రింద తీసుకొని, వాటికి నిధులు మంజూరు చేస్తాం . ఒంటిమిట్ట, పొందులూరు గురించి అడిగారు. గత సంవత్సరం వరదల్లో పైప్‌లైన్ డ్యామేజ్ అయింది. వాటి మరమ్మతులకు గాను 1 కోటి 50 లక్షల రూ.ల అంచనాలతో ప్రతిపాదనలు పంపించమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అడిగితే పంపించడం జరిగింది. అయినప్పటికీ ముందుగా మనమే 16 లక్షల రూ.లు ఖర్చు పెట్టి తాత్కాలికంగా దానికి మరమ్మతులు చేయడం జరిగింది. ఒంటిమిట్టకు సంబంధించి 45 గ్రామాలకు గాను 32 గ్రామాలకు, అదే విధంగా పొందులూరు మండలంలో 55 గ్రామాలకు గాను 55 గ్రామాలకు నీటిని ఇస్తున్నాం . ఇంకా పూర్తి స్థాయిలో మరమ్మతులు చేసి ఆ పనుల్ని పూర్తి చేస్తాం .

## సఫారి టూరిస్టు బస్సులను ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం. 86 (4552- పై)

సర్వశ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్(మహరాజ్‌గంజ్), ఎం .ధర్మారావు(హనుమకొండ), కె. హరిబాబు(విశాఖపట్నం), అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం) – గౌ. పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ప్రవేశపెట్టిన సఫారి టూరిజం బస్సులు (పై భాగం ఓపెన్‌గా ఉండే ) విఫలమైన విషయం వాస్తవమేనా?
ఆ) జంటనగరాలలోని పర్యాటకులను ఆకర్షించడానికి తీసుకున్న చర్యలేమిటి?

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ టి. శ్రీనివాసయాదవ్ ) :-**

అ) లేదండీ.
ఆ)జంటనగరాలలోని పర్యాటకులను ఆకర్షించడానికి క్రింది చర్యలను తీసుకోవడమయింది.

పర్యాటక ఆకర్షణలు గల రామోజీ ఫిల్మ్ సిటీ, గోల్కొండ, చార్మినార్ మొదలగు వంటి వాటికి టూర్లను ఏర్పాటు చేయడమవుతున్నది. (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ రోజు వారి పర్యటన, అర్ధరోజు పర్యటనలను నిర్వహిస్తుంది)

గోల్కొండ పోర్టు వద్ద డిజిటల్ టెక్నాలజీ, బోస్ సౌండ్ సిస్టంతో సౌండ్ అండ్ లైట్ షో .

హుస్సేన్‌సాగర్ సరస్సుపై అదనపు బోట్లను, ఆహ్లాదకరమైన నౌకాయానాన్ని ప్రవేశపెట్టడమయింది.

పర్యాటకులను ఆకర్షించడానికి బొటానికల్ గార్డెన్, మిని గోల్ఫ్ పార్కు, దుర్గం చెరువు వంటి కొత్త పర్యాటక ఆకర్షణలను ప్రారంభించడమయింది.

టూరిస్టులకు సురక్షితమైన బసను కల్పించడానికి గాను నగరంలోని ప్రవేశకేంద్రాలైన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, హైదరాబాద్ ఏయిర్‌పోర్టు వంటి చోట్ల టూరిస్టు పోలీసులను నియమించడమయింది.

నగరంలోని పర్యాటక ఆకర్షణలను సందర్శించడానికి పాఠశాల బాలలు, వారి తల్లిదండ్రుల ద్వారా అధిక పర్యాటకులను ఆకర్షించేందుకు పాఠశాలల్లో టూరిస్ట్ క్లబ్‌లను ప్రవేశపెట్టడమయింది.

ప్రయివేట్ రంగం క్రింద నగరం చుట్టు ప్రక్కల గల వివిధ రిసోర్టులను పర్యాటకులు ఆకర్షించడానికి పర్యాటక శాఖ అభివృద్ధి పరుస్తున్నది.

శ్రీ ప్రేమ్ సింగ్ రాథోడ్ :- మేడమ్, నేను అడిగిన దానికి సమాధానం ఏమీ చెప్పడం లేదు. నేను మీ ద్వారా అడుగుతున్నాను . Sir, the Minster has not answered my question properly. I inquired as to how many such open top buses are at present plying in Hyderabad? If so, whether they are running with full capacities? With regard to tours, how many of them are really conducted and the overall income from them. అంతేకాకుండా అధ్యక్షా, ఈ సఫారీ బస్సుల సర్వీసులు విజయవంతంగా నడుస్తున్నాయి కాబట్టి, ఇంకా కొత్త బస్సులను

ఏమైనా ఇంటర్‌డ్యూస్ చేస్తున్నారా? ఇంకొకటి నాకు ఒక ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. అది ఏమిటంటే, ఊళ్లల్లో బస్సుల్లో కూర్చోడానికి స్థలం సరిపోక టాప్‌పైన కూర్చొని ప్రయాణం చేస్తున్నారు. కాబట్టి మాకు అటువంటి ఓపెన్ టాప్ బస్సులు కావాలంటూ, గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. కాబట్టి అక్కడ ఇటువంటి బస్సులను పంపిస్తారా? గౌ.సభాపతి, గౌ. ముఖ్యమంత్రిగారు ఎం.ఎల్.ఏ.లందరినీ ఫారెన్ పంపించారు. అలా ఫారెన్ వెళ్లిన వారితో మీరు ఎందుకు మీటింగ్ పెట్టలేదు? దయచేసి ఇప్పటికైనా మీటింగ్ పెడతారా? అదే విధంగా హుస్సేన్‌సాగర్‌లో భగీరథి, భాగమతి అనే బోట్లను ఇంటర్‌డ్యూస్ చేశారు. అందులో ఒకసారి మా అందరినీ కూర్చోబెట్టి టూర్ చేయిస్తే, టూరిజం ఇంకా అభివృద్ధి చెందుతుంది.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్ :-అధ్యక్షా, రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి మనం అనేక కార్యక్రమాలను తీసుకోవడం జరుగుతున్నది. అందులో భాగంగానే ఓపెన్ టాప్ బస్సులను ఇంటర్‌డ్యూస్ చేసి విజయవంతంగా నడిపిస్తూ ముందుకు పోతున్నాం . ఇటువంటి బస్సును మొట్టమొదటగా హైదరాబాద్ సిటీలో 6-4-2001వ తేదీన ఇంటర్‌డ్యూస్ చేశాం . అది ఇప్పటి వరకు 275 టూర్లు చేసింది. భారతదేశం నుండే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా హైదరాబాద్‌కు పర్యాటకులను ఆకర్షించడానికి గాను అనేక కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతున్నది. ముఖ్యంగా, హైదరాబాద్ సరౌండింగ్‌లో 61 కోట్ల రూ.లతో ఐ--మాక్స్ థియేటర్, 27 కోట్లరూ.లతో రాక్ గార్డెన్, కోటి రూ.లతో గోల్ఫ్ కోర్టు, 20 కోట్ల రూ.లతో మాయాబజార్, 26 కోట్లరూ.లతో ఫ్యామిలి ఎంటర్‌టేయిన్‌మెంట్ సెంటర్ , ఎన్.టి.ఆర్. గార్డెన్స్‌లో 36 కోట్ల రూ.లతో అమ్యూజ్‌మెంట్ పార్క్, ఒక కోటి రూ.లతో నెక్లెస్ రోడ్డులో ఫుడ్ షాప్స్, హిమాయత్‌సాగర్ వద్ద 25 కోట్ల రూ.లతో అమ్యూజ్‌మెంట్ పార్క్ 25 కోట్ల రూ.లతో బొటానికల్ గార్డెన్స్, దుర్గం చెరువులను నిర్మించడం జరుగుతున్నది.

అయితే గౌ.సభ్యులు ఓపెన్ టాప్ బస్సుల గురించి అడిగారు. ఈ బస్సుల సంఖ్యను ఇంకా పెంచి ముందుకు పోవడానికి ప్రయత్నం చేస్తున్నాం . అదే విధంగా జిల్లాల్లో కూడ వీటిని ఇంటర్‌డ్యూస్ చేయమని గౌ.సభ్యులడిగారు. అక్కడ ఉండే డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని తప్పకుండా భవిష్యత్‌లో ఇంటర్‌డ్యూస్ చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అదే విధంగా ఎం .ఎల్.ఏ.లందరినీ భగీరథి, భాగమతి బోట్లల్లో తిప్పమని అడిగారు. ఆ విధంగా తీసుకొని వెళ్లడానికి ఎటువంటి ఇబ్బంది లేదని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇటీవలనే నాగార్జునసాగర్‌లో ''శాంతిశ్రీ '', విజయవాడలో ''విజయశ్రీ '' అనే బోట్లను కూడ ప్రవేశపెట్టడం జరిగింది.

శ్రీ ప్రేమ్ సింగ్ రాథోడ్ :- నేను అడిగింది సఫారీ టూరిజం బస్సులు ఎన్ని ఉన్నాయి అని. రోజుకు ఎన్ని ట్రిప్స్ కండక్టు చేస్తున్నారు?

శ్రీ టి. శ్రీనివాసయాదవ్ :- అధ్యక్షా, ఇప్పటి వరకు ఓపెన్ టాప్ బస్సు ఒకటే ఉంది. అది ఇప్పటి వరకు సుమారు త్రీ ఫోర్త్ టూర్స్‌ను పూర్తి చేసింది. ఇంకా వాటి సంఖ్య పెంచడానికి ఆర్డర్స్‌ను ఇటీవలే ఇవ్వడం జరిగింది. ఇదే కాకుండా, మినీ బస్సులు కూడ ఉన్నాయి. భవిష్యత్‌లో ఓపెన్ టాప్ బస్సులను పెంచడానికి మేము సిద్ధంగా ఉన్నాం .

## శ్రీకాకుళం జిల్లాలో పర్యాటకాభివృద్ధి

ప్రశ్న నెం. 87 (4960)

శ్రీ కే. రేవతిపతి (టెక్కలి)- గౌ. పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) అందమైన ప్రకృతి , పురాతన దేవాలయాలు, అతి ప్రాచీన శిల్పకళలు జిల్లాలో ఉన్నప్పటికీ, శ్రీకాకుళం జిల్లాల పర్యాటక రంగం అభివృద్ధి చెందలేదన్న మాట వాస్తవమేనా?
ఆ) పెద్ద ఎత్తున అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించగల అనేక పర్యాటక ప్రదేశాలు శ్రీకాకుళం జిల్లాలో ఉన్న మాట వాస్తవమేనా?
ఇ) అయితే, అట్టి పురాతన సంపద నిర్లక్ష్యానికి గురి అవుతుండటం, శిథిలమైపోతున్నదన్న మాట కూడ వాస్తవమేనా?
ఈ ) అయితే, శ్రీకాకుళం జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలేమిటి?

**శ్రీ టి. శ్రీనివాసయాదవ్ :-**

అ) లేదండీ.
ఆ) అవునండీ.
ఇ) లేదండీ.
ఈ ) 8 పర్యాటక ప్రదేశాలలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చెయడం కోసం శ్రీకాకుళం జిల్లాకు ప్రభుత్వం రూ. 43.00 లక్షలను విడుదల చేసింది. వాటిలో 5 ప్రదేశాలలో పనులను పూర్తి చేయడం జరిగింది. 3 ప్రదేశాలలో పనులను త్వరలో ప్రారంభించడం జరుగుతుంది. మౌలిక సదుపాయాలు, సిగ్నేజీలను ఏర్పాటు చేయడానికై ఇప్పటి వరకు రూ. 40.75 లక్షలను ఖర్చు చేయడమయింది.

డా.కే. రేవతిపతి :- రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, గౌ. మంత్రిగారు సమాధానం చెపుతూ 5 స్థలాల్ని గుర్తించామని, దానికి 42 లక్షల రూ.లు కేటాయించామని చెప్పారు. చాల సంతోషం . శ్రీకాకుళం జిల్లాలో బారువా, కళింగపట్నం, భావనపాడు అనే మూడు ప్రధాన బీచ్‌లున్నాయి. దక్షిణ భారతదేశంలో చూసుకొంటే మెరీనా బీచ్ తరువాత సహజసిద్ధమైన చక్కని వాతావరణం కలిగిన బీచ్ బారువా బీచ్. ఈ మూడింటిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఏమైన యాక్షన్ ప్లాన్ రూపొందించిందా? అదే విధంగా శ్రీకాకుళం జిల్లాలో అరసవెల్లి, శ్రీముఖం, శ్రీకూర్మం అనే మూడు చక్కని పుణ్యక్షేత్రాలున్నాయి. వీటిని అభివృద్ధి చేసి శ్రీకాకుళం జిల్లాను పర్యాటక కేంద్రంగా చేయడానికి గాను టూరిజం మరియు ఎండోమెంట్స్ డిపార్టుమెంట్లు రెండూ కోఆర్డినేట్ చేసుకొంటే చాల చక్కటి పర్యాటక కేంద్రంగా మారే అవకాశం ఉంది. కాబట్టి వాటిని అభివృద్ధి చేసే ఆలోచన టూరిజం శాఖకు ఉందా? ఉన్నట్లయితే ఎప్పటిలోగా చర్యలు తీసుకొంటారు? మూడవది, టెక్కలి సమీపంలో తేలినీలిపురం పక్షుల కేంద్రం వద్ద ఒక బంగ్లా తప్పించి అక్కడ ఎటువంటి డెవలప్‌మెంట్ చేయలేదు. అక్కడకు కొల్లేరు తరువాత ఇక్కడికే సైబీరియా వంటి విదేశాల నుండి పక్షులు వస్తాయి. అయితే ఇక్కడ ఆ పక్షులను కాపాడే విధంగా చర్యలు తీసుకోకపోవడం వల్ల రాను రాను వాటి సంఖ్య తగ్గిపోతున్నది. పర్యాటకులు ఇక్కడకు చేరుకోవడానికి కూడ చాల ఇబ్బందిగా ఉంది. కాబట్టి ఈ పక్షుల కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఈ సంవత్సరం నిధులు కేటాయించే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా?

అదే విధంగా ఇటీవలనే పర్యాటక శాఖ మంత్రిగారు కూడ దంతపురం కోటను సందర్శించారు. ఇక్కడ పెద్ద ఎత్తున బౌద్ధమత అవశేషాలు చాల బయటపడినట్లుగా పేపర్లో వచ్చింది. ఆర్కియలాజికల్ సర్వే ప్రకారం ఇక్కడ ఒక పెద్ద కోట , బౌద్ధ మత విశ్వవిద్యాలయం ఉన్నట్లుగా తెలుస్తున్నది. అదే విధంగా రోమ్ నగరంతో వ్యాపార సంబంధాలున్నట్లుగా, శ్రీలంకలోని క్యాండిల్‌కు ఇక్కడ బయటపడిన అవశేషాలను తీసుకొని పోయి, అక్కడ చక్కని పండుగలు నిర్వహిస్తున్నట్లుగా చరిత్ర చెపుతున్నది. ఆర్కియలాజికల్ వారు అక్కడ 500 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. కాబట్టి ఆ స్థలాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమైన నిధులు కేటాయించి , అక్కడ త్రవ్వకాలు జరిపించి, ఇంకా అవశేషాలు బయల్పడితే, వాటిని తీసే ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో ఏదైన ఉందా? ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటివరకు బౌద్ధ మత అవశేషాలు, మహాస్థూపాలు ఇక్కడ తప్ప ఎక్కడా

ట్రేస్ అవుట్ కాలేదు. చరిత్ర ప్రకారం, ఆర్కియలాజికల్ సర్వే ప్రకారం చూసుకొంటే, ఎక్కడయితే పెద్ద పెద్ద స్థూపాలు ఆరు ఒకే దగ్గర ఉంటాయో, అక్కడ ఒక మహాస్థూపం ఉంటుందని చరిత్ర చెపుతున్నది. కాబట్టి దంతపురం కోటలో ఇప్పటి వరకు నాలుగు స్థూపాలు బయటపడ్డాయి కాబట్టి ఇక్కడ మహాస్థూపం ఉండే అవకాశం ఉంది. కాబట్టి రాబోయే రోజుల్లో అంతర్జాతీయ పర్యాటక రంగం ఆంధ్ర రాష్ట్రానికి ఘనత దక్కే అవకాశం ఉంది. కాబట్టి దీనిపైన ప్రభుత్వం దృష్టి సారించి, అక్కడ ఉన్నటువంటి 500 ఎకరాల స్థలాన్ని నిషేధ స్థలంగా ప్రకటించి, అక్కడ ఉన్నటువంటి రైతులకు ప్రత్యామ్నాయ రూపంలో భూములిచ్చి, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారా? దానికి నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా? లేదా? ఇంకొక ప్రశ్న మేడమ్, ఉత్తరాంధ్రలోని విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలను కలుపుతూ అరకు వేలి నుండి బారువా బీచ్ వరకు ఉన్న టూరిస్ట్ స్పాట్స్‌ను అన్నిటిని కలిపితూ సర్క్యూట్ సెంటర్‌ను డెవలప్ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

ఉ.9.50

శ్రీ టి. శ్రీనివాసయాదవ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, మూడు బీచ్‌లను అభివృద్ధి చేయడాకి యాక్షన్ ప్లాన్ తయారుచేస్తున్నాం . వీటిని అభివృద్ధి చేయడానికి చాల మంది ప్రయివేట్ ఇన్‌వెస్టర్స్ ముందుకు రావడం జరుగుతున్నది. కొన్ని యాడ్స్ కూడ ఇవ్వడం జరిగింది. అదే విధంగా శ్రీకాకుళం జిల్లాలో టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేయడానికి చాల అవకాశాలున్నాయి. ఇక్కడ ముఖ్యంగా అరసవెల్లిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి టెంపుల్, వినాయకస్వామి, ఆంజనేయస్వామి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయం, దుర్గా మహాలక్ష్మి దేవాలయాలున్నాయి. ఈ మధ్యనే నేను ఎండోమెంట్స్ మినిస్టర్‌తో కూడ మాట్లాడటం జరిగింది. రాబోయే రోజుల్లో ఈ రెండు శాఖలు కలిసి పనిచేస్తూ, అభివృద్ధి చేయడానికి మేము ప్లాన్ తయారుచేస్తున్నాం . ఈ విషయాన్ని గౌ.ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడ తీసుకొని వెళ్లితే, తప్పకుండా చేద్దామని చెప్పారు. స్టేట్ టూరిజం ప్రమోషన్ బోర్డులో ఎండోమెంట్స్ మినిస్టర్‌ను కూడ మెంబర్‌గా వేయడం జరిగింది. ఆ తరువాత దంతవరపు కోట గురించి చెప్పారు. నేను కూడ అక్కడకు వెళ్లడంజరిగింది. తమ్మినేని సీతారాం గారు అక్కడ ఒక ఫెస్టివల్‌ను కూడ ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ నాలుగు స్థూపాలు బయటపడటం జరిగింది. ప్రపంచంలో ఇప్పటి వరకు మూడు స్థూపాలే బయటకు రావడం జరిగింది. ఆర్కియలాజికల్ సర్వేలో అక్కడ నాలుగు స్థూపాలు ఉన్నట్లుగా కనుగొనడంతో మహాస్థూపం కూడ అక్కడ ఉంటుందనే నమ్మకాన్ని ఎక్స్‌పర్ట్స్ చెపుతున్నారు. త్వరలోనే ఇది ప్రపంచ దేశాలకు ఒక ముఖ్యమైన ప్రదేశం కాబోతున్నది. దీనిమీద ఒక బుక్‌లెట్ కూడ తయారుచేయడమయింది. అంతేకాకుండా సి. ఎం .గారు కూడ ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనుకొంటున్నారు. ఇవే కాకుండా, అరసవెల్లి, తేలినీలాపురం పక్షుల కేంద్రం, శాలిహుండ బౌద్ధ సెంటర్, శ్రీముఖం, శ్రీకూర్మం, , ఆముదాల వలస బోట్స్ క్లబ్ వంటి ప్రాంతాలనుఅభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

## ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎస్.సి. లకు ఎత్తిపోతల పథకాలకై సొమ్ము మంజూరు

ప్రశ్న నెం. 88 (4553-ఎం)

సర్వశ్రీ ఎం . మారెప్ప(ఆలూరు), డి. గోపాల్(సూర్యాపేట్), ఎం .తిప్పేస్వామి(పలమనేరు), ఎం . శిఖామణి (కోడుమూరు)- గౌ. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలం, టి. సోముల గూడూరు వద్ద తుంగభద్రా నదిపై షెడ్యూల్డు కులాల వారి కోసం ఎత్తిపోతల సాగునీటి పథకానికి దాదాపు రూ. 85 లక్షల మొత్తం మంజూరుకు సంబంధించి, 2-11-2001వ తేదీ నగల ఎ.జి..ఐ.ఎ.ఓ./ఎల్ఎ 2/పిఆర్.1/ 2001-2002 ఆడిట్ నివేదికలో ప్రస్తావించిన ఆక్షేపణలపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?
ఆ) అట్టి ఎత్తిపోతల సాగునీటి పథకం క్రింద ఏవేని ఉన్నత కులాలను చేర్చడమయిందా?
ఇ) అయితే, షెడ్యూల్డు కులాల సంస్థ నుండి రూ. 15 లక్షల మొత్తాన్ని మార్జిన్ మనీగా విడుదల చేయడానికి గల కారణాలేమిటి?
ఈ ) ఎస్.సి. కార్పోరేషన్ వారు మార్జిన్ మనీగా ఇచ్చిన రూ.4.79 లక్షల మొత్తాన్ని రేగూరు ఎత్తిపోతల పథకానికి వినియోగించారా, అయినచో, అందుకు గల కారణము లెవ్వి?
ఉ) ఎపిఎస్ఐడిసి , ఎం .. 12-1-1996 తేదీ గల నెం .ఎఇ 2/ఎపిఎస్ఐడిసి/ 7774/జి.ఓ., డి.ఎ .లేఖ ద్వారా అట్టి ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని షెడ్యూలుస్డ కులాల వారు నిర్వహించలేరని స్పష్టంగా వ్రాసిన విషయం వాస్తవమేనా?
ఊ) అయితే, ఉన్నత కులాలకు చెందిన ప్రజలు అనుభవిస్తున్న సదరు ఎత్తిపోతల సాగు నీటి పథకంలో ఎస్.సి.లను చేర్చడానికి గల కారణాలేమిటి?

**శ్రీ జె.ఆర్.పుష్పరాజ్ :-**

అ) అకౌంటెంట్ జనరల్ ఆక్షేపణలను పంచాయితీ రాజ్ శాఖకు పంపడం జరిగింది. పంచాయితీరాజ్ శాఖ 18-7-2002 తేదీ గల నెం . 9327/డిఆర్ డి - 3/ఎ1/2002-3 లేఖ ద్వారా , ఈ ఎత్తిపోతల సాగునీటి పథకానికి కర్నూలు డిఆర్డిఏ వారు ఖర్చు చేసిన వ్యయాన్ని తెలియచేస్తూ, దీని వల్ల పేద ఎస్.సి.లకు సాగునీటి సదుపాయాలు సమకూర్చి, చక్కటి ఫలితాలను ఇస్తుందని అందుచేత ఈ వ్యయం మంచి ఫలితాన్ని ఇవ్వగలదని తెలియచేస్తూ, సవివరమైన సమాధానాన్ని ఏ.జి వారికి పంపడం జరిగింది. అంతేకాకుండా, 2000-01 సంవత్సరానికి కంట్రోలరు అండ్ ఆడిటర్ జనరల్ నివేదక నుండి ఈ పేరాను ఉపసంహరించవలసిందిగా కూడా వారు ఎ.జి. వారిని కోరడం జరిగింది.
ఆ ) అవునండీ. లబ్దిదారుల వివరాలు, ప్రతిపాదించిన ఆయకట్టు క్రింది విధంగా ఉన్నాయి.

| కులం | నెంబర్లు | ఆయకట్టు (ఎకరాల్లో ) |
|---|---|---|
| ఎస్.సి.లు | 192 | 503 |
| బి.సి.లు | 16 | 42 |
| ఓ.సి.లు | 19 | 55 |
| మొత్తం | 227 | 600 |

ఇ) 192 షెడ్యూల్డు కులాల లబ్ధిదారుల ప్రయోజనం కోసం కర్నూలులోని జిల్లా షెడ్యూల్డు కులాల లబ్ధిదారుల ప్రయోజం కోసం కర్నూలులోని జిల్లా షెడ్యూల్డు కులాల సర్వీసు సహకార సంఘం నుండి రూ. 17.00 లక్షల మార్జిన్ మనీని విడుదల చేయడమయింది.

ఈ ) అవునండీ. మరో ఎస్.సి. కార్పోరేషన్ పథకమయిన రూ. 4.79 లక్షల మొత్తాన్ని కాదురూ ఎత్తిపోతల పథకానకి వినియోగించడం జరిగింది. ఈ పథకాన్ని సత్వరమే పూర్తి చేయవలసిన అవసరం ఉన్నందున ఈ మొత్తాన్ని వినియోగించడం జరిగింది. అనంతరం ఈ మొత్తాన్ని తిరిగి సర్దుబాటు చేయడం జరిగింది.

ఉ) లేదండీ

ఊ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం. మారెప్ప : మేడమ్ స్పీకర్, నేను అడిగన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పకపోవడం నన్ను తీవ్రంగా బాధిస్తున్నది. టి.సాముల గూడూరు తుంగభద్ర నదిపై నిర్మించిన ఎత్తిపోతల పథకం సంబంధించి ఎ.జి. వారు ఒక రిపోర్టు ఇచ్చారు. దీనికి సంబంధించిన నిధుల్ని డైవర్ట్ చేసినట్లుగా అందులో చెప్పడం జరిగింది. వారు లేవనెత్తిన అభ్యంతరం ఏమిటంటే " in the absence of loan component release of subsidy of Rs.21.25 lakhs under Ganga Kaveri Yojana and another Rs.21.25 lakhs under Agriculture Department Saving Funds Scheme is contrary to the I.R.D.P. Guidelines. In anticipation of margin money and loan component the subsidy was released. The release of subsidy without loan component and margin money was irregular. " అని ఆడిట్ రిపోర్టులో లేవనెత్తడం జరిగింది. ఈ స్కీమ్‌ను 1994 వ సంవత్సరంలో శాంక్షన్ చేశారు. 1993వ సం .లో 10 లక్షల రూ. మార్జిన్ మనీ రిలీజ్ చేశారు. అంటే శాంక్షన్ చేయకముందే రిలీజ్ చేశారన్నమాట. ఆ చెక్ నంబర్లు 998564, తేది 31-7-93 మరియు 83465, తేది 31-7-93 ల ద్వారా ఆ 10 లక్షల రూ.లను రిలీజ్ చేశారు.

ఉ.10.00

ఆ పది లక్షల మార్జిన్ మనీలో రూ.4.57 లక్షలు రేగూరు స్కీముకు డైవర్టు చేశారు.

అలాగే, (ఇ) ప్రశ్నకు సమాధానం చెబుతూ ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని ఎస్‌సిలు నడపలేరని రాశారా అంటే లేదన్నారు. దానిలో చాలా అవకతవకలు జరిగాయి. ఈ పథకం ఎట్లా వుందంటే ''జలం ఉన్న వారిదే బలం అన్నట్లు, దోచుకున్న వారిదే దేశం'' అన్నట్లు ఉంది. ఆ విధంగా ఈ పథకం దారి మళ్లింది.

( అంతరాయం)

మంత్రి గారు జవాబిచ్చారు. నేను వన్‌బై వన్ అడుగుతున్నాను. రాక రాక నాకీ అవకాశం వచ్చింది.

మేడమ్ స్పీకర్ :- అడగండి. ఎవరు కాదన్నారు?

శ్రీ ఎం. మారెప్ప :- మేడమ్, ఈ స్కీములో ఎస్‌సిలు అనుభవిస్తూ వుంటే దీనిలో పట్టాదారు పాస్ పుస్తకాలు గాని, టైటిల్‌డీడ్సు గాని, ఫొటోస్, జిరాక్సు కాపీలు గానీ ఎండిఓ ఆఫీసు నుంచి గానీ, ఎమ్మార్వో సంతకాలు గానీ ఏవీ లేవు. పేర్లు మాత్రం ఎస్‌సిలవి. పొలాలు మాత్రం అగ్రకులాల వారివి. గతంలో కూడా కృష్ణను వేశారు. అప్పుడు పనికిరాని భూముల విషయంలో కమిషను వేశారు. దాని మీద యాక్షను తీసుకోలేదు. ప్రశ్న ఏమిటంటే, పట్టాదారు పాస్ బుక్స్ ఉన్నాయా? టైటిల్

డీడ్సు ఉన్నాయా? వాళ్ల యొక్క పేర్లు, జిరాక్సు కాపీలు, ఫొటోలు ఉన్నాయా? అగ్రిమెంటు ఎప్పుడు చేసుకున్నారు? ఎపిఐడిసి వాళ్లు చేశారా? డిఆర్‌డిఎ వాళ్లు చేశారా? ఎస్‌సి కార్పొరేషను వాళ్లు చేశారా? ఈ స్కీము వాళ్లు అనుభవిస్తున్నారా?

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :– మేడమ్ స్పీకర్, ఈ ఎత్తిపోతల పథకాన్ని 64.70 లక్షల వ్యయంతో 18–3–1993 సంవత్సరంలో మొదటిసారి మంజూరు చేయడం జరిగింది. తదుపరి, కాస్ట్ అంతా రివైజ్ చేసి, 16–3–94 న రూ.85 లక్షల వ్యయంతో చేపట్టే విధంగా రూపొందించడం జరిగింది. అందులో మార్జిన్ మనీ 20 శాతం అనగా రూ.17 లక్షలు. ఎస్‌సి లోన్ 30 శాతం. అంటే 25.50 లక్షలు. ఐఆర్‌డిపి సబ్సిడీ 50 శాతం అంటే రూ.42.50 లక్షలు. మొత్తం కలిపి రూ.85 లక్షలు పెట్టి, ఈ స్కీము రూపొందించడం జరిగింది.

మేడమ్ స్పీకర్, నేను సభ దృష్టికి తెచ్చేది, సాగునీటి కొరకు చేపట్టే పథకాల్లో at a stretch అన్నీ ఎస్‌సి ల్యాండ్సే ఉండవు. మధ్య మధ్య బిసి, ఓసిల ల్యాండ్సు కూడా ఉండటం సహజం. ఇక్కడ ప్రత్యేకంగా 227 మంది బెనిఫిషరీస్‌లో 192 మంది ఎస్‌సిలు ఉండటం జరిగింది. అంటే 600 ఎకరాలలో 503 ఎకరాలు ఎస్‌సి లకు చెంది వున్నాయి. ఇది rare occasion. It is an ideal scheme. గౌరవ సభ్యులు చెప్పినట్లు, ఏ.జి. ఆడిట్ రిపోర్టులో అబ్జెక్షన్సును పంచాయతీరాజ్ డిపార్టుమెంటుకు పంపించారు. ఐఆర్‌డిపి సబ్సిడీ రిలీజు చేశారు. ఎస్‌సి కార్పొరేషను నుంచి డబ్బు రిలీజు చేశారు. ఇది ఫ్రూట్‌ఫుల్ ఎక్స్‌పెండిచర్ కాదని కామెంట్సు అడిగితే ఎస్‌సి బెనిఫిషరీస్‌ని కవర్ చేశామని, ఇది ఫ్రూట్‌ఫుల్ ఎక్స్‌పెండిచరేనని పంచాయతీరాజ్ వారు రాశారు. అందువల్ల సిఎజి రిపోర్టు నుంచి ఈ కామెంట్సును తొలగించమని పంచాయతీరాజ్ డిపార్టుమెంటు వారు ఎజి ని కోరడం జరిగింది. ఇందులో ఈ ప్రాజెక్టు డిలే కావడానికి కారణం ఐఆర్‌డిపి సబ్సిడీ ప్యాట్రన్ మారింది మధ్యలో. సబ్సిడీ ఇచ్చే పరిస్థితి లేనపుడు జిల్లా కలెక్టరు ఒక డెసిషన్ తీసుకుని, 1998లో అగ్రికల్చర్ డిపార్టుమెంటు స్పెషల్ ఫండు నుంచి రూ.21.25 లక్షల ' గంగ – కావేరి యోజన ' కింద రూ.22.25 లక్షలు, మొత్తం రూ.42.50 లక్షలను సమకూర్చడం జరిగింది 1999లో. అదే మాదిరిగా ఎస్‌సి కార్పొరేషను నుంచి రూ. 17 లక్షలు జమ చేయడం జరిగింది. వీటితో ఈ పథకం చేపట్టి, వచ్చే నెలాఖరుకి, అనగా ఆగస్టు చివరికి ఫస్ట్ ఫేజ్ కంప్లీట్ చేసి, 450 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుంది.

శ్రీ ఎం. మారెప్ప :– ఈ ఎస్‌సి పథకంలో బిసిలను, ఓసిలను చేర్చాలని గైడ్‌లైన్సు ఉన్నాయా? అంబేద్కర్ ఎత్తిపోతల పథకం అన్న పేరు దీనికి పెట్టడం జరిగిందా? 80 శాతం ఓసీలు ఇందులో ఉన్న విషయం వాస్తవమా? ఈ సైట్ ఇన్స్‌పెక్షన్ కి పోతే ఈ పొలాలు ఎవరివని తెలిసింది? వాళ్లవి వుంటే డాక్యుమెంటేషను ఎందుకు చేసుకోరు? టైటిల్‌డీడ్సు , పట్టా పాస్ బుక్స్, ఫొటోస్ ఎందుకు పెట్టరు? సభాముఖంగా చెబుతారా?

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :– ఈ లిఫ్ట్ ఇరిగేషను స్కీములో ఎస్‌సిలు 83.83 శాతం పొలాన్ని కలిగివున్నారు. గౌరవ సభ్యులు అడిగేరు ఇది ' ఎలౌడా? ' అని అడిగేరు. It is allowed అని మనవి చేస్తున్నాను. లబ్ధిదారులందరినీ ఎమ్మార్వోలు థరోగా వెరిఫై చేయడం జరిగింది.

శ్రీ ఎం. మారెప్ప :– ఇది బి.వి. మోహనరెడ్డి గారి పథకం.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :– గౌరవ సభ్యులు ఆ విధంగా అభియోగం మోపడం మంచి పద్ధతి కాదు.

శ్రీ ఎం. మారెప్ప :– నేను ఛాలెంజ్ చేస్తాను. ఎస్‌సిలను మోసం చేస్తున్నారు.

శ్రీ బి.వి. మోహనరెడ్డి :– మినిస్టరు గారు చెప్పింది కరెక్టు . 83.83 శాతం ఎస్‌సిలున్నారు.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :– మేడమ్ స్పీకర్ ..

( అంతరాయం)

మేడమ్ స్పీకర్, లబ్ధిదారులను అందరినీ కూడా స్థానిక ఎమ్మార్వోలు థరోగా వెరిఫై చేయడం జరిగింది. వాళ్లందరూ ఎస్‌సి లని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ ఆడిట్ రిపోర్టులో ఏ.జి. కామెంట్సు ని కూడా పంచాయతీరాజ్ క్లియర్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. The A.G., has raised certain objections vide letter No.IAU/LA-BC Cell/2001/547, DT. 19-02-2002. If you allow me, I will read it out. ఆ లేఖ ద్వారా చెప్పారు. తమరు వింటే చదువుతాను.

మేడమ్ స్పీకర్ :– రాజశేఖరరెడ్డి గారూ మీరైనా మీ సభ్యులకు చెప్పండి. మినిస్టరు చెప్పేది వినమనండి. వినకపోతే ఎట్లా?

ఉ 10 . 10

మంత్రిగారు చెప్పేది మీరు వినండి . తరువాత కావాలంటే క్లారిఫికేషన్ ఇస్తారు .... ఎట్లాగండీ .

శ్రీ జె ఆర్ పుష్పరాజు : మేడమ్ స్పీకర్, ఎత్తిపోతల పథకం పూర్తి అయింది . ఆగస్టు నెలలో ఇనాగ్యురేట్ చేయడం జరుగుతుంది . ఫస్ట్ ఫేజ్ కంప్లీట్ అయింది . తద్వారా 450 ఎకరాలకు నీళ్లు అందించడం జరుగుతుంది . ఇందులో ఎలాంటి అవకతవకలు లేవు, ఆపాదించవద్దని గౌరవసభకు మనవిచేస్తున్నాను .

( శ్రీ ఎం మారెప్ప స్పీకరు పోడియం వద్దకు వచ్చారు )

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : మేడమ్ స్పీకర్ .....

మేడమ్ స్పీకర్ : ముందు మీ సభ్యులను వెళ్లి కూర్చోమనండి . ఏమిటండి ఇది .

( శ్రీ ఎం మారెప్ప తమస్థానానికి వెళ్లికూర్చున్నారు )

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : మేడమ్, మా సభ్యులు అడిగింది దళితుల పేరుతో అగ్రవర్ణాల వారు అనుభవిస్తున్నారు . ఇది చాలా అన్యాయం, దీనికి సంబంధించి ఎంక్వయిరీ వేయించండి . హౌస్‌కమిటీ గానీ మరొకటి గానీ కాదు . కలక్టరుతో ఎంక్వయిరీ చేయించమంటే గవర్నమెంట్ ముందుకు రాకపోతే ఎట్లా ? మీ కలక్టరుతోనే ఎంక్వయిరీ చేయించండి . చిన్న చిన్న వాటికి కూడా ప్రభుత్వం స్పందించకపోతే ఎట్లా ? ఎందుకు ఈ అసెంబ్లీ ?

శ్రీ జె ఆర్ పుష్పరాజు : మేడమ్ స్పీకర్, కలక్టరుగారు ఈ వర్క్స్ అన్నింటినీ ఇనస్పెక్ట్ చేశారు . చేసిన తరువాత మార్జిన్‌మనీ రు 11 .79 లక్షలు విడుదల చేయడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేశాను . ఎం ఆర్ వో క్యాస్ట్ సర్టిఫికెట్లు వెరిఫై చేశారు . కలక్టరుగారు థరోగా ఇనస్పెక్ట్ చేశారని గౌరవసభకు తెలియజేస్తున్నాను .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : స్కీము శాంక్షన్ చేసినప్పటి పరిస్థితి ఇప్పుడు లేదు . దళితుల పేర్లతో స్కీము శాంక్షన్ అయింది . ఈ రోజు ఆ పరిస్థితి లేదు కాబట్టి ఈరోజు ఉన్న పరిస్థితిని కలక్టరుగారితో ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను .

శ్రీ జె ఆర్ పుష్పరాజు : మేడమ్, ప్రస్తుతం ఉన్న కలక్టరుగారే వెరిఫై చేశారు . ఇనస్పెక్ట్ చేశారు . అవసరం అనుకుంటే మళ్లీ కలక్టరుగారితో ఇనస్పెక్షన్ చేయిస్తాను .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అవసరం అనే చెబుతున్నాము . చేయిస్తాము అని చెప్పండి . అవసరం అనుకుంటే ఏమిటి ? అవసరం అనే కదా అడిగింది .

శ్రీ జె ఆర్ పుష్పరాజు : ప్రస్తుతం ఉన్న కలక్టరుగారు ఇనస్పెక్ట్ చేశారు . మరల ఒకసారి వారితో ఇనస్పెక్ట్ చేయించడం జరుగుతుంది .

## చెయ్యేరుపై అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం

ప్రశ్న నెం . 89 (4543 – ఆర్ )

సర్వశ్రీ పి బ్రహ్మయ్య, ఎస్ ఏ ఖలీల్ భాషా, శ్రీమతి కె విజయమ్మ – గౌరవనీయులైన చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) చెయ్యేరుపై అన్నమయ్య ప్రాజెక్టును నిర్మించడం వల్ల పెనగలూరు, నందలూరు, రాజంపేట మండలాలలోని పల్లపు ప్రాంతాలలో రైతులు నీటి ఆధారపడే 24 వూట కాలువలకు, 6 చెరువులకు నీరు అందుతుండగా, కడప జిల్లాలోని 48 త్రాగునీటి పథకాలకు భూగర్భ జలాలు, క్షీణించిపోయిన విషయం వాస్తవమేనా ?

ఆ) జన్మభూమి కార్యక్రమంలో వేలాదిమంది రైతులు ఆ విషయాన్ని ప్రభుత్వదృష్టికి తెచ్చిన విషయం వాస్తవమేనా ?

ఇ) ఆ మూడు మండలాలలో భూగర్భ జల మట్టాన్ని పెంచడానికి , భూగర్భ ఆనకట్టలను నిర్మించాలనే ప్రతిపాదనలేవైనా కలవా ?

ఈ) అయితే, రైతులకు సహాయం చేసేందుకై వాటికి ఎప్పుడు మంజూరు చేస్తారు ?

**చిన్నతరహా సాగునీరు, భూగర్భ జల శాఖ మంత్రి ( శ్రీ కె ఇ ప్రభాకర్)**

అ) అవునండీ, భూగర్భ జలాలు నామమాత్రంగా తగ్గాయి .

ఆ) లేదండీ .

ఇ)    అవునండీ .

ఈ)    ఈ చెక్ డ్యాముల సవివరమైన దర్యాప్తును చేపట్టడమయినది . సాధ్యాసాధ్యాలను నిర్ధారించిన తరువాత అందుకు అవసరమైన ఆమోదాలను ఇవ్వడమవుతుంది . అయినప్పటికీ, దిగువ ప్రాంతాలలోని రైతుల ప్రయోజనాలను పరిరక్షించడమవుతుంది .

శ్రీ పి బ్రహ్మయ్య : అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన సమస్య . చేయ్యేరు నది నా నియోజకవర్గంలో అన్నమయ్య ప్రాజెక్టు కట్టకముందు 1406 సం . నుండి దాదాపు 72 వేల మంది రైతులు 30, 40 వూటకాలువల ద్వారా స్వాభావికంగా సేద్యం చేసుకుంటూ 50, 60 గ్రామాలు జీవనం సాగిస్తున్నారు . రాయలసీమలో జొన్న అన్నం, సజ్జ అన్నం ఉంటుంది గానీ చెయ్యేరు ప్రాంతంలో వూట కాలువ మూలంగా మూడు మండలాల్లో శాశ్వతంగా వరి పండుతుంది . ఇక్కడ కాలువలకు కరంటుగానీ ప్రభుత్వ సహకారం గానీ ఏమీ లేదు . స్వంతగా సంవత్సరానికి ఒకసారి చేసుకుంటూ ఉంటారు . అక్కడ ఉత్పన్నం అయే వాటర్ నాలుగు కిలోమీటర్ల పొడవునా 72 గ్రామాలకు త్రాగునీరుగా వాడుకుంటారు . ఈ ప్రాజెక్టు క్రింద 133 గ్రామాలలో చెయ్యేరు క్రింద వూటబావుల ద్వారా ఏర్పాటుచేయడం జరిగింది . పంచాయతీ రాజ్ మంత్రిగారు సమాధానంలో చెప్పింది కాంప్రహెన్సివ్ స్కీములు మూడు ఈ చెయ్యేరు పై ఆధారపడి వున్నాయి . అక్కడ వుండే ప్రజలు గత జన్మభూమిలో వేలాదిమంది మంత్రిగారికి రిప్రజెంట్ చేశారు . మంత్రిగారు ఎస్ ఇగారికి పంపారు . వేసవికాలంలోని మే, జూన్ మాసాలలో మూడు మండలాల్లోని 123 గ్రామాలకు మంచినీటి కోసం ఏదయితే రైతులకు ఉపయోగం కాకుండా డెడ్‌గా వున్న 1/2 టిఎంసి రెండుదఫాలుగా విడుదల చేయాలి . సోమశిల వాటర్ ఎం ఎస్ లెవెల్ 80 మీటర్లు దాటి వుండడం వలన నీటిని బ్యాలెన్స్ చేసేందుకు 4 భూగర్భ చెక్‌డ్యాంలు కట్టాలని 9 నెలల క్రితం ముఖ్యమంత్రిగారు కడప వచ్చిన సందర్భంగా రైతులు, అందరం విన్నవించాము . సబ్ సర్వే ఎగ్జామిన్ చేసి, దీనిని నిర్మించి వేసవికాలంలో శాశ్వత మంచినీటి నివారణకు అన్నమయ్య ప్రాజెక్టు 1/2 టిఎంసి నీళ్లతోవిడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను . జిల్లా కలక్టరు స్థాయిలో దీనికి జాప్యం జరుగుతున్నది . 4 చెక్ డ్యాంలు కడితే గానీ 133 మంచినీటి పథకాలు బ్రతకడం జరగదు . దీనిపై ఇప్పటికీ రు 18 కోట్ల పెట్టుబడి పెట్టారు . 256 హ్యాండ్ బోర్లు కూడా దీనిపై ఆధారపడి వున్నాయి . గత సంవత్సరం వేసవిలో కలక్టరు 27 లక్షలు ఖర్చుపెట్టి మంచినీరు ట్రాన్స్‌పోర్ట్ చేసిన పరిస్థితి ఉన్నది . శాశ్వత మంచినీటి పథకంగా మే, జూన్ మాసాలలో అన్నమయ్య ప్రాజెక్టు నుండి మంచినీటిని వదిలి క్రింద వున్న 132 గ్రామాలకు ఇచ్చిన వారవుతారని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . దీనిని ఎంతలోపల పూర్తి చేసేందుకు ఆదేశాలు ఇస్తారు చెప్పవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ కె ఇ ప్రభాకర్ : కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం లో చెయ్యేరు నదిపై అన్నమయ్య ప్రాజెక్టు నిర్మించిన తరువాత దిగువ ప్రాంతంలోని 41 కిలోమీటర్ల దూరంలో రాజంపేట, నందలూరు, పెనగలూరు మండలాల్లో 1 లక్ష 12 వేల మందికి త్రాగునీరు, సాగునీరు ఇబ్బంది అవుతున్న మాట వాస్తవం . ఈ ప్రాజెక్టు కట్టిన తరువాత క్రింద వున్న స్ప్రింగ్స్, కాలువలు, చెరువులకు నీళ్లు అందించే సప్లయి కాలువలు ఎండిపోయిన మాట వాస్తవం . వీటికి నీళ్లు అందించాలంటే రెలిజియస్ షెడ్యూలు దారా , అన్నమయ్య ప్రాజెక్టు ద్వారా మేజర్ ఇరిగేషన్ మంత్రిగారితో సంప్రదించి వారు కోరినవిధంగా అక్కడ వున్న రైతాంగానికి 1/2 టిఎంసి నీళ్లు అందించడానికి వీలుంటుందని సర్వే చేసి ఆ ప్రాంత రైతాంగాన్ని కాపాడడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ పి బ్రహ్మయ్య : మేడమ్, మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు ఇక్కడే వున్నారు . మేము మంచినీటికోసం అడుగుతున్నాము .

MADAM SPEAKER: Question No. 90(4549) is postponed at the request of the member.

## హైదరాబాద్‌లో ఎ.ఐ.సి.టి.ఇ. ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం . 90 – ఎ(5206–ఆర్)

శ్రీ పి మహేందర్ రెడ్డి (తాండూరు)– సాంకేతిక విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ?

అ) ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాదులో ఎ . ఐ . సి . టి . ఇ . ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైనా కలదా ?

ఆ) అయినచో, బెంగుళూరు, (కర్ణాటక ) చెన్నయి ( తమిళనాడు ) లలో ఏర్పాటు చేసిన విధంగా ఎప్పటిలోగా దానిని ఇక్కడ ఏర్పాటు చేస్తారు ?

**సాంకేతిక విద్యా శాఖ మంత్రి ( శ్రీ ఎం దామోదర రెడ్డి )**

అ, ఆ) రాష్ట్రాలలో తమ ప్రాంతీయ కార్యాలయాలను ప్రారంభించేందుకు కొత్తఢిల్లీలోని ఎ ఐ సి టి ఇ నియంత్రణ సంస్థగా వున్నది . అయితే, హైదరాబాదులో ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించడానికి వసతిని సమకూర్చవలసిందని ఎ ఐ సి టి ఇ చేసిన అభ్యర్థన మీద, తమ క్యాంపస్‌లో 700–1000 చదరపు అడుగుల వసతిని సమకూర్చవలసిందని జలహర్‌లాల్ నెహ్రూ టెక్నోలాజికల్ యూనవర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను కోరడం జరిగింది . జె . ఎన్ .టి .యు . వైస్ ఛాన్సలర్ అట్టి వసతిని సమకూర్చేందుకు అంగీకరించారు . ఈ విషయం ఎ ఐ సి టి ఇ పరిశీలనలో వున్నది .

శ్రీ పి మహేందర్ రెడ్డి : అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రంలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల కంటే ఎక్కువగా ఇంజనీరింగ్ కాలేజీలు రావడం జరుగుతున్నది . ఇంజనీరింగ్ కాలేజీలతో పాటు ఎంబిఏ, ఎంసిఏ వంటి కాలేజీలు కూడా వస్తున్నాయి . ఎ ఐ సి టి ఇ ప్రాంతీయ కార్యాలయం కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో ఉన్నాయి . ఆంధ్రరాష్ట్రంలో కూడా పెట్టవలసి ఉంది . కాలేజీలు నడిపే మేనేజిమెంట్స్‌కు ఇబ్బంది కలుగుతున్నది కాబట్టి ప్రాంతీయ కార్యాలయం త్వరలోనే ఏర్పాటుచేయాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

ఉ.10.20

శ్రీ ఎ.వివేకానంద రెడ్డి (నెల్లూరు): నమస్కారం మేడమ్. అధ్యక్షా, ఇప్పుడున్న విద్యా విధానంలో నేషనల్‌గా కాని, ఇంటర్నేషనల్‌గా కాని చాలా త్వరితగతిన మార్పులు వస్తున్నాయి. వాటిని మనం సమన్వయం చేసుకోవలసిన అవసరం వుంది. ప్రతి స్టేట్‌లోనూ వుండే డిఫరెన్సెస్ వల్ల ఒక బ్యాచ్ ఎప్పుడూ లాస్ అవుతోంది. ఇంటర్నేషనల్ స్థాయికి దీటుగా ఇది వుండాలంటే, రీజినల్ ఆఫీసెస్ ఏర్పాటు చాలా అవసరం. బెంగుళూరులో వున్న ఎ.ఐ.సి.టి.ఇ. రీజినల్ ఆఫీస్ కర్నాటక, కేరళ రాష్ట్రాలను కవర్ చేస్తుంది. చెన్నైలో వున్న రీజినల్ ఆఫీస్ తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాలను కవర్ చేస్తుంది. దానివల్ల మనకు టైమ్ చాలా డిలే అవుతోంది. యూనివర్సిటీల డవలప్‌మెంట్‌కు కాని, ప్రొఫెషనల్ కోర్సెస్ ఎక్స్‌పర్ట్స్‌తో అగ్రిమెంట్స్ చేసుకోవడానికి కాని, మనకు చాలా టైమ్ పడుతోంది.

ఇక్కడ కనుక రీజినల్ ఆఫీస్ వుంటే, ఎ.ఐ.సి.టి.ఇ. వారికి ప్రొఫెషనల్స్‌కు ఇంటరాక్షన్స్ బాగుండి, నూతన విధానాలను రూపొందించువకోవచ్చు. అం దుకని మీద్వారా మంత్రిగారిని స్పెసిఫిక్‌గా అడిగేది, దీనిని ఎప్పుడు ప్రారంభిస్తారు ? గత 2 సంవత్సరాలుగా ఇదే రకమైన మాట వినవస్తోంది, కాని ఈ రోజు వరకు రీజినల్ ఆఫీసెస్ స్టార్ట్ కాలేదు. అందువల్ల ఎప్పటిలోగా స్టార్ట్ చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.దామోదర్ రెడ్డి : అధ్యక్షా, ఎ.ఐ.సి.టి.ఇ. రీజినల్ సెంటర్‌ను మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందుకు వచ్చి 2001, ఫిబ్రవరిలో ఎ.ఐ.సి.టి.ఇ. వారిని సంప్రదించడం జరిగింది. ఎ.ఐ.సి.టి.ఇ. వారు హైదరాబాదులో 700 నుంచి 1000 గజాల స్థలంలో బిల్డింగ్‌ను ప్రొవైడ్ చేయగలిగితే పరిశీలిస్తామని చెప్పడం జరిగింది. అందుచేత జె.ఎన్.టి.యు వారు యూనివర్సిటీ కౌన్సిల్‌లో ఒక రిజల్యూషన్‌ను పాస్ చేసి ఎ.ఐ.సి.టి.ఇ. వారికి పంపించడం జరిగింది. వారు దానిని వీలైనంత త్వరలో ప్రారంభించడానికి పరిశీలన చేస్తున్నారు.

## పట్టు గుడ్లకు గిట్టుబాటు ధర

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.90-బి(5208-హెచ్)

సర్వశ్రీ ఎన్.రఘువీరా రెడ్డి (మడకసిర), జక్కంపూడి రామమోహన్ రావు(కడియం), డా.ఎం.తిప్పేస్వామి, పి.వేణుగోపాల రెడ్డి(రాయదుర్గ్), జె.సి.దివాకర రెడ్డి, శ్రీమతి జి.కుతూహలమ్మ (వేపంజేరి)- చిన్నతరహా సాగునీరు, భూగర్భ జల అభివృద్ధి పట్టు పరిశ్రమ శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) మల్బరీ ధర పట్టు గుడ్లు కిలో ఒక్కింటికి రు.60/- లకు పడిపోయిన విషయం వాస్తవమేనా ?
ఆ) చైనా సిల్క్ దిగుమతి వల్ల ధరలు పడిపోయిన విషయం వాస్తవమేనా ?
ఇ) అయినచో, రైతులకు గిట్టుబాటు ధరను ఇచ్చుటకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవి ?

**శ్రీ కె.ఇ. ప్రభాకర్ :-**

అ) అవునండీ
ఆ) అవునండీ
ఇ) శిల్క్‌పై దిగుమతి సుంకాన్ని 44 శాతం పెంచేందుకు ముడి శిల్కు దిగుమతిని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలను తీసుకుంటున్నది.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : మేడమ్, మంత్రిగారు మొదటి రెండు ప్రశ్నలకూ 'అవును', 'అవును' అన్నారు. ఆ రెండింటికీ 'అవును' అని ఒప్పుకుంటూనే, మూడవ ప్రశ్నకు వచ్చేసరికి 44 శాతానికి ఇంపోర్ట్ డ్యూటీ పెంచమని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగినట్లుగా మంత్రిగారు చెప్పారు. నాకనిపిస్తోంది, ప్రభుత్వానికి అవగాహనా లోపం వున్నట్లుగా స్పష్టంగా కనపడుతోంది. కేవలం ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు, యావత్ భారతదేశంలో 25 లక్షల చిన్న, సన్న, మధ్య తరహా రైతుల కుటుంబాలు ఈ పరిశ్రమపై ఆధారపడి వున్నాయి. ఈ రోజు వీరందరూ కూడా ఈ పట్టుగూళ్ల ఉత్పత్తి వృత్తిని ఒదులుకునే దయనియమైన స్థితికి వచ్చారు.

ఈవాళ ఒక క్రాప్‌ను రైతు తీసుకోవాలంటే, రు.12,225 ఖర్చవుతోంది. కాని ఈవాళ వున్న రేటు కిలోకు రు.60 మాత్రమే. కనీసం కిలోకు రు.70 చొప్పున వేసుకున్నా కూడా ఒక పంటకు రైతుకు రు.7,000 వస్తుంది. ఆ రకంగా లెక్క వేస్తే, ఒక పంటకు, ఒక రైతుకు రు.5,225 నికరమైన నష్టం వస్తోంది. ఇదీ ఈ రోజు వున్న పరిస్థితి. దీనికి గల కారణాలను మంత్రిగారు ఒప్పుకున్నారు. ఈరోజు మనం ఇంపోర్ట్ ఎక్కువ చేసుకోవడంవల్ల, స్మగ్లింగ్ ఎక్కువ కావడంవల్ల, ఇంపోర్ట్ డ్యూటీ తక్కువగా వుండడవల్లనే ఈ విధంగా జరుగుతోందని వారు ఒప్పుకున్నారు.

నేను మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. మీ చేతులలో వున్నది ఇది ఒక్కటే కాని, మిగిలినవన్నీ కేంద్ర ప్రభుత్వంతో ముడిపడి వున్నాయి. జరిగిన తప్పేమిటంటే, దీనిని ఓపెన్ జనరల్ లైసెన్సింగ్ క్యాటగిరీ క్రింద పెట్టడం జరిగింది, అందుచేత దానిని డిలీట్ చేయవలసిన అవసరం వుంది. మంత్రిగారు 44 శాతానికి డ్యూటీని పెంచేందుకు వ్రాసామని అన్నారు. కాని అది సరిపోదు, 100 శాతానికి తక్కువ కాకుండా డ్యూటీ విధిస్తే కాని 25 లక్షల పట్టుగూళ్ల కుటుంబాల వారికి న్యాయం జరగదు.

విపరీతంగా జరుగుతున్న స్మగ్లింగ్‌ను మీరు వార్‌ఫుట్ మీద ఆపవలసిన అవసరం వుంది. అట్లాగే, యాంటీ డంపింగ్ విజిలెన్స్‌ను యాక్టివేట్ చేయవలసిన అవసరం వుంది. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వంతో ముడిపడి వున్నాయి. ముఖ్యమంత్రి గారు కూడా, 'మీరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు, నేను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, డ్యూటీని పెంచి, సెరికల్చర్‌ను డవలప్ చేస్తాను' అని చెప్పారు. రైతులు రాస్తారోకోలు చేసారు, రైలు రోకోలు చేసారు, వారు అరెస్ట్ అవుతున్నారు. హిందూపూర్‌లోను, మంత్రిగారి జిల్లా అయిన ఆత్మకూరులోనూ నిన్న రైతులు ధర్నాలు చేసారు.

కర్నాటక ముఖ్యమంత్రి గారు, వారి అసెంబ్లీలో ఈప్రస్థావన వచ్చినపుడు చెప్పారు. 'నేను ప్రధాన మంత్రి గారి దగ్గరకు నేరుగా వెళ్లి, డ్యూటీని 100 శాతం మేరకు పెంచమని అడుగబోతున్నాను' అని చెప్పారు. నేను కూడా అడిగేది, మీరు రెండు లెటర్స్ వ్రాసారు, అది సరిపోదు. చిత్తూరు జిల్లా, అనంతపురం జిల్లాలలో ఎక్కువగా దీని మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. మీరు పర్సనల్‌గా ప్రధానమంత్రి గారితో ఈ ఇష్యూ తీసుకుని 100 శాతం డ్యూటీని పెంచే విధంగాను, ఓపెన్ జనరల్ లైసెన్సింగ్ క్యాటగిరీ నుంచి దీనిని డిలీట్ చేసే విధంగానూ, స్మగ్లింగ్‌ను ఆపే విధంగానూ కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా చూడాలి. అందుకు మీరు స్వయంగా ప్రధాన మంత్రి గారిని కలవాలి.

తరువాత ఈ రోజు మల్బరీ గుడ్లకు కిలోకు రు.150/- చొప్పున రేటు వస్తేనే కాని, రైతుకు గిట్టుబాటు కాదు. కనీస మద్దతు ధర రు.150/- లకు తక్కువ లేకుండా చూడవలసిన అవసరం వుంది. ఇది కొత్తగా వుండేది కాదు. లాస్ట్ సీజన్‌లో రు.170/-, రు.180/- కిలో గుడ్లు రేటు వుంటే, ఇప్పుడు అది రు.60, రు.70 లకు పడిపోయింది. అందువల్ల మీరు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రు.170/- లకు తీసుకు రండి, లేదంటే, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కనీస మద్దతు ధర రు.150 ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : మంత్రి గారిని రిప్లయ్ ఇవ్వనివ్వండి, ఆయన ఏమి చెబుతారో చూసి, సరియైన జవాబు రాకపోతే అడుగుతాను.

శ్రీ సి.సి. వెంకటరాముడు(హిందూపూర్) : అధ్యక్షా, ఈ పట్టు పరిశ్రమ ముఖ్యంగా అనంతపురం రైతాంగాన్ని ఆదుకునే అత్యంత ప్రాముఖ్యత కలిగిన పంట. ఆ పంట గురించి ముఖ్యంగా ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని పట్టు రైతుల కోసం హిందూపురంలో పట్టు రీసెర్చ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసారు. హై ఈల్డింగ్ వెరైటీలైన హేమావతి, స్వర్ణాంధ్ర,

ఎస్.ఎం.వంటి వాటిని పూర్తి స్థాయిలో రైతులకు పంపిణీ చేసి రైతులను ఆదుకోవడం జరుగుతోంది. ఆధునిక పద్ధతులలో రీసెర్చ్ ఇన్స్టిట్యూట్స్ రూపొందించిన వెరైటీలను గ్రామాలకు సరఫరా చేయడం జరుగుతోంది. రైతులకు రు.22,500 సబ్సిడీ ఇవ్వడం కూడా జరుగుతోంది. అయితే ఈ రోజు సిల్క్ ఇంపోర్ట్ రావడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాని గురించి ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రి గారితో మాట్లాడానని చెప్పడం జరిగింది. అలాగే, దిగుమతి సుంకాన్ని 30 శాతం నుంచి 44 శాతం వరకు పెంచేందుకు లేఖ వ్రాయడం జరిగిందని మంత్రి గారు చెప్పినప్పటికీ, దానని ఇంకా పెంచి రైతాంగాన్ని ఆదుకోవాలని, ముఖ్యమంత్రి గారు దీనిపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

హై ఈల్డింగ్ వెరైటీస్‌ను హిందూపూర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ద్వారా రైతాంగానికి ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఖచ్చితంగా హై ఈల్డింగ్ వెరైటీస్‌ను రైతాంగానికి నూటికి నూరు శాతం అందేటట్లుగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుతున్నాను. క్రాస్ బ్రీడ్ వెరైటీస్ వల్ల నూరు గుడ్లకు 25 నుంచి 35 కె..జి.లు మాత్రమే వచ్చి రైతాంగం చాలా నష్టపోతున్నారు కాబట్టి హేమావతి, స్వర్ణాంధ్ర వంటి హై ఈల్డింగ్ వెరైటీలను అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

పాడి పరిశ్రమ, పట్టు పరిశ్రమ అనంతపురం జిల్లాకు అత్యంత ముఖ్యమైనవి కనుక ఈ రెండు విషయాలపై ముఖ్యమంత్రి గారు దృష్టిని కేంద్రీకరించి ఇంకా త్వరితగతిన హై ఈల్డింగ్ వెరైటీలను రైతాంగానికి అందజేయాలని కోరుతున్నాను. ఎస్.ఎం., 2/2, 3/3 వైరైటీలను త్వరితగతిన రైతాంగానికి అందేటట్లుగాను, గ్రామ గ్రామంలో ఈ రీసెర్చ్ ఫలితాలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

డా. జి.కుతూహలమ్మ ః అధ్యక్షా, అనావృష్టికి గురవుతున్న రాయలసీమ జిల్లాలలో సెరికల్చర్ పరిశ్రమ బాగా వుంది. సిల్క్, మిల్క్ అనే పథకం, రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకం.
ఉ.10.30

ఇప్పుడు సంక్షోభంలో పడిపోయింది. 'స్వర్ణాంధ్ర' అనే పట్టు గుడ్డుని తీసుకు వచ్చామని చెప్పారు. అది వచ్చిన తరువాత, మామూలు దిగుబడి కూడా రావడం లేదు.

శిల్కు పరిశ్రమ అభివృద్ధికి గాను కొంత మంది అధికారులకు ట్రెయినింగ్ ఇప్పించే నిమిత్తం చైనా లాంటి దేశాలకు పంపించారు. వారు పట్టుగుళ్ల సాగు విధానం, మార్కెటింగ్‌లో శిక్షణ గైకొని వచ్చిన పిమ్మట వారిని వేరే శాఖలకు పంపించడం జరిగింది. ఎంతో సొమ్ము ఖర్చు చేసి విదేశాలకు పంపించిన వారి సేవలను ఈ శాఖలోనే ఉపయోగించుకొనే విధంగా చర్యలు గైకొనాలని మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ఎస్.పార్థసారధి (కదిరి):- రాయలసీమ జిల్లాలో వేరుశెనగకు ప్రత్యామ్నాయంగా ఈ సెరీకల్చర్ గత రెండు దశాబ్దాలుగా అభివృద్ధి చెందుతోంది. దురదృష్ట వశాత్తు ప్రస్తుతం గిట్టుబాటు ధరలు రాక, రాయల సీమ రైతాంగం ఇబ్బంది పండుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇంపోర్టు డ్యూటీని పెంచాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. మేము చైనా వెళ్లినప్పుడు కొన్ని విషయాలు తెలుసుకొన్నాము. అక్కడ 20 సంవత్సరాల క్రితం ఎక్కడైతే ఈ సెరేకల్చర్ పంట పండించారో, నేటికి అదే ప్రాంతములో, అదే పద్ధతిలో పంటని పండించి, రెండింతల దిగుబడిని సాధించారు. కాబట్టి ఇక్కడ ఉన్న రిసెర్చ్ స్టేషన్‌కి ఫండింగ్ ఎక్కువగా ఇచ్చి అభివృద్ధి చేయాలి. కదిరి, చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఈ పంట ఎకువగా వస్తోంది. మార్కెటింగ్ నిమిత్తం కర్నాటకలోని శిట్టగడ్డ, చిక్‌బళ్లాపూర్ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. దీని వల్ల 8శాతం ట్యాక్స్ రెవెన్యూని కోల్పోతున్నాము. వీరికి సరైన సదుపాయాలు కల్పించకపోవడం వల్ల, మధ్యదళారులు రైతులను వీరు విపరీతంగా లూటీ

చేస్తున్నారు. కాబట్టి మార్కెటు సదుపాయాలు కల్పించాలి. కదిరిలో అగ్రికల్చర్ మార్కెట్ యార్డు, సెరీకల్చర్ మార్కెట్ యార్డులు ఉన్నాయి. వాటిని స్ట్రీమ్‌లైన్ చేసి ఫండ్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

డా. ఎమ్.తిప్పేస్వామి:- అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో రైతులు మల్బరీ సాగు చేస్తున్నారు. నేడు మల్బరీధర, పట్టు గుడ్డు ధర విపరీతముగా తగ్గడం వల్ల రైతులు ఇబ్బందులని ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రధాన కారణం చైనా నుంచి సిల్క్ ఇంపోర్టు చేసుకోవడం అని తెలియజేస్తున్నాను. లోకల్‌గా ఉండే డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న అవినీతి అవకతవకల వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. పట్టు గుడ్ల ఉత్పత్తిలో నాణ్యత లేకపోవడం వల్ల, గ్రేనేస్‌లో ఉత్పత్తి చేసి రైతులకు సరఫరా చేయడం వల్ల నూటికి 50 మంది రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. ఆ గ్రేనేస్‌లో ఉన్న డిపార్ట్‌మెంట్ అధికారులను సక్రమంగా పనిచేయకపోతే చర్యల గైకొంటామని చెప్పి, మంచి గుడ్లు ఉత్పత్తి చేసి, రైతులకు ఇచ్చే కార్యక్రమాన్ని చేయాలని కోరుతున్నాను. షెడ్స్ నిర్మాణంలోనూ, రైతులకు అందించే ఆఇతర సౌకర్యాల్లోనూ, అవినీతి చోటుచేసుకోకుండా ఉండడానికి ఈ శాఖపై అన్ని విధాలుగా విచారణ జరిపి రైతులను కాపాడాలి.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, విద్యుత్ కోత వల్ల, చెట్లు ఎండిపోయి, ఎండిపోయిన ఆకులను వీటికి ఆహారంగా వేయడం వల్ల అవి తిని చనిపోతున్నాయి. దీని వల్ల రైతులకు నష్టం జరుగుతోంది. ఆ రకంగా పట్టుపురుగులకు అన్యాయం జరుగుతోంది. రెండవ విషయమేమంటే, దిగుబడి సుంకానికి సంబంధించి కొన్ని అదనముగా చయడం వల్ల ఉపయోగం జరుగుతుంది. అనంతపూర్ జిల్లాలోని రైతులు ఆందోళనలో ఉన్నారు. రైతులు రెల్ రోకో చేస్తున్నారు. వీరి ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాల్సినదిగా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

శ్రీమతి ఆర్. శోభ :- అధ్యక్షా, ఈ మధ్య కాలంలో పట్టు గుడ్ల రేటు బాగా పడిపోయింది. చైనా శిల్క్ రాష్ట్రములో దిగుబడి కావడం వల్ల మల్బరీ రైతులు, పట్టు పరిశ్రమలో ఉన్న రైతులు ఇబ్బంది పాలౌతున్నారు. చైనా సిల్క్ దిగుమతి అయ్యే విధానములో డ్యూటిని ఎక్కువగా ఇంపోజ్ చేసే విధంగా , మ్యుమంత్రి గారు కేంద్ర ప్రభుత్వముతో మాట్లాడాలని కోరుతున్నాను. మల్బరీ బాగా తక్కువ ధరతో గుడ్ మేనేజింగ్ ప్రాక్టీసెస్ చేయాలి. కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ తగ్గించే విధంగా రైతులకు ట్రెయినింగ్ ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్):- అధ్యక్షా, పట్టు పరిశ్రమలో మన రాష్ట్రం రెండవ స్థానములో ఉండేది. ఇప్పుడు ఏ స్థానంలో ఉందో నాకు తెలియదు. వర్షాభావం ఉన్న ప్రాంతాల్లో తక్కువ నీరు అవసరమున్న పంటలను వేసుకొంటున్న ఈ తరుణంలో ఎంతో చక్కగా ఉన్న మల్బరీ, సిల్క్ ఇండస్ట్రీ డెవలప్ అవుతున్నాయి. ఈ పరిశ్రమ కేవలం చిత్తూరు, అనంతపూర్ జిల్లాల్లోనే కాకుండా, రాష్ట్ర వ్యాప్తముగా తెలంగాణాలోని, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల రైతులు నేడు వైపు ఆకర్షితులౌతున్నారు. ఈ తరుణంలో, ఈ పరిశ్రమ దెబ్బతినడం బాగాలేదు. ఇది పెరినియల్ ప్రాబ్లంగా తయారౌతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకొన్నా కూడా అది సక్రమంగా జరగకపోవడానికి దీంట్లో చాలా లూప్‌హోల్స్ ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ పరిశ్రమ విషయమై శ్రద్ధ తీసుకోవాలి. ఓ.జి.ఎల్.(ఓపెన్ జనరల్ లైసెన్సింగ్ ) నుండి దీనిని తీసివేసి, మనం పటిష్టపరిస్తే దీన్ని ఆల్టర్నేటివ్ క్రాప్ క్రింద చేయడానికి అవకాశం ఉంది. ప్రొవైడెడ్, మనం వారికి ఆ సెక్యూరిటీ ఇవ్వాలి. ఇప్పుడు దేశంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా వంద శాతం ట్యాక్సేషన్ కంటే ఓ.జి.ఎల్ నుండి తీసేసి, ట్యాక్సేషన్ మరింత ఎక్కువ చేసి చేయాలని తెలియజేస్తున్నాను. దీనికి నీరు తక్కువగా అవసరమౌతుంది. Indian Silk is known for its popularity. కనుక ఇటువంటి చర్యలైనా ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి తీసుకొంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఇటీవల కాలంలో ఇంపోర్టు డ్యూటిని తగ్గించడం వల్ల, స్మగ్లింగ్ ద్వారా రావడం వల్ల, చైనా దేశంలో సిల్క్ చాలా తక్కువ కాస్ట్‌కి రావడం వల్లగానీ, మన రాష్ట్రంలో , దేశంలో సిల్క్ యొక్క డిమాండ్ తగ్గింది. రైతులు నష్టపోయే పరిస్థితికి వచ్చారు. సెరీ కల్చర్ మన రాష్ట్రములో చూస్తే 1,30,635 ఎకరాల్లో ఉంది. కర్నాటక రాష్ట్రం తరువాత మన రాష్ట్రములోనే ఎక్కువగా ఉంది. అనంతపూర్ జిల్లా 52091 ఎకరాల్లోనూ, చిత్తూరుజిల్లాలో 45559 ఎకరాల్లోనూ, కరీంనగర్‌లో 1515 ఎకరాలు, మిగిలిన చోట్ల వెయ్యి ఎకరాలలోపు ఉంటుంది. కడప జిల్లాలో 5028 ఎకరాలు, కర్నూలులో 6548 ఎకరాలలో ఈ సెరీకల్చర్ సాగు ఉంది. ఈనాడు రాయలసీమ ప్రాంతంలో ఎక్కువగా కాన్‌సెన్‌ట్రేషన్ కాబడి ఈ పరిశ్రమ ఉంది. దీన్ని అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్నాము. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు నా దృష్టికి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వానికి నేను లేఖలు వ్రాశాను, ఫోన్‌లో సంప్రతించాను. నేను గతంలో ఢిల్లీ వెళ్లినప్పుడు అక్కడ ఉన్న టెక్స్‌టైల్స్ మంత్రి గారితో మన రాష్ట్రంలో సెరి కల్చర్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, రోజు రోజుకి పడిపోతున్న రేట్ల గురించి, వారు చేస్తున్న ఆందోళన గురించి ప్రస్తావించాను. కంపారెటీవ్ డేటాని ఇచ్చాను. ఆయన ఫైనాన్స్ మంత్రి గార్కి రికమండ్ చేస్తూ పంపించారు. ఫైనాన్స్ మినిస్టర్‌తో మాట్లాడినప్పుడు, రేటు బాగా పెరుగుతోందని, అలా పెరగడం వల్ల కొంత మంది నష్టపోతారని, ఎంప్లయిమెంట్ దెబ్బతింటుందని, ఇండస్ట్రీ దెబ్బతింటుందని చెప్పారు. నిన్న కూడా డేటా తీసుకొని వెళ్లాను. ఒకసారి డిఫరెంట్ టైమ్స్‌లో ఉన్న రేట్లని పరిశీలించినట్లయితే, రూ. 1271లు సిల్క్ అమ్మిన రేట్లు ఉన్నాయి. కకూన్సు మంచి రేటుకి అమ్మడం జరిగింది. ఇటీవల కాలంలో నీటి రేటు రూ.93,88,85 లకు పడిపోయింది. ఈ మొత్తం డేటానంతటిని తీసుకువెళ్లి చెప్పాను. ఆయన పార్లమెంట్ హౌజ్‌లో ఉన్నారు. ఆయన గురించి సా. 5.00 గంటల వరకు వెయిట్ చేసి, ఆయన వచ్చిన తరువాత ఎక్స్‌ప్లేన్ చేశాను. వారి ఆఫీసర్లు ఇవి తగ్గిస్తే ఇండస్ట్రీ బాగా దెబ్బతింటుందని చెప్పారు. రైతులు పూర్తిగా నష్టపోతున్నారని, ఎట్టి పరిస్థితులో ఇది చేయడం సబబుకాదని చెపితే, ఒరిజినల్ రేటు తీసుకురావడానికి ఆయన ఒప్పు కొన్నారు. అంటే 40 శాతంకి పెంచి, అంటే,44 శాతంకి వస్తుంది. ఈ విషయంలో గట్టిగా మాట్లాడిన తరువాతే వారు చేశారు. ఇది రివైవ్ అయిన తరువాత మళ్లీ కావాలంటే మిగతా విషయాలు వారితో మాట్లాడదాము. కొకూన్స్ విషయంలో తప్పక పాత రేట్లు వస్తున్నాయి. సెరీకల్చర్ శాఖ విషయం చెప్పారు. దీన్ని స్ట్రీమ్‌లైన్ చేయాల్సిన అవసరం ఉంది. ఈ విషయంపై కాన్‌సన్‌ట్రేషన్ చేస్తున్నాము. నా నియోజకవర్గమైన కుప్పంలో 20 వేల ఎకరాల్లో సెరీకల్చర్ సాగు ఉంది.

ఉ.10.40

లక్షా ముప్పై వేల ఎకరాలలో నా నియోజకవర్గంలో 20 వేల ఎకరాలు ఉంది. ఆ విధంగా బాగా డెవలప్ చేశాము. చేసిన తర్వాతే ఈ సమస్యలు వచ్చాయి. ఇప్పటికి కూడా మనం సిల్క్ గానీ, కకూన్స్ గానీ ఇంపోర్ట్ చేస్తున్నాము. దాని పైన ఎప్పటికప్పుడు మనం చెక్ చేసుకోకపోతే ప్రమాదం వస్తుంది.

ఇంతకు ముందు శ్రీనివాస్ గారు చెప్పినట్లు ఆల్టర్నేట్ క్రాప్ కింద ఇంపోర్ట్స్ అన్నీ కూడా సబ్‌స్టిట్యూట్ కింద పోయే అవకాశం ఉంది. దీనిని డెవలప్ చేసుకోవలసిన అవసరం ఉంది. అదే విధంగా రీలింగ్ గానీ, ట్విస్టింగ్ గానీ అన్నిటికీ మనం పోగలిగితే , ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ మనకు పెద్ద ఎత్తున వస్తుంది. దాని మీద మనం కాన్సెంట్రేట్ చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి ఈ సెక్టారు పైన ఏ విధంగా శ్రద్ధ తీసుకోవాలో అన్ని విధాలుగానూ మేము శ్రద్ధ తీసుకుని ప్రయత్నాలు చేస్తున్నామని మరొకసారి తెలియజేసుకుంటున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇప్పుడు 44 శాతం పెంచడానికి అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే 35 శాతం ఉంది. ఒరిజినల్‌గా కకూన్స్ రేటు సుమారు రూ. 106 ఇప్పుడు ఉంది. వెనుకబడిన జిల్లాలైన అనంతపురం, చిత్తూరులలో మాత్రమే ఇది సాగు అవుతున్నది . దీని వల్ల ఇన్‌డైరెక్ట్‌గా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందింది. ఆ కకూన్స్ వదలి పెట్టిన దానిని పశువులకు దాణాగా వేయడం వల్ల, పశువులకు బలవర్ధకమైన దాణాగా ఉండి,

అది ఇంప్రూవ్ అయిన పరిస్థితులలో ఇప్పుడు దీనిని 44 శాతం పెంచడం వల్ల ఎంత మనకు వస్తున్నదో దయచేసి ఒకసారి మీరు ఆలోచన చేయాలి. అంటే ఈ రోజు మార్కెట్‌లో రేటు రూ. 60 ఉంది. అంటే 44 శాతం పెంచడం వల్ల పెరిగేది ఇంకో రూ. 15 లేక రూ. 20 మాత్రమే. ఆ విధంగా ఏ పరిస్థితిలోనూ ఇది వంద రూపాయలు దాటదు.

అంతేగాకుండా ముఖ్యమంత్రి గారు ఇతర దేశాలు, ఇతర దేశాలు అంటారు. మరీ ముఖ్యంగా చైనా, సింగపూరు, అమెరికా అని ప్రతిసారీ చెబుతూ ఉంటారు. అక్కడ ఇలాంటి పరిస్థితి వచ్చినపుడు ప్రభుత్వం ముందుకు వచ్చి సబ్సిడీ ఇచ్చి, ప్రభుత్వమే అమ్మించిన పరిస్థితులు ఉన్నాయి. మరి మన రాష్ట్రంలో ఈ రోజు రూ. 60 లేక రూ. 70 వచ్చిన పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోతే ఈ రైతాంగం ఏమైపోతుంది? ఇవి అసలే వెనుకబడ్డ జిల్లాలు . ఇక్కడ దుర్భరమైన దారిద్ర్యం ఉంది. అలాంటపుడు ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చైనా సరే , దానికి ఎక్కువ రేటు ఇచ్చి, వాళ్లు బయట మార్కెటులో అమ్మే విధమైన ప్రయత్నాలు చేయాలి. అంతేగానీ 44 శాతం పెంచాము అని ముఖ్యమంత్రి గారు సంతోషపడితే ఇక మనం ఏ చేయలేము. దీనిని 100 శాతం పెంచవలసిన అవసరం ఉంది.

ఇప్పటికే మనకు డబ్ల్యుటిఓ లో ఉన్నా కూడా 300 శాతానికి పెంచడానికి అవకాశం ఉన్నప్పుడు మనం ఎందుకు 100 శాతానికి తీసుకు రాలేకపోతున్నామో మాకు అర్థం కావడం లేదు. అంతేగాకుండా ముఖ్య మంత్రి గారికి స్వర్ణాంధ్ర అంటే

చాలా ప్రీతి. ఆ పదం వింటే ఆయన చాలా సంతోషపడిపోతారు. ఆ ఉద్దేశ్యంతో మీ డైరెక్టరు గారికి సంబంధించినవారు మాత్రమే ఈ గుడ్లను తయారు చేస్తున్నారు. దీని వల్ల ఈవేళ రాష్ట్రంలో రైతులు చాలా మంది నష్టపోతున్నారు. కాబట్టి నేను మనది స్వర్ణాంధ్రకు ఏ మాత్రం పనికి రాని గుడ్డు. దాని విషయంలో మరొక మారు ఆలోచించాలి. దానిని కొనసాగించడమా లేక స్టాప్ చేయడమా అన్న విషయాన్ని ముఖ్యమంత్రి గారు మరొకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి :- అధ్యక్షా, ఇక్కడ రెండు విషయాలను ముఖ్యమంత్రి గారు చెప్పారు. వారు 44 శాతానికి రివైజ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించామని అన్నారు. అందుకు చాలా థ్యాంక్స్. కానీ దీనితో సరిపోదు. ఇది 100 శాతం డ్యూటీస్‌ని పెంచితే గానీ ఇది స్టెబిలైజ్ కాదు. అందువల్ల ముఖ్యమంత్రి గారిని ఇందుకోసం మీరు 100 శాతం పెంచాలని ఒక రెజల్యూషన్‌ను మూవ్ చేయండి. కర్ణాటక అసెంబ్లీ నుంచి కూడా ఇటువంటి ప్రతిపాదన కేంద్రానికి పోయింది. ఈ అసెంబ్లీ నుంచి కూడా మీరు మల్బరీ కకూన్స్‌కు 100 శాతం ఇంపోర్ట్ డ్యూటీ చేయాలని ఒక రెజల్యూషన్ చేయండి. దానిని కేంద్రానికి పంపి , కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలి.

మరో ముఖ్యమైన విషయం . ఈ రోజు ఓపెన్ జనరల్ లైసెన్సింగ్ క్యాటగిరీ నుంచి దీనిని డెలిట్ చేస్తే అయినా మనకు న్యాయం జరుగుతుంది. కాఫీ, టీ లను తొలిగించినా, అవి ఏ విధంగా అయితే రైతులు పండించిన తర్వాత వాటికి ప్రాసెసింగ్ ఉందో అదే విధమైనది దీనికి పెట్టినట్లయితే, పట్టు పురుగులు కూడా రైతులు పండించిన తర్వాత ప్రాసెసింగ్ విధానం వివిధ దశలలో ఉంది. కాబట్టి ఈ ఓపెన్ జనరల్ లైసెన్సింగ్ నుంచి తీసి వేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వంలో ఒత్తిడి తీసుకు రావాలి. లేక పోతే చాలా కష్టం . పై విధంగా చేస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. కనుక తమరు ఇక్కడ ఒక రెజల్యూషన్ మూవ్ చేయాలి. అందరం దానిని పాస్ చేసి కేంద్రానికి పంపి, ఒత్తిడి తీసుకు వద్దాము. ముఖ్య మంత్రి గారు ఈ రోజు రైతాంగానికి సభ ద్వారా హామీ ఇవ్వాలి. 365 రోజులలో ఏ సందర్భంలో కూడా రూ. 150 కి తక్కువ కాకుండా అందే విధంగా రైతులకు హామీ ఇవ్వాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, నేను నిన్న కూడా అదే చెప్పాను. సెంట్రల్ గవర్నమెంట్ 44 శాతం ఇవ్వడానికి ఒప్పుకోక పోతే నేను చాలా గట్టిగా మాట్లాడి ఎట్టి పరిస్థితులలో ఇవ్వక పోతే ఇబ్బంది అవుతుందని చెప్పి 40 ప్లస్ 4 కలిపి 44 శాతం తీసుకు రావడం జరిగింది. రివైజ్డ్ రేట్స్ ప్రకారం ఇంతకు ముందు అంతే ఉంది. ఆ విధంగా 1998-99 నుంచి ఇప్పటి వరకు 44 శాతం ఉంది. మొన్న తగ్గించారు. దానిని మళ్లీ మనం పెంచుకున్నాము. కావాలంటే ఈ విషయాలను గురించి మనం మళ్లీ మాట్లాడుకుందాము. కంటిన్యూగా ఎప్పటికప్పుడు మానిటర్ చేసుకుందాము. అంతేగాకుండా డబ్ల్యుటిఓ ఎగ్జెంప్షన్ కూడా టేకప్ చేయాలని అన్నారు. కాఫీ, టీ లకు ఆ విధంగా ఇచ్చారు. దీనికి కూడా టేకప్ చేస్తాము. దీనికంటే ముఖ్యంగా స్మగ్లింగ్ చాలా వస్తోంది. దానిని కంట్రోలు చేస్తే ఇంకా మనకు కొంత వస్తుంది. ఈ మెజర్స్ తీసుకుని ఎప్పటికప్పుడు మానిటర్ చేసుకుని మనం ఏ విధంగా చేయాలో ఆ విధంగా చేద్దాము. మీ కంటే ఎక్కువగా నాకు ఇంట్రస్ట్ ఉంది. నా నియోజక వర్గంలో 20 వేల ఎకరాలు ఉంది. దీనిని ఎప్పటికప్పుడు పరిరక్షించుకునే విధంగా ఏ నిర్ణయం తీసుకోవాలో ఆ విధంగా నిర్ణయం తీసుకుంటామని సభకు తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: The House is adjourned for Tea Break for ten minutes.

(The House then adjourned at 10.46 a.m. for tea break )

( టీ విరామనంతరము శాసన సభ తిరిగి 10.58 నిముషములకు సమావేశమైనది.)
(డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

DEPUTY SPEAKER: All the papers are deemed to have been laid and placed on the Table.

1. A copy in each of the Report of the Commission of Inquiry on the lock-up deaths of Ediga Venkateswarlu, S/o Ramaiah on 10-9-1996 in the Prohibition and Excise Station, Dhone, Kurnool District and Dugyala Venkulu, S/o Adivaiah on 9-9-1996 in the Prohibition and Excise Station, Khammam, together with the Memorandum of Action taken thereon, as required under Section 3(4) of the Commissions of Inquiry Act, 1952.

2. A copy of the Notification issued in G.O.Ms.No.104, Industries and Commerce (Sugar), dt.8-3-2002, as required under Section 28(3) of the Andhra Pradesh Sugarcane (Regulation of supply and purchase) Act, 1961.

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

A copy of G.O.Ms.No.151, Industries and Commerce (Inf) Department, dt.9-4-2002, laying down the policy frame work for Special Economic Zones in Andhra Pradesh (together with Government of India policy frame workj) in pursuance of an assurance given while answering L.A.Q.No.4536-Z(Starred) on 18-7-2002.

## సభా కార్యక్రమము

DR.G.CHINNA REDDY: I draw your attention.

ఈ రోజు చంద్రగిరిలో రైతులు విద్యుత్ బకాయిలు కట్టలేదని విద్యుత్ ఆపుచేస్తే, రైతులు ధర్నాచేస్తే పోలీసులు చితక బాదడం జరిగింది. ఆ విషయం ప్రస్తావించడానికి అరుణగారికి అనుమతిస్తే వారు ప్రస్తావిస్తారు. తరువాత నేను డ్రౌట్ మీద ఇనిషియేట్ చేస్తాను.

ఉ.11.00

శ్రీ పి. అశోకగజపతిరాజు: గౌరవసభ్యులు నోటీసు ఇచ్చారు. స్పీకర్‌గారు ఏమన్నారంటే డ్రౌట్ కండిషన్స్‌పైన మాట్లాడేప్పుడు ఆ అంశం కూడా కలిపి మాట్లాడితే జవాబు కూడా కలిపి ఇవ్వవచ్చన్నారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: రెండు నిమిషాలు ఆమెను మాట్లాడనీయండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, ప్రొద్దున హౌస్‌లో చెప్పింది విన్నారు. మరలా ఇక్కడకు వచ్చి మారుస్తున్నారు, విచిత్రంగా ఉన్నది. తమరు వారికి సపరేట్‌గా ఇస్తే మాకు కూడా సపరేట్‌గా ఇవ్వాలి. వారికి కలిపి ఇస్తే మాకు కూడా కలిపి ఇవ్వండి. ఫెయిర్ ప్లే ఉండాలి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: దీంట్లో కలిపి మాట్లాడితే సమాధానం ఇస్తామంటున్నారు. వారికి డ్రౌట్‌పైన మాట్లాడటానికి అవకాశం ఇస్తాను, అప్పుడు మాట్లాడమనండి. సమయం వృథా చేయవద్దు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఉదయం ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినప్పుడు చంద్రగిరి ఇస్యూ సపరేట్‌గా మాట్లాడమని, సపరేట్‌గా జవాబు ఇప్పిస్తామని చెప్పారు. రెండు నిమిషాలు మాట్లాడితే ఏమవుతుంది?

శ్రీమతి గల్లా అరుణ కుమారి: ప్రొద్దున అడిగితే స్పీకర్‌గారు ఒప్పుకున్నారు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: మీకు అవకాశం ఇస్తాము. మీకు అవకాశం ఇచ్చినప్పుడు మాట్లాడండి. చిన్నారెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: చిన్నారెడ్డిగారు మాట్లాడిన తరువాత వారికి కూడా రెండు నిమిషాలు అవకాశం ఇవ్వండి, మాట్లాడతారు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: అలాగే ఇస్తాను, మాట్లాడండి.

## లఘు చర్చ
## రాష్ట్రంలో ఋతు సంబంధ పరిస్థితుల గురించి

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ప్రభుత్వం తరపున ఇచ్చిన నోట్‌లో కూడా రాష్ట్రంలో మొత్తం 1126 మండలాలు ఉంటే అందులో 941 మండలాల్లో ఈనాడు కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయని చెప్పటం జరిగింది. మొన్నటిరోజు వరకు ఈ రాష్ట్రంలో యావరేజ్ రెయిన్‌ఫాల్ 256.3 మిల్లీమీటర్స్ ఉండాల్సిన చోట కేవలం 128.5 మిల్లీమీటర్స్ మాత్రమే నమోదైనది. ఇది నార్మల్ రేంజ్ కంటే దాదాపు 50% తక్కువగా ఉందనే మాట ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లోనే చెప్పటం జరిగింది. ఈనాడు కేవలం ఈ రాష్ట్రంలోనే కాదు, దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నాయని భారత వ్యవసాయశాఖామాత్యులు ఆయా రాష్ట్రాల వ్యవసాయశాఖామాత్యుల సమావేశం ఏర్పాటుచేస్తే మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు మంత్రులు ఆ సమావేశంలో పాల్గొని రావటం జరిగింది. దేశంలో ఈనాడు 524 జిల్లాలో ఉంటే వాటిల్లో 320 జిల్లాల్లో కరువు పరిస్థితులు ఉన్నాయని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 23 జిల్లాల్లో 3 జిల్లాలు మినహాయించి మిగిలిన 20 జిల్లాల్లో ఈనాడు తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నాయనే మాట మననిచేయుటం జరిగింది. కరువు మనకు ఏదో ఈ ఒక్క సంవత్సరం వచ్చింది కాదు. ఒక్కసారి చరిత్ర పుటలు తిరగవేస్తే 1992-93లో 173 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. 1993-94 సంవత్సరంలో 279, 1994-95 సంవత్సరంలో 383, 1999-2000 సంవత్సరంలో 678, 2000-01 సంవత్సరంలో 400, 2001-02 సంవత్సరంంలో 960, ఈ సంవత్సరం ఇప్పటివరకు 941 మండలాల్లో తీవ్ర

వర్షాభావ పరిస్థితులు ఉన్నాయనే మాట మనవిచేయటం జరిగింది. ప్రతి సంవత్సరం వర్షాభావ పరిస్థితులు నెలకొని తీవ్రంగా కరువుబారినపడుతున్న మండలాలను శాశ్వత కరువు మండలాలుగా ప్రకటించి వాటికొరకు ఒక ప్రత్యేక ప్యాకేజ్ రూపొందించి నీటిని ఆదుకోవటానికి ప్రభుత్వం ప్రయత్నం చేయవలసిన అవసరమున్నదని సవినయంగా మనవిచేస్తున్నాను. కరువు వచ్చినప్పుడల్లా తాత్కాలికంగా మంచినీటి కొరకు కొంత డబ్బు, పశుగ్రాసం కొరకు కొంత డబ్బు, వ్యవసాయంపై ఆధారపడ్డ కూలీలకు ప్రత్యామ్నాయ పనులను చూపించటానికి కొంత డబ్బు కేటాయిస్తూ పోతే కరువును శాశ్వత ప్రాతిపదికపై ఎదుర్కొనే పరిస్థితే కరువైపోతుంది. అందుకని మనం గతంనుండి వరుసగా కరువువాతన పడుతున్న మండలాలను గుర్తించి శాశ్వత కరువు నివారణ చర్యలు చేపడితే ఆయా మండలాలకు, రాష్ట్రానికి లాభం చేసినవారమౌతామనే విషయాన్ని తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

మొన్న ఉగాది పండుగరోజు పంచాంగ శ్రవణం జరిగింది. నాగఫణిశర్మగారు పంచాంగ శ్రవణంచేస్తూ ఆ రోజు కూడా మనవిచేశారు, "That there would be uncertainty with respect to rains. Unseasonal rains were expected due to typical effects of the Bhanudu, the Sun God. Yet the situation could be set right by practising Yagnas, special prayers for the rain God", he maintained. ముఖ్యమంత్రిగారు, మిగిలిన ముఖ్యమైన మంత్రులు ఉండే ఆరోజే పంచాంగం శ్రవణంలో చెప్పటం జరిగింది. ఈ సంవత్సరం చాలా అన్‌సర్టైనిటి ఉంటుందని, అన్‌సీజనల్ రెయిన్స్ ఉంటాయని, దీనిని కరెక్ట్ చేయటానికి యజ్ఞాలు చేస్తే బాగుంటుందనే మాట వారు చెప్పారు. మన ప్రభుత్వం యజ్ఞాలు చేయకపోవటంవల్లే వర్షాలు రాలేదని మనవిచేస్తున్నాను. గోపాలకృష్ణారెడ్డిగారు యజ్ఞాలు చేస్తున్నారని పేపర్లో వచ్చింది. ముఖ్యమంత్రిగారి సతీమణి కూడా యజ్ఞాలు చేస్తున్నారని పేపర్లో వచ్చింది. రెయిన్స్‌గురించో, ముఖ్యమంత్రిగారిగురించో తరువాత క్లారిఫై చేయాలి. నేనేమీ క్రొత్తగా మాట్లాడటంలేదు. ఈనాడు పత్రికల్లో వచ్చిన మాటే నేను చెప్పాను. ఒకవేళ చేసే యజ్ఞాలు వర్షంగురించైతే మంచిదే.

ఉ.11.10

శ్రీ కాగిత వెంకటరావు(మల్లేశ్వరం): అధ్యక్షా, గౌ.సభ్యులు చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారి సతీమణి కూడా పూజలూ, యజ్ఞాలు చేస్తున్నట్లు పేపర్లలో వచ్చిందని అది వర్షాల గురించా లేక ముఖ్యమంత్రి గారి గురించా అన్న విషయం చెప్పాలని కోరారు. ప్రతి హిందూ స్త్రీ కూడా తన భర్త క్షేమం కోసం, తను కుటుంబ క్షేమం కోసం పూజలు, వ్రతాలు చేయడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం. వారు దీనిని అర్థం చేసుకోవాలని మనవిచేస్తున్నాను.

డా. జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, చీఫ్ విప్ గారు చెప్పినట్లుగా ఏ భార్య అయినా తమ భర్త, తమ కుటుంబం బాగుండడం కోసం పూజలూ, వ్రతాలు చేస్తారన్నది నిజమే అయినప్పటికీ మన ముఖ్యమంత్రి గారు కూడా మన రాష్ట్రం బాగా వుండాలని బాగా వర్షాలు పడాలని పంటలు బాగా పండాలని, రైతులు బాగుండాలని కోరుతూ నాగఫణి శర్మ గారు చెప్పినట్లుగా ఇప్పటికైనా యజ్ఞాలు చేస్తే బాగుంటుందని నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

గత సంవత్సరం, ఈ సంవత్సరం వచ్చిన ఈ ప్రకృతివైపరీత్యాలకు కారణం ఈనాడు శాస్త్రజ్ఞులు మనవిచేస్తున్నదేమంటే పసిఫిక్ మహా సముద్రంలో గత ఫిబ్రవరి మాసంలో రెండు డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగిందని, దానికి కారణం ఈ మధ్య అఫ్ఘనిస్తాన్ అమెరికా దేశాల మధ్య జరిగిన బాంబుల యుద్ధం సందర్భంలో కంటిన్యూడ్ షెల్లింగ్ వల్ల ఏర్పడిన వాతావరణ కాలుష్యం కారణంగా వచ్చినటువంటి "ఎల్ నినో" అన్న ఫినామినాయే నన్న భావనను వారు వెలిబుచ్చడం జరిగింది. మేఘాలు సముద్రంలో ఆవిరయ్యేటప్పుడు రుతు పవనాలు తయారై ఆ మేఘాలు భూతలం మీదికి వచ్చి అక్కడున్న చెట్ల నుండి వచ్చే చల్లని గాలికి ఆకర్షితమై అవి వర్షించడం జరుగుతుందన్నది సాధారణ ఫినామినా. అయితే ఈ "ఎల్ నినో" ఫినామినా

కారణంగా మేఘాలు తయారయినప్పటికీ అవి భూతలం మీదకు రావడం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ఒకవైపు యజ్ఞాలపై ఆధారపడుతూనే మరోవైపు శాస్త్రీయమైన ఆలోచనలు కూడా చేయవలసిన అవసరముంది. ఈనాడు దాదాపు 32 శాతం పంట పొలాలలో మాత్రమే విత్తనాలు వేయడం జరిగిందని ప్రభుత్వం తన నోట్‌లో తెలిపింది. ముఖ్యంగా ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు జూన్ మొదట్లోనే మొదలై వర్షాలు రావడంతో రైతులు తమ పొలాలలో విత్తనాలు వేయడం జరిగింది. ఆ తరువాత అంటే జూన్ 14 నుండి నెల రోజులపాటు వర్షాలు రానందువల్ల లాంగ్ డ్రై స్పెల్ కారణంగా వాళ్లు వేసిన పంటలు ఎండిపోవడం జరిగింది. అప్పుడు వర్షాలు పడకపోయివున్నట్లయితే రైతులు విత్తనాల మీద, ఎరువుల మీద, పురుగు మందుల మీద పెట్టుబడి పెట్టివుండేవారు కాదు. కాని మొదట్లో వర్షాలు రావడం వల్ల వర్షాలు వస్తాయన్న ఆశాభావంతో రైతులు తమ పొలంలో పంటల కార్యక్రమాలను ప్రారంభించడం వల్ల ఈనాడు సరియైనన వర్షాలు లేని కారణంగా వారు పెట్టిన పెట్టుబడి వృథా అయిపోయి చాలా దారుణమైన పరిస్థితి ఏర్పడింది. గత సంవత్సరం దాదాపు 911 మండలాలను కరవు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించి ఆ తరువాత వాటిని 960 మండలాలుగా ప్రకటించడం జరిగింది. అప్పుడు వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కూలీలను ఆదుకోవడానికి వారికి ప్రత్యామ్నాయ ఉపాధి పనులు కల్పించడానికి కేంద్రం నుండి చాల పెద్దయెత్తున అంటే దాదాపు 31.5 లక్షల టన్నుల బియ్యం తీసుకురావడం జరిగిందని ప్రభుత్వం చెప్పడం జరిగింది. వ్యవసాయ కూలీల కొరకు బియ్యం తీసుకురావడం జరిగింది కాని పెట్టుబడి పెట్టి రాత్రనక, పగలనక కష్టపడి వ్యవసాయం చేసే రైతులనాదుకోవడానికిఈ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ రోజు ఉదయం అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను అనుమతించమని కోరిన సందర్భంలో మేము ప్రస్తావించడం జరిగింది. ఏమిటంటే రాష్ట్రంలో కరవు వుందని డిక్లేర్ స్తారు కాని, అసెంబ్లీ ఫ్లోర్‌పై విద్యుత్ బకాయిలను వాయిదా వేయమని, కోఆపరేటివ్ రుణాలపై వడ్డీ మాఫీ చేయమని, రుణాలను వాయిదా వేయమని అడిగితే వాయిదా వేస్తామని చెబుతారు గానీ వాటిని యథావిథిగా వసూలు చేస్తారు. గత సంవత్సరం 960 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించినప్పటికీ వీటిని వాయిదా వేయ వలసిన అవసరం వుండినది. విద్యుత్ బకాయిల వసూలును ఆపవలసివుండేది. కరవు ఇంత తీవ్రంగా వున్నప్పటికీ చంద్రగిరిలో ఒక ట్రాన్స్‌ఫార్మర్ క్రింద దాదాపు 20 మంది రైతులుంటే అందులో పది మంది రైతుల బకాయిల కోసం మొత్తం గ్రామానికే కరెంట్ ఆపివేయడం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. రైతుల విద్యుత్‌బకాయిలను కాని కోఆపరేటివ్ రుణాల వసూళ్లు కాని రైతులకు పంటలు పండినప్పుడు వసూలు చేసుకోవడానికి ఎవరికీ అభ్యంతరం లేదు. కాని కరవు పరిస్థితుల్లో దిక్కుతోచని స్థితిలో వున్న రైతులకు రుణాలపై వడ్డీ మాఫీ చేసి రుణాల వసూళ్లను వాయిదా వేసి వారికి పంటలు పండినప్పుడు వసూలు చేసుకోవలసిన అవసరముందని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. నిన్న కేంద్రంలో జరిగిన సమావేశంలో తీసుకున్న ప్రణాళికను చూసినట్లయితే రాష్ట్రం కన్నా కేంద్రమే ఎంతో మేలని తేటతెల్లమైంది. చక్కెర రైతుల బకాయిలను చెల్లించడం కోసం వెయ్యి కోట్ల రూపాయలను ప్రకటించడం జరిగింది.కరవు వల్ల దెబ్బ తిన్న రైతులు వారు చిన్న కారు రైతులా లేక సన్న కారు రైతులా అన్నది ఎంతమాత్రంచూడకుండా రైతులందరికీ సహాయం అందించడానికి నిబంధనలను సడలించడం జరిగింది. అదేవిదంగా నాబార్డు లోన్స్, కోఆపరేటివ్ లోన్స్, కమర్షియల్ బ్యాంక్ లోన్స్ ఇవన్నీ రైతుల నుండి కాని రాష్ట్ర ప్రభుత్వాల నుండి కాని వసూలును వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.దెబ్బ తిన్న చోట్ల రైతులు వ్యవసాయం చేసుకునేందుకు వీలుగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మొదలైన వాటిపై సబ్సిడీలు ఇవ్వాలని, ఇవన్నీ చిన్న, సన్న కారు అన్న తేడా లేకుండా అందరికీ వర్తింప జేస్తున్నట్లు ప్రకటించింది. సర్టిఫైడ్ సీడ్స్‌పై మాత్రమే కాకుండా ట్రూత్‌ఫుల్ లేబుల్ సీడ్స్‌పై కూడా సబ్సిడీ ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఎక్కడైతే కరవు పరిస్థితులున్నాయో అక్కడ రెయిన్‌ఫాల్‌ను అప్‌గ్రేడ్ చేసికొని కరవు మాన్యువల్ ప్రకారం కరువునుప్రకటించుకునే వెసులుబాటునుకూడా కల్పించింది.

ఉ 11.20

అదే విధంగా ఈనాడు కాంప్రహెన్సివ్ అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ స్కీము గురించి మనం చెబుతున్నాం . వాస్తవంగా ఇదే స్కీము గనుక పకడ్బందీగా అమలు జరిగివుంటే రైతు ఎవరి ముందుకు వెళ్లి దేహీ అని నిలబడే పరిస్థితి వుండేది కాదు. ఎన్నో

మార్పులతో పథకాలను ప్రకటిస్తున్నారు, కాని అమలులో మాత్రం అవి ఏమాత్రం ముందుకు సాగడం లేదనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈనాడు కేవలం లోను తీసుకున్నటువంటి రైతులకు మాత్రమే ఈ క్రాప్ ఇన్సూరెన్స్ పథకం వర్తిస్తుంది. ఎందుకంటే లోను ఇచ్చే బ్యాంకు ముందుగానే బీమా శాతాన్ని పట్టుకుని మిగతా లోనును రైతుకు ఇవ్వడం జరుగుతోంది. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినపుడు ఈ బీమాను రైతుకు ఇచ్చే అవకాశం వుంటుంది. దురదృష్టం ఏమంటే, కేంద్ర ప్రభుత్వ వాటా వచ్చినప్పటికీ మన రాష్ట్ర ప్రభుత్వం తన వంతు వాటా ఇవ్వనందున రైతులకు ఈ ఇన్సూరెన్స్ పథకం వల్ల లాభం చేకూరడం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. జూలై 31 క్లెయిమ్స్ దాఖలు చేసుకోవడానికి ఆఖరు తేదీ అయినప్పటికీ, రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేసు వారీగా పరిశీలించి అవసరమైతే గడువును పెంచుతామనే మాట కూడా కేంద్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. మన రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులకు వ్యవసాయమంటే చాలా గొప్ప శ్రద్ధ వుంది. వ్యవసాయం గురించి చాలా బాగా తెలిసిన వ్యక్తి. కాని ఆచరణలో చేయలేకపోతున్నారు, అదే మా బాధ కూడా అని మనవి చేస్తున్నాను. ఈరోజు కేంద్రం స్పందించినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించ లేకపోతోంది.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మంచి విషయం చెప్పారు. నరసింహయ్యగారిని ఉద్దేశించి మాట్లాడుతూ, చైనా, రష్యాలను కంపేర్ చేస్తూ వారు ఏమన్నారంటే, చైనా పొలిటికల్ రీఫార్మ్స్ జోలికి పోకుండా ఎకనామిక్ రీఫార్మ్స్ తీసుకరావడం వల్ల ఆదేశం బాగా ప్రాస్పర్ అయిందని, రష్యా ఎకనామిక్ రీఫార్మ్స్‌కు జోలికి పోకుండా పొలిటికల్ రీఫార్మ్స్‌కు వెళ్లింది కాబట్టి అది ఈరోజు ఛిన్నాభిన్నమైందని చాలా బాగా చెప్పారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎక్కువ సంస్కరణల పేరిట వైట్ కాలర్ వాళ్లు లాభపడే స్కీముల గురించి ఆలోచన చేస్తోందే తప్ప, ఎవరైతే ఓట్లు తెచ్చిపెడతారో వాళ్ల గురించి ఆలోచిస్తోందే తప్ప రైతుల గురించి ఆలోచించడలేదు. గ్రామీణ ప్రాంతాలలో నూటికి నూరు శాతం, రాష్ట్ర జనాభాలో 70శాతం మంది ఈరోజు వ్యవసాయం మీదే ఆధారపడి వున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వ ప్రయారిటీస్ ముఖ్యంగా వ్యవసాయం మీదే వుండాలి. కాని వ్యవసాయం చేయడం శుద్ధ దండగ అనే ఆలోచన ఈరోజు ప్రభుత్వంలో కనబడుతోంది. అమెరికా, ఆస్ట్రేలియా వంటి బాగా అభివృద్ధి చెందిన దేశాలలో కేవలం అయిదు శాతం, ఏడు శాతం, లేకపోతే పది శాతమో ఆధారపడి వున్నప్పటికీ అక్కడ వ్యవసాయానికి విపరీతంగా సబ్సిడీలు ఇస్తుంటే, ఇక్కడ గ్రామీణ ప్రాంతాలలో నూటికి నూరు శాతం, రాష్ట్ర జనాభాలో 70శాతం మంది ఆధారపడి వున్నా వ్యవసాయాన్ని ఆదరించడం లేదు ఈ ప్రభుత్వం . ఆరోజు పొలిటికల్ రీఫార్మ్స్‌కు వెళ్లి రష్యా ఏవిధంగానైతే కొలాప్స్ అయిందో, రాష్ట్రంలో వ్యవసాయాన్ని పట్టించుకోకపోతే ఈ ప్రభుత్వానికి గూడా అదే గతి తప్పకుండా పడుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా మీ ప్రయారిటీస్‌ను మార్చుకోండి. రాష్ట్రానికి అన్ని రంగాలు కావాలి, కాదనడం లేదు. కాని అందులో ప్రయారిటీస్‌ను మార్చండి. ఈరోజు ఐ.టి., కంప్యూటర్స్ గురించి ఎవ్వరూ మాట్లాడడం లేదు. ఈనాడు ఐ.టి లేదు, బి. టి. గురించి మాట్లాడుతున్నారు. బి. టి. గురించి కొత్తగా చెబుతున్నారు, అది మనకు కొత్తేమీ కాదు. గతంలోనే మనం బ్యాక్టీరియా నుంచి ఇన్సులిన్‌ను తయారుచేసుకున్నాం . కొత్తగా దాని గురించి చెప్పుకోవలసిన అవసరం లేదు. రాష్ట్రంలో వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వండి. ఒకప్పుడు ''అన్నపూర్ణ'' గా పేరొందిన రాష్ట్రం మనది. రైతాంగానికి ఆత్మహత్యలు తప్ప వేరే గత్యంతరం లేదనే పరిస్థితిని కల్పించవద్దు. ప్రయారిటీస్‌ను మార్చుకోవలసిన అవసరం వుంది. కరువు పరిస్థితుల్లో మేము మీకు అండగా వెన్నంటి వుంటాం, అధైర్య పడవద్దు, అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని చెప్పి, రైతులకు మనోధైర్యాన్ని కల్పించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద వుందని సవినయంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ సంవత్సరం ఇచ్చిన నోటులో రైతాంగానికి ఏమి చేస్తున్నారో ఎక్కడా ఒక మాట కూడా చెప్పలేదు. నేను వ్యవసాయ పరిస్థితులను అర్థం చేసుకుంటాను. అశోక్‌గజపతిరాజు గారు వ్యవసాయం చేస్తున్నారని నేను అనుకోవడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో వుండే వ్యవసాయదారుల కష్టాలు వారికి తెలియకపోవచ్చు . కాని వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి వ్యవసాయ శాఖ మంత్రి శోభనాద్రీశ్వరరావు గారు, అదే విధంగా మిగతా వాళ్లందరూ కూడా ఈ విషయం గురించి చాలా

జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం వుంది. రైతుకు ఉపయోగపడే విధంగా కొన్ని చర్యలు చేపట్టవలసిన అవసరం వుంది. ముఖ్యంగా విద్యుత్ బకాయిలు, బ్యాంకు బకాయిలను వాయిదా వేయాలి. రైతులకు ఇచ్చే విత్తనాలు, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ తదితర వాటికి సంబంధించి సబ్సిడీలు ఇవ్వవలసిన అవసరం వుంది. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజను జూన్ మాసంలో మొదలైంది. అప్పుడు ఇచ్చిన విత్తనాల మీద సబ్సిడీ ఇచ్చారా? గతంలో డెమాన్‌స్ట్రేషన్ క్లాసులుండేవి, మినీ కిట్స్ వుండేవి, మొక్కజొన్న, జొన్నలపై సబ్సిడీ ఇచ్చే వాళ్లు . కాని ఈ సంవత్సరం కేవలం ఒక్క ఆయిల్‌సీడ్స్ పైన, గ్రౌండ్‌నట్, సోయాబీన్ లపై కొంతవరకు, రెడ్‌గ్రామ్‌కు సబ్సిడీ ఇచ్చారు గాని మిగతా వాటికి ఇవ్వలేదు. అది కూడా కొన్ని జిల్లాలకు మాత్రమే వర్తింపజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వుండే అన్ని జిల్లాలకు ఉపయోగపడే విత్తనాల మీద సబ్సిడీలు పూర్తిగా ఎత్తేశారు. అదే మాదిరిగా ఎరువుల మీద ఎలాంటి సబ్సిడీలు ఇవ్వడం లేదు.

అధ్యక్షా, ప్రకృతి వైపరీత్యాల గురించి ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 220కోట్లు వస్తే, అందులో రూ. 120కోట్లు ఖర్చు అయ్యాయి. ఇంకా రూ. 100కోట్లు నా దగ్గరే వున్నాయని రిలీఫ్ కమీషనర్ గారు ఎక్కడో చెబితే నేను పేపర్లలో చదివాను. ఈ రిలీఫ్ ఫండును కేవలం రొటీన్‌గా ఇచ్చే మంచినీళ్ల సరఫరా మొదలైన వాటికి మాత్రమే వాడుతున్నారు. అలాకాకుండా రైతులను దృష్టిలో పెట్టుకుని ఈ కలామిటీ రిలీఫ్ ఫండులో కొంత భాగాన్ని ఉపయోగించి రైతులకు ఉపయోగపడే చర్యలను తీసుకుంటే బాగుంటుందని సవినయంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఒక వైపు వర్షాభావ పరిస్థితులు, కరువు నెలకొని వుంది రాష్ట్రంలో . మరొక వైపు, నెల రోజుల నుంచి చూస్తున్నాం, కరెంటు లేక చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఎవరైనా రైతు కొద్దోగొప్పో బోరు ద్వారా ఒకటి, రెండు మడులలో నారు పోసుకుందామంటే కూడా కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రాణం పోకడ, వాన రాకడ తెలియదన్నట్లుగా ఈ తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొని వుంది. 9గంటలపాటు కరెంటును ఇస్తున్నామని అంటారు, సరిగా నాలుగు గంటలు కూడా రాని పరిస్థితి వుంది. అధ్యక్షా, స్వయంగా నేను రైతును, పరిస్థితిని ప్రత్యక్షంగా చూస్తున్నాం, పరిస్థితి చాలాచాలా కష్టంగా వుంది. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు వున్నాయి, కాదనడం లేదు. అన్ని రిజర్వాయర్లు ఖాళీ అయ్యాయి, నేను కాదనడం లేదు. అయినా కూడా రైతులను ఆదుకోవడానికి కరెంటును కొన్నైనా ఇవ్వవలసిన అవసరం వుందని సవినయంగా మనవి చేస్తున్నాను. కరువు బారిన పడిన ప్రాంతాలలో వుండే విద్యార్థుల ఫీజులను కూడా మాఫీ చేస్తామని, వాయిదా వేస్తున్నామని చెప్పినా కూడా అది ఎక్కడా ఆచరణలోకి రావడం లేదు. కావున ప్రభుత్వం వీటన్నింటిపైనా దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం వుంది. కరువు నివారణ చర్యల విషయంలో ప్రతి సంవత్సరమూ ఇదే మాదిరిగా చేస్తూ పోతే కరువును శాశ్వతంగా ఎదుర్కొనే పరిస్థితి లేదని మనవి చేస్తున్నాను. కరువును శాశ్వతంగా ఎదుర్కోవాలంటే భూభాగంలో కనీసం 33 శాతం అడవులతో విస్తరించి వుండాలి. అప్పుడే వాతావరణ సమతుల్యం వుంటుంది. సముద్రతీరాలలో తయారైన మేఘాలు భూమిపైకి వచ్చినపుడు ఈ చెట్ల గాలికి ఆకర్షితులై వర్షించడానికి అవకాశం వుంటుంది. అందుకని శాశ్వత నివారణ చర్యగా మెట్ట ప్రాంతాలలో ఎక్కువగా తోటల పెంపకాన్ని, అడవుల శాతాన్ని పెంచవలసిన అవసరం ఎంతైనా వుంది. వాటర్‌షెడ్ కార్యక్రమం కూడా మంచి కార్యక్రమమే . నేను కాదనడం లేదు. వాటర్‌షెడ్స్ ఎప్పుడు విజయవంతం అవుతాయంటే, వర్షాలు పడినపుడు మాత్రమే. పడినటువంటి వర్షపు నీటిని అడ్డుకుని నిలువు జేసినపుడే అవి విజయవంతం అవుతాయి. లేకపోతే ఎన్ని కట్టడాలు కట్టుకున్నా వర్షపాతం లేకపోతే అవి ఉపయోగపడవు, భూగర్భ జలాలు కూడా పెరిగే అవకాశం లేదు. వర్షాలు ఎక్కువ రావడానికి చెట్ల శాతాన్ని, వాటర్‌షెడ్స్‌ను పెంచవలసిన అవసరం వుంది. ఈ ఇరిగేషన్ సోర్సెస్ ఏవైతే వున్నాయో వాటిని, కృష్ణా, తుంగభద్ర, గోదావరి నదులపైన వుండే ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయవలసిన అవసరం వుంది. ముఖ్యంగా ప్రతి సంవత్సరం దుర్భిక్షానికి గురయ్యే తెలంగాణా గాని, రాయలసీమ ప్రాంతాలలో వున్న ఇరిగేషన్ ప్రాజెక్టులకు మనం ప్రయారిటీ ఇచ్చి వాటిని పూర్తి చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తే అదే ఒక గొప్ప వాటర్‌షెడ్ పథకమని నేను మనవి చేస్తున్నాను.

ఉ.11.30

కోస్తా ఆంధ్రలో ఉండే ప్రాజెక్ట్సు, గోదావరి డెల్టా, కృష్ణా డెల్టా ఉండడం వల్ల ప్రతి సంవత్సరం 2, 3 పంటలు పండిస్తున్నారు. అందువల్ల నీరు భూమిలోకి ఇంకి సాగునీరుకు, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా ఉంది. ఈ ప్రాంతాలలో జల కేటాయింపులు మనం పూర్తిగా వినియోగిస్తూ ప్రజలపై ఖర్చు పెడితే భూగర్భ జలాలు బాగా మెరుగుపడతాయి. కొన్ని గ్రామాలకు త్రాగునీరు ఇబ్బందిగా ఉంది. కొన్ని బోర్లు వేశాము. కొన్ని రిపెయిర్సుచేశాము. ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్సును రివైవ్ చేయమని చెప్పడం జరిగింది. పోయిన సంవత్సరం, ఆ పోయిన సంవత్సరం కరువు వల్ల భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయాయి. అందువల్ల తెలంగాణాకు, రాయలసీమకు మంచినీరుకు తీవ్ర కొరత ఉంది. మెట్ట ప్రాంతాలలో భూగర్భ జలాలు అడుగంటి మంచినీటి సమస్య వచ్చింది. అందువల్ల ఈ సమస్యను తీర్చడానికి ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా ఎంత డబ్బు ఖర్చు అయినా మంచినీరు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. పశువులు పెద్దయెత్తున కళేబరాలకు తరలుతున్నాయి. వాటికి పశుగ్రాసం ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రతిసంవత్సరం దానికి కొంత డబ్బు కేటాయిస్తున్నాము. కాని అవి గ్రామస్థాయికి చేరడం లేదు. గడ్డి విత్తనాలు సప్లై చేస్తాము. గడ్డి పెంచుతాము. అదే పశువులకు పనికి వస్తుంది. గడ్డి సర్‌ప్లస్‌గా ఉన్న చోట నుండి ట్రాన్స్‌పోర్ట్ చేసి పశువులకు అందించవలసిన అవసరం ఉంది. ఈ 3, 4 నెలలకు విత్తనాలు ఇచ్చి గడ్డి పెంచవలసిన అవసరం ఉంది. గతంలో మాదిరిగా కాకుండా రైతుపై దృష్టి కేంద్రీకరించాలి. మీరు ఇచ్చిన నోటులో రాబోయే మూడు నెలలకు ఇదే విధమైన వర్షాభావ పరిస్థితులు ఉంటే వ్యవసాయంపై ఆధారపడిన 58 లక్షల మంది వ్యవసాయకూలీలను ఆదుకోవడానికి పది లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వమని కేంద్రాన్ని కోరామని అన్నారు. ఈ మొత్తాన్ని మూడు నెలలకు వారికి పంచితే రోజుకు రెండు కిలోల కంటే ఎక్కువ రాదు. రాష్ట్రంలో 58 లక్షల మందే వ్యవసాయకూలీలు కాదు. 1కోటి 85 లక్షల మంది వ్యవసాయకూలీలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. ఆ బియ్యాన్ని వీరందరికీ పంచితే కేవలం అరకేజి మాత్రమే రోజుకు ఇవ్వగలమని తెలియచేస్తున్నాను. వారిని ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలి. మహబూబ్‌నగర్ జిల్లా వలసలకు ప్రసిద్ధి చెందింది. ఆ జిల్లాలో నాలుగు సంవత్సరాలలో ఒక సంవత్సరం మాత్రమే కాలం అవుతుంది. మిగిలిన మూడు సంవత్సరాలు కరువుతో బాధపడుతున్నారు. వారి వలసలను ఆపవలసిన అవసరం ఉన్నది. ఈ పనులలో మేము చర్లపల్లి, నాచారం, ఎఫ్‌సిఐ గోడౌన్లలో చూసిన విధంగా బియ్యం గోడౌన్సుకు తరలకుండా, ఈ కూలీలకు అందే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయండి. కేంద్రం నుండి ఎంత ఎక్కువ వీలైతే అంత ఎక్కువ సహాయం తీసుకోవాలి. రైతుల విషయంలో విద్యుత్ బకాయిలు, బ్యాంకు లోన్లు అన్నీ వాయిదా వేయాలని కోరుతున్నాను. ఏదైనా ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం జరిగితే ఫ్యాక్టరీ యజమాని ఇన్స్యూరెన్సు క్లెయిమ్ చేస్తాడు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతుకు ఇన్స్యూరెన్సు స్కీమ్ వర్తింప చేయడానికి ప్రయత్నం చేయాలి. లోనీ ఫార్మర్, నాన్ లోని ఫార్మర్ అని కాకుండా అవసరమైతే ప్రీమియమ్ రైతు కట్టడానికి తప్పకుండా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. విత్తనాలు, ఫెర్టిలైజర్సు నకిలీవి కాకుండా, విత్తనాలు, ఎరువులు, పురుగులమందులు నాణ్యమైనవి అందించేలా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని తెలియ చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను.

శ్రీ ఎమ్.ధర్మారావుః అధ్యక్షా, .........

శ్రీమతి గల్లా అరుణ కుమారిః నాకు అవకాశం ఇవ్వండి. మీరు నాకు అవకాశం ఇస్తానన్నారు. ఎప్పుడు అవకాశం ఇస్తారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీకు అవకాశం ఇస్తానని చెప్పాను కదా. ధర్మారావుగారు మాట్లాడిన తరువాత అవకాశం ఇస్తాను.

(శ్రీమతి గల్లా అరుణ కుమారి పోడియం దగ్గరకు వెళ్లి కూర్చున్నారు. )

శ్రీ ఎమ్.ధర్మారావుః వారికి అవకాశం వచ్చింది. మా పార్టీ తరపున నాకు అవకాశం వచ్చింది.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ః సెకండ్ ఫేజ్‌లో వారు మాట్లాడిన తరువాత అవకాశం ఇస్తాను.

(అంతరాయం)

(శ్రీమతి గల్లా అరుణ కుమారి తిరిగి తన స్థానానికి వెళ్లారు.)

శ్రీమతి గల్లా అరుణ కుమారిః అధ్యక్షా, ఈ రోజు కరువు గురించి ఎన్నో మాట్లాడుకుంటున్నాము. ఈ కరువు రక్కసి కోరలలో పడి రాయలసీమ జిల్లాలే కాకుండా ఆంధ్రదేశమంతా అల్లాడిపోతున్న రోజులలో అన్ని జీవరాశులకు అన్నం పెట్టే రైతు ఈ రోజు తన పొట్టకే పట్టెడు అన్నం లేక అల్లాడుతున్న సమయంలో నా నియోజక వర్గం చంద్రగిరి మండలంలో శానంబట్ల అనే గ్రామంలో ముఖ్యమంత్రిగారు పుట్టి పెరిగిన చోట , ఆయన స్వంత మండలంలో ఐదు రోజులు కరెంటును ఇవ్వకుండా చేయడమే కాకుండా త్రాగునీటిని కూడా ఇవ్వని పరిస్థితి ఏర్పడింది. అక్కడ ఆడవాళ్లు, పిల్లలు, రైతులు త్రాగడానికి నీరు లేక రోడ్డు మీదకు వచ్చి కూర్చుంటే పోలీసులు వారి ఇష్టం వచ్చినట్లు కొట్టి భాష్ప వాయువు ప్రయోగించి వారిని అరెస్టు చేయడం జరిగింది. నాలుగు రోజుల నుండి కరెంటు లేదని నాలుగైదు గంటలు సబ్ స్టేషన్ ముందు ధర్నా చేస్తే, ఐదు గంటలలో కరెంటు పునరుద్ధరించారు. మరల ఎ.డి. భాస్కరరావు అనే అతను ప్రిజిడిస్‌గా ఫీలై 10.30 గంటలకు కరెంటు కట్ చేయడం జరిగింది. వారంతా చంద్రగిరిలో పంచాయితీ ఆఫీసు వద్ద ధర్నా చేస్తే, పోలీసు అధికారులు ట్రాన్స్‌పోర్టేషన్‌ను దారి మళ్లిస్తుంటే, వారు ఐతేపల్లి వద్ద ధర్నా మొదలు పెట్టారు. పోలీసులు వచ్చి ఆడవారి పైన బాష్ప వాయువు ప్రయోగం చేసి , లాఠీలతో కొట్టారు. రైతులకు పాల బకాయిలు , చెరకు బకాయిలు తీర్చ లేదు. వారు కరెంటు బకాయిలు తీర్చ లేదని, న్యాయం అడగడానికి ధర్నా చేస్తుంటే, పోలీసులు వచ్చి ఈ విధంగా కొట్టారు. రైతుల బకాయిలు తీర్చలేని ప్రభుత్వాన్ని ఏమి చేయాలి? వారిని ఎన్ని దెబ్బలు కొట్టాలో ఈ సభాముఖంగా మిమ్ములను అడుగుతున్నాను.

ఉ. 11.40

నన్ను చెప్పనివ్వండి అధ్యక్షా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః డ్రౌట్ మీద డిస్కషన్ ఉంది, ఉన్న సమయాన్ని వృధా చేసుకొంటే మీకే ఇబ్బంది..

శ్రీమతి గల్లా అరుణ కుమారిః రైతులందరూ సబ్–స్టేషన్‌కు వెళ్లి రిక్వెస్టింగ్‌గా అడిగితే వీరంతా ఫర్నిచర్‌ను ధ్వంసం చేసారని 17 మందిపైన కేసు పెట్టడం కూడా జరిగింది. మాకు మంచినీళ్లు కూడా లేకుండా చేసారని ఆడవాళ్లు చాలా కోపంగా వున్నారు, సబ్–స్టేషన్‌లో ఊరికే దూరడం జరిగింది. ఆడవాళ్లపై కేసులు పెడితే ఏదో ప్రమాదం జరుగుతుందని మగవాళ్లపైన 17 మందిపై కేసులు పెట్టి వారందరినీ అమానుషంగా కొట్టడం జరిగింది. ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని నేను అడిగేది రైతులు కరెంటు బకాయీలు చెల్లించకపోతే ప్రభుత్వం పడిపోదు. కాని రైతుల కరెంట్ ఇవ్వకుండా, కనీసం వారికి త్రాగడానికి నీరు కూడా లేకుంటే ఏం చేయాలి? ముఖ్యమంత్రిగారు రాష్ట్రమంతా తిరిగి కరువు పరిస్థితిని సమీక్షించవలసిన అవసరం లేదా? దేశదేశాలు తిరిగి, ఈ దేశానికి, ఇతర దేశాల మధ్య కంపారిజన్ చేయవలసిన అవసరం లేదు. తన స్వంత ఊరిలో, స్వంత

మండలంలో ఏమి జరుగుతున్నదో చూడాలి. మహిళనైన నేను శాసనసభ్యురాలిగా ప్రాతినిధ్యం వహిస్తున్న చంద్రగిరి నియోజకవర్గంలో మహిళలు న్యాయం కావాలని రోడ్డు మీద కూర్చుంటే వారిని అమానుషంగా కొట్టడం అనేది సబబా? వారికి ఈ ప్రభుత్వం ఏం న్యాయం చేస్తోందో చెప్పండి. కుప్పంలోనే 11 కోట్ల రూపాయల బకాయాలు ఉన్నాయి......

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు) ః చెప్పనివ్వండి.....

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, this is in response to what the Hon'ble Member has said. This morning they had given an adjournment motion which was disallowed by the Speaker. On this incident they claimed that in view of the prevailing drought situation this should come in. డ్రౌట్ డిస్కషన్‌లోనే ఈ పాయింట్స్ రావాలని తమరు ఆదేశించి, ఇప్పుడు ఈ అవకాశం ఇవ్వడం జరిగింది.

Sir, two hundred and forty agricultural services were disconnected on 22.7.2002 at Sannambhatla village for non-payment of power consumption arrears. The arrears accumulated from 1996, amounting to Rs. 19.03 lakhs are not being paid in spite of continuous pursuance over the years. One H.P. jumper has been cut for 15 transformers feeding exclusively agricultural load. Supply is made available to DTR street lighting load. Water supply affected due to opening of HP jumper on the 11 KV feeder. When efforts were made to restore supply to water works on 23.7.2002, farmers obstructed, demanding for restoration of supply for the entire feeder including agricultural loads. In the month of December, 2001, the services were disconnected for non-payment, but connected on the assurance from the local leaders that the arrears will be cleared. Again services were disconnected in April, 2002. On the promise of the farmers that arrears will be cleared within a month, the supply was restored. On 24th, the ryots conducted a dharna at sub-station and attacked the sub-station, assaulted the A.E. and damaged the furniture. A criminal case was registered in this connection at Chandragiri Police Station. Three-phase supply was restored at 5.00 p.m. by reconnecting the HP jumper for providing water supply. One HP jumper was again cut on 24th night at 10.30 p.m. after water requirements were met. The supply to water schemes was restored by 25th afternoon with the help of police. Domestic connections were not affected. Rythu Samakhya demanded reconnection of services without payment of CC charges on arrears, supply of electricity with old tariff from August, 1996 at Rs.50/- for HP for year, supply of power for 12 hours continuously in one spell, additional DTRs to be erected without payment of development charges for additional connected loads, demand apology for disconnection. The Rythu Samakhya started dharna from 1.00 p.m. on 25.7.2002 on Athepalli-Chittoor main road and continued till 4.30 p.m. The traffic was completely blocked. Two hundred ryots participated in dharna. Police intervened and cleared the traffic. 17 people were taken into custody and released on bail. ఇదీ జరిగిన విషయం . అయితే గౌరవ సభ్యులు హరాస్‌మెంట్ చేస్తున్నారని అన్నారు. It is not a pleasure to harass anybody. I understand that there has been litigation also in which the High Court asked the farmers to pay. They appealed to the Supreme Court. Even that also thrown out of Court. I think if you want to get electricity you have to pay. Otherwise it will be very difficult for the TRANSCO and distribution company to supply electricity. The reason for disruption was probably due to sabotage. We are looking into that matter also.

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః అధ్యక్షా, నన్ను చెప్పనివ్వండి.....

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి ః మంత్రిగారు ఎవరో వ్రాసి ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను చదివితే ఎట్లా? వాస్తవంగా జరిగింది చెప్ప నివ్వండి, వారు చదివింది వాస్తవం కాదు.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఇప్పుడు దీనికి సంబంధించిన డిస్కషన్‌కు అవకాశం ఉంటుందా, లేకుంటే ఏమీ చేయరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : డ్రౌట్ డిస్కషన్ కూడా ఉంది.....

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : మెంబర్ రెయిజ్ చేసారు, వారు స్టేట్‌మెంట్ చదివారు, స్టేట్‌మెంట్ చదివిన తరువాత క్లారిఫికేషన్‌కు అవకాశం ఇవ్వాలి కదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మంత్రిగారు చెప్పిన తరువాత సఫిషియంట్ కాదా?

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : భలేవారండీ మీరు, క్లారిఫికేషన్‌కు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా ?

శ్రీ పి. అశోక్ గజపతి రాజు : అధ్యక్షా, వారు ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ నోటీసు ఇచ్చారు, దానిలో గౌరవ సభ్యులు సిగ్నిటరీ కాదు. తమరు ఏమన్నారంటే ఇది డ్రౌట్‌కు సంబంధించిన విషయం కనుక డ్రౌట్‌పై మాట్లాడినప్పుడు రెయిజ్ చేస్తారని. అయితే దీనిగురించి వేరేగా మాట్లాడాలని వారు మధ్యలో లేచి అడిగితే తమరు పర్మిషన్ ఇచ్చారు. It can be discussed as part of drought. There is no statement that has been made. To see that there is no misinformation to this House తమ ద్వారా గౌరవ సభ దృష్టికి ఇన్‌ఫర్మేషన్‌ను తీసుకువచ్చాను. ఇప్పుడు ఫర్‌దర్‌గా దానిపై క్లారిఫికేషన్ అంటే డ్రౌట్ డిస్కషన్ వెనక్కిపోతుంది. అందువల్ల ఇంకా ఏమైనా ఉంటే డ్రౌట్ డిస్కషన్‌లో చెప్పవచ్చు.
ఉ.11.50

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీకు అవకాశం వచ్చినప్పుడు క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, జరిగిన వాస్తవాలను చెప్పనీయండి.

శ్రీమతి గల్లా అరుణకుమారి: అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: డ్రౌట్ మీద మాట్లాడేటప్పుడు మీకు అవకాశం యిస్తాను. ఇప్పుడు కూర్చోండమ్మా. ధర్మారావుగారూ, మాట్లాడండి.

శ్రీ యం . ధర్మారావు: అధ్యక్షా, రాష్ట్రంలో ఏర్పడినటువంటి తీవ్రమైన కరువు పరిస్థితులను గురించి చర్చించేందుకు అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు.

(కాంగ్రెస్ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

శ్రీమతి గల్లా అరుణకుమారి: అధ్యక్షా, రెండు నిముషాలు అవకాశం యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీకు తరువాత అవకాశం యిస్తాను. సమయం వృధా చేయకండి.. మీరు కూర్చోండి.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, వారు అసంబద్ధమైన స్టేట్‌మెంట్ యిచ్చారు. వాస్తవాలను చెప్పడం కోసం 5 నిముషాలు అవకాశం యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: డ్రౌట్ డిస్కషన్ సందర్భంగా అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి. మళ్లీ ఇప్పుడు అవకాశం యివ్వడం ఎందుకు?

శ్రీ యం . ధర్మారావు: అధ్యక్షా, గత సంవత్సరం రాష్ట్రంలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి.

( కాంగ్రెస్ సభ్యుల నుండి యింటరప్షన్స్)

ఇదే అసెంబ్లీలో కరువుపై తీవ్రంగా, వాడిగా, వేడిగా చర్చ జరిగింది. యావత్ రైతాంగానికి, రైతు కూలీలకు అందవలసిన సహాయం గురించి సంపూర్ణంగా చర్చించడం జరిగింది.

( కాంగ్రెస్ సభ్యుల నుండి యింటరప్షన్స్)

ఇదేమి అన్యాయం అధ్యక్షా.

( శ్రీమతి గల్లా అరుణకుమారి, డాక్టర్ జి. కుతూహలమ్మ, శ్రీ యన్. కిరణ్‌కుమార్‌రెడ్డి , డాక్టర్ యం . తిప్పేస్వామి తదితరులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి శ్రీమతి గల్లా అరుణకుమారికి మాట్లాడడానికి అవకాశం యివ్వవలసిందిగా గౌరవ ఉపసభాపతితో వాదించసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: స్పీకర్ గారి దగ్గర ఈ యిస్యూ గురించి డ్రౌట్ డిస్కషన్ సందర్భంగా మాట్లాడతామని ఒప్పుకున్నారు. మీకు అవకాశం యిచ్చారు. వారు స్టేట్‌మెంట్ యిచ్చారు. మరలా యింటర్‌వీన్ అవుతే ఎలా?

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: మంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చినందున, ఐదు నిముషాలు మాట్లాడడానికి అవకాశం యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారూ, యిదెక్కడి అన్యాయమండీ. అక్కడ స్పీకర్ గారి దగ్గర ఏమి మాట్లాడారు? జనరల్ డిస్కషన్‌లో మాట్లాడండని వారు చెప్పారు.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: ఆయన స్టేట్‌మెంట్ యిచ్చారు కదా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: డ్రౌట్ డిస్కషన్ చేయవద్దా? మీరు టైమ్ వేస్ట్ చేస్తున్నారు. మీరు స్పీకర్ దగ్గర ఏమి మాట్లాడారు? డ్రౌట్ డిస్కషన్ సందర్భంగా మాట్లాడితే వారు క్లారిఫై చేస్తామని అన్నారు. అయినా మీరు డిస్కస్ చేయడానికి ఒకసారి అవకాశం యిచ్చారు. మీరు మాట్లాడింది మీరు నిలబెట్టుకోకపోతే ఎలా?

( కాంగ్రెస్ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

నో, నో, నో, నో క్లారిఫికేషన్స్. మీకు అవకాశం యిచ్చినప్పుడు మాట్లాడండి. అప్పుడు వారు సరియైన సమాధానం యిస్తారు.

(ఇంటరప్షన్స్)

మీరు ఎందుకు అవకాశం అడిగారు? జనరల్ డిస్కషన్‌లో మాట్లాడతామని అన్న దానికి కట్టుబడి వుండండి.

శ్రీమతి గల్లా అరుణకుమారి: ఐదు నిముషాలు టైమ్ యివ్వండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: మీరు మాట్లాడిన తరువాత వారు ఉన్న సమాచారం చెప్పారు. రాజశేఖరరెడ్డిగారూ, మీరు అక్కడ అలా మాట్లాడి ఇక్కడ యిలా చేయడం న్యాయం కాదు. ఇట్ ఈజ్ నాట్ కరెక్ట్. ఇది మంచిది కాదు.

(ఇంటరప్షన్స్)

నో, నో, నో, వారికి అవకాశం యిచ్చిన తరువాత, మంత్రిగారు తమ దగ్గరున్న సమాచారం చెప్పారు. మీరు జనరల్ డిస్కషన్‌లో మాట్లాడడానికి ఒప్పుకున్నారు.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: డిడిఆర్‌సి మీటింగ్‌లో కోడెల శివప్రసాదరావుగారు చెప్పారు. వారిని చెప్పమనండి. ఎందుకు కట్ చేశారు?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు చెప్పండి. వారు జవాబులో చెబుతారు.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, వారు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ మూవ్ చేసినప్పుడు, దాన్ని డిజ్‌ఎలో చేసినప్పుడు కూడా కేటగారికల్‌గా చెప్పడం జరిగింది. డ్రౌట్ మీద స్పెషల్ డిస్కషన్ వుంది కాబట్టి , డ్రౌట్ డిస్కషన్ సందర్భంగా ఇది కూడా డిస్కస్ చేయవచ్చునని అన్నాము. దానితోబాటు దీనిమీద కూడా రిప్లయ్ చెబుతామని అన్నాము.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: వారు స్టేట్‌మెంట్ యిచ్చారు కదా.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, it is not a statement. It is only the Government's reaction. ఇది ఎట్లా వుందంటే , ముందు డ్రౌట్ మీద స్పెషల్ డిస్కషన్ కావాలన్నారు. డ్రౌట్ మీద డిస్కషన్ కంటిన్యూ కాకుండా, ఈ విషయం తెచ్చి ఆపు చేయడం మంచిది కాదు. డ్రౌట్ డిస్కషన్ సందర్భంగా అందరూ మాట్లాడండి. మీకు ఏ ఆన్సర్ కావాలంటే ఆ ఆన్సర్ యిస్తాము. డ్రౌట్ గురించి అందరూ మాట్లాడిన తరువాత, మీ యిస్యూకి కూడా సమాధానం చెప్పడం జరుగుతుంది. అంతే కాని , ఇలా చేయడం కరెక్ట్ కాదు. డ్రౌట్ గురించి ఏమి డిస్కస్ చేస్తారో అని రాష్ట్రం అంతా ఎదురు చూస్తున్నది. ఏవిధమైన ఎనౌన్స్‌మెంట్స్ వస్తాయో అని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తూ వుంటే , డ్రౌట్ డిస్కషన్‌ను డైల్యూట్ చేయడానికోసం మరొక యిస్యూ తేవడం మంచిది కాదు. అందుచేత జనరల్ డిస్కషన్ తరువాత ఆన్సర్‌చెబుతాము. మినిష్టర్ గారు దీనిమీద టెంపరరీగా రియాక్ట్ అయినారు. He will give a detailed answer later.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: డ్రౌట్‌లో మాట్లాడండని చెప్పారు. అయినా కూడా స్పెషల్ అవకాశం యిచ్చాను. వారు చెప్పారు. వారికి అవకాశం వచ్చినప్పుడు చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

నో, నో, మీరు ఒప్పుకొని మాట నిలబెట్టుకోకపోతే ఎలా?

శ్రీమతి గల్లా అరుణకుమారి: మీరు మా నోరు నొక్కుతున్నారు.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: డిడిఆర్‌సిలో మంత్రిగారు ఏమి చెప్పారో చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: అదే విషయం మీకు అవకాశం వచ్చినప్పుడు చెప్పండి, వారు సమాధానం చెబుతారు.

(ఇంటరప్షన్స్)

నో, నో, యిప్పుడు అవకాశం యివ్వను.

డా. యం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

( అధికార పార్టీ శాసనసభ్యులు లేచి నిలబడి '' వుయ్ వాంట్ డిస్కషన్ ఆన్ డ్రౌట్ '' అని నినాదాలు యివ్వసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: నో, నో, నేను అవకాశం యివ్వను. మీరు సభా సమయం వృధా చేస్తున్నారు. ...... ఇది కరెక్ట్ కాదు. ...... మీకు అవకాశం వచ్చినప్పుడు ఏమి చెబుతారో చెప్పండి. టైమ్ వృధా చేయకండి.

మ.12.00

( అధికార పార్టీ సభ్యులు '' వుయ్ వాంట్ డ్రౌట్ డిస్కషన్'' అని నినాదాలు కొనసాగించారు)

శ్రీమతి గల్లా అరుణకుమారి: అధ్యక్షా, అధ్యక్షా,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీకు అవకాశం వచ్చినప్పుడు చెప్పదలచుకున్నవన్నీ చెప్పండి. మీరు అనవసరంగా యిదంతా చేస్తున్నారు. ...... మీరు అక్కడ జనరల్‌గా మాట్లాడడానికి ఒప్పుకున్నారు. అయినా ఆమెకు అవకాశం యిచ్చాము. స్టేట్‌మెంట్ యివ్వకపోతే మీరు ఎందుకు మాట్లాడాలి? మీరు చెప్పిన దానికి వారు జవాబు చెబుతారు. అక్కడ జరిగిన ఫ్యాక్ట్స్ ఆయన చెప్పారు. ..... మీరు జనరల్‌గా కాకుండా ఎలాబరేట్‌గా ఎందుకు మాట్లాడారు? ఇది కరెక్ట్ కాదు. ...... మీరు చెప్పడం, వారు చెప్పడం, మరలా మీరు చెప్పడం, యిదంతా వద్దు, కూర్చోండి.

(కాంగ్రెస్ సభ్యులు తమ సీట్ల వద్దకు వెళ్లారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: అందరూ కూర్చొని కోఆపరేట్ చేయండి.

(అధికార పార్టీ సభ్యులు తమ సీట్లలో కూర్చున్నారు)

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మీ సమక్షంలో, మీ ముందే జరిగింది. మా శాసనసభ్యురాలు మాట్లాడిన తరువాత , మంత్రిగారు ఆఖరులో జవాబు చెబితే సమస్య వచ్చేది కాదు. అసెంబ్లీలో మంత్రులు ఎప్పుడు నిలబడినా మైక్స్ వెంటనే వస్తాయి. వారు స్టేట్‌మెంట్ యిస్తారు. వారు యిచ్చిన స్టేట్‌మెంట్‌పై క్లారిఫికేషన్స్ అడగడానికి మీరు అవకాశం యివ్వడంలేదు. అధ్యక్షా, బేసిక్‌గా కొన్ని పద్ధతుల ప్రకారం పోతాము. ఇంతకుముందు స్టేట్‌మెంట్ యిచ్చినప్పుడు క్లారిఫికేషన్స్‌కు అవకాశం వుండేది కదా. అది ఆనవాయితీ, ప్రిసిడెంట్ కదా. చట్టాలు అవే కదా. దానిప్రకారం పోదామని నేను అంటున్నాను. సభ్యురాలు మాట్లాడిన తరువాత మంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చారు. ఇది స్టేట్‌మెంట్ కాదు, ఓన్లీ మ్యాటర్ ఆఫ్ ఫ్యాక్ట్ అని వారు అంటారు. డిపార్ట్‌మెంట్ వారు యిచ్చింది చదివి, స్టేట్‌మెంట్ కాదని ఆయనగారు అంటే, దాన్ని మీరు ఒప్పుకోవడం పద్ధతి కాదు. కొన్ని పద్ధతుల ప్రకారం పోదాము. ఎస్టాబ్లిష్డ్ పద్ధతులు వున్నాయి కదా. స్టేట్‌మెంట్ చదివిన తరువాత క్లారిఫికేషన్స్‌కు అవకాశం యివ్వకపోవడం తప్పు కదా. సభ్యురాలికి క్లారిఫికేషన్ కొరకు అవకాశం యివ్వండి. సభ్యురాలు ఏమి అడగబోతున్నారంటే , డిడిఆర్‌సి మీటింగ్‌లో కోడెల శివప్రసాదరావు గారు '' ఎటువంటి పరిస్థితుల్లో కూడా మేము కరెంట్ బకాయిలు ఖచ్చితంగా అడగము'' అని వాగ్దానం యిచ్చారు. వాగ్దానం నిలబెట్టుకోవాలనే పద్ధతిలో సభ్యురాలు అడగాలనుకున్నారు. మీరు ఒప్పుకోకపోతే ఎలా? చెప్పండి అధ్యక్షా.

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, They are trying to twist the entire thing. ఒక ఎడ్జర్న్‌మెంట్ నోటీస్ యిచ్చారు. దాన్ని డ్రాఫ్ట్‌కు సంబంధించిన డిస్కషన్‌లో తీసుకువస్తామని అన్నారు. మామూలుగా తీసుకువస్తే మామూలుగా క్లారిఫికేషన్స్ యిస్తాము. డ్రాఫ్ట్ డిబేట్‌లో గౌరవసభ్యులు చిన్నారెడ్డిగారు మాట్లాడారు. తరువాత మీరు బిజెపి సభ్యుని పేరు పిలిచారు. అప్పుడు ఫ్లోర్ లీడర్ లేవడం, వారందరూ గొడవ చేయడంవల్ల తమరు మార్చారు? ఏమి మార్చారు? అరుణగారు ఈ యిన్సిడెంట్ పైన మాట్లాడతారని అన్నారు. అరుణగారు చాలా ట్విస్ట్ చేసి మాట్లాడారు. నిజాన్ని క్లారిఫికేషన్ రూపంలో హౌస్ దృష్టికి తీసుకురావాలనే వుద్దేశంతో తమ అనుమతి తీసుకొని నేను హౌస్‌కు క్లారిఫికేషన్ యిచ్చాను అధ్యక్షా. మంత్రి స్టేట్‌మెంట్ యిస్తే వ్రాతపూర్వకమైన కాపీ సభ్యులందరి దగ్గర వుంటుందనే విషయం తమకు తెలియంది కాదు. నిన్న నేను స్టేట్‌మెంట్ యిచ్చినప్పుడు వ్రాతపూర్వకంగా అందరికీ అందజేయడం జరిగింది. ఈరోజు అదేమీ లేదు. అడుగుఅడుగునా కొత్త విషయాలను లేవనెత్తి డ్రాఫ్ట్‌పై డిస్కషన్ లేకుండా చేయాలనే వుద్దేశంతో వారు వుంటే, నేను చేసేది ఏమీలేదు. తమరి ద్వారా అప్పీలు చేస్తున్నాను. దయచేసి let us have a meaningful discussion. అని తమ ద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు(నర్సరావుపేట): అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో డిడిఆర్‌సి చైర్మన్‌గా నేను బకాయిలు వాయిదా వేస్తున్నానని అన్నట్లుగా చెప్పారు. ఇటీవల జరిగిన డిడిఆర్‌సి మీటింగ్‌లో అనేక అంశాలపైన చర్చ జరిగింది. అందులో ఒక అంశం ఎలక్ట్రిసిటీ బకాయిలు. మేము స్పష్టంగా చెప్పాము. వారు అడిగారు '' బకాయిలు చాలా వున్నాయి. పే చేయలేకపోతున్నాము. వాయిదాల మీద రైతుల చేత పే చేయిస్తాము'' అంటే మేము ఆఫీసర్స్‌ను అడిగాము. మూడు వాయిదాలలో పే చేస్తే మేము ఒప్పుకుంటాము అని వారు చెప్పారు. అది అందరూ ఒప్పుకున్న అంశం . ఫస్ట్ యిన్‌స్టాల్‌మెంట్ పే చేస్తే కనెక్షన్ యిచ్చి, సప్లయ్ చేస్తామని అన్నారు. టోటల్‌గా బకాయిలు వాయిదా వేస్తామని చెప్పలేదు. మూడు యిన్‌స్టాల్‌మెంట్స్‌లో పే చేస్తారని రైతుల తరఫున చెప్పారు. పే చేయమనండి.

Sir, I am quoting from Kaul and Shakdhar, page-408, which says " as a rule, no question is permitted after the statement." Sir, again it says " for some time a practice has been developed that the Speaker in exceptional cases allowed a few clarifications in respective of the Statement, if it is related to a matter of importance."

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

డా. యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మ 12.10

సర్ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద మనిస్టర్ గారు స్టేట్‌మెంట్ ఇవ్వమని మీరే 'చైర్' పర్మిషన్ ఇచ్చారు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- స్టేట్‌మెంట్ కాదు. స్టేట్‌మెంట్ ఇస్తే మీ అందరికీ సర్క్యులేట్ చేస్తారు కదా.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- సరే సర్. ఇనీషియేట్ అయిన తరువాత స్టేట్‌మెంట్ ఇచ్చారు. సభ్యురాలికి మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. డ్రౌట్ మీద మాట్లాడుతుంటే మీరు పర్మిషన్ ఇచ్చారు. వారు ఇచ్చారు. దాని తరువాత చిన్న క్లారిఫికేషన్‌కు మామూలుగా మీరు రూలు ప్రకారం అనుమతి ఇవ్వవచ్చు. ఇంతకు ముందు ఈ శాసన సభలో నిన్న గాక మొన్న చదువుల పండుగ మీద సి ఎమ్ గారు సూ మోటోగా స్టేట్‌మెంట్ ఇస్తే శాసన సభ్యులందరికీ మూడు గంటల సేపు క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇచ్చారు. ఒక చిన్న క్లారిఫికేషన్ సభ్యురాలు అడుగుతున్నారు. అవకాశం ఇవ్వండి అయిపోతుంది.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, హౌస్ ప్రొసీడింగ్స్ ఎవరికి నచ్చినట్లు వారు ట్విస్ట్ చేసుకునేట్లుగా మాట్లాడడం కాదు. అసలు ఈ హౌస్ చరిత్రలో కాని, రూల్సు చరిత్రలో కాని డిబేట్ జరుగుతున్నప్పుడు మధ్యలో ఎక్కడైనా స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగిందా? అన్నది బేసిక్‌గా అర్థం చేసుకోవాలి. It is not a statement. You are interpreting it as a statement. ఎక్కడైనా డిబేట్ జరిగినప్పుడు ఎవరైనా సభలో లేచినప్పుడు నేను మాట్లాడతాను అంటే మాట్లాడడానికి పర్మిషన్ ఇస్తారు. ఏదైనా ఒకటి, రెండు మాటలు మామూలుగా డిస్కషన్ జరుగుతున్నప్పుడు రిటార్ట్ చేయాలంటే రిటార్ట్ చేస్తారు. That is a procedure. మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. దానికి రూల్ కోట్ చేయడం ఎందుకు? అసలు స్టేట్‌మెంట్ ఇచ్చే ప్రొసీజర్ డిబేట్‌లో ఎక్కడుంటుంది?

SRI J.C. DIWAKAR REDDY: Then why are you allowing it.

SRI Y. RAMAKRISHNUDU: Let me speak, let me complete. ఎప్పుడైనా స్టేట్‌మెంట్ ఇవ్వాలన్నా , మంత్రి గారు ఇవ్వాలనుకున్నా, గవర్నమెంట్ ఇవ్వాలనుకున్నా ముందుగా స్పీకర్ గారికి నోటీసు ఇస్తారు. స్టేట్‌మెంట్ కాపీ అందరికీ సర్క్యులేట్ చేస్తారు. There is an established procedure as per the rules. అప్పుడు మంత్రి గారు స్టేట్‌మెంట్ చదివి వినిపిస్తారు. That is what called statement. తరువాత ఒకటి, రెండు క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇస్తారు. That too with the permission of the Speaker. ఇక్కడ డిబేట్ జరుగుతున్నది. అసలు మీకు డ్రౌట్ మీద డిబేట్ చేయాలని ఆలోచన ఉన్నదా, లేదా అన్నది బేసిక్ క్వశ్చన్. డ్రౌట్ మీద డిస్కషన్ చేయాలనే ఆలోచన ఉన్నట్లు కనపడడం లేదు. ఏదో ఒకటి మధ్యలో

తీసుకు వచ్చి మొత్తం డ్రౌట్ మీద డిస్కషన్ చేయకుండా ఎవరికీ ఆపర్చ్యునిటీ రానివ్వకుండా ఈ రాష్ట్ర ప్రజలకు ఉండే ప్రధానమైన సమస్యను హౌస్‌లో డిస్కషన్ జరగకుండా మధ్యలో కొంతమందిని వెల్‌లోకి పంపించడం లేకపోతే క్లారిఫికేషన్ అనడం లేకపోతే ఏదో ఒక ఇష్యూ తీసుకు రావడం.

(అంతరాయం)

ఎస్. మీకు ఉంది. మీరు అందరూ మాట్లాడండి. డ్రౌట్ మీద మాట్లాడినప్పుడు మీరు చంద్రగిరి విషయం మాట్లాడండి. ఇంకో విషయం ఏమి మాట్లాడతారో మాట్లాడండి. The Government is prepared to reply. క్లారిఫికేషన్స్‌లో అడగండి. అన్నీ చెబుతారు. సభ్యురాలు క్లారిఫికేషన్ అడిగితే దానికి కూడా సమాధానం చెబుతారు. అంతేకాని మీరు మధ్యలో స్టేట్‌మెంట్ ఇచ్చారు నాకు క్లారిఫికేషన్ ఇవ్వండి అంటూ ప్రొవోక్ చేయడం లేకపోతే దీనిని డైల్యూట్ చేయడం చేయవద్దని గౌరవ సభ్యురాలిని నేను పర్సనల్‌గా రిక్వెస్ట్ చేస్తున్నాను. I personally request Rajasekhar Reddy Garu to cooperate with the House to discuss on the drought conditions that are prevailing in the State.

శ్రీ కె. చంద్రశేఖర రావు(సిద్దిపేట):- అధ్యక్షా, రామకృష్ణుడు గారు మాట్లాడుతూ ప్రతిపక్షాలకు కరవు మీద మాట్లాడడం ఇంటరెస్టు లేదు అని మాట్లాడడం కరక్టు కాదు.

(అంతరాయం)

సభ్యులు వారి, వారి నియోజక వర్గాలలో కాని, రాష్ట్రంలో కాని వారికి వచ్చిన సమాచారం బట్టి డెఫినెట్‌గా సభ్యులు ప్రస్తావన చేయడానికి తమ అనుమతి తీసుకుంటారు. గవర్నమెంటు వారికి సంయమనం ఉండాలి. The Minister could have replied while answering for the discussion on drought. అరుణ గారు డ్రౌట్‌కి సంబంధించి చెబుతూ ఇంత డ్రౌట్ ఉన్న సందర్భంలో ఈ విధంగా జరుగుతోంది అని వారి బాధను వ్యక్తం చేశారు. మంత్రి గారు లేచి అంత ఇన్‌స్టంట్‌గా రిప్లయ్ ఎందుకు ఇచ్చారు? మంత్రి గారు దానిని నోట్ చేసుకుని టోటల్‌గా రిప్లయ్‌లో చెప్పి ఉంటే అసలు ఈ గొడవే వచ్చి ఉండేది కాదు. సంయమనం మీకు ఉండకుండా మందిని ఎగతాళిబడతారు. దయచేసి ఇటువంటిది కాకుండా సభా సమయం వృధా కాకుండా చూడండి. కరవు గురించి అందరమూ మాట్లాడాలి. ఒక్క నిముషం వారికి అవకాశం ఇవ్వండి. మధ్యలో మంత్రి గారు లేచారు కాబట్టి వారు లేచారు. ఒక్కఅర నిముషం ఇస్తే అయిపోతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, కరవుకు సంబంధించి అన్ని పార్టీల వారికి ఆశక్తికరంగా చర్చ చేయాలని ఉంది. బయట ప్రజానీకం ఇబ్బంది పడుతున్నారు. కరవులో భాగమే విద్యుత్ బకాయిలు కూడా. మంత్రి గారికి అన్నీ తెలుసు కాబట్టి మీరు స్టేట్‌మెంట్ కాకపోయినా స్టేట్‌మెంట్ రూపంగా చదివారు. స్టేట్‌మెంట్ కాదు. అది చదవకపోతే ఈ పంచాయతీ ఎందుకు ఇక్కడ? అది మీ రిప్లయ్‌లో చెప్పి ఉండవలసింది. మీరు చెప్పారు. మధ్యలో మాట్లాడవద్దు అంటే ఎట్లా? దానికి ఎవరము అడగం. రెండు నిముషాలు క్లారిఫికేషన్‌కు అవకాశం ఇస్తే అయిపోతుంది. ఇప్పటికి అరగంట పోయింది. టైమ్ సేవ్ చేయండి. We are ready to cooperate.

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్):- అధ్యక్షా, కరవుకు సంబంధించిన విషయం. ఇంపార్టెంట్ ఇష్యూ కాబట్టి ఏదైనా ఇన్‌స్టంట్‌గా అక్కడికక్కడ సభ్యులకు దాని మీద ఏమైనా అనుమానాలు నివృత్తి చేసుకోవడానికి అవసరం వచ్చినప్పుడు ఇన్‌స్టంట్‌గా మంత్రి గారు రెస్పాండ్ అయితే అభ్యంతరం లేదు. కాని కరవు మీద పూర్తి చర్చ జరగాలి. అందరి సభ్యుల ఆవేదన ఈ కరవు మీద. ఈ డిస్కషన్‌కు మన సమయానికి కరవు రాకుండా చూడాలని చెప్పి కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి:– అధ్యక్షా, నా మాటను మధ్యలో ఆపేసి, నేను మాట్లాడుతుంటే మినిస్టర్ గారు లేచి చాలా అసత్యపు ఆరోపణలు చేశారు. నేను ట్విస్ట్ చేసి మాట్లాడాను అన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సమయాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడండి.

శ్రీమతి గల్లా అరుణ కుమారి:– అధ్యక్షా, మంత్రి గారు అన్నారు. ఎప్పుడైనా నేను మాటలను ట్విస్ట్ చేశానా? విషయాలను ట్విస్ట్ చేశానా? మంత్రిగారిని చెప్పమనండి. పేపర్లలో స్పష్టంగా రాశారు. ఇందులో ట్విస్ట్ చేసిన మాట లేదు. ఆడవారి మీద టియర్‌గ్యాస్ వేసి వారిని అందరి మీద గొడవ చేశారు. ఎమ్ఎల్ఏలు అందరూ కరవు ఫేస్ చేస్తున్నారు. అక్కడి ఎమ్ఎల్ఏలు అందరూ లేచి 'we want drought ' అన్నారు. నేను కూడా డ్రౌట్ మీద మాట్లాడాను. అసలే కరవుతో చచ్చిపోయి, కనీసం నీళ్లు లేకుండా పసిబిడ్డలను తీసుకు వచ్చి రోడ్డు మీద పడ్డారు. నేను ఏదో ట్విస్ట్ చేశానని మంత్రి గారు చెప్పడం, మీరేమో నాకు తప్ప అందరికీ పర్మిషన్ ఇవ్వడం జరిగింది. నా నియోజక వర్గంలో జరుగుతున్న బర్నింగ్ ప్రాబ్లమ్. సభ మొదలయ్యి 10 రోజులయింది. నేను ఇంతవరకు ఏ విషయం పైనా ట్విస్ట్ చేయడం కాని, సబ్జెక్ట్‌ను డీవియేట్ కావడం కానీ చేయలేదు. నా నియోజక వర్గంలో జరిగిన విషయానికి నేను స్పందించి మాట్లాడేప్పుడు అంత పెద్ద మినిస్టర్ గారు లేచి నేను ట్విస్ట్ చేశానని చెప్పడం ధర్మమా? సభా ముఖంగా ఆయన నాకు క్షమాపణ చెప్పాలి.

ఇప్పుడు మా కాన్‌స్టిట్యుయన్సీలో రు.19 లక్షలు బకాయిలు ఉన్నదానికి ఆ విధంగా అట్రాసిటీ చేశారని చెప్పి మంత్రి గారు స్పష్టంగా చెప్పారు. కుప్పం నియోజక వర్గంలో రు.11 కోట్లు బకాయిలు ఉన్నాయి. దానిని ఏమి చేశారు అన్నది మంత్రి గారిని సమాధానం చెప్పమనండి. డిడిఆర్‌సి మీటింగ్‌లో మేము మాట్లాడినప్పుడు ఇన్‌ఛార్జి మినిస్టర్ గారు శివప్రసాదరావు గారు వీరందరూ ఉన్నారు. మేము దీనిని ప్రస్తావించినప్పుడు బలవంతపు వసూలు ఆపుతాము, మూడు వంతుల ప్రకారం మీరు కట్టుకుంటే బాగుంటుంది, సొసైటీలలో బకాయిలు బలవంతపు వసూళ్లు ఆపండి అని చెప్పడం జరిగింది. కనీసం అది కూడా చేయకుండా వారు 5 రోజులు నీళ్లు కట్ చేయడం ఏమిటి? నేను అడిగేది నిజమా కాదా గోపాలకృష్ణారెడ్డి గారు, శివప్రసాద రావు గారు వారిని చెప్పమనండి. మేము ట్విస్ట్ చేశాము అంటున్నారు. ఏ విధంగా ట్విస్ట్ చేశాము. నేను ట్విస్ట్ చేసే ఎమ్ఎల్ఏనా? ఎందుకు మీరు నన్ను అట్లా అన్నారు? నాకు బాధగా ఉంది. ఒక మహిళా శాసన సభ్యురాలిని పట్టుకుని ఇలా మాట్లాడతారా? మాకు జరిగింది మేము అడిగాము. నేను ట్విస్ట్ చేశాను అని అంటారా? ఇది ఎంతవరకు న్యాయమో చెప్పండి. దీనికి సంబంధించి తప్పకుండా తప్పకుండా మినిస్టర్ గారు సమాధానం ఇవ్వాలి. నేను అడుగుతున్నాను – పోలీసులు 17 మంది అమాయకులను, రైతులను అరెస్టు చేశారు. వారి పైన వెంటనే కేసులు ఎత్తివేయాలి. పోలీసు అఫీయల్స్ పైన, విద్యుత్ అఫిషియల్స్ పైన ముఖ్యంగా ఏడిఇ భాస్కరరావును వీరిని అందరనీ ప్రతి ఒక్కరినీ సస్పెండ్ చేయాలి ఇక ముందు ఎక్కడా ఇటువంటి సంఘటన రిపీట్ కాకూడదు.

ముఖ్యంగా మహిళల జోలికి వస్తే మేము ఊరుకోము. ఇది ఆరంభం మటుకే. ఇంకా చాలాసార్లు జరుగుతాయి. కాబట్టి సంయమనం పాటించి మంత్రి గారు కాని ఇంకొకరు కాని కరక్టుగా చెప్పాలి. ట్విస్ట్ చేశానని చెప్పడం కాదు. ఖచ్చితంగా కరెంటు వెంటనే శానంభట్ల లో ఇవ్వాలి అని సభా ముఖంగా మిమ్ములను కోరుతున్నాను.

మ . 12 .20

శ్రీ ఎం. ధర్మారావు –అధ్యక్షా, వాస్తవాలను గమనించాలి . ఇదే శాసనసభలో ఇదే కరువు పరిస్థితిపై 2001 సంవత్సరంలో దాదాపు 964 మండలాలలో కరువు పరిస్థితి వున్న విషయంపై సభలో చర్చ జరిగింది . ఆనాడు చాలా వాడిగా, వేడిగా చర్చ జరిగింది . ప్రతిపక్షనాయకులు అయి న శ్రీ రాజశేఖరరెడ్డిగారు ప్రతి మండలానికి కోటి రూపాయలు కేటాయిస్తే

ఈ కరువు ను అధిగమిస్తామని ప్రభుత్వాన్ని కోరారు . దానిని పరిశీలిరిచవలసిన అవసరం వుంది .గత సెప్టెంబరు నుంచి ఈరోజు వరకూ కరువు – అతివృష్టి, అనావృష్టితో రాష్ట్రం అతలాకుతలం అవుతున్నది . కాబట్టి గవర్నమెంటు ముందుకు వచ్చి తప్పనిసరిగా ఆదుకోవాలని రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేయడం జరిగింది . అనుకూలంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగారు చేసినా, రాష్ట్రానికి ఈరోజు దాదాపు 30 లక్షల టన్నుల బియ్యాన్ని తెప్పించారు . ఈ రాష్ట్రంలో ఉన్న కరువు లో పేద ప్రజలకు పని కల్పించడానికి సుమారు 3 వేల కోట్ల రూపాయలు సమకూర్చడానికి ప్రభుత్వం ఎంతో ముందుకు వచ్చింది . అంటె, ప్రతి మండలానికి 3 కోట్ల రూపాయలు పనులు చేయడానికి రాష్ట్రప్రభుత్వం పెద్ద ఎత్తున కరువు సహాయ కార్యక్రమాలు చేసింది . అది వాస్తవం . ఒక ప్రక్క కరువు గురించి పనులు చేపట్టిన సందర్భంగా మళ్లీ కరువు కరువు వచ్చి చాలా భయంకరమైన పరిస్థితులు నెలకొన్నాయి . ఈరోజు గోదావరి తల్లి ఎక్కడ కూడా కదల లేదు . కృష్ణమ్మ తల్లి కదలలేదు . అనేక నదుల్లో కూడా నీరు ప్రవహించడం లేదు . అన్ని రిజర్వాయర్లలో ఎక్కడ కూడా నీరు చేరలేదు . ఎస్ఆర్ఎస్పిలో కొన్ని టిఎంసిలు నీరు మాత్రమే వచ్చింది . చాలా దయనీయ పరిస్థితి వుంది . తప్పనిసరిగా పేద ప్రజానీకాన్ని, రైతాంగాన్ని ఆదుకోవడానికి రాష్ట్రప్రభుత్వం పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలను చేయడానికి చేసిన ఆలోచనకు ధన్యవాదాలు తెలుపుతున్నాను . పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా, చేపట్టడానికి, అధిక నిధులను కేంద్ర ప్రభుత్వం వద్ద రాబట్టడానికి, రెవిన్యూ మినిష్టరుగారు, ఎగ్రికల్చరు మినిష్టరుగారు ఢిల్లికి వెళ్లారు . రు . 610 కోట్లు వెంటనే రిలీజ్ చేయాల్సిందిగా కేంద్రానికి విజ్ఞప్తి చేసశారు . 960 మండలాలలో కరువు ఉన్నట్లు లెక్కలు చెప్పుతున్నవి . 960 లో కరువు వుంది కనీసం రెండు పూటలా భోజనం లేదు, కనీసం నీరు కూడా లభించని పరిస్థితి వుంది . ప్రభుత్వాన్నో, ఎవరినో అనుమానించడం కాదు . సహజంగా వరుణ దేవుడు కరుణించకపోతే ఎవరు ఏమి చేస్తారు? గ్రౌండు వాటర్ తగ్గిపోయింది . రాయలసీమ, తెలంగాణాలోగాని, 14 జిల్లాలలో ఎక్కడ కూడా మంచినీరు లేదు . చాలా కఠినాదికఠినంగా వుంది – వాస్తవం . మంచినీటి సమస్యను ప్రధానాంశంగా తీసుకోవాలి . కనీసం త్రాగడానికి మంచినీరు ఇచ్చే అవకాశాన్ని తప్పనిసరిగా వెంటనే చేపట్టడాకితగిన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది . ముఖ్యంగా, వ్యవసాయం చేసుకునే రైతులకు, రైతు కూలీలకు చాలా ఇబ్బంధిగా వుంది . వారు పంటలు వేశారు – ఉన్న పెట్టుబడి పెట్టారు . ఎండిపోతున్నాయి . వేరుశనగ పంటలు, ఆముదాల చేలు, పత్తి చేలు ఎండి పోతున్నాయి . మొక్కజొన్న పంట తెలంగాణాలో ప్రతి జిల్లాలో వేశారు . దాదాపుగా మొత్తం ఎండిపోయింది . నిన్న ఇవాళ ఏదో అసెంబ్లి ఆవరణలో చినుకులు పడుతుంటె, హైదరాబాదులో వర్షాలు పడుతున్నాయి, అనుకుంటున్నారు . కాని, గ్రౌండు లేక, భూమిలోకి పోకుండా ఆ నీరును వాడుకోకుండా వుంది . రెండు సంవత్సరాల నుంచి పిట్స్ లేకపోవడం వల్ల నీరు మొత్తం భూమిలోకి వెళ్లలేకపోతున్నాయి . కాలువలు లేకపోవడం వల్ల నీరు బయటకు పోతున్నది . దీనిని దృష్టిలో పెట్టుకుని కఠినంగా హార్వెస్టింగు పిట్స్‌ను ఏర్పాటు చేయించాలి . హైదరాబాదులో, మునిసిపాలిటీస్ ఎక్కడ అయితే వున్నాయో, కార్పొరేషన్స్ ఎక్కడ అయితే వున్నాయో, అక్కడ ఇళ్లు కట్టుకంటారో వారి చేత పిట్స్‌ను నిర్మింపచేయాలి . లేనిచో ఇళ్లకు పర్మిషన్ ఇవ్వకూడదు . అలా అయితే గ్రౌండు వాటర్ వాడుకోవడానికి అవకాశం వుంటుంది . రైతుల యొక్క పంటలు ఎండిపోతున్నాయి . ప్రమాదపరిస్థితి వుంది . రేపు పడుతుంది ఏమోనని , ఎండిపోయినా మళ్లీ రెండవ పంట గా పచ్చజొన్నలు, ఆముదం పంటలు వేయడానికి ఆలోచిస్తున్నారు . కాని వారి దగ్గర విత్తనాలు లేని పరిస్థితి వుంది . ప్రభుత్వం ముందుకు వచ్చి వారికి సబ్సిడి రేటుపై విత్తనాలు ఇవ్వడానికి పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టాలి . తక్షణమే చర్య తీసుకోవలసిన అవసరం వుంది . మొలచిన పచ్చి కూడా ఎండిపోయింది . గడ్డి లేక పశువులు చనిపోతున్నాయి . మొత్తం కూడా కోతకు పోతున్నాయి . మార్కెట్‌లో – అంగడిలో రైతు పశువులను అమ్మడానికి పోతే, కొనే నాథుడు లేదు . మేత లేక అమ్ముకునే పరిస్థితి లేదు . యుద్ధ ప్రాతిపదిక మీద తప్పనిసరిగా ఎక్కడ గడ్డి వుంటె, అక్కడ నుంచి వెంటనే రైలు ద్వారాగాని, లారీలద్వారాగాని ఏర్పాటు చేసి రైతులకు సరఫరా చేయాలి . రైతులు అనేక మందా లోను తీసుకున్నారు . కోపరేటివ్ బ్యాంకు వన్‌టైమ్ సెటిల్‌మెంటు ఇచ్చింది . అనేక మంది రైతులు వినియోగించుకున్నారు . మొత్తం రాష్ట్రంలో 10 పర్సెంటు మాత్రమే రైతులు వినియోగించుకున్నారు . నిన్న కేంద్ర ప్రభుత్వం కమ్మర్షియల్ టాక్సు గురించి ఎనౌన్సు చేయడం జరిగింది . వాటిని వాయిదా వేయడానికి కేంద్రప్రభుత్వం

చర్యలు తీసుకున్నది . వన్‌టైమ్ సెటిల్‌మెంటు సదుపాయాన్ని ఇంకొక ఆరు నెలలు పొడిగించాలి అని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను . వీటికి తోడు, ముఖ్యంగా మంచినీటి సమస్యను పరిష్కరించే మార్గం ఆలోచించాలి . అందుకు పవర్ సమస్య వుంది . గ్రామీణ ప్రాంతంలో ఆగస్టు 15 నుంచి నిరంతరాయంగా కరెంటు 24 గంటలు ఇస్తామని రాష్ట్రప్రభుత్వం ఇంతకు ముందు తెలిపింది . గ్రామీణ ప్రాంతంలో డ్రింకింగు వాటర్ సప్లయికి పవరి సప్లయి ఇవ్వవలసిదింగా ఆరకంగా ఆదేశాలు ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను .

మ.12.30

అదే ప్రకారంగా, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్‌కు సబ్సిడీ ఇస్తామని నిన్ననే కేంద్ర ప్రభుత్వం కూడ అనౌన్స్ చేసింది. కాబట్టి వీటిని సక్రమమైన పద్ధతుల్లో , ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా, ఎక్కడికక్కడ మండల కేంద్రాల్లో రైతులకు అందేటట్లుగా చర్యలు తీసుకోవాలి. కరవు మండలాలుగా ప్రకటించిన వాటిలో అర ఎకరం గాని పది గుంటలు కాని, అయిదు గుంటలు గాని ఉన్నప్పటికీ, పశువుల్ని మేపుకోడానికి గాను విత్తనాలు సప్లయ్ చేసి, ఆ రైతుల్ని ఈ రకమైన కరవు పరిస్థితుల నుండి కాపాడటానికి , కనీసం పశువులను కాపాడుకోవడానికి అయినా, లేదా రాబోయే కాలంలో వ్యవసాయం చేసుకోవడానికి అయినా పశువులను కాపాడటం కోసం మండల స్థాయిలో సీడ్స్‌ను అందించాలని, అవసరమయితే, వాటిని ఉచితంగా ఇవ్వడం కోసం ప్రభుత్వం పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

ఈనాడు రాష్ట్రవ్యాప్తంగా కరవు తాండవిస్తోంది. గత సంవత్సరం కరవు వచ్చినందున ప్రారంభించిన పనికి ఆహార పథకం ఇప్పటికీ కొనసాగుతున్నది. అయితే ఈ పథకం అమలులో అనేక అనుమానాలు ఉన్నట్లుగా నిన్ననే మనం అసెంబ్లీలో చర్చించుకున్నాం . కాబట్టి ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి కొనసాగించేందుకు రైస్ మిల్లులను రెగ్యులర్‌గా చెక్ చేయాలి. ఈ పథకం క్రింద పంపిణీ చేయబడిన బియ్యం తిరిగి ఎఫ్.సి.ఐ. గోడౌన్స్‌కు తరలకుండా చర్యలు తీసుకోవాలి. రీసైక్లింగ్‌కు పాల్పడే రైస్ మిల్లులను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి , వాటిని తిరిగి సంవత్సరం, రెండు సంవత్సరాల వరకు తెరవకుండా చర్యలు తీసుకొంటే, మూతపడిన ఈ రైస్‌మిల్లులను చూసి మిగతా వారు ఇటువంటి పద్ధతులకు పాల్పడకుండా ఉండే అవకాశం ఉంటుంది. ఆ రకంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అప్పుడే పేద ప్రజలకు ఉద్దేశించిన పనికి ఆహార పథకం ద్వారా పంపిణీ చేయబడుతున్న బియ్యం అందుతాయి. పేదలకు ఉద్దేశించిన బియ్యాన్ని రీసైక్లింగ్ చేయడం అంత మంచి పద్ధతి కాదు. కాబట్టి ఆ రకంగా రైస్ మిల్లర్లకు అటువంటి ట్రీట్‌మెంట్ ఇవ్వడం అవసరం . కరవు నివారణకు ప్రభుత్వం తీసుకొంటున్న చర్యల గురించి, వాటిని అమలుపరిచే దాని గురించి మండల స్థాయిలో అన్ని రాజకీయ పక్షాలతో ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశాలు ఏర్పాటు చేసి, ఆ విధంగా మానిటరింగ్ చేసి, జిల్లా యంత్రాంగాన్ని పటిష్ట చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్రంలో ఇప్పుడు పౌల్ట్రీ వ్యవసాయం బాగా జరుగుతున్నది. గత సంవత్సరం ఈ రైతాంగం అనేక కష్టనష్టాలకు గురైంది. దీని గురించి ఈ రైతాంగం అనేకసార్లు, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసుకున్నది. జిల్లాల్లో పండించిన మొక్కజొన్న పంటను బహిరంగ మార్కెట్‌కు తీసుకొని వచ్చిఅమ్మబోతుంటే రేటు రావడం లేదు. దాని వల్ల కోళ్లకు దాణా దొరకడం లేదు. దీని గురించి లాస్ట్ ఇయర్ నేను కూడ విజ్ఞప్తి చేశాను. పౌల్ట్రీ రైతాంగాన్ని ఆదుకోవడానికి భారత ప్రభుత్వం దగ్గర ఉన్న గోధుమ నిల్వలను, ప్రస్తుతం పి.డి.ఎస్. ద్వారా ఇస్తున్న రూ. 5.50 ధరకే లభించే విధంగా వెంటనే నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలను బహిరంగ మార్కెట్‌లో విడుదల చేసి, వాటిని పౌల్ట్రీ రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని కోరుతున్నాను.

ఇప్పటి వరకు సహజంగా చేపట్టిన పనులను నిరంతరం కొనసాగించేందుకు గాను ముఖ్యంగా నీరు--మీరు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా చేపట్టాలని కోరుతున్నాను. గత సంవత్సరం ఈ కార్యక్రమం క్రింద పి.ఆర్. ట్యాంకులు, ఇరిగేషన్ ట్యాంకుల నుండి పూడికను తీయడం వల్ల ఈనాడు వాటిలో కరవు వచ్చినప్పటికీ నీళ్లు ఉండగలిగాయి. దీని వల్ల మంచి ఫలితాలు

వచ్చాయి. ఈ విధంగా ట్యాంకులను ప్రొటెక్టు చేయడం వల్ల మంచి నీటి సదుపాయం పెరగడమే కాకుండా, భూగర్భ జలాల లెవెల్స్ పెరగడానికి ఎంతోగానో ఉపయోగపడింది. కాబట్టి ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం కోసం మళ్లీ మీరు తక్షణమే కొత్త ఉత్తర్వులు ఇచ్చే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అక్టోబరు, లేదా డిసెంబరు వరకు ఒక క్రమ పద్ధతిలో ఈ నీరు మీరు కార్యక్రమాన్ని కొనసాగంచినట్లయితే కనీసం ఒకేసారి, 25 నుండి 35 శాతం వరకు ట్యాంకులను రివైవ్ చేసుకొనే అవకాశం ఉంటుంది. దాని వల్ల వర్షం ద్వారా వచ్చిన ప్రతి చినుకు చినుకును మనం కాపాడుకోగల్గుతాం . కాబట్టి నీరు మీరు కార్యక్రమాన్ని పెద్దఎత్తున్న ఒక ఉద్యమంగా కొనసాగించాలని , అందుకుగాను ఎక్కువ నిధులు కేటాయించి, అవసరమయితే పనికి ఆహార పథకానికి చెందిన నిధుల్ని కూడ నీరు--మీరు కార్యక్రమానికి డైవర్ట్ చేసి నీరు మీరు కార్యక్రమాన్ని అమలు చేయాలని తద్వారా వ్యవసాయం మీద ఆధారపడిన రైతాంగానికి వ్యవసాయ కూలీలకు జీవనోపాధి లభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతునానను. రేపు దీపావళి తరువాత ఏవైన సైక్లోన్స్ వస్తే, తద్వారా వచ్చే వర్షపు నీటిని కాపాడుకోవడానికి వీలు ఉంటుంది కాబట్టి దానిని కూడ పరిగణనలోకి తీసుకొని నీరు మీరు కార్యక్రమాన్ని అక్టోబరు వరకు కొనసాగించాలని కోరుతున్నాను. అదే విధంగా వాటర్‌షెడ్ కార్యక్రమాన్ని నీరు మీరు కార్యక్రమంతో జోడించి పెద్ద ఎత్తున చేపట్టినట్లయితె, రాష్ట్రంలో కరవును కొంతవరకు తట్టుకోవచ్చునని తెలియచేస్తున్నాను. ఇప్పటికే అనేక చోట్ల రైతులు ఇష్టపూర్వకంగా వర్షాభావాన్ని తట్టుకొనేందుకు తీసుకోవలసిన చర్యల్లో ప్రభుత్వానికి సహాయపడేందుకు ముందుకు వస్తున్నారు. 5,10 ఎకరాల పొలం ఉన్న ఏరియాల్లో పర్‌క్యులేషన్ ట్యాంకులను కనీసం అక్కడ అర ఎకరం స్థలంలో ఏర్పాటు చేసేందుకు నిధులు కేటాయించినట్లయితే చుట్టు ప్రక్కల భూమిలో లాభసాటిగా వ్యవసాయ చేసుకోవడానికి వీలుగా ఉంటుంది కాబట్టి ఆ విధంగా చర్యలు చేపట్టవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా ఈ కరవు వల్ల సరైన త్రాగు నీరు లభించక అనేక మారుమూల గ్రామాల్లో పేద ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు. అనేక మంది ప్రజలు ఇప్పటికే క్యాన్సర్, కిడ్నీ వ్యాధులకు గురవుతున్నారు. ఇటువంటి వారిని ఆదుకోవడానికి సి.ఎం .రిలీఫ్ ఫండ్ నుండి కనీసం కొంత మొత్తం అయినా ఇచ్చి ఆదుకొంటే, వారు పనిచేసుకోవడానికి వీలవుతుంది, కొద్దిపాటి కూలీ అయిన దొరికే పరిస్థితి ఉంటుంది. కాబట్టి సి.ఎం . రిలీఫ్ ఫండ్ నిబంధనలను కొంచెం లిబరలైజ్ చేసి, రాబోయే సంవత్సరంలో పేద రోగుల్ని కాపాడటానికి , మందులు కొనుక్కోవడానికి అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా, కరంవు బారిన పడిన పేద ప్రజలు చికిత్స కొరకు హైదరాబాద్ వరకు రాకుండా, వారి వారి గ్రామాల్లోనే చికిత్స లభించే విధంగా జిల్లా స్థాయికి చెందిన కలెక్టరును, డి.ఎం .హెచ్.ఓ.లు వంటి ఒకరిద్దరు అధికార్లను అటాచ్ చేసినట్లయితే, డీసెంట్రలైజ్ చేసినట్లయితే బాగుంటుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక మీద అయిదారు మాసాల కోసం ఈ కార్యక్రమం తీసుకొంటే బాగుంటుంది.

దీనికి తోడు ముఖ్యంగా కరెంట్ సమస్య అన్నింటి కంటె పెద్ద సమస్య. ఈ రోజున ఎన్నో ప్రాంతాల్లో కరెంట్ కోత విధించబడుతున్నది. మనం ఎంత ప్రయత్నం చేసినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగానికి చాల ఇబ్బందికరంగా ఉంటున్నది. కొన్ని చోట్ల మూడు నుండి ఆరు గంటల వరకు కరెంట్ ఉండటం లేదు. దీనిని అధిగమించడానికి గాను వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎక్కడయితే బావులు, బోరు బావులు ఎండిపోయాయో, అటువంటి బావులు, బోరు బావులకు ఉన్న విద్యుత్ కనెక్షన్ ఏవయితే ఉన్నాయో , వాటికి సంబంధించిన విద్యుత్ బకాయిల చెల్లింపును సంవత్సరం పాటు మినహాయింపు ఇచ్చి, రైతులకు రిలీఫ్ ఇచ్చే విధంగా ఒక ప్యాకేజ్‌ను గౌ.ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేసినట్లయితే రాష్ట్ర రైతాంగం కొంచెం ఊపిరి పీల్చుకుంటుంది. అందుకు రైతులు కూడ తమకు ధన్యవాదాలు తెలియచేసుకొంటారు. కాబట్టి ఈ విషయంలో మీరుజిల్లా యంత్రాంగానికి ఆదేశాలిచ్చి, యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. దీనిని తప్పకుండా పరిగణనలోకి తీసుకొని పాజిటివ్‌గా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

దీనితోపాటు, రాష్ట్రంలో గల 107 మున్సిపాల్టీల్లోనూ పనికి ఆహార పథకం క్రింద పనులు చేపట్టడానికి అనేక అడ్డంకులు ఎదరవుతున్నాయి. మున్సిపాల్టీల్లో ఈ పథకం క్రింద పనులు చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో చొరవ తీసుకొని అర్బన్ ఏరియాల్లో కూడ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ క్రింద పనులు చేసుకోవడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అవసరమయితే గైడ్‌లైన్స్‌ను కూడ మార్చుకోవచ్చునని గతంలో ముఖ్యమంత్రిగారు చెప్పారు.

మ.12.40

ఏది ఏమయినా అర్బన్ ఏరియాలలో డ్రింకింగ్ వాటర్ కొరత చాలా సివియర్‌గా ఉంది. ఈ డ్రింకింగ్ వాటర్ పరిస్థితిని మెరుగుపరచడానికి నిధులను సమకూర్చుకోడానికైతే లోకల్‌బాడీస్‌లో డబ్బు లేని పరిస్థితి ఉంది. నిన్న దాని మీద చర్చ కూడా జరిగింది. డ్రింకింగ్ వాటర్ సప్లయి ఉన్నచోట కమర్షియల్ రేట్సు వసూలు చేస్తున్నారు. వారి వద్ద డబ్బులు లేవు. ఈ పరిస్థితి నుంచి గట్టెక్కించడానికి ట్రాన్స్‌పోర్టేషను ప్రత్యేకించి అర్బన్ ఏరియాలలో ఒక ప్యాకేజిగా ఏర్పాటు చేయాలి. ఈ స్కీమును పరిశీలించి, ఆయా ప్రాంతాల పరిస్థితులను అర్థం చేసుకుని, సమానంగా నిధులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఎక్కడైతే పంట నష్టం జరిగిందో వాస్తవంగా దానిని పరిగణనలోకి తీసుకుని దానికి కావలసిన క్రాప్ ఇన్స్యూరెన్సు స్కీమును వర్తింపజేయాలి. ఆ విధంగా, లోన్ ఎటాచ్డ్ ఇన్సూరెన్సు కాకుండా, న్యాయబద్ధంగా క్రాప్ ఎవరు వేశారో అనేది ప్రత్యేకంగా సర్వే చేసి, 1997-98లో రైతాంగం నష్టపోయారో వారికి ఇచ్చి ఈ విధంగా ఇవ్వడానికి రెవెన్యూ డిపార్టుమెంటు చేపడితే, గ్రామం వారీగా కాకుండా ఎకరం వారీగా చేస్తే తప్పనిసరిగా రైతాంగం హర్షిస్తుంది. ఆ ప్యాకేజీ స్కీమును పరిశీలించి రాబోయే రోజులలో ఈ కరువును అడ్డుకోడానికి రాజకీయాలను పక్కన బెట్టి, రాజకీయ సిద్ధాంతాలను పక్కన బెట్టి, ఆ రకంగా అలోచన చేయకపోతే ప్రయోజనం ఉండదు. ఈ యొక్క రాజకీయ పార్టీలు గానీ, రాజకీయ ఉద్యమాలు గాని ఫలించవు. వరుణదేవుడు కరుణిస్తే గట్టెక్కుతాము. కాని రాజకీయంగా ఉద్యమాలు చేసి, లబ్ధి పొందడానికి అవకాశాలుగా తీసుకుంటే ఎవరూ హర్షించరు. పేద ప్రజానీకానికి కావలసిన పనులను అందించడానికి వారిని పరిగణనలోకి తీసుకుని, వ్యవసాయంలో లాభాలను కాకుండా నష్టాలని చూసి, వారిని ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కరెంటు ద్వారా నష్టపోయిన రైతాంగానికి, బావులు ఎండిపోయిన వారికి తక్షణమే ఆదుకుని సెపరేట్ ప్యాకేజ్ ఏర్పాటు చేసి, రాబోయే సంవత్సర కాలం పాటు బోరు బావులకు కరెంటును వాడుకోలేకపోతున్నారో వారిని మినహాయించవలసిందిగా కోరుతున్నాను. దయచేసి, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్యాకేజీని ఎనౌన్సు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య :-అధ్యక్షా, కరువుకి సంబంధించి గత చాలా కాలంగా వస్తోంది. 10 సంవత్సరాలు చూస్తే అందులో 8 సంవత్సరాలు కరువే వచ్చింది. కొన్ని వాస్తవిక విషయాలు గమనించాలని, శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి తమరి ద్వారా తెలియజేయాలనుకుంటున్నాను. ప్రత్యేకించి, ఇప్పుడున్న పరిస్థితుల్లో దాదాపుగా గత సంవత్సరం అంతా కరువే. ఈ సంవత్సరం మళ్లీ టోటల్‌గా కరువే వచ్చింది. ప్రస్తుతం విత్తనాలు అక్కడో ఎక్కడో వేస్తున్నాం. ఈ శాసనసభ జరుగుతున్నా, పోయిన ఆదివారం కొన్ని గ్రామాలు తిరిగాను. నా వ్యవసాయం కూడా చూశాను. వేసిన మొక్కలు మొత్తం ఎండిపోయాయి. నిన్న, మొన్న కొద్దిగా వర్షం పడింది గానీ, అది పంట పండే పరిస్థితి లేదు. ఈ కరువు ప్రత్యేకించి ఒకవైపు కమర్షియల్ క్రాప్సు మిర్చిని నాశనం చేసింది. పత్తిని నాశనం చేసి, గిట్టుబాటు ధర లేకుండా చేసింది. ఇటీవల ప్రత్యామ్నాయ పంటలు అనుకుంటే, ప్రత్యామ్నాయం అసలే లేకుండా పోయింది. ఆదిలాబాదు నుంచి తెప్పించాము సోయాబీన్‌ని. ఎక్కడా దొరకకపోతే అక్కడ నుంచి తీసుకువెళ్లే పరిస్థితి. ఇప్పుడున్న పరిస్థితి అర్థం చేసుకుని, తగిన విధంగా దానిని ఎదుర్కొనవలసిన అవసరం ఉంది.

వ్యవసాయ మంత్రి గారు ఒక విషయం ఆలోచించాలి. ప్రత్తి విత్తనాలకు ఇపుడు సీజన్ కాదు. అయినప్పటికీ కొద్దోగొప్పో రైతు కొందామంటే బిన్నీ పత్తి రూ.400 నుంచి రూ.500 అంటున్నారు. అసలు అమ్మడం లేదు. లేవంటున్నారు. ఈ రకమైన పరిస్థితితో రైతుని దోచుకుంటున్నారు. రైతును ఇబ్బంది పెట్టే కాలం వచ్చింది. అనుకున్న పరిస్థితిలో వారానికి వర్షాలు పడనప్పటికీ

సీడ్ ఉందంటే పప్పుధాన్యాలు, మినుములు, మొక్కజొన్న నీటికి సంబంధించి సీజను పోయినా ఈ పంటలకు వీలుంది. ఈ విత్తనాలు మీ వద్ద ఉన్నాయా? వ్యవసాయ శాఖ వద్ద విత్తనాలు చూస్తే ఉన్నట్టు లేదు. రిప్లేస్‌మెంటు మనం చూస్తే 34 శాతం ఉన్నట్టు కనిపించింది. అందులో సగం భూమిలో పోశారు. అవి కూడా ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితులలో విత్తనాలు ఇవ్వడానికి ఏ విధంగా సిద్ధపడుతున్నారు? ఎన్ని కోట్ల రూపాయలు ఇచ్చినా అని ఎక్కడకు పోతున్నాయి? అది మాట్లాడటం అనవసరం. ఏ రకంగా చేస్తారో చెప్పాలి. అలాగే నకిలీ విత్తనాలు వస్తున్నాయి. వాటిని అమ్ముతున్నారు. అందుకని ఆ రకంగా అమ్మబడుతున్నాయి. అధికారులున్నారు.

అలాగే, వ్యవసాయానికి అనుబంధంగా రొయ్యల పెంపకం, పౌల్ట్రీ, పాడి పరిశ్రమ ఉన్నాయి. దీనిలో రొయ్యల పరిశ్రమ చూస్తే గతంలో ఫ్లైట్‌లో వెళ్లేవారు, ఇప్పుడు ఫ్లైట్ కాదు కదా ఊళ్ల నుంచి బయటకు పోలేని వెన్ను విరిగిన పరిస్థితి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని కోరేది, ఆక్వా రైతులకు సంబంధించి ఇంతకుముందు రూ.37 ఫిక్స్‌డ్ ఛార్జీలు వసూలు చేసేవారు. యూనిట్ రేటు ఏర్పాటు చేశాక18 నెలల పాటు వసూలు చేశారు. దీనిని రిఫండు చేయడానికి చూడండి. రిఫండు చేయించండి. వాళ్లమీద విపరీతమైన భారం పడింది. రూ.800 నుంచి రూ.1400 వరకూ హార్స్‌పవర్‌కు మొయ్యలేని భారం పడింది వాళ్లమీద. ఆలోచించండి. ఇది వరకు మీ దృష్టికి తెచ్చాము.

ఇక పత్తి వేసిన అనంతపురం ప్రజల తీరు చూస్తే విద్యుత్ కోత వల్ల మల్బరీ ఆకులు ఎండిపోతున్నాయి. పట్టు పురుగులు చచ్చిపోతున్నాయి. దీనిని ఆదుకోవాల్సిన అవసరం మన మీద ఉంది. సర్వే చేయించండి. ఏ విధంగా ఆదుకోగలం? హిందూపురంలో చూశాం, ఎండిపోయిన ఆకులు తిని పట్టుపురుగులు చచ్చిపోతున్నాయి. వేరే ఉద్దేశం కాదు. మీ వద్ద రిప్రజెంట్ చేశాం ఆలోచించండి.

ఇప్పుడున్న పరిస్థితులలో కరెంటు అసలే లేదంటున్నారు. మాకు తెలిసిన సమాచారం మేరకు మిగులు కరెంటు ఉందని చెబుతున్నారు. నాకు తెలిసింది బెంగాల్‌లో కరెంటు ఉన్నట్లు. ప్రస్తుతం, మన వినియోగానికి మీట్ అయ్యే పరిస్థితి లేదు. సుమారు ఇంకో 20 మిలియన్ యూనిట్లు తక్కువని మన లెక్కలు చెబుతున్నాయి. ఎక్కడ నుంచైనా తీసుకోవాలి. ఆ విధంగా ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

ఈ పరిస్థితి చూస్తే ముఖ్యమంత్రి అన్ని దేశాలకు పంపిస్తున్నారు. ప్రత్యేకంగా అమెరికా గురించి బాగా అధ్యయనం చేశారు. 70 శాతం సబ్సిడీ ఇస్తున్నారక్కడ వ్యవసాయానికి. ఎందుకిస్తున్నారు? అభివృద్ధి చెందిన దేశం కదా? వారిని ఆదుకోవడం కోసం, వ్యవసాయాన్ని రక్షించడం కోసం. ఫుడ్ గ్రెయిన్సు విస్తారంగా అమ్ముకోడానికి ప్రయత్నిస్తున్నారు. కొద్ది పర్సంట్ అయినప్పటికీ అభివృద్ధిపథంలో ఉండటానికి ఆత్మహత్యలు లేకుండా ఆకలి చావులు లేకుండా కాంపెన్సేట్ చేయగలుగుతున్నారు. ఈ విషయం ఆలోచిస్తే మన రైతుల ఆత్మహత్యలు, ఆకలి చావులూ అవసరం లేదు. తలెత్తుకుని తిరగగలిగేలా బ్రతక గలుగుతారు. ఇప్పుడున్న పరిస్థితులలో నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాలు వచ్చేక కోకోనట్ రైతులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది ఇప్పుడు. వీటిని ఏ రకంగా ఏదో పద్ధతిలో కాంపెన్సేట్ చేసి, దిగుమతి చేసుకునే వాటి సంబంధిత మూలకాల మీద ఎక్కువ దిగుమతి పన్ను వేయడం ద్వారా కాపాడుకోగలం. ఇప్పుడున్న పరిస్థితులలో ముఖ్యమంత్రి గారికి తమ ద్వారా నా ప్రార్థన ఏమిటంటే, మనం ఇచ్చేది ఇవ్వడం లేదు రైతుకి. చెరుకు రైతుకు సంబంధించి, విజయనగరం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి భీంసింగ్ గారికి ఏడున్నర కోట్లు ఇవ్వాలి మనం. వివిధ రూపాలుగా ఇవ్వవలసింది ఇవ్వలేదు మనం. వాళ్లు మీటింగుకి కాల్‌ఫర్ చేస్తే డైరెక్టరును దెబ్బలు కొట్టారు. మా డబ్బులు మాకు ఇవ్వలేదు, దీనిని అమ్ముకుంటావా అని అడిగేరు.

మ . 12 . 50

ప్రతిచోట రైతుకు అదే పరిస్థితి ఉంది . ఎంతో కొంత ఆందోళన ఉంది . మనం ఇవ్వాల్సిన డబ్బు మనవైపు నుండి ఇవ్వకుండా,రెండవ వైపు నుండి నవ్వు ఈ పని చేయాలి అంటే చాలా ఇబ్బందికరంగా ఉంది . ముఖ్యమంత్రిగారు మరొకరకంగా భావించవద్దు . చంద్రగిరిలో నిన్న జరిగిన సంఘటనకు సంబంధించి , గొడవకు సంబంధించి కూడా అధికారుల వైఫల్యం ఉందని తమరు గమనించాలి . ఒకసారి గజెట్ నోటిఫికేషన్ చిత్తూరు జిల్లాకు సంబంధించి గత రెండు సంవత్సరాల నుండి చూస్తే అంత పరోక్షంగా I.P.Satyanarayana, IAS., Collector, Chittoor hereby notified 65 Mandals as per Annexure so and so as drought affected. Facilities - Commercial and Co-operative Banks and similar other Financial Institutions to extend liberalised credit support. ఇది ఇట్లా ఉంది . మీరు మళ్లీ కొంత ఇబ్బంది పెట్టడం వలన అన్యాయంగా ఇది ఉన్నప్పటికీ డబ్బులు వసూలు చేయడం వలన పరువు పోయి ఆత్మహత్యలు ఎటెంప్ట్ చేస్తున్నారు . ప్రత్యేకించి శ్రీకాళహస్తి మంత్రిగారు సభలో లేరు . గోపాలకృష్ణరెడ్డిగారికి సంబంధించిన నియోకవర్గంలో కె సుజాత డాటరాఫ్ మునికృష్ణయ్య, ఎన్‌టి ఆర్ నగర్ కాలనీ , శ్రీకాళహస్తి, అప్పు నిర్బంధంగా వసూలు చేస్తే అవమానం జరిగిందని సూసైడ్ చేసుకోవడం జరిగింది . అవునో కాదో చెప్పండి . చిత్తురు జిల్లాకు సంబంధించి ముఖ్యమంత్రిగారు రు 120 కోట్ల రూపాయల ఇన్స్యూరెన్స్ ప్రకటించారు . ఏమైనా విడుదల అయిందో లేదో నాకు తెలియదు గానీ ముఖ్యమంత్రిగారు చెప్పాలి . నిన్న మొన్న అనేక సందర్భాలలో నీరుమీరు గురించి చాలా వివరంగా చర్చ జరిగినప్పుడు కూడా చెప్పాము . వాటర్‌షెడ్ కమిటీ ఎంపికలో గందరగోళం, చంద్రగిరి అని ఇంత పెద్ద ఆర్టికల్ వచ్చింది . అయినా మనం అరికట్టగలుగుతున్నామా ? అరికట్టలేదు . ఎంతో కొంత వసూలు చేశారు . ఇంకుడుగుంతలు తీశాము మంచిదే . చెరువులలో మట్టి తీశాము ఇంకా మంచిదే . పై నుండి వర్షం పడితే గదా నీరు నిలిచేది . పైనుండి వర్షం పడని ఈ స్థితిలో ఏమేరకు ఉపయోగపడుతుంది ? రు 1205 కోట్లు ఇప్పటివరకు ఖర్చు చేసినట్లు మీరు ఇచ్చిన లెక్కల ప్రకారం ఉంది . వర్షం నీరు లేనపుడు ఎలా నిండుతుంది ? మనం చూస్తున్నాము గోదావరి నీరు సముద్రంలో ఈ సంవత్సరం ఈ కరువు పరిస్థితిలో కూడా కలుస్తున్నది . ఇవి సెకండరీగా తీసుకుని చేయండి . ముందు ప్రైమరీగా వర్షం నీరు సముద్రంలో కలిసే పరిస్థితి లేకుండా నదుల నీరు మలచవలసిన అవసరం ఉంది . అప్పుడు మాత్రమే శాశ్వత పరిష్కారం దొరుకుతుంది . ఈ సందర్భంగా చెప్పదలచుకుంది ప్రాజెక్టులకు గోదావరి మీద వేసిన అన్ని ప్రాజెక్టులు చూడండి, నీటి వాటర్ వాడుకోవడం వలన ఉపయోగం జరుగుతుంది తప్ప సముద్రంలోకి వదిలివేసి, కరువు వచ్చింది అని ఎన్నిసార్లు ముఖమంత్రిగారు ఢిల్లీకి ఫోన్ చేసినా, పోయివచ్చినా, ఉత్తరం రాసినా ఏమి ఉపయోగం ? దీనికి శాశ్వత పరిష్కారం నదుల నుండి వృధాగా పోయే నీటిని మలచవలసిన అవసరం ఉందని తమరిద్వారా మనవిచేస్తున్నాను . ప్రాజెక్టులకు సంబంధించి ఇంకొక విషయం వాటర్ మేనేజ్‌మెంట్, ముఖ్య మంత్రిగారు శ్రద్ధగా ఆలకించాలని మనవిచేస్తున్నాను . ఒకవైపు కృష్ణానదిలో నీళ్లు లేవు, శ్రీశైలం లో అంతకంటే లేవు, కర్ణాటక నుండి వచ్చేది తక్కువగా ఉంది . కృష్ణా బ్యారేజి నుండి నాకున్న సమాచారం మేరకు సుమారు 50 టిఎంసి నీళ్లు సముద్రంలో కలుస్తున్నది . గత సంవత్సరం కూడా ఈ విధంగానే జరిగింది . దీనికి కారణం ఏమిటంటే, అక్కడ వున్న విటిపిఎస్ కు నీరు ఇస్తున్నాము . దీనికి ప్యారలల్‌గా వుండడం వలన ఖచ్చితంగా మనకున్న బ్యారేజి వాటర్ స్టోరేజికి చెందిన వాటర్ పోవడానికి వీలుంది . నీరు పోయి సర్కిల్ అవుతుంది, నదిలోనికే వస్తుంది . మన ప్రాజెక్టులోకే వస్తుంది . ఇంత స్టోరేజ్ చేయడం వలన వాటర్ గేట్ల ద్వారా గానీ, ఇతరత్రా గానీ వేస్టేజి అవుతుంది . దానిని పరిశీలించి ఆ వాటర్‌కు సరిపడా లిఫ్ట్ ఏర్పాటుచేసి సముద్రంలోకి వృధాగా పోయే నీటిని డెల్టాకు ఇవ్వడంతో శాశ్వతంగా వాటర్ వేస్టేజ్ కాకుండా ఇప్పుడున్న పరిస్థితిలో రక్షించుకోడానికి వీలుంటుంది ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను . ఇంకొక విషయం నాగార్జునసాగర్ డెడ్‌స్టోరేజిలో 180 టిఎంసి నీరు ఉంటుంది . మనం సముద్రం తలాపున పెట్టుకుని నీళ్లు లేక చచ్చిపోయినట్లుగా ఉంది . ఈ రకమైన పరిస్థితి వచ్చినపుడు మేము అంటున్నాము . 180 టిఎంసి డెడ్ స్టోరేజిలో ఉండే ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని నాకున్న సమాచారం . దీని కుడి, ఎడమ కాల్వల నుండి లిఫ్ట్‌చేసే మేరకు చేస్తే కొంత నార్లు వేసుకోడానికి 20 లక్షల హెక్టార్లు సేద్యం చేసుకోడానికి పనికి వస్తుంది

. వచ్చిచేసిన నీరు ఆగష్టు, సెప్టెంబరు, అక్టోబరులకు వచ్చి చేరుతుంది . అప్పటివరకు ఒక్క సీజన్ కాపాడుకోడానికి వీలుంటుంది అని మేము ఆలోచిస్తున్నాము . తమరు కూడా ఆలోచించాలని కోరుతున్నాము . ఏది ఏమైనా మనం ఎవరు ఎన్ని చేసినా గంగానది పొంగుతున్నది, బీహారులో వరదలు వచ్చాయని నిన్న మనం టివిలో చూశాము . ఇప్పుడు ఉన్న దక్షిణ ఉత్తరాది రాష్ట్రాలలో ఉన్న నదులను కలిపే కార్యక్రమం తీసుకోవడంలో పాలకులకు చిత్తశుద్ధి లేదు . దేశంలో 70 శాతం వ్యవసాయం మీద ఆధారపడినా ఆ రకంగా చేయడానికి సిద్ధంగా లేరు . ఎవరి 5 సంవత్సరాలు వారి కుర్చీ కాపాడుకోడానికి తప్ప శాశ్వతమైన పరిష్కారం చేయాలి, దేశాన్ని సుసంపన్నమైన దేశంగా చేయాలనే ఆలోచన లేకపోవడం దీనికి కారణం తప్ప మరొకటి కానే కాదు . ఇప్పుడున్న పరిస్థితిలో వీటన్నింటిని సరిచేసుకుంటూ శాశ్వతమైన మైజర్‌మెంట్స్ తీసుకుంటే ఉపయోగపడుతుంది . గోదావరికి సంబంధించి అక్కడ వున్న కిన్నెరసానికి సంబంధించి పోయినసారి ఎస్యూరెన్స్ ఇచ్చారు . 10 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని అన్నారు . గోదావరి నీళ్లు దీంట్లో స్టోరేజ్ చేస్తూ ఎండాకాలంలో వదిలివేస్తున్నారు . అది గోదావరిలో పడిపోతుంది . క్రింద వున్న డెల్టాకు నీరు తగ్గుతూపోయినా ఆ నీటిని వాడుకోడానికి ఇవ్వకపోవడం ఎట్లా న్యాయం ? కిన్నెరసానికి సంబంధించి ఖమ్మం జిల్లాలో ఇంతకుముందు చెప్పిన పరిస్థితిలో నీళ్లు వాళ్లకు ఇచ్చి సాగు ఏర్పాటుచేయించి ఆదుకోవలసిన అవసరం ఉందని తమరిద్వారా మనవిచేస్తున్నాను . ఇప్పుడున్న పద్ధతిలో టవర్స్ ఫెయిల్ అవుతున్నాయి . వీటి ని రిపేర్ చేసుకోవలసిన అవసరం ఉంది . ఎక్కడయితే పీక్‌స్టేజిలో వినియోగం జరిగితే అప్పుడు వెసులుబాటు జరుగుతుంది . మన హై డ్రాలిక్ ఎక్కువ తయారుచేస్తున్నాము . ఎప్పుడు వీటిని రిపేర్ చేసుకోవాలో అప్పుడు జరగడంలేదు . ఎండాకాలం ఏకులోడికి, వానాకాలం పత్తివేసినట్లు ప్రతిసారి టవర్స్ ఫెయిల్ కాగానే ఆ గ్రిడ్ ఫెయిల్ అయింది, ఈ గ్రిడ్ ఫెయిల్ అయింది అనుకుంటే ఎట్లా కరక్టు ? చేయాల్సిన పద్ధతిలో తగినవిధంగా రిపేర్ చేసుకోవాలి . అది జరగడంలేదని తమరిద్వారా మనవిచేస్తున్నాను . ఇప్పుడున్న పరిస్థితిలో 9 గంటలు కరంటు అన్నాము . తమరికి తెలుసు ఇక్కడ ఉన్న సోదరులందరికీ తెలుసు 4 గంటలు పోయాయి, 3 గంటలు పోయాయి . ఉన్న ఒక్కమడి, రెండు మళ్లు ఎండిపోతున్నాయి . రైతుకు ఒక్కమడి, రెండు మళ్లతో వచ్చే డబ్బు రాకుండా పోతుంది . ఒక్క ఇండియా సిమెంట్స్ వాళ్లకు రు 200 కోట్లు డిఫర్‌మెంటు ఇచ్చాము . ఎంత కలిపినా రైతుల నుండి వచ్చే విద్యుత్ ఆదాయం రు 300 కోట్లు . జనవరి వరకు డిఫర్మెంట్ ఇవ్వండి . మీరు మాఫ్ చేయమంటే చేయరు నాకు తెలుసు . ఇప్పుడున్న పరిస్థితిలో రైతాంగం కట్టే పరిస్థితి లేదు . అధ్వాన్నమైన పరిస్థితి ఉంది . ఈ విషయం ఆలోచించమని కోరుతున్నాను . వారి ఆదాయం ఇంత గొప్పగా ఉంది . వాళ్లంతా ముంచివేస్తున్నారు అంటున్నారు ఇది మాత్రం న్యాయం కాదు . మొత్తం ఒకసారి లెక్కలు చూడండి . కోపరేటివ్ బ్యాంకులకు సంబంధించి ఆప్కాబ్ ఉదాసీనంగా వ్యవహరించడం వలన వసూలు కావడంలేదు . కోపరేటివ్ మంత్రిగారికి తమరిద్వారా మనవిచేస్తున్నాను . 2000-2001 సంవత్సరానికి రు 953 కోట్లు, 2001-2002 వచ్చి రు 1513 పెరిగింది . ఈ రకమైన విల్‌ఫుల్ డిఫాల్టర్స్ నుండి వసూలు చేయండి . వారికి పక్కకు వదిలి ప్రేమ, జాలి, కనికరం లేవని ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు . అందువలన నష్టం వస్తున్నది . వారిదగ్గర వసూలుచేసి, పేద రైతు దగ్గర ఆగవలసిన అవసరం ఎంతైనా ఉందని తమరిద్వారా మనవిచేస్తున్నాను . రైతుకు ఇవ్వడం వలన ఏదో పోతుంది అని జాతీయ బ్యాంకులు అనుకుంటే అంతకంటే దగా మరొకటి ఉండదు .

మ. 1.00

ఎందుకంటే, దేశవ్యాప్తంగా ఇప్పటి పరిస్థితుల్లో 106 సంస్థలే రు.1,09,015.416 కోట్లు ఎగ్గొట్టేసాయి. వారు వ్యవసాయం మీద ఆధారపడే రైతులు కాదు. కేవలం ఈ 106 సంస్థలు మాత్రమే ఎగ్గొట్టేసారు. ఈ పద్ధతులలో ఎగ్గొట్టేస్తూ వుంటే, వీటిని గురించి ఆలోచించడం లేదు. ఇంకొక విషయం – మీరు ఉదారంగా ఆలోచించాలి. ఈ కరువులో రైతును ఆదుకోవడానికి వన్ టైమ్ సెటిల్‌మెంట్‌ను మీరు 1998 వరకూ ఇచ్చారు. కాని దానిని 2000 వరకూ పొడిగిస్తే కొంత వరకూ ఉపయోగం వుంటుంది, రైతుకు లాభం జరుగుతుంది.

అట్లాగే ఇప్పుడున్న పరిస్థితులలో మంచినీరు పెద్ద సమస్య అయిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఏ గ్రామానికి వెళ్లినా, మంచినీటి కోసం 'దాహం, దాహం' అంటున్నారు. బోర్లు ఎండిపోయాయని అంటున్నారు. డ్రింకింగ్ వాటర్‌ను ఏ విధంగా ఇవ్వాలనేది ఆలోచించి, అందుకు సరిపడా నిధులను కూడా ఇచ్చే ఆలోచన చేయాలి. పశుగ్రాసానికి సంబంధించి, రైతు ఎక్కడ నుంచైనా తెచ్చుకుంటే, కనీసం వాటికి ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ అయినా ఇవ్వండి. గతంలో ఇచ్చారు. ఆ రకంగా ఇవ్వడానికి ఆలోచించండి. పౌల్ట్రీకి సంబంధించి ముఖ్యమంత్రి గారికి నేను మనవి చేసేదేమిటంటే, ఇప్పుడు పూర్తిగా మెయిజ్ పోయింది. గతంలో అమెరికా నుంచి మెయిజ్‌ను తెప్పించుకోవడం జరిగింది. ఇక్కడ వున్న రేటు కంటే తక్కువే పడింది. రైతాంగాన్ని కొంతవరకూ ఆదుకోవడానికి ఉపయోగపడింది. అదే విధంగా ఇప్పుడు కూడా వారిని ఆదుకోవడానికి ప్రయత్నం చేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

ఏది ఏమైనా సరే, కరువు వచ్చింది అనగానే ఏదో పెద్ద ఊదరగొట్టే పద్ధతిలో ఉపన్యాసాలు చేయకుండా, తగిన విధంగా వారిని ఆదుకొనేందుకు కన్‌స్ట్రక్టివ్ చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. కేంద్రాన్ని అడిగాము, ఇస్తుంది అని కాదు, మన వైపు నుంచి కూడా కృషి వుండాలి. 31 లక్షల టన్నుల బియ్యం మనం తెచ్చుకుంటే, అందులో ఎక్కువగా పెండింగ్ ప్రాజక్ట్ పనులకు ఉపయోగించుకుని వుండి వుంటే, లాభం వుండేది. ప్రాజక్ట్‌లను నిర్లక్ష్యం చేయడం వల్ల కరువు ఎప్పటికప్పుడు మనలను కబళిస్తుంది, అది మనలను జయిస్తుంది. మనం హైటెక్ విధానాలతో అన్ని చోట్లకూ వెళుతున్నాము కాని, కరువును జయించే పరిస్థితికి పోలేకపోతున్నామంటే అది పాలకుల ఫెయిల్యూరే కాని మరొకటి కాదు. ఏది ఏమైనా సరే, శాశ్వతమైన కరువు నివారణా చర్యలను చేపట్టడంలో తగిన చర్యలు తీసుకోకపోతే, ఆ కరువు మానవాళిని కబళిస్తుందని మనవి చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, రాష్ట్రం వరుసగా గత సంవత్సరం, అంతకు ముందు సంవత్సరం, ఈ సంవత్సరం కూడా కరువు బారిన పడడం చాలా బాధాకరం, చాలా దురదృష్టకరం. ప్రభుత్వం ఇచ్చిన నివేదికలో మనం రెండు విషయాలను గమనించవలసి వుంటుంది. మనం కరువు గురించి డిస్కస్ చేస్తున్న ఈ సమయంలో, ఇంకా మనకు 1, 2 నెలల వర్షాకాలం మిగిలి వుంది. ఇప్పటికే 2 నెలలు మనం నష్టపోయాము. మనమందరం కూడా దేవుని ప్రార్థించవలసిన సమయం ఇది. కరువు భయంకరంగా రాకుండా రాబోయే రోజులలో వర్షాలు వస్తే చాలా పెద్ద విపత్తు నుంచి బయట పడతాము.

ఇక్కడ గవర్నమెంట్ ఇచ్చిన రిపోర్ట్‌లో 69% పంటల యొక్క విస్తీర్ణం తగ్గిపోయిందని చెప్పారు. 31% మేరకు పంటలు వేసారని చెప్పారు. ఈ వేసిన 31 % లో కూడా మెట్ట ప్రాంతాలలో మొక్కజొన్న తదితర పంటలు, చాలా వరకూ వేసిన పంటలు కూడా చేతికి రాకుండా ఎండిపోయిన పరిస్థితి వుంది. ప్రభుత్వాన్ని నేను కోరేది, కరువు వచ్చినపుడు శాసన సభ్యులు, శాసన సభ, ప్రభుత్వం అందరం కూడా రైతులకు ధైర్యాన్ని, స్థైర్యాన్ని ఇచ్చి, వారు మనో నిబ్బరం పోకుండా చర్యలు చేపట్టి ముందుకు పోవలసిన అవసరం వుంటుంది. ఇక్కడ కరెక్ట్‌గా ఇంపాక్ట్ ఆఫ్ ది డ్రౌట్, దాని యొక్క ఇంప్లికేషన్లను గవర్నమెంట్ చాలా ప్రాపర్‌గా ఎవేల్యువేట్ చేయవలసిన అవసరం వుంది. రియల్ ఇంపాక్ట్ ఎక్కడ వుంది, సీరియస్ ఇంపాక్ట్ ఎక్కడ వుంది, తద్వారా ఉత్పన్నమవుతున్న పరిస్థితులు ఏమిటి అనే ఎనాలిసిస్ పక్కాగా జరగాలి.

4, 5 సెక్టార్లలో ఆ ఇంపాక్ట్ కనపడుతోంది. మొట్టమొదట దెబ్బ తినేది వ్యవసాయం, రైతు. దానికి కోరిలేటెడ్‌గా రైతు కూలీలు. తరువాత పశువులు, పశుగ్రాసం కొరత ఎదుర్కోవడం, దానికి రిలేటెడ్‌గా ఓవరాల్‌గా అర్బన్ కాని, రూరల్ కాని, డ్రింకింగ్ వాటర్ సమస్య రావడం, ఈ 4 సెక్టార్లలో ఇమ్మీడియట్‌గా మనకు తీవ్రంగా కరువు యొక్క ఇంపాక్ట్ కనపడుతోంది. ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలను చేస్తున్నామని చెప్పారు. నేను ప్రభుత్వాన్ని కోరేది, రైతులకు నిబ్బరం కలిగించడం కోసం ఇమ్మీడియట్‌గా పోయిన రెండు నెలలలో సంభవించిన వర్షాభావ పరిస్థితుల వల్ల వచ్చిన సమస్యలు ఏమిటి, చెడిపోయిన పంటలు

ఏమిటి, నష్టపోయిన రైతాంగం యొక్క పరిస్థితి ఏమిటి అనేది వార్‌ఫుట్ బేసిస్‌లో జిల్లాకు ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను పెట్టి ఎవాల్యువేషన్ చేయాలి. వారు విస్తృతంగా జిల్లాలలో పర్యటించేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

తద్వారా ప్రజలలో కొంత కాన్ఫిడెన్స్ వచ్చే అవకాశం వుంటుంది. ఏ జిల్లాకు ఆ జిల్లాలో ఆల్టర్‌నేటివ్ క్రాప్ ప్యాటర్న్ ఎవైలబుల్‌గా ఏమి వున్నాయి, జిల్లాలవారీగా పరిస్థితులు భిన్నంగా వుంటాయి కాబట్టి ఏ జిల్లాకు ఏ రకమైన పరిస్థితులు వున్నాయి అనే దానిని చాలా క్లియర్‌గా ఎవేల్యువేట్ చేసి, వారికి ఆల్టర్‌నేటివ్ క్రాప్ ప్యాటర్న్స్ అన్నీ కూడా అందుబాటులోకి తెచ్చి, దానికి అవసరమైన విత్తనాలను ఇచ్చి, వీలైనంత ఎక్కువ మేరకు పంటలు వేసి, నష్టపోయిన రైతంగానికి సబ్సిడీ రూపంలో ప్రొవైడ్ చేయడానికి ప్రభుత్వం తక్షణ చర్యలను తీసుకోవలసిన అవసరం వుంది.

ఒకవేళ వర్షాలు వస్తే, ప్రజల అదృష్టం, మన అదృష్టం. వర్షాలు వస్తే, ఏ విధంగా ముందుకు పోవాలి, వర్షాలు రాకపోతే ఏ విధంగా ముందుకు పోవాలనే ఒక స్ట్రాటజీని ప్రభుత్వం రూపొందించుకోవాలి. ఎప్పటికప్పుడు డ్యూటీ ఫ్రీగా వుండే సీనియర్ అధికారులను కేవలం ఈ విషయాలను మాత్రమే మానిటర్ చేయడానికి 10, 20 మందిని అర్జెంట్‌గా పంపిస్తే, సమాచారం కరెక్ట్‌గా వచ్చే అవకాశం వుంటుంది. వారికి వెంటనే ప్రభుత్వం అటువంటి బాధ్యతలను అప్పగిస్తే ప్రజలలో కూడా ఒక కాన్ఫిడెన్స్ వచ్చే అవకాశం వుంటుంది. ఆ విధంగా గవర్నమెంట్ ఆలోచించాలని కోరుతున్నాను. దీని ద్వారా వచ్చే అనేక రకాలైన పరిస్థితులను మనం చూస్తున్నాము.

రైతులు జనరల్‌గా పంటలు నష్టపోయి ఇబ్బందికరంగాను, రైతుకూలీలు ఒక నిర్వేదకర మైన పరిస్థితులలోనూ వుంటారు. టిపికల్ వెదర్ కండిషన్స్ వల్ల అక్కడక్కడ ఎపిడమిక్స్ బ్రేక్ అయి, కొన్ని ఇబ్బందులు వచ్చే పరిస్థితులు వుంటాయి. అందువల్ల ఆరోగ్య శాఖను సన్నద్ధం చేసి ఈ టిపికల్ వెదర్ కండిషన్స్ వల్ల వచ్చే ఎపిడమిక్స్, తద్వారా వచ్చే జబ్బులను కూడా గవర్నమెంట్ ఎవాల్యువేట్ చేసి, దానికి కూడా ఒక స్ట్రాటజీని ఎవాల్యువేట్ చేసుకుని సిద్ధంగా వుండాలని కోరుతున్నాను.

ఈ రోజు డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి, గవర్నమెంట్ రిపోర్ట్‌లో చెప్పారు. చెప్పినంత కరెక్ట్‌గా గ్రౌండ్ లెవెల్‌లో పరిస్థితి లేదు. మొత్తం రాష్ట్రం మీద ఒక 5, 10 ప్లేసెస్‌లో మాత్రమే అటెండ్ కానట్లు, మిగతా ప్లేసెస్ అంతా అటెండ్ చేసినట్లు, సోర్సెస్ అంతా బాగున్నట్లు భావిస్తున్నారు. వల్నరబుల్ పొజిషన్ వున్నటువంటి చోట్ల రిపోర్ట్స్ రావడం లేదు, ఇబ్బందులు వున్నాయి. వల్నరబిలిటీ వున్న చోట్ల డెఫినెట్‌గా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల గురించి ప్రభుత్వం ఆలోచించాలి.

డ్రింకింగ్ వాటర్‌లో ఇప్పటికి విడుదలైన డబ్బులు తక్కువగా వున్నట్లు జిల్లాల నుంచి సమాచారం వస్తోంది కాబట్టి డ్రింకింగ్ వాటర్ కోసం అర్బన్ ఏరియాలలో, మునిసిపాలిటీలలో చాలా సివియర్ ప్రాబ్లమ్స్ వున్నాయి. వాటిని ఎదుర్కోడానికి గవర్నమెంట్ రెవ్యూ చేసి, రెగ్యులర్‌గా మీరు చేసే రెవ్యూ కాకుండా, డ్రౌట్ సందర్భంలో ఎక్కడ పరిస్థితులు ఎట్లా వున్నాయో రిపోర్ట్స్ తెప్పించుకుని, ఆలోచించవలసన అవసరం వుంది. కొన్ని కొన్ని మునిసిపాలిటీలలో 10, 11 రోజులకు కూడా వాటర్ రావడం లేదని సమాచారం వస్తోంది. అంత ఎక్కువగా లేకపోవచ్చు కాని, ఎక్కడెక్కడైతే సమస్యలున్నాయో అక్కడ కొంచం దృష్టి పెట్టి సమస్యను ఎదుర్కోవాలి.

పనికి ఆహార పథకం గత సంవత్సరం చాలా పెద్ద ఎత్తున రాష్ట్రంలో జరిగిన మాట వాస్తవం. అయితే, ఎక్కడైతే డ్రౌట్ యొక్క ఇంపాక్ట్ అంత ఎక్కువగా వుందో, అక్కడ స్ప్రెడ్ ఓవర్ అయ్యే విధంగా అన్ని గ్రామాలలో ఈ వర్క్స్ వచ్చే విధంగా జిల్లా కలెక్టర్లను ఆదేశించి, వర్క్స్ యొక్క వివరాలను తయారు చేయించి, అన్ని మండలాలలో, ఎక్కడెక్కడైతే కరువు తీవ్రంగా వుందో,

అక్కడక్కడ వర్క్సును నిర్వహించే విధంగా చూడాలి. అదేదో పైరవీలను చేసుకుని, వారు చెప్పారు, వీరు చెప్పారని శాంక్షన్ చేయడం కాకుండా దానిని పగడ్బందీగా చేయాలి. నేను ఇంకొక సూచనను చేయదలచుకున్నాను.

మ.1.10

మిత్రులు నరసింహయ్యగారు మాట్లాడుతూ పరోక్షంగా ప్రస్తావించారు. దీర్ఘకాలిక కరువు నివారణ చర్యలను చేపట్టటంలో భాగంగా ప్రభుత్వ వ్యూహాలను చెప్పారు. కరువు సందర్భంగా చేసే ఖర్చును శాశ్వత కరువు నివారణ చర్యలుగా ఏవిధంగా కన్వర్ట్ చేయవచ్చు అనేది ఆలోచించుకోవాలి. ఆవిధంగా గవర్నమెంట్ ఒక స్ట్రాటజి పొందుపరచుకోవాలి. గత సంవత్సరం ఫుడ్ ఫర్ వర్క్స్ ప్రోగ్రామ్‌గురించి కొంత చెప్పాలి. నేను రాజకీయాల కోసం చెప్పటంలేదు. కరువు జిల్లాలకంటే తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఎక్కువ వర్క్సు శాంక్షన్ అయ్యాయి. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి వారికి వర్క్సు ఇవ్వవద్దని నేను చెప్పటంలేదు. ఫుడ్ ఫర్ వర్క్ మనం కేంద్రప్రభుత్వంనుండి కరువు పేరుతో తెచ్చుకున్నాము. కరువు తీవ్రత ఎక్కడైతే ఎక్కువగా ఉన్నదో అక్కడ ఎక్కువ వర్క్సు తీసుకుని చేయమన్నాము. నేను చెప్పిన స్టాటిస్టిక్స్ రీసెంట్‌గా గవర్నమెంట్ అసెంబ్లీలో ఇచ్చిన స్టాటిస్టిక్స్. మెట్టప్రాంతాలు, ఎగువ ప్రాంతాలు వంటిచోట్ల వర్షపాతంపైన ఆధారపడి రైతాంగం పంటలు పండించుకుంటారు. అటువంటిచోట్ల ఎక్కువ పనులు తీసుకోవాలి. గత సంవత్సరంవలె కాకుండా గవర్నమెంట్ పరిశీలించి కరువు ఎక్కువగా ఉన్నచోట్ల ఎక్కువగా కాన్‌సన్‌ట్రేట్ చేయాలి.

శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు(గుడివాడ): మాకు కూడా నీరు లేవు.

శ్రీ కె. చంద్రశేఖరరావు: నీరులేని వద్దనే ఇవ్వమని చెబుతున్నాను. ఎక్కడైతే కరువు తీవ్రత ఎక్కువగా ఉంటుందో, నీరు ఉండదో అక్కడ ఇచ్చినట్లయితే నిజమైన పర్పస్ సర్వ్ అవుతుంది తప్ప వేరేది కాదని ముఖ్యమంత్రిగారికి వివిధ సందర్భాలలో విజ్ఞప్తిచేస్తున్నాము. మిత్రులు చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ వరుసగా మూడవసారి కూడా కరువుబారినపడుతున్న మండలాలు సుమారు 500 ఉన్నాయని, గవర్నమెంట్ వాటిని కరువు ప్రాంతాలుగా గుర్తించి గెజిట్‌లో నోటిఫై చేసిందన్నారు. వాటిని డ్రౌట్ మండలాలుగా గుర్తించారు. అయితే అటువంటి ప్రాంతాల్లో కూడా తీవ్రంగా వసూళ్లు చేస్తున్నారు. లోన్స్, బిల్స్ రీషెడ్యూల్ చేయటానికి డెఫినెట్‌గా చర్యలు తీసుకోవాలి. అడగాలి కాబట్టి గొంతెమ్మ కోర్కెలు అడగుతున్నామనుకోవద్దు. విద్యుత్ బకాయిలకు సంబంధించి నావద్ద ఒక రసీదు ఉన్నది. ఎ.పి. ట్రాన్స్‌కోవారు ముద్దాయిల నోటీసు అని ఇచ్చారు. కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి నియోజకవర్గం పాసులూరులో 80 మంది హరిజనులు, గిరిజనులకు నోటీసు ఇచ్చారు. ''రూ.7,824 మీరు ఇ.ఆర్.ఓ. ఆఫీసులో వెంటనే చెల్లించనట్లయితే అరెస్ట్‌చేసి జైలులో పెడతాము'' అని ట్రాన్స్‌కో విజిలెన్స్‌వారు నోటీసు సర్వ్‌చేసి గ్రామాలు గ్రామాలకు విద్యుత్ కట్‌చేస్తున్నారు. ఈ సమయంలో ఇట్లా చేయటం ఎంతవరకు న్యాయం? ఎంతవరకు సబబు? It is part of the drought. While dealing with the drought, గ్రామాలు గ్రామాలకు ఏకమొత్తంగా 15, 20 ట్రాన్స్‌ఫార్మర్లకు పవర్ కట్ చేయటం అనేది ఏరకంగా కూడా కరెక్ట్ స్ట్రాటజీ కాదు. ట్రాన్స్‌కో పెడుతున్న ఈ రకమైన ఇబ్బందులను ప్రభుత్వం ఎన్ని రకాలుగా ప్రయత్నం చేసినప్పటికీ సమర్థించుకోజాలదు. రైతుకూలీలు ఇబ్బందుల్లో ఉన్నారు. మేము మొత్తం మాఫీచేయమని అడగటంలేద$. It is only demand or request of rescheduling of loans. బ్యాంక్‌లోన్స్, పవర్ బకాయిలు రీషెడ్యూల్ చేయాలి. గవర్నమెంట్ వెంటనే చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా నరసింహయ్యగారు ఒక మాట చెప్పారు. రిపిటీషన్ అయినప్పటికీ నేను మరలా అదే మాట చెప్పదలచుకున్నాను. మన రాష్ట్రంలో ఉన్నటువంటి పొటెన్షియల్ రివర్స్‌ను మనం

ఎక్స్‌ప్లాయిట్ చేయటంలేదు. ముందుగా కనీసం కొన్ని ప్రాజెక్ట్‌లు అయినా అనుకున్న స్ట్రాటజి ప్రకారం కంప్లీట్‌చేయాలి. తద్వారా శాశ్వత కరువు నివారణ వైపు కూడా ఆలోచించాలని కోరుతున్నాను. విద్యుత్ బకాయిలు, సహకార ఋణ బకాయిలు వెంటనే రీషెడ్యూల్ చేయించాలి. తద్వారా కరువు బారినపడి ఇబ్బందులకు గురవుతున్న రైతాంగాన్ని ఆదుకోవటానికి ప్రభుత్వం ముందుకు రావాలని రిక్వెస్ట్ చేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

డా. ఎన్. సుధాకరరావు(చెన్నూరు): ఈ ఋతుపవనాల పరిస్థితులకు సంబంధించిన అంశంపైన మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధ న్యవాదాలు. నేచర్‌ను మనం డిక్టేట్ చేయలేము. నేచర్‌ను టమ్ చేసుకోవటానికి సైంటిస్ట్‌లు ప్రపంచంలో ఎన్నోరకాలైన రీసెర్చ్‌లు చేస్తున్నారు. 1921 నుండి 1960 వరకు కరవుకాటకాలు లేవు. 1960 తరువాత 1965, 1966, 1972, 1974, 1979, 1982, 1986, 1999, 2001, 2002 సంవత్సరాల్లో మనకు కరువు రావటం జరిగింది. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారుకానీయండి, ఈ తెలుగుదేశం ప్రభుత్వం కానీయండి కరువును సమర్థవంతంగా ఎదుర్కోవటం జరిగింది. కరువును ఎదుర్కోవటం కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు పనికి ఆహారం పథకాన్ని కేంద్రప్రభుత్వం సహకారంతో రాష్ట్రానికి తీసుకువచ్చి ఇక్కడ దిగ్విజయంగా ఇంప్లిమెంట్ చేశారు. లేబర్ మైగ్రేషన్స్ తగ్గలేదని చిన్నారెడ్డిగారు అంటున్నారు. ప్రతిసారి మహబూబ్‌నగర్ జిల్లానుండి సుమారు 7 లక్షలమంది మైగ్రేట్ అయ్యేవారు. ఈ సంవత్సరం లేబర్ మైగ్రేషన్ 2 లక్షలకు తగ్గింది. నేచురల్ కెలామిటీస్‌ను ఎదుర్కోవటంలో మన ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్యలు ఏ రాష్ట్రంలో ఎవరూ తీసుకోవటంలేదు. ఒరిస్సా రాష్ట్రంలో తుఫాను వచ్చినప్పుడు మనం సహాయం అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. నరసింహయ్యగారు మాట్లాడుతూ నేచురల్ కెలామిటీస్‌ను మనం ఎదుర్కోవటంలేదని అంటున్నారు. మనం నేచర్‌ను డైరెక్ట్ చేయగలమా అని అడుగుతున్నాను. కృత్రిమ వర్షాలు కురిపించటంలో మహబూబ్‌నగర్ జిల్లాలో పోయినసారి ఎన్నో అవస్థలు పడ్డారు, దాంట్లో సక్సెస్ కాలేదు. ఒక్క ఇండొనేషియాలోనే చేస్తున్నారు, అవి కూడా సక్సెస్ కాలేదు, ప్రపంచం మొత్తంలో కూడా ఎక్కడా సక్సెస్ కాలేదు. మంచినీటి సదుపాయం కల్పించే విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మీ అందరకు తెలుసు. ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్. మనం ఇచ్చాము. డి.పి.ఎ.పి. క్రింద ఈ ప్రభుత్వం ఎన్నో నిధులు ఇచ్చింది. 2001 సంవత్సరంలో అప్పటికప్పుడు జిల్లాకు రూ.1.30 కోట్లు , కొన్ని కొన్ని జిల్లాలకు సుమారు రూ.2 కోట్లు వరకు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. జి.ఓ.536 పోయిన సంవత్సరం ఇచ్చాము. రాబోయే కరువు పరిస్థితులగురించి అందరూ ఆందోళన చెందుతున్నారు. ముఖ్యమంత్రిగారు, సభ్యులు అందరూ కూడా కరువుగురించి ఆందోళన చెందుతున్నారు. నాకు ఒక విషయం బాధాకరంగా ఉన్నది. చిన్నారెడ్డిగారు ఆత్మహత్యలగురించి పదేపదే మాట్లాడుతున్నారు. రాజశేఖరరెడ్డిగారు డాక్టర్, మైసూరారెడ్డిగారు డాక్టర్, నేను కూడా డాక్టర్‌నే. డిప్రెషన్ యాటిట్యూడ్ రెండు రకాలుగా ఉంటుంది. ఇన్‌హెరిటెంట్‌గా వచ్చే డిప్రెషన్ ఒకటైతే, ఎక్వైర్డ్ డిప్రెషన్ మరొకటి. ఈ ఎక్వైర్డ్ డిప్రెషన్‌ను కాంగ్రెస్‌వారు ఎక్కువ చేస్తున్నారు. ఆల్‌రెడి డిప్రెషన్‌లో ఉన్న పేషంట్‌ను మంచిగా టేమ్ చేయాల్సిందిపోయి, ఎక్వైర్డ్ డిప్రెషన్ రానీయకుండా ప్రివెంటివ్ స్టెప్స్ తీసుకోవలసినదిపోయి ప్రతిసారి ప్రతి విషయంలో ఆత్మహత్యలగురించి చెబుతున్నారు. ఎవరైనా డిప్రెషన్‌లో లేనివారుకూడా డిప్రెస్ అయ్యేట్లుగా వారు ప్రోత్సహించటం సమంజసం కాదు. వర్షపాతం కోస్టల్ డిస్ట్రిక్ట్స్‌లో 53%, తెలంగాణా ప్రాంతంలో 50%, రాయలసీమలో 35% త గ్గటం జరిగింది. ఓవరాల్‌గా చూస్తే కనీసం 5% నుండి 76% వేరియేషన్ ఉన్నది. వెస్ట్ గోదావరిలో హయ్యస్ట్ వేరియేషన్ ఉన్నది. కరువు మండాలాలైన మొత్తం 1126 మండలాల్లో 943 మండలాల్లో వర్షపాతం తగ్గింది, నీటిమట్టం తగ్గిపోయింది. పోచంపాడు తప్ప అన్నింటిలో నీటిమట్టం తగ్గిపోయింది.

మ .1.20

మనం కరీఫ్ పంట 80 లక్షల ఎకరాలలో వేయవలసి వుండగా , 25,37 లక్షల ఎకరాలలో మాత్రమే వేయడం జరిగింది. అది తమరికి తెలుసు. దానికి కూడా మనం సాగు నీటిని అందించ లేకపోతున్నాము. గౌరవ సభ్యులు కొందరు వాటర్ షెడ్ విషయాలను ఇగురించి మాట్లాడే పద్ధతి చాలా బాధాకరంగా ఉంది. వారు శాశ్వత పరిష్కారం కావాలంటారు. , శాశ్వత

పరిష్కారం లేదంటారు. ఒక వైపు పారదర్శకం అంటూ మాట్లాడతారు. ఒక వైపు వెంటనే చర్యలు తీసుకోవాలి అంటున్నారు. శాశ్వత పరిష్కారానికి గానీ, వాటర్ షెడ్‌కు గానీ గోదావరి జలాలు, కృష్ణా జలాలే మేజర్ ప్రాజెక్టులు. అదే శాశ్వత పరిష్కారం . అందరూ దీనితో ఏకీభవిస్తారు.

అయితే కొందరు నీరు మీరును తప్పుగా చిత్రీకరిస్తున్నారు. నీరు మీరు అవసరం లేదు అంటున్నారు. నేనడుగుతున్నాను, నీరు మీరు చేయకపోతే , వాటర్‌షెడ్ లేకపోతే శాశ్వత పరిష్కారం ఎలా సాధ్యమవుతుంది? ఈ విషయాన్ని గురించి నిన్న కూడా మాట్లాడటం జరిగింది. డీ ఫాల్టర్స్‌ను ఎవరినీ రక్షించే సమస్య లేద ని ముఖ్య మంత్రి గారు, అశోక గజపతి గారు చెప్పారు. అట్టి వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఐతే కొందరు గౌరవ సభ్యులు మాట్లాడుతూ తాము చేసేది కరెక్ట్ , వీరు చేస్తే కాదు అన్నట్లుగా అంటున్నారు. వారిని కూడా ఈ విధంగా చేయమని చెప్పండి. దానికి మాకేమీ అభ్యంతరం లేదు. అప్పుడే ఎవరు దొంగలో, ఎవరు కాదో తేటతెల్లం అవుతుందని తెలియజేస్తున్నాను.

అగ్రికల్చరుకు సంబంధించి మనకు రూ. 100 కోట్లు కావాలి. 50 శాతం సబ్సిడీ వస్తున్నది. మనం రూ. 60 కోట్ల సబ్సిడీకి ప్రపోజ్ చేశాము. మొత్తం రైతుల సంక్షేమానికై 42 వ్యవసాయ పనిముట్లకై మనం సబ్సిడీ ఇస్తున్నాము. గత జన్మ భూమిలో కూడా దీనిని గురించి చెప్పాము. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో సబ్సిడీ ఇవ్వడమే కాకుండా పెస్టిసైడ్స్ విషయంలో కూ డా తగు చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు చెప్పారు. అందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

గ్రామీణ మంచి నీటి కోసం మనం ప్రపోజ్ చేశాము. 2002-03 సంవత్సరంలో మంచి నీటికై ప్రపోజల్స్ పెట్టడం జరిగింది . అలాగే అత్యవసర మంచి నీటి సౌకర్యాల కోసం రూ. 17 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. ఈ నాడు ఆర్‌డబ్ల్యుఎస్‌లో ఏఆర్‌డబ్ల్యు కింద కోట్లాది రూపాయలను గ్రౌండ్ చేశాము. ఎక్కడయితే ఓహెచ్‌ఎస్‌ఆర్ లు ఫంక్షన్ అవుతున్నాయో వాటికి పైప్ లైన్స్, , బోర్ వెల్స్ వేసి, వాటిని మెయిన్ లైన్స్‌తో కనెక్ట్ చేయవలసిందిగా నేను పంచాయత్ రాజ్ మినిష్టరు గారిని కోరుతున్నాను. పెండింగు ఉన్న ఈ వర్కులను వెంనే తీసుకుని అక్కడ మంచి నీటి సరఫరా చేయాలని కోరుతున్నాను. మంచి నీటి నిమిత్తం, ఇంటిరిం రిలీఫ్ రూ. 350 కోట్లు ఇవ్వవలసిందిగా అడుగుతున్నాను.

గ్రామీణ మంచి నీటి కోసం మనం ప్రపోజ్ చేశాము. 2002-03 సంవత్సరంలో మంచి నీటికై ప్రపోజల్స్ పెట్టడం జరిగింది . అలాగే అత్యవసర మంచి నీటి సౌకర్యాల కోసం రూ. 17 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. ఈ నాడు ఆర్‌డబ్ల్యుఎస్‌లో ఏఆర్‌డబ్ల్యు కింద కోట్లాది రూపాయలను గ్రౌండ్ చేశాము. ఎక్కడయితే ఓహెచ్‌ఎస్‌ఆర్ లు ఫంక్షన్ అవుతున్నాయో వాటికి పైప్ లైన్స్, , బోర్ వెల్స్ వేసి, వాటిని మెయిన్ లైన్స్‌తో కనెక్ట్ చేయవలసిందిగా నేను పంచాయత్ రాజ్ మినిష్టరు గారిని కోరుతున్నాను. పెండింగు ఉన్న ఈ వర్కులను వెంనే తీసుకుని అక్కడ మంచి నీటి సరఫరా చేయాలని కోరుతున్నాను. మంచి నీటి నిమిత్తం, ఇంటిరిం రిలీఫ్ రూ. 350 కోట్లు ఇవ్వవలసిందిగా అడుగుతున్నాను.

ఈ నాడు మనం నిర్వహిస్తున్న ' నీరు మీరు ' కార్యక్రమాలు నిర్వహించడం మూలంగా అర అడుగు నుంచి ఒక మీటరు దాకా నీటి మట్టాలను మనం పెంచడం జరిగింది. కొన్ని గ్రామాలలో నీటి మట్టం పెరిగింది. కొన్ని చోట్ల అంటే, డార్క్ డ్రై ఏరియాలలో నీటి మట్టం పెరగలేదు.

ఇక ట్రాన్స్‌పోర్ట్ విషయంలో ఖచ్చితమైన చర్యలు తీసుకోవలసి ఉంది. కొన్ని చోట్ల నీటి సోర్స్ లేకపోవడం మూలంగా ప్రైయివేట్ సోర్స్‌ను ఉపయోగించుకో వలసి ఉంటుంది. కొన్ని చోట్ల ప్రైవేట్ సోర్స్ మాత్రమే ఉంటుంది. అలాటప్పుడు ప్రైవేట్ సోర్స్ ను అక్వైర్ చేయాల్సి వుంది.

ఈ మధ్య వాటర్ ల్యాండ్ ట్రీస్ బిల్లును మనం ఆమోదించడం జరిగింది. దానిని మనం ఖచ్చితంగా ఇంప్లిమెంట్ చేయాలి. గ్రామాలలో మంచి నీటి సోర్స్ లేకపోతే ప్రైవేట్ సోర్స్‌ను అక్వైర్ చేసి ట్రాన్స్‌పోర్ట్ చేయువలసిందిగా కోరుతున్నాను. అందుకుగాను అధిక మొత్తాలను వెచ్చించాలని కోరుతున్నాను.

ఎస్.సి, ఎస్.టి, బి.సి.లకు సంబంధించిన , మార్జినల్, స్మాల్ ఫార్మర్స్‌కు సంబంధించిన దాదాపు రెండు లక్షల పశువుల నష్టం సంభవించింది. పశు సంవర్ధక విషయంలో పశువులకు వాటర్ సప్లై చేయడానికి గాను తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. వరంగల్ జిల్లాలో ముఖ్యంగా ఫాడర్_కొంటున్నారు. మిర్యాలగుడా, కోదాడల నుంచి తీసుకు వస్తున్నారు. నేను ఈ విషయాన్ని ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారి దృష్టికి, అశోక గజపతి గారి దృష్టికి తెస్తున్నాను. బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకుని అక్కడ ప్రత్యేకంగా నీటిని యివ్వవలసిందిగా కోరుతున్నాను. కళేబరాలను ఆల్ రెడీ కబేళాలకు పంపిస్తున్నారు. ముఖ్యంగా దీనికొరకు రూ. 60 కోట్లు ఇస్తాము అంటున్నారు. అది సరిపోదు. దానిని రూ. 100 కోట్లకు పెంచాలి. ఫీడ్ కొరకు సప్లిమెంట్ సీడ్ ఇస్తున్నామంటున్నారు.

కరువు ఎదుర్కొనడానికి ముఖ్యమంత్రి గారు , రెవిన్యూ మినిస్టర్ గారు ఢిల్లీకి వెళ్లి మాట్లాడడం జరిగింది. వారు తీసుకున్న చర్యలకు చాలా సంతోషం . రాబోయే కరువును ఎదుర్కొనడానికి రూ.610 కోట్లు ప్రాసెస్ చేసినందుకు సంతోషం . ఇంటీరియం కొరకు ప్రాసెస్ చేస్తున్నారు. కేంద్ర బృందాన్ని రాష్ట్రానికి పిలిపించినట్లయితే ఉపయోగం ఉంటుంది. ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఆఫీసరును వేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా డిపి కింద ఇవ్వాలని కోరుతున్నాను.

ఐటిడిఏ కింద ఏజెన్సీ ప్రాంతం లేని చోట్ల లంబాడీ తాండాలు ఉన్నాయి. వారికి కూడా ఐటిడిఎ ఫండ్స్ నుంచి నిధులు ఇచ్చి ఆ ప్రాంతాల వారిని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. వారికి మంచినీంటి సౌకర్యాలు కల్పించవలసిందిగా కోరుతున్నాను. తర్వాత ఓహెచ్ఎస్ఆర్ ఎక్కడయితే శాంక్షన్ అయిందో అక్కడ చాలా ఫండ్స్ ఉన్నాయి. పైప్ లైన్స్ వేసి బోర్స్ వేసి వాటిని మెయిన్ లైన్స్‌కు కనెక్ట్ చేసి ఆ ప్రాంతాలకు మంచి నీరు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.
మ.1.30

ముఖ్యంగా ప్రతి గ్రామానికి 2,3 లక్షల పనులు పెట్టి కాపాడవలసిందిగా కోరుతున్నాను. దీనిని కాంగ్రెస్ వారు పాజిటివ్‌గా ఆలోచించాలి, ఎక్కడైనా తప్పులు వుంటే చెప్పండి మా ముఖ్యమంత్రిగారు వెరిఫై చేయిస్తామన్నారు. వారు మాట్లాడుతూ ఆత్మహత్యలు, దుర్వినియోగం , ఈ ముచ్చట మూడు రోజుల నుంచి ఇక్కడ కూర్చొని వింటున్నాను. దుర్వినియోగం చేసిన అధికారులను సస్పెండు చేయడం, డిస్‌మిస్ చేయడం, ప్రజాప్రతినిధులను అరెస్టు చేయడం జరిగింది, అన్నీ చూస్తున్నాము. వారి ఆరోపణలకు అంతులేదు, ఏమైనా ఆరోపణలు వుంటే కాగితం మీద పెట్టండి. వారు డిడిఆర్‌సి మీటింగ్‌లోనో, అఖిలపక్ష సమావేశంలో చెప్పండి. అక్కడ వదిలిపెట్టి ఇక్కడ చెప్పడం, మాట్లాడుతున్నాము అని పేరు తెచ్చుకోడానికి తప్పితే దానికి సబ్జెక్టు లేదు, సబ్జెక్టు లేకుండా మాట్లాడడం కరెక్టు కాదని నేను మీద్వారా తెలియచేస్తున్నాను.
ఫార్మరస్ సర్వీస్ కోపరేటివ్ సొసైటీస్‌లో పనిచేస్తున్నవారికి కమర్షియల్ బ్యాంక్స్ ఇస్తున్న ఒ.టి. సిస్టమ్ వీరికి కూడా వర్తింప చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ట్రాన్సుకో బకాయిలు కాని కోపరేటివ్ సొసైటీస్ బకాయిలు కాని నేసనల్ బ్యాంక్స్ రైతులకు అప్పులు ఇస్తే వాళ్లు ఇన్‌స్టాల్‌మెంట్సులో కట్టుకుంటారు దానిలో తప్పు లేదని నేను అనుకుంటున్నాను. రైతులకు ఇన్‌స్టామెంట్సులో కట్టే విధంగా లోన్సు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. మా జిల్లాలో శ్రీకడియం శ్రీహరిగారి అధ్యక్షతన మీటింగ్ పెట్టినప్పుడు నియోజకవర్గ స్థాయిలో మానటరింగ్ పెట్టాము. ఎంఎల్ఏ అధ్యక్షతన జిల్లా స్థాయి అధికారి కన్వీనర్‌గా మొత్తం ప్రజాప్రతినిధులు మార్కెట్ కమిటి చైర్మన్ ఇన్‌క్లూడ్ చేస్తే మానటరింగ్ సెల్ లేకుంటే కమిటిని పెట్టి ఈ కరువును ఎదుర్కోడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గుమ్మడి నరసయ్య(ఇల్లెందు): అధ్యక్షా, మనం కరువు గురించి ప్రకృతివైపరీత్యం గురించి మాట్లాడుతున్నాము. మొత్తానికి మనకు ఈ కరువు వాత ఈ ప్రకృతి వైపరీత్యము రెండు సంవత్సరాల నుంచి ఎదురౌవుతూ వస్తుంది. ఈ పరిస్థితిని ఎదుర్కొడానికి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తావుంది. కేంద్ర ప్రభుత్వం తనకు ఉన్నటువంటి నిధులు నుంచి సహాయక చర్యలు తాత్కాలిక సహాయం చేస్తావుంది. ఇన్ని చేసిన మనం కరువుని అధికమించలేకపోతున్నాము. కారణం వర్షాలు పడకపోవడమే. ప్రభుత్వం ఇచ్చిన చార్టులో చూసినపుపడు వర్షాభావ పరిస్థితులు 90 శాతం తగ్గాయని ప్రాజెక్టులలో నీరు పూర్తిగా తగ్గిపోయాని సూచించారు. దీనిని అధికమించేందుకు మళ్లీ మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని సహాయం కోరడం 10 లక్షల టన్నుల బియ్యాన్ని సహాయం చేస్తామనడం జరిగింది, చాలా సంతోషం . కాని పోయిన సారి 31 లక్షల టన్నులు బియ్యం వస్తే సరిపోలేదు. దాంట్లో కొన్ని దుర్వినియోగం కొన్ని అవసరం లేకున్న దగ్గర అయిన వాటికి కాని వాటికి పెట్టి నార్మ్స్ సరిగాలేక దానిని సరైన పద్దతిలో సద్వినియోగం చేసుకోలేకపోతున్నటువంటిది కనపడుతోంది. ఈసారి 10 లక్షల టన్నుల బియ్యం మనకు ఇస్తున్నారు. ఈ 10 లక్షల టన్నుల తోటి కరువును అధికమించేందుకు ఇప్పుడు ఉన్నటువంటి కరువు బాధితులను ఆదుకోడానికి తాత్కాలిక చర్యలు చేపడుతూ శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలి. కరువు నివారణ చర్యలు ఏమంటే మన దగ్గర ఉన్నటువంటి నీటివనరులను వినియోగించుకోవాలి. మన రాష్ట్రంలో వర్షాలు లేకపోయినా వరంగల్ జిల్లా మొదలుకొని ఖమ్మ జిల్లా నుంచి గోదావరి నది కుండా మొత్తం 35 అడుగుల నీరు సముద్రంలో కలసిపోయాయి. ఆ గోదావరి నది మీద నీటి వసతులు ఏదన్నా ఏర్పర్చుకున్నట్లయితే ఇటువంటి పరిస్థితులలో కూడా మనం ఆదుకొనడానికి అవకాశం వుంది. గోదావరి నదే కాకుండా చిన్న చిన్న కొండ వాగులు, ఏర్లు ఇటువంటివి అపారంగా మన దగ్గర ఉన్నాయి. వీటిని వినియోగించుకోవడంలో విఫలం అయినాము అనేటటువంటిది క్లియర్‌గా అర్ధం అవుతుంది. పోయినసారి 31 లక్షల టన్నుల బియ్యం వస్తే ఆ బియ్యం మార్కెట్ విలువ 400 కోట్ల రూపాయిప. ఈ డబ్బులలో సగం అన్నా జలవనరులకు ఉపయోగించినట్లయితే శాశ్వత నివారణ ఒక ప్రక్క తాత్కాలిక సహాయం అందిస్తూనే కరువు నివారించే ప్రయత్నం చేస్తునే మళ్లీ కరువు రాకుండా తీసుకొనే చర్యలు జరిగేవి. అక్కడ మనం విఫలం అయినామని గమనించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ పరిస్థితులను అధికమించేందుకు చేస్తున్న ప్రయత్నాలు నాకు కనిపించడం లేదు. పోయినసారి కరువు నివారణ కోసం తీసుకున్నటువంటి ఫుడ్ ఫర్ వర్కులో అవసరం ఉన్న దగ్గర, అవసరం లేని దగ్గర సరిసమానంగా, అవసరం ఉన్న ప్రాంతాన్ని చిన్నచూపు చూసినట్లుగా కనపడుతుంది. ఏ పనికి పెడితే ఉపయోగం పడుతుంది, ఏ పనికి పెట్టకూడదో అనేటటువంటి ఆలోచన లేకుండా అన్నీ ప్రాంతాలలో అందరిని మెప్పించడం కోసం ఫుడ్ ఫర్ వర్కు బియ్యం పంపకం చేయడం జరిగింది. అట్లా కాకుండా అవసరమైన పనులు అవసరమైన ప్రాంతాలలో దీనిని ఉపయోగించి శాశ్వత నివారణకు సంబంధించి ఆలోచన చేసినట్లయితే ఆ ఆలోచనతోటి మనం కొంత ముందుకు పోయినట్లయితే ఈ పరిస్థితిని అధికమించడానికి కొంత ఉపయోగపడేది. నేను మొన్న ఆదివారం రోజున మా జిల్లా, వరంగల్ జిల్లా, తూర్పు గోదావారి జిల్లాలో మా పార్టీ కార్యక్రమాలు వుంటే వెళ్లడం జరిగింది. నేను వెళ్లే దారిలో పశువులను అమ్మేటటువంటి సంతలు ఉన్నాయి. ఒక్క ఎద్దుని, ఆవుని ఏదైన్న అవసరం వుంటే 10,15 వేల రూపాయలకు అమ్ముకొనేటటువంటి మంచి పరిస్థితులు వుంటే ఈ నాడు వాటిని మేపుకో లేక రెండు వేలు, 1500, వెయ్యి రూపాయలు అమ్ముకుంటున్నారు. వాటిని మేపు దామని అనుకుంటే ఒక్క ఎద్దుకు కూడా సరిపోనటువంటి మేత 20, 30 రూపాయాలు ఉంటుంది.

మ.1.40

మా ఇల్లెందు ప్రాంతం వారు ఆంధ్రాకి వెళ్లి లారీల్లో గడ్డి కొనుక్కొని వస్తున్నారు. ఒక ఎద్దుకి సరిపడు మేత 25రూపాయలకు అమ్ముతున్నారు. రెండు ఎద్దులు ఉన్న రైతు 50 రూపాయలు ఖర్చు చేసి మేత కొనుగోలు చేయాలంటే కష్టమౌతోంది. కరువు ఉన్నప్పుడు మానవుడైతే ఏదో ఒక పని చేసుకొని, కలో గంజో త్రాగి తన ఆకలి తీర్చుకొంటాడు. కానీ పసువులను మేపడానికి ఇబ్బందౌతోంది.

మంచినీటి విషయానికి వస్తే, మా ఖమ్మం జిల్లాలో 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. పొలాలు ఎండి ఉండడం వల్ల పడ్డ వర్షమంతా భూమిలోనే ఇంకి పోయింది. 9 సెంటీమిటర్ల వర్షం పడితే చిన్న చిన్న కుంటలు నిండాలి కానీ, భూమి త్రాగడానికే సరిపోయింది. రేపు వర్షం వస్తుందో రాదో తెలియదు. మొన్న జూన్‌లో కురిసిన వర్షాలకు విత్తనాలు నాటుకొన్న రైతాంగం సర్వ నాశనమయ్యారు. ఒక్క మొక్క కూడా రాలేదు. ఇటువంటి పరిస్థితులు రాష్ట్రం మొత్తం మీద ఉన్నాయి. ఈ రాష్ట్రంలో కరువు గురించి ఆలోచించినప్పుడు,దూరదృష్టితో ఆలోచించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సూచనలను తీసుకోవాలి. భవిష్యత్తులో కరువు రాకుండా ఉండడానికి గాను శాశ్వత నివారణ చర్యలు తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే బియ్యం కావచ్చు, లేక వేరే నిధులైనా కావచ్చు వాటిని తీసుకొని శాశ్వత నివారణ కోసం ఉన్న వనురుల్లోంచి సగం ఖర్చు చేస్తే బాగుంటుంది. మరో సగభాగాన్ని ఇప్పుడున్న తక్షణ అవసరాలను తీర్చడానికి పెట్టండి. అలా చేసినప్పుడు రాష్ట్రాన్ని, ప్రజలను ఆదుకోడానికి వీలు ఉంటుంది. కరువుతోబాటు, కో-ఆపరేటీవ్ సొసైటీల నుంచి తీసుకొన్న అప్పులు, కరంట్ బిల్స్, కూడా ఇబ్బంది పెడుతున్నాయి. వాటిని వాయిదా వేయండి. ఇటువంటి పరిస్థితులు వచ్చినప్పుడు రైతులు ప్రజలు, తాము పడుతున్న ఇబ్బందులను తెలియజేయడానికి బయటకు వచ్చి చెపుతుంటే పోలీసులతో లాఠీ చార్జీ చేయిస్తున్నారు. దీనిని మేము పూర్తిగా నిరశిస్తున్నాము. ఇటువంటివి జరగకుండా చూడాలి. చిన్న, సన్నకారు రైతులకు రెండవ పంట వేసుకోడానికి, రైతులకు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు ఉచితముగా ఇవ్వాలని, ఈ విషయమై ఆలోచించాలని కోరుతున్నాను. పేద ప్రజలకు పని కల్పించాలి. అప్పుడు కొంత వరకు కరువుని అధిగమించవచ్చు. ప్రజలకు ధైర్యమిచ్చే విధంగా ప్రభుత్వం పనిచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి (రాపూర్):- అధ్యక్షా, ఈ రోజు మన శాసనసభలో ఈ రాష్ట్రములో ఉన్న కరువు పరిస్థితుల గురించి, కరువు వల్ల రైతాంగం పడుతున్న బాధల గురించి చర్చించుకోవాల్సిరావడం దురదృష్టకరమని తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలోని 940 మండలాలు కరవు బారిన పడ్డట్లు, వర్షాభావ పరిస్థితులతో కొట్టుమిట్టాడుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ వర్షా భావ పరిస్థితులను చూస్తే, కోస్తా, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో అత్యధిక వర్షాభావ పరిస్థతులు ఉన్నటువంటి కోస్తా జిల్లాలో మొట్టమొదటి జిల్లాగా పశ్చిమ గోదావరి జిల్లా ఉంది. రెండవ స్థానం నెల్లూరు, తూర్పు గోదావరి జిల్లాలదని తెలియజేస్తున్నాను. దేశానికి గర్వ కారణమైన, ఆంధ్ర ప్రదేశ్‌లో అన్నపూర్ణగా పేరొందిన ఉభయ గోదావరి జిల్లాలు, నెల్లూరు, ప్రకాశం వరి పంటకి ప్రసిద్ధి పొందాయి. ఖరీఫ్ సీజనులో వరి పంట పండించే పరిస్థితులు లేక దాదాపు (-) 75 శాతం ఈనాడు నెల్లూరులో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయంటే ఎంత బాధాకరమైన పరిస్థితుల్లో నెల్లూరు జిల్లా ఉదో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను.

రైతాంగం సమస్యలను పరిష్కరించాలన్నా, రైతాంగానికి అందుబాటులో ఉండాలన్నా, జిల్లాలో ఉన్న వ్యవసాయ శాఖ పటిష్టమైన వ్యవస్థగా ఉండాల్సిన ఆవశ్యకత ఉంది. ఈ పరిస్థితుల్లో చూస్తే, నెల్లూరు జిల్లాలో 78 మంది గెజిటెడ్ ఆఫీసర్ స్థాయివారు ఉంటే, రీ స్ట్రక్చరింగ్ పేరుతొ 68 మందికి తగ్గించారు. వాటన్నిటిని భర్తీ చేసి ఉంటే, జిల్లాలో వ్యవసాయ రంగానికి కావాల్సిన సాంకేతిక పరమైన సలహాలు అందించడానికి ప్రభుత్వ పరంగా అవకాశం ఉండేది. అందులో కూడా 65 పోస్టులో దాదాపు 17 పోస్టులు ఇప్పటికి మూడు సంవత్సరాల నుండి ఖాళీగా ఉంచారు. మండలస్థాయిలో అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు, ఫీల్డ్ అసిస్టెంట్స్, సబ్ స్టాఫ్ 128 ఉద్యోగాలు ఉంటే దాదాపు 58 ఉద్యోగాలు గత మూడు సంవత్సరాలుగా నెల్లూరు జిల్లాలో ఖాళీగా ఉన్నాయి. ఆ ప్రాంతములో ఉండే రైతాంగానికి, సాంకేతిక పరమైన సలహాలు వారికి అందుబాటులో ఉంటే వ్యవసాయ విధానానికి అందించడంలో చాలా వెనుకబడిపోతున్నామంటే ఆశ్చర్య పడకతప్పదు. మనం వ్యవసాయ శాఖను పటిష్టం చేయాలి. అన్ని

పోస్టులను బర్తీ చేసి మండల, గ్రామ స్థాయిలో ఉన్న రైతాంగానికి సరైన సాంకేతిక ప్రమాణాలు, సలహాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ప్రత్యామ్నాయ పైరులను పెట్టుకోడానికి అవకాశం ఉంటుంది. నెల్లూరు డెల్టా ప్రాంతములో వరి పైరు, మెట్ట ప్రాంతములో నిమ్మ, చీనీ, షుగర్ కేన్, పెసర, మినుము, సన్ ఫ్లవర్, పొగాకు ఇటువంటి పంటలు ఫండే అవకాశం ఉంది. వీటికి, ఈ ప్రత్యామ్నాయ పంటలకు రైతులను మార్పు చేయాలనుకొన్నప్పుడు, వ్యవసాయ శాఖ తరఫున అధికారుల అవసరం ఉంటుంది. చాలా సంవత్సరాల నుండి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేయాలి. రాబోయె రోజుల్లో జిల్లా రైతాంగానికి సాంకేతికపరమెన విజ్ఞానాన్ని అందించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ సందర్భంగా మా జిల్లాలో ఉన్న ఒక నానుడి గురించి చెపుతాను. '' ఏకాదశి ముందా, ఏరువాక ముందా '' అని అనుకొంటుంటారు. ఈనాడు ఏకాదశే ముందు వచ్చింది. ఏరు మాత్రం రాలేదు. ఖరీఫ్ సీజనులో పడాల్సిన వర్షాలు పడక పోవడం వల్ల, వర్షాభావ పరిస్థితుల వల్ల రాబోయే ఆగస్ట్, సెప్టెంబరు మాసాల గురించి ఎదురు చూస్తున్నారు. కొంతమేరకు ఈశాన్య రుతుపవనాల వల్ల వ్యవసాయం జరిగే అవకాశం ఉన్నా, నైరుతీ రుతుపవనాలు పూరిగా విఫలమయ్యాయి. తొలకర్లు లేని 46 మండలాలు నెల్లూరు జిల్లాలో ఉండగా అందు 39 మండలాల్లో వంద శాతం వర్షాభావ పరిస్థితులు ఉన్నట్లు లెఖ్ఖలు ఉన్నాయి. నా నియోజకవర్గమైన రాపూరులోనైతే, రాపూరు, పొదలకూరు, చేజర్ల, నెల్లూరు, వెంకటాచలం, మునుగోలు, సైదాపురం ప్రాంతాల్లో నూటకి నూరు శాతం వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. డెల్టా ప్రాంతములో ఉన్న రెండు, మూడు మండలాలు తప్ప వ్యవసాయ మండాలాల్లో సాగవడం లేదు.. నూటికి నూరు శాతం నెల్లూరు జిల్లాలోని 46 మండలాల్లో కరువు పరిస్థితులు ఉన్నాయని ప్రభుత్వం ఇచ్చిన లెఖ్ఖల వల్ల కూడా తెలుస్తోంది.
మ.1.50

ఈ కరవు పరిస్థితులనుండి రైతాంగాన్ని ఆదుకోడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవలసిన అవసరముందని మనవి చేస్తూ నేను రెండు, మూడు విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. వర్షాభావ పరిస్థితుల్లో రైతాంగం వ్యవసాయం చేయలేని పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలకు పోవలసిన అవసరముందని గత రెండు సంవత్సరాలుగా వ్యవసాయ శాఖ మంత్రి గారు చెబుతున్నందువల్ల రైతులు వరి పంటకు బదులుగా తక్కువ సమయంలో కాపుకొచ్చే మెట్ట పైర్లయినటువంటి పెసర, మినుము, సన్ ఫ్లవర్ మొదలైన వాటికి వెళ్లడం జరిగింది. అయితే గత సంవత్సరం అనుకోకుండా వచ్చిన వర్షాల వల్ల చేతికొచ్చిన పంట తడిచిపోయి రైతులు నష్టపోవడం జరిగింది. కాని ఆనాడు రైతుకు ప్రభుత్వం ఏ రకమైన నష్ట పరి హారం ఇవ్వకపోగా క్రాప్ ఇన్సూరెన్స్‌కు వెళ్లమని చెప్పింది. క్రాప్ ఇన్సూరెన్స్‌కు సంబంధించిన నిబంధనలు రైతులకు ఏ మేరకు ఉపయోగకరంగా వున్నాయో అనేక సందర్భాలలో ఇదే సభలో మనం చర్చించడమే కాకుండా మెట్ట పంటలకు కూడా దానిని వర్తింపచేయాలని కోరడం జరిగింది. కాబట్టి మెట్ట పంటలకు కూడా క్రాప్ ఇన్సూరెన్స్ అమలయ్యేవిధంగా సిస్టమ్‌ను మార్పు చేయవలసిన అవసరముందని నేను కోరుతున్నాను.

అదేవిధంగా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి నేను కోరేదేమంటే గత సంవత్సరంలో వచ్చిన భారీ వర్షాలు, వరదల వల్ల జిల్లాలోని దాదాపు 272 మైనర్ ఇరిగేషన్ చెరువులు తెగిపోయి ఆనకట్టలు కొట్టుకుపోవడం జరిగింది. ఆ సందర్భంగా ముఖ్యమంత్రి గారు పర్యటించినప్పుడు రు.23.75 కోట్లనుమరమ్మతుల కోసం కేటాయించడం జరిగింది. అయితే ఇంతవరకు కేవలం 126 నుండి 130 చెరువులు మాత్రమే మొదలు పెట్టి మిగతా వాటి కోసం రివైజ్డ్ ఎస్టిమేట్లు వేసి మూడు మాసాల క్రితం పంపించడం జరిగినప్పటికీ ఇంతవరకు అవి మంజూరు కాలేదు. బహుశా అదనంగా రెండు, మూడు కోట్లు మాత్రమే కావాలని అందులో కోరడం జరిగింది. కాబట్టి వాటిని వెంటనే మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటేవాటి మరమ్మతులు చేపట్టినట్లయితే మా జిల్లాలో ఆగస్టు, సెప్టెంబర్‌లో వర్శాలు ఎక్కువగా వచ్చే అవకాశమున్నందునఆ వర్శపు నీటిని నిలుపుదల చేసుకునే అవకాశముంటుంది.

ఇక త్రాగునీటికి సంబంధించి 2002-03 సంవత్సరానికి మా జిల్లాకు సుమారు రు.1.80 కోట్లు కేటాయించి అందులో 60 లక్షలు అర్బన్ ఏరియాస్‌కు మిగతా రు.1.20 లక్షలను గ్రామీణ ప్రాంతాలకు కేటాయించినప్పటికీ అందులో 40 లక్షలు గత సంవత్సరం బాకీ క్రింద జమ కట్టుకోవడం జరిగింది. అదేవిధంగా ఆర్.డబ్ల్యు.ఎస్. క్రింద రు.1.18 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిసింది. ప్రస్తుతమున్న వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవడానికి మా జిల్లాకు త్రాగునీటి అవసరాల కోసం కనీసం పది కోట్ల రూపాయలైనా కేటాయించాలని మంత్రి గారిని కోరుతున్నాను. నెల్లూరు జిల్లాకు సంబంధించి ఒక్క ఉదయగిరి నియోజకవర్గం తప్ప మిగతా పది నియోజకవర్గాలలో సాగు నీటి సరఫరా విషయంలో అనేక ఇబ్బందులనెదుర్కొంటున్నారు. వాటిని అధిగమించడం కోసం మైనర్ ఇరిగేషన్ చెరువులు కాని సోమశిల, కండలేరు, తెలుగు గంగ, పెన్నార్ డెల్టాల క్రింద నున్న బ్రాంచ్ కాలువలను కాని వెంటనే చేపట్టిన యెడల జిల్లాలోని కరవును శాశ్వతంగా ఎదుర్కొనే అవకాశముంది. గత ఐదారు సంవత్సరాలుగా మా జిల్లా కరవుబారిన పడు తున్న విషయం అందరికీ తెలిసిందే ఈ సంవత్సరం కూడా వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న సందర్భంగా వెంటనే జిల్లాలలోని మండలాలన్నిటినీ కరవు మండలాలుగా ప్రకటించి స్పెషల్ ప్యాకేజీ క్రింద కార్యక్రమాలను చేపట్టాలని కోరుతున్నాను.

ఇక పవర్ సెక్టార్‌కు సంబంధించి నేను మంత్రి గారిని కోరేదేమంటే మా జిల్లాలో పంటల పరిస్థితి ఆశా జనకంగా లేకపోవడం వల్ల రైతాంగం ఎక్కువగా మెట్టపైర్లపై ఆధారపడ్డారు. చాలమంది రైతులు నిమ్మ, మామిడి, చీనీ పంటలు వేయడం జరిగింది. మా జిల్లాలో పగలు ఆరు గంటలు, రాత్రి మూడు గంటల చొప్పున మాత్రమే కరెంట్ ఇస్తున్నారు. పగలు ఇచ్చే ఆరు గంటల కరెంట్‌నైనా కూడానిరంతరాయంగా ఇవ్వకుండా మధ్య మధ్యలో కట్ చేస్తున్నారు. అలా కాకుండా మీరు పగలు ఇచ్చే ఆరు గంటల కరెంట్‌ను నిరంతరాయంగా ఇచ్చినట్లయితే ఈ చీనీ, నిమ్మ, మామిడి పంటలను కాపాడుకోవడానికి రైతులకు అవకాశముంటుంది. అదేవిధంగా జిల్లాలోని రైతులు పంటలు సరిగా పండకపోవడం వల్ల చాలా మంది రొయ్యలసాగుకు వెళ్లారు. ఈ రొయ్యల సాగుకు సంబంధించి వసూలు చేస్తున్నవిద్యుత్ చార్జీలు అస్తవ్యస్తంగా వున్నాయి. గతంలో యూనిట్‌కు రు.1.30 పైసలున్నప్పుడు స్లాబ్ రేటు రు.300గా వుండేది. దానిని రు.1.25 పైసలకు తగ్గించినప్పుడు రు.400 స్లాబ్‌గా నిర్ణయించడం జరిగింది. ఇప్పుడు 90 పైసలు మాత్రమే ఉన్నప్పటికీ దానిని తగ్గించకుండా రు.400 గానే ఉంచడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. కాబట్టి దీని సవరించాలని కోరుతున్నాను. అదేవిధంగా కరెంట్ సప్లై విషయంలో కూడాప్రమాణాలు మెరుగుపరచి నాణ్యమైన కరెంట్‌ను ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

నాకు ఈ అవకాశాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

SRI ASADUDDIN OWAISI (Charminar): Thank you very much, Sir. After having gone through the note on Seasonal Conditions in A.P. State, I will only speak for five minutes regarding rainfall deviation up to 24.7.2002 given in Annexure-I. It is shown as minus 14 in respect of Hyderabad district. Sir, through you I would like to request the Hon'ble Minister for Municipal Administration and Urban Development to please clarify this figure.

As of now in the City of Hyderabad, in all the thirteen Assembly Constituencies, we are supposed to get water supply alternate day. But for the last 15 to 25 days we have not been getting even that supply and there is a severe scarcity of drinking water supply in the South of Hyderabad especially Chandrayangutta and Yakuthpura Constituencies. Sir, for the last 25 days there has been irregular water supply, leave aside the low water supply. There is no water supply at all in many areas for example Thalabkatta, Bhavaninagar, part of Santhoshnagar, Hafeezbabanagar, Barkas etc.

Sir, the next thing is that the reason behind the ground water depletion is that Government has not controlled construction of so many multi-storeyed buildings which have come up in various parts of the City. This is also one of the reasons for the problem.

Another point which I would like to bring to the notice of the Hon'ble Minister through you is that so many measures were taken by the State Government to improve the ground water position in the City. They have drafted some ex-servicemen to monitor the water conservation project. But they have not helped to solve the problem. There was a study conducted recently by the Hyderabad Metropolitan Water Supply and Sewerage Board. The study says that there is an alarming fall in ground water levels due to poor recharge of ground water. According to it, the water level has fallen from 4 metres in December, 2001 to 6 metres in June, 2002. In Observation-105 on Wells of Hyderabad, spread across the City, there is a fall of 2 to 3 metres and in some places water table has fallen to as much as 6 to 7 metres.

Sir, I would like to bring to the notice of the House that according to the satellite images analysed by National Remote Sensing Agency, the ground water is depleting rapidly across the State. Now there is a contradictory observation of the State Ground Water Department which has projected an increase. The Hyderabad Metropolitan Water Supply and Sewerage Board Observation Wells located at Yousufguda, Banjara Hills, Ellareddyguda, Shaikpet, Asifnagar, Yakuthpura, Kachiguda and Osmangad have clearly show that there has been a fall of 6 metres in six months. Andhra Pradesh is known as a State of rivers. If we have regular rainfall, we get 8361 tmc of water, out of which 3531 tmc of water is lost in evaporation and another 3453 tmc is going waste through merger into sea. Only 863 tmc of water gets absosrbed as soil moisture.

Sir, another point which I would like to bring to the notice of the House is that the Government has spent nearly Rs.1203 crores in four phases of Neeru-Meeru. Apparently, according to Government, about 23 lakh water conservation structures have been constructed in two years to recharge the ground water. Once again this Government is going to take up phase-5 at a cost of Rs.508 crores. What is happening to all this money? How is it being spent? Despite spending an amount of Rs.1203 crores, still water levels are going down and it is high time that some retrospection is done over here. Thank you for giving me this opportunity.
మ 2.00

శ్రీ జ్యోతుల వెంకట అప్పారావు (జగ్గంపేట్)ః అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో తీవ్రమైన క్షామ పరిస్థితులు నెలకొని వున్నాయి. గత సంవత్సరం కూడా ఈ సమయంలో ఇటువంటి పరిస్థితుల్లోనే మనం వున్నాం . ఆనాడు మన ప్రభుత్వం ఎక్కడ ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా వెంటనే స్పందించి ఎంతో పటిష్టవంతంగా కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు పోయిన సందర్భం వుంది. ఈనాడు వున్న పరిస్థితులు గతంలో వున్న పరిస్థితుల్లా లేవు. తీవ్రమైన క్షామ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొని వున్నాయి. అయితే ఎటువంటి అనుమానం లేదు, ప్రభుత్వం ముఖ్యమంత్రిగారి సారధ్యంలో ఈనాడున్న పరిస్థితులను ఎదుర్కొని ఆంధ్రరాష్ట్ర ప్రజానీకాన్ని ఆదుకుంటుందనే ప్రగాఢ విశ్వాసం మాకుంది. అధ్యక్షా, ఈనాడు సభలో మాట్లాడిన కొంతమంది సోదర శాసనసభ్యుల అభిప్రాయం ఏవిధంగా వుందంటే, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలు సస్యశ్యామలమైన జిల్లాలు, అక్కడ కరువు ప్రాంతాలు లేవనే అభిప్రాయంలో వున్నట్లు వారి భావాలు వ్యక్తమవుతున్నాయి. చాలా దురదృష్టం . ఎందుకంటే, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల్లో సగం భాగం మెట్ట ప్రాంతం వుంది. తెలంగాణా, రాయలసీమ జిల్లాల్లో ఏవిధంగానైతే మెట్ట ప్రాంతాలున్నాయో అక్కడ అదే విధంగా మెట్ట ప్రాంతాలున్నాయి. ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాలో వున్న 21 నియోజకవర్గాలలో 8 నియోజకవర్గాలు పూర్తిగా మెట్ట ప్రాంతాలే. 58 మండలాలు గల ఈ జిల్లాలో 23 మండలాలు పూర్తిగా మెట్ట ప్రాంతమే . అక్కడ క్షామ పరిస్థితులు నెలకొని వున్నాయి. ఈ సంవత్సరం వున్న పరిస్థితులను బేరీజు వేసుకుంటే తూర్పు గోదావరి జిల్లాలో ఒక డెల్టా ప్రాంతం మినహాయించి మిగతా 70 శాతం ప్రాంతం ఈనాడు కరువు బారిన పడింది. నా నియోజకవర్గం అయిన జగ్గంపేటలో వున్న 72 గ్రామాలకు గాను 34 గ్రామాలకు ఈనాడు బయటి నుంచి మంచినీటిని సప్లై చేయవలసిన దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. సమతుల్యంతో మా ప్రాంతాలను కూడా కరువు ప్రాంతాలుగా గుర్తించడం జరుగుతోంది కాబట్టి సోదర శాసనసభ్యులు తమకున్నటువంటి అభిప్రాయాల నుంచి బయటకు వచ్చి, తూర్పుగోదావరి జిల్లాలో వున్న కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి సహకరించాల్సిందిగా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మాజిల్లాలో శాశ్వత కరువు నివారణ కార్యక్రమాలు చేపట్టడానికి చాలా వనరులు చేరువలో వున్నాయి. అతి తక్కువ డబ్బులు వెచ్చిస్తే శాశ్వతంగా కరువును నివారించడానికి అవకాశాలు చాలా వున్నాయి. భూపతిపాలెం రిజర్వాయర్‌కు కేవలం రూ. 40కోట్లు వెచ్చిస్తే తూర్పు గోదావరి జిల్లాలో వున్న 8 నియోజకవర్గాల మెట్ట ప్రాంతాలు సస్యశ్యామలం అయి అక్కడ కరువు నివారణ అయ్యే పరిస్థితులున్నాయి. ఈనాడు ఏలేరు రిజర్వాయర్‌లో నీటి మట్టాలు పడిపోయి విశాఖ స్టీలు ప్లాంటుకు, ఏలేరు ప్రాంత రైతాంగానికి నీళ్లు ఇవ్వలేక , అదే విధంగా విశాఖ ప్రజానీకానికి మంచినీళ్లు ఇవ్వలేని పరిస్థితులు వున్నాయి. భూపతిపాలెం రిజర్వాయర్ నిర్మాణం అయితే అక్కడి నుంచి ఒక టిఎంసి నీటిని ఏలూరు రిజర్వాయర్‌లోకి తీసుకుంటే విశాఖ స్టీలు ప్లాంటుకు, ఏలూరు ప్రాంత రైతాంగానికి నీటిని అందించే సదుపాయం ఏర్పడుతుంది. ఈరోజు ఒకవైపు రైతులు ప్రకృతి వైపరీత్యాలు, కరువు బారిన పడడం వల్ల వారి ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతోంది. రెండవ వైపు ప్రపంచ వాణిజ్య ఒప్పందాల మూలంగా రాష్ట్ర వ్యాప్తంగా వున్న రైతులు ఆర్థికంగా దిగజారిపోతున్న పరిస్థితులున్నాయి. వీటన్నింటినీ దృష్టిలో వుంచుకుని ఆంధ్రరాష్ట్ర రైతాంగాన్ని కష్టాల నుంచి ఆదుకొని, వారికి రాయితీలు కల్పించవలసిన అవసరం ఎంతైనా వుంది. రైతుల రుణాల పరిస్థితి చూస్తే, వాటిని చెల్లించ లేక చాలా అధ్వాన్నమైన పరిస్థితులో వున్నారు. ఇటువంటి పరిస్థితులో రైతుల కోఆపరేటివ్ రుణాల గురించి మనం ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఒక గ్రామ రైతుకు కనీసంగా రూ. 40 వేల పైన అప్పులున్నాయి. వీటి నుంచి రైతును బయటపడేయాలంటే ఖచ్చితంగా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలి. రుణ భారం పెరిగిపోయి, వడ్డీలు కూడా కట్టలేని పరిస్థితులు హెచ్చుగా వున్నాయి. వీటి విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకున్న సందర్భం వుంది. రుణాలకు సంబంధించి కోఆపరేటివ్ వ్యవస్థలో వన్ టైమ్ సెటిల్‌మెంటును పెట్టడం జరిగింది. డిసెంబర్ వరకైనా సరే ఈ అవకాశం ఇస్తే దిగజారిపోతున్న రైతుకు కొంత వెసులుబాటు కలుగుతుంది. సక్రమంగా రుణాలు చెల్లిస్తున్న రైతులకు వడ్డీలో అయిదు శాతం మినహాయింపు కూడా ఇచ్చింది ప్రభుత్వం . అదే విధంగా పీనల్ ఇంట్రెస్ట్‌లో కూడా 1.5శాతం మినహాయింపు ఇచ్చే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించడం జరిగింది. ఈ సంవత్సరం కూడా రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను, అదే విధంగా వారి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో వుంచుకుని ఇప్పటి వరకు వున్న వడ్డీలను మాఫీ చేసి ఒక టైము బౌండ్ ప్రోగ్రాము పెట్టి, రైతుకు అనుకూలంగా వుండే విధంగా కంతుల రూపంలో లోన్లను వసూలు చేస్తే రైతాంగానికి ఒక మంచి పని చేసినట్లవుతుంది. ఈవిధంగా చేస్తే ఆంధ్రరాష్ట్ర రైతాంగానికి ఆర్థిక వెసులుబాటు కలిగి పటిష్టంగా ముందుకు వెళ్లడానికి, ప్రపంచ విపణిలో చోటు చేసుకుంటున్న మార్పులను అధిగమించే పరిస్థితులు ఏర్పడతాయి. కాబట్టి ఆ రకంగా చేయమని గౌరవ ముఖ్యమంత్రిగారికి సవినయంగా మనవి చేస్తున్నాను.

మ.2.10

గ్రామీణ మంచినీటి సరఫరా మీద ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. వీటి మీద ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. గ్రామీణ ప్రాంతంలో హెచ్చు నిధులు ఖర్చు పెడుతున్న పరిస్థితులున్నాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. గతంలో మూడు ఇంచిల బోరు ఉంటే, ఇప్పుడు ఒక ఇంచి బోరు వేయవలసిన పరిస్థితులున్నాయి. అంతేకాకుండా ఎక్కువ లోతుగా వేయవలసి వస్తుంది. గ్రామీణ ప్రాంతాలకు ఆగస్టు నుండి పూర్తి స్థాయిలో కరెంటు సప్లై చేయాలని నిర్ణయం తీసుకున్నాము. కరెంటు ఉన్నట్లయితే తక్కువ టైములో ఎక్కువ నీటిని తీసుకొని మంచినీటి కొరత తీర్చుకోవడానికి అవకాశం ఉంటుందని, ఆ వైపుగా ఆలోచన చేయమని కోరుతున్నాను. ఆంధ్రరాష్ట్ర మెట్ట ప్రాంతాన్ని రైతాంగాన్ని ఆదుకోవాలి. శాశ్వతంగా కరువు నివారణ చేయడం కోసం ఈ రోజు ఇస్తున్న తొమ్మిది గంటల గురించి 12 గంటల వరకు కరెంటు ఇస్తే ఆంధ్ర రాష్ట్ర మెట్ట ప్రాంతాన్ని ఆదుకున్నవారమౌతాము. మన రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల మీద ఒక ప్రత్యేకమైన ప్యాకేజిని రైతాంగానికి అందించి , వారికి చేయూత కల్పించి ముందుకు తీసుకువెళ్లాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.సత్యనారాయణ(సంగారెడ్డి)ః అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో కరువు పరిస్థితి చూస్తూ ఉంటే ప్రజలకు ఏ రకంగా పని కల్పించగలము, త్రాగునీరు ఎలా అందించగలమని ఆందోళన పడుతున్న స మయంలో, ప్రజలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నట్లు ఈ రిపోర్టు ద్వారా తెలుస్తున్నది. ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ రైతులకు ఏ ప్రాంతానికి ఆ ప్రాంతానికి అనువైన రకాల విత్తనాలను ఇచ్చి, ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారులు దాని మీద పరిశీలన చేస్తూ ఆయా ప్రాంతాలకు సరిపడా విత్తనాలను సరఫరా చేస్తూ ఎప్పటికప్పుడు జాగ్రత్త వహించి ఆదుకోనట్లయితే, ఆంధ్ర రాష్ట్రం చాలా పెద్ద కరువును ఎదుర్కొనే పరిస్థితి మన ముందు కనపడుతుంది. ఆ పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకొని , రైతులను అన్ని విధాలుగా ఆదుకోవలసిన అవసరం ఉంది. అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్ర రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా దురదృష్టకరంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం 26 లక్షల హెక్టార్లలో వేయవలసిన వరి పంట ఒక లక్ష హెక్టార్లలో వేశారు. నాటిన వరి అంతా పూర్తిగా పండుతుందో లేదో తెలియదు. ఈ పరిస్థితులలో రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. రైతుల యొక్క లోన్లను, కరెంటు ఛార్జీలను ప్రభుత్వం పరిశీలన చేసి , రీ షెడ్యూల్ చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. కరెంటు బిల్లులు ఎక్కువగా ఉన్న చోట డిపార్ట్‌మెంట్ వారు వాటిని వాయిదా వేసేలా చూడాలని ఆర్థిక శాఖామంత్రిని కోరుతున్నాము. మా జిల్లాలో అనేక మంది బ్యాంకు అధికారులు ఈ సంవత్సరంలోనే రైతుల నుంచి ఎక్కువ రుణాలు వసూలు చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోయిన రుణాలను ఈ ఒక్క సంవత్సరంలో వసూలు చేయడం కాకుండా వాటిని ఆపాలని కోరుతున్నాను. పల్లెలలో కరువు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. పట్టణాలలో త్రాగునీటికి చాలా ఇబ్బందిగా ఉంది. ఈ పరిస్థితుల నుండి వారిని ఆదుకోవడానికి ఈనాడు కేంద్రం ఇచ్చిన రైస్, ఆర్థిక సహాయాన్ని, ఎక్కువ ఇబ్బందులున్న జిల్లాలలో ఎక్కువగా ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపంలో కరువు వస్తుంది. తాత్కాలిక చర్యలతోబాటు శాశ్వత చర్యలు చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గోదావరి – కృష్ణా నదులను అనుసంధానం చేసినా, గంగా – కావేరి నదులను అనుసంధానం చేసినా మన రాష్ట్రానికి ఉపయోగపడేలా ప్లానింగ్ చేస్తూ ముందుకు వెళ్లాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా జిల్లా ఏ రకమైన వ్యవసాయానికి సంబంధించి నీరు లేని జిల్లా. మెదక్ జిల్లా ఒక విచిత్రమైన కరువుకాటకాలతో ఇబ్బంది పడుతుంది. అక్కడున్న చెరువులు, కుంటలలో కాలుష్యం ద్వారా అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. అందుకని మా జిల్లాకు ప్రత్యేక నిధులు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. జి.కుతూహలమ్మః అధ్యక్షా, మనం ప్రతిసారి అసెంబ్లీ సమావేశాలలో కరువు సమస్యను గురించి చర్చించుకుంటూనే ఉన్నాము. సుమారు పది సంవత్సరాల నుండి వర్షా భావం వల్ల రాష్ట్రం మొత్తం కరువు పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఇంతకు ముందు రాయలసీమ జిల్లాలలో, తెలంగాణాలోని కొన్ని జిల్లాలలోనే కరువు పరిస్థితి ఉండేది. కాని ఇప్పుడు కోస్తా జిల్లాలలో కూడా కరువును ఎదుర్కొంటున్న పరిస్థితిని మనం ఈనాడు చూస్తున్నాము. ఈ మధ్య ముఖ్యమంత్రిగారు కూడా వారి సమావేశాలలో కరువు పరిస్థితిని చూస్తే భయం వేస్తుంది, ఏ విధంగా ఎదుర్కోవాలో తెలియడం లేదని, వారు కూడా బాధ పడ్డారు. ప్రభుత్వం కూడా కరువును ఎలా ఎదుర్కోవాలో చర్యలు తీసుకుంటోంది. ఫుడ్ ఫర్ వర్క్ క్రింద, నీరు, మీరు కార్యక్రమంలో చెరువులలో పూడికతీత పనులు సప్లై ఛానల్సు పనులు ఎన్ని చేసినా, వర్షాలు లేకపోవడం వల్ల చెరువులలో నీరు రాలేదు. చెరువులలో నీరు ఉంటేనే పంటలు పండుతాయి. పంటలు వేయడానికి, పంటలు వేసిన తరువాత, అవి మంచి ఫలితాన్ని ఇవ్వడానికి నీరు కావాలి. ఇటువంటి పరిస్థితులలో రైతుకు నీళ్ల లేక , ముందు తీసుకున్న రుణాలు కట్టలేక వాపోతున్నారు. సగానికి పైగా మండలాలు కరువుతో బాధ పడుతున్నాయి. అటువంటి రైతులను ఆదుకోవడానికి బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను మాఫీ చేయాలి. లేదంటే కనీసం వడ్డీని అయినా మాఫీ చేయాలి. కనీసం దీర్ఘకాలిక రుణాలుగా అయినా మార్చాలి. స్తోమత ఉన్నవారు కొంతమంది బావులు త్రవ్వుకొని మోటర్సు ద్వారా పంటలు పండించుకునే పరిస్థితులున్నాయి. అందువల్ల వారికి కొత్త పంటలు వేసుకోవడానికి రుణాలు ఇప్పించే ఏర్పాటు చేయాలి. మా చిత్తూరు జిల్లాలో మామిడి మొక్కలు అంటుకట్టి ఆ మొక్కలను అమ్ముకొని బ్రతికే రైతులున్నారు. ఈసారి వర్షాలు లేకపోవడం వల్ల అంటుకట్టిన మొక్కలు ఎండిపోతున్నాయి. ఆ

మొక్కలను ఇతర జిల్లాల వారు తీసుకువెళ్లే పరిస్థితి ఉండేది. కాని ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. వాటి మీద పెట్టుబడి పెట్టి మొక్కలు పెంచుతున్న రైతులు ఆకాశం పైకి తలెత్తి చూసి, చెట్లను చూసుకొని కన్నీరు కారుస్తున్నారు. కొన్ని చోట్ల దుక్కులు తయారుచేసి పంట వేసే పరిస్థితులు లేక పంట పొలాలలో రైతులు నిద్రపోతున్నారు. ఇటువంటి పరిస్థితులలో రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం రుణాలు ఇచ్చి, పాత రుణాలు మాఫీ చేయాలని కోరుతున్నాను. ప్రజలు వలస పోకుండా వారి వారి ప్రాంతాలలో జీవనం సాగించే విధంగా ఫుడ్ ఫర్ వర్క్ కొంత ఊరట కలిగించింది. ఈ సంవత్సరం, పోయిన సంవత్సరం కూడా ఈ కరువు పనులు , ఫుడ్ ఫర్ వర్క్ ప్రొలాంగ్ చేయడానికి చర్య తీసుకున్నారు. చాలా సంతోషము. 1980-81 సంవత్సరంలో కరువు వచ్చినప్పుడు 70 నుండి 80 అడుగుల లోతులో త్రాగునీటి బోర్లు పడేవి. ఇప్పుడైతే 800 అడుగులు వేసినా మంచినీరు రావడం లేదు. పాత కుళాయిలు రిపెయిర్ చేయకపోవడం వల్ల , రీప్లేస్ చేయక పోవడం వల్ల, మోటార్సు బాగా పని చేయకపోవడం వల్ల నీరు వచ్చినప్పుడు వృధా అయిపోతుంది. గ్రామాలలో త్రాగునీరు వృధా అవుతుంది.

మ. 2.20

అందువల్ల మోటార్లను రిపేర్ చేయడానికి మెకానిక్స్‌ను నియమించి త్రాగు నీరు వృధా కాకుండా చూడవలసిన అవసరం ఉంది. ఆర్.డబ్ల్యు.ఎస్.కు ఎక్కువ నిధులు మంజూరు చేసే విధంగా చర్య తీసుకోవాలి. ఇక నీటి పథకాలు అయితే రూ. 3 లక్షల నుంచి రూ.5 లక్షల దాకా ఖర్చు చేసి 40 వేల లీటర్లు, 90 వేల లీటర్ల కెపాసిటీ కలిగిన వాటర్ ట్యాంక్స్ కడుతున్నారు. అయితే అంత డబ్బు వెచ్చించి నిర్మించిన ట్యాంక్స్ కూడా చుక్క నీరు లేకపోవడం వల్ల నిరుపయోగం అయిపోతున్నాయి. అందువల్ల ఆ ట్యాంక్స్‌ను నింపడానికి తగిన చర్య తీసుకోవాలి, అందుకు నిధులు మంజూరు చేయాలి. కుప్పం నియోజకవర్గాన్ని జిల్లాలో ఆదర్శ నియోజకవర్గంగా చేయడానికి అక్కడ సమగ్రాభివృద్ధికి ఎన్నో ప్లాన్స్ వేస్తున్నారు. అసలు చిత్తూరు జిల్లాలో ఎలాంటి జీవనదులు లేకుండా అన్ని నియోజకవర్గాలలోని ప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నారు. హంద్రీ-నీవా, గాలేరు-నగరి - ఈ రెండు ప్రాజెక్టులకు ఎస్టిమేట్స్ తయారుచేసి ఉన్నారు. స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు ఉన్నప్పటినుంచికూడా వాటి గురించి చెపుతూనే ఉన్నారు. వాటి ప్లాన్స్ సిద్ధమై ఉన్నాయి, ఎస్టిమేట్స్ సిద్ధమై ఉన్నాయి అన్నారు. అయితే వాటికి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా మంజూరు కాలేదు, ఇంతవరకు అవి బిగిన్ కాలేదు. చిత్తూరు జిల్లా సి.ఎం . గారి జిల్లా. గాలేరు-నగరి, హంద్రీ-నీవా ప్రాజెక్టులను మొదలుపెట్టడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇక దారిద్ర నిర్మూలన అంటున్నారు, నినాదాలకే పరిమితం కాకుండా కరువు పనులు చేపడుతున్నామన్నారు. ఉన్నవాళ్లు జె.సి.బి. మిషన్స్ పెట్టుకొని పనులు చేసి బిల్లులు తీసుకొంటున్నారు, అలా కాకుండా పనులు లేని వారికి పనులు కల్పించి దరిద్రులు బాగుపడేట్టు చర్యలు తీసుకోవాలి. ఈవిధంగా ఎన్నో సమస్యలు ఉన్నాయి. కరువును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం దీర్ఘ కాలిక ప్రణాళికను రూపొందించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. సాయికల్పన (గిద్దలూరు) : అధ్యక్షా, ఈరోజు భారతదేశంలో భౌగోళికపరమైన మార్పులవల్ల, ఇండోనేషియా వంటి దేశంలో ఫారెస్ట్ ఫైర్‌వల్ల సంభవించిన పరిణామాలవల్లనైతే నేమి, పసిఫిక్ ఓషన్‌లో ఉష్ణోగ్రత పెరగడం వల్ల ఈ కరువు సంభవిస్తోందని శాస్త్రజ్ఞులు చెపుతున్నారు. కాని మన ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఆలోచిస్తే పోయిన సంవత్సరం 23 జిల్లాలలో కూడా కరువు సంభవించింది. అప్పటి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ముఖ్యమంత్రిగారు సహాయసహకారాలు కూడా అందించారు. కాని ఈసారి పంచాంగం ప్రకారం వర్షాలు బాగా ఉంటాయి, పంటలు బాగా పండుతాయని చెప్పిన విధంగానే జూన్ మొదటి వారంలో వర్షాలు పడడం మూలంగా పంటలు బాగా ఉంటాయనే ఆశించారు. కాని తరువాత వర్షాలు లేకపోవడంవల్ల రైతులు పంటలను కోల్పోవడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం రైతులకు అన్నివిధాలుగా సహాయసహకారాలు అందించాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ బకాయిలు వాయిదా వేయాలి, అదేవిధంగా కొఆపరేటివ్ లోన్స్‌పై ఇంట్రెస్ట్ తీసివేసి ఇన్సెంటివ్స్ ఇవ్వాలని కోరుతున్నాను. రాష్ట్రంలో 541 మండలాలలో కరువు సంభవించింది. ప్రకాశం జిల్లాలో 56 మండలాలు వుంటే 52 మండలాలలో కరువు సంభవించింది అంటే ఈ పరిస్థితికి కారణం వర్షాలు

లేకపవడంవల్లనే. కాబట్టి ఈ పరిస్థితులలో రైతులకు అన్ని విధాలుగా సహాయం అందించాలని, అందుకు ఈ సెషన్‌లనే ఒక రెజల్యూషన్‌ను పాస్ చేస్తే బాగుంటుందని మీకు తెలియజేసుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె. కృష్ణారావు (కొల్లాపూర్) : అధ్యక్షా, రాష్ట్రంలో భయంకరమైన కరువు వాతావరణం ఏర్పడింది. మొత్తం రాష్ట్రమంతా అతలాకుతలం అయిపోయే పరిస్థితి ఏర్పడింది. సాగు నీరు లేదు, త్రాగు నీరు లేదు. ఇలాంటి పరిస్థితులలో మిత్రులు చెప్పినట్టు రైతులకుగానీ, రైతు కూలీలకుగానీ కనీస అవసరాలు తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రుణాలు మాఫీగాన, వడ్డీ మాఫీగాని, కరెంటు బకాయిలను బలవంతంగా వసూలు చేయడాన్ని నిలిపివేయడంగాని – ఇలాంటి పనులన్నీ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో కూడా తరతరాలనుంచి, తాత ముత్తాతల కాలం నుంచి ఎన్నోసార్లు కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. దేవుడు కరుణించని కారణంగా వర్షాలు పడకపోవడంవల్ల రైతులుగాని, పేద ప్రజలుగాని కరువు బారిన పడి అష్టకష్టాలు పడుతున్నారు. అయితే మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు గడిచినా , సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినా పరిస్థితిలో మార్పు లేదు. గతంలో వర్షాలు కురియకపోతే దేవుడి కరుణకోసం ఎదురుచూసే వారు. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు గడిచినా, ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినా ఇప్పటికీ గ్రామాలలో త్రాగడానికి నీరు లేదంటే ఇంతకంటే దౌర్భాగ్యమైన పరిస్థితి లేదు. దీనికి కారణం నదులు లేకనో లేక నదులలో నీరు లేకనో కాదు, ఇవన్నీ ఉన్నాయి. అన్నీ వుండి, ఆర్థిక వ్యవస్థ సక్రమంగా ఉండి, సంవత్సరానికి 25 వేల కోట్ల రూపాయల ఆదాయం ఉన్న ప్రభుత్వం ఉన్నప్పటికి కూడా గ్రామాలలో ఈరోజు త్రాగడానికి నీరు లేదు అంటే is it not a shame on the part of all the successive Governments? I am not pointing out against any single Government. అన్ని వనరులు ఉన్నప్పటికీ వాటిని సరైన ఆలోచనా విధానంతో, దూర దృష్టితో సరైన ప్లానింగ్ లేని కారణంగా ఈరోజు గ్రామాలలో త్రాగడానికి నీరు కూడా లేని పరిస్థితి ఉంది. పాలమూరు జిల్లా విషయం తీసుకొంటే శ్రీశైలం బాక్ వాటర్స్ ఉన్నాయి, జూరాల ప్రాజెక్టు ఉంది. అయినప్పటికీ అక్కడ త్రాగడానికి నీరు ఇచ్చేందుకు శాశ్వత ప్రాతిపదికన ఏ ఒక్క స్కీమ్‌ను కూడా చేపట్టడం జరగలేదు. త్రాగు నీటికొరకు 30 గ్రామాలకు ఒక స్కీమ్‌ను చేపడితే నాలుగు గ్రామాలలో కూడా నీరు తాపే పరిస్థితి లేదు. నేను ఒక ఉదాహరణ మాత్రమే చెపుతున్నాను. పరిసర గ్రామాలలో త్రాగు నీటి సమస్య ఏర్పడితే ఒక బోర్ వేయడం, ఓవర్‌హెడ్ ట్యాంకును నిర్మించి బోర్‌ద్వారా ఓవర్‌హెడ్ ట్యాంకుకు ఒక పైప్ లైన్ వేయడం జరుగుతోంది. అయితే బోర్ ఫెయిల్ అయితే పెట్టిన ఖర్చంతా వృ ధా అవుతోంది. సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినా, ఎంతగా ఆర్థిక వనరులు ఉన్నా త్రాగు నీటి సమస్యను మాత్రం శాశ్వతంగా తీర్చడం లేదు. భారీ ప్రాజెక్టులను నిర్మించకున్నా కనీసం త్రాగు నీటి సమస్యనైనా తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మనవిచేస్తున్నాను. పాలమూరు జిల్లానుంచి పేద రైతులు వలసపోతున్నారు. ప్రతి మండలంనుంచి కొన్ని వందల మంది వలసపోతున్నారు. పేదలకు ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ మొదలైన స్కీముల క్రింద వారికి డబ్బు ఇవ్వడం లేదు, ప్రతి మండలంలో వంద, రెండు వందల కేసులు పెండింగులో ఉన్నాయి.

ఉ. 2 .30

ఫ్యామిలి బెనిఫిట్ ఫండ్సు 5 – 10 మందికి మాత్రమే ఇస్తున్నారు . చనిపోయిన కుటుంబాలను కనీసం ఆదుకోవలసిన అవసరం వుంది . ఈ కేసులు ఎన్ని వున్నా కూడా క్లియర్ చేయండి? చిన్న చిన్న లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్స్ వున్నాయి . గత 10 ఏళ్ల నుంచి పూరి కాలేదు . వాటిని పూర్తి చేసి రైతులను ఆదుకోవాలి అని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ కె . అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం)– అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో వర్షాభావం వల్ల రాష్ట్రం అంతా కూడా తీవ్ర మైన కరువు ఇబ్బంధి ఏర్పడింది . అందరికి తెలుసు . ఇప్పుడు మనమందరంకూడా, గవర్నమెంటు కూడా రాష్ట్రంలో వున్న రైతాంగానికి ధైర్యం చెప్పి ఎంతవరకు సహాయం చేయగలతో చేయాలి . కేంద్రప్రభుత్వంపై ఎక్కువ ఒత్తిడి తెచ్చి అక్కడ

నుండి ఎక్కువ నిధులు రాబట్టి రైతులందరిని ఆదుకోవలసిన పరిస్థితి ఇప్పుడు ఏర్పడింది . గత సంవత్సరం కరువు వస్తే, ఎంతవరకు చేయగలిగాము అంతవరకు చేయడానికి అవకాశం వుంది . కాని, నాలుగు సంవత్సరాల నుంచి రాష్ట్రంలో తీవ్రమైన కరువు రావడం వల్ల ఏది చేసినప్పటికి కూడా వారి యొక్క స్థితిగతులు చాలా ఇబ్బంధికరంగా వున్నాయి . సుమారుగా ఈరోజు 941 మండలాలు తీవ్రమైన కరువు తో అలమటిస్తూ వున్నాయి . మంచి నీటి గురించి చాలా ఇబ్బంధులను ఎదుర్కోవలసిన అవసరం వుంది . కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మంచినీటిపై ఎక్కువ దృష్టిని పెట్టాల్సిన అవసరం వుంది . పశుగ్రాసంపై కూడా రాష్ట్రప్రభుత్వం దృష్టి పెట్టాలి . శ్రీకాకుళం జిల్లాలో సుమారు 38 మండలాలు వున్నాయి . 38 మండలాలలో ఈ సంవత్సరమె కాదు గత 4 సంవత్సరాల నుంచి వరుసగా తీవ్రమైన కరువు వుంటున్నది . వంశధారగాని, నాగావళిగాని చిన్న చిన్న నదులతో 40 శాతం వ్యవసాయం సాగించేవారము .. ఈరోజు నదుల్లో కూడా పూర్తిగా నీరు లేదు . రైతులందరూ ఇబ్బంది పడుతున్నారు . జూన్ మొదటి వారంలో వర్షాలు పడడం వల్ల రైతులందరూ కూడా వరి నాట్లు చేయడం జరిగింది . వాటికి రెండు మాసాల నుంచి వర్షాలు లేకపోవడం వల్ల ఎండిపోతున్నాయి . విత్తనాలు కూడా పోయిన పరిస్థితి వుంది . రైతులు ఈరోజు ఆశగా ఎదురు చూస్తున్నారు . రేపు వర్షాలు పడతాయి, పంట వేసుకోవడాకి విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేస్తుంది, అని రైతులు ఎదురు చూస్తున్నారు . కరువు కాలంలో పంట వుండదు . విత్తనాలు అన్ని జిల్లాలలో పంచవలసిన అవసరం వుంది . ఆ విత్తనాలను సబ్సిడి రూపంలో ఇవ్వడానికి చర్యలు తీసుకోలి . చాలా మంది రైతులు బాంకు లోన్ తీసుకున్నారు . ఈ సంవత్సరం మొదట్లో బాగా వర్షాలు పడ్డాయి, బాగా పంటలు పండించి లోను తీరుతుందని చాలా ఆశగా ఎదురు చూశారు . రాష్ట్రప్రభుత్వంగాని, ముఖ్యమంత్రిగారుగాని ఎన్నో చర్యలు తీసుకుంటున్నారు . రాష్ట్రంలో శాశ్వతంగా కరువు పోవాలని సంకల్పంతో ముందుకు పోతుంటె, ప్రకృతి వ్యతిరేకంగా పనిచేస్తున్నది . కరువు పరిస్థితిని ఎదుర్కొనడానికి ముఖ్యమంత్రిగారు ఎక్కువగా దృష్టిని పెట్టి రాష్ట్రంలో వున్న చెరువులను మరమ్మత్తు చేయించడం, వాటర్‌షెడ్డు కార్యక్రమాలు ఎక్కువ మొత్తంలో చేపట్టడం జరిగింది . ఎన్ని పనులు చేసినప్పటికి కూడా మనకు ప్రకృతి కరుణించకపోవడం వల్ల రాష్ట్రంలో వున్న అన్ని చెరువులు కూడా ఎండిపోయాయి . ఈరోజుకు కూడా నీటి చుక్కలేదు . ప్రభుత్వం ఏమీ చయలేని పరిస్థితి వుంది . ఇప్పటికే కరువు పరిస్థితిని అంచనా వేసి కేంద్రప్రభుత్వానికి ఒక రిపోర్టు నిన్న ముఖ్యమంత్రిగారు ఢిల్లీలో ఇచ్చారు . ఈరోజు శాసనసభలో ఒక తీర్మానం చేసి, వీలైనంత ఎక్కువ డబ్బులు తీసుకుని రాష్ట్రంలో వున్న రైతాంగాన్ని ఆదుకోవలసిన పరిస్థితి ఏర్పడింది . గత సంవత్సరం కరువు వచ్చినప్పుడు, పనికి ఆహారం పథకం కింద భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా, 30 లక్షల టన్నుల బియ్యాన్ని తెచ్చి ఉపాధి లేని రైతులకు, కూలీలకు చాలా కారక్రమాలు మనం చేశాము . ఈ సంవత్సరం కూడా కేంద్రప్రభుత్వం నమంచి తెచ్చి కరువును ఎదుర్కోవాలి . రాష్ట్రప్రభుత్వమే ఎదుర్కొవాలంటె చాలా కష్టం . మన దగ్గర వున్న వనరులు మనకు తెలుసు . కాబట్టి, కేద్రంపై ఎక్కువ ఒత్తిడి తెచ్చి, ఈ సంవత్సరం కూడా ఈ పనికి ఆహారం పథకం చేపట్టవలసిన అవసరం వుంది . ఇంకా ఎక్కువ బియ్యానిన కేటాయించడానికి శాసన సభ ఒక తీర్మానం చేయాలని కోరుతున్నాను . కరువును పూర్తిస్థాయిలో కాకపోయినా, మంచినీరు, పశుగ్రాసంపై దృష్టిని పెట్టాలి. రైతులను ఎంతవరకు ఆదుకోవాలో అంతవరకు సహాయ సహకారాలు అంధిచడానికి మనమందరం కూడా ముందుకు రావాలి . ఇక్కడ రాజకీయాలతో సంబంధం లేదు . ప్రకృతి కరుణించలేదు కాబట్టి, ముఖ్యమంత్రిగారుగాని, ప్రభుత్వంగాని, ఏమి చేయలేని పరిస్థితి వుంది . మనమందరం ముకుమ్మడిగా రైతాంగాన్ని ఆదుకోవడానికి సలహాలు ఇవ్వాలి.

శ్రీ ఎన్ . దివాకరరావు – ఈ రాష్ట్రంలో కరువు తాండవిస్తున్నది . వర్షం గురించి రాష్ట్ర ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు . ఈ రాష్ట్రప్రభుత్వం ఏ రకంగా గ్రామీణులను ఆదుకుంటుంది? భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లోను ఈ రాష్ట్రంలో కరువు లేకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటుంది . రాజకీయాలతో సంబంధం లేదు . మేము సూచనలు ఈ రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి, చెప్పుతున్నాము తప్ప రాజకీయాలు చేసే ఆలోచన లేదని ఈ సందర్భంగా చెప్పుతున్నాను . ఈ రోజు రాష్ట్రప్రజలు ఏరకంగా ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని ఎదురు చేస్తున్నారు – ఆలోచిస్తున్నారు . ఆ ప్రజలను

ఆదుకోవడానికి మనం ఏరకంగా కార్యక్రమాలు చేయాడానికి సూచనలు చెప్పుతున్నాను . ఎక్కడా ఈ ప్రభుత్వాన్ని విమర్శించే ఆలోచన లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను .

మ. 2.40

ఈ రాష్ట్రంలో 1126 మండలాలు కరవుతో ఉన్నాయి. ఈ కరవుతో తాండవిస్తున్న మండలాలను ఏ విధంగా ఆదుకోవాలనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించినప్పటికీ కూడా కేంద్రం కంటే ముందు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత ఉంది. కరవు గురించి మాట మాటకీ ప్రతి సారీ ఇక్కడ మాట్లాడుతున్నాము , ఎన్నో సందర్భాలలో చెబుతున్నాము. ఒక ప్రాంతం గురించి వస్తే ఒక మాట, మరొక ప్రాంతం గురించి వస్తే ఇంకొక మాట కాకుండా, స్వాతంత్ర్యం వచ్చి 55 సంవత్సరాలయినా కొన్ని సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా, సుమారుగా 15 సంవత్సరాలుగా తెలుగు దేశం ప్రభుత్వమే ఉంది. ప్రపంచ బ్యాంక్ నుంచి కానీ, ఫుడ్ ఫర్ వర్క్ క్రింద కానీ కోట్లాది రూపాయలు మనకు వచ్చిన మాట వాస్తవమే. తెచ్చిన డబ్బు ఏ విధంగా ఉపయోగం అవుతోందనేది ఉంది. రాష్ట్రంలో వర్షాలు పడినప్పుడు , ఆ నీరు ప్రాజెక్టులలో నిలువ చేసి, వాటి ద్వారా పంటలు పండించుకునే అవకాశం కల్పించాలి. తెలంగాణా ప్రాంతంలో ముఖ్యంగా మా అదిలాబాద జిల్లాలో ఎన్నో నీటి వనరులు ఉన్నాయి. కానీ ఆ వనరులను ఉపయోగించుకోక వర్షం పడి చెరువులు నిండితే తప్ప పంట పండని పరిస్థితి ఉంది. మా అదిలాబాద్ జిల్లాలో 461 ఇరిగేషన్ ట్యాంకులున్నాయి. ఏ ఒక్కటీ కూడా సరిగ్గా నిండలేదు. కానీ అధికారులు తప్పుడు రిపోర్ట్ ఇచ్చారు. మొన్న డి.డి.ఆర్.సి మీటింగ్‌లో అదిలాబాద్ జిల్లాలో ఎక్కువ వర్షపాతం వచ్చిందని అన్నారు. వాస్తవానికి జూన్‌లో ఎక్కువ వర్షం పడాలి. ఒకటి, రెండు వర్షాలు పడినప్పుడు ఆ ప్రాజెక్ట్స్‌లో నీరు నిండిన తరువాత వాటి ద్వారా పొలాలకు ఇచ్చేఆనవాయితీ ఉంది. ముఖ్యంగా తెలంగాణాలో, మా అదిలాబాద్‌లో ప్రాజెక్టులు లేవు. ఎప్పుడయినా వర్షాలు పడితే తప్పపంట పండే అవకాశం లేదు. జూన్‌లో ఒకటి, రెండు వర్షాలు పడితే మొలకలు వేశారు. అవి ఎండిపోయాయి. మొలిచినవి కూడా ఎండిపోతున్నాయి. అదే నార్మ్‌గా తీసుకుని అదిలాబాద్ జిల్లాలో కరవు మండలాలు లేవని అన్నారు. అధికారులు సరైన పద్ధతిలో పని చెయ్యడం లేదు. 1999-2000 సంవత్సరంలో 679మండలాలు కరవు మండలాలుగా డిక్లేర్ చేస్తే, మా జిల్లాలో జులైలో ఒకటి, రెండు వర్షాలు వస్తే, సెప్టెంబర్ వరకూ ఒక్క వర్షం కూడా లేదు. కానీ అధికారులు మా జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరవు క్రింద ప్రకటించలేదు. 2000-01లో ఎన్నో మండలాలను కరవు క్రింద డిక్లేర్ చేశారు. ఫుడ్ ఫర్ వర్క్ ఇచ్చారు. అందులో కనీసం 50 శాతం వర్క్స్ ఏ ఏ ప్రాంతాలలో చెక్ డ్యామ్స్, ట్యాంకులు అవసరమో అక్కడ చేపడితే కరవు అనేది ఉండే అవకాశం లేదు. కానీ కొందరు, ఎవరనేది చెప్పనవసరం లేదు కానీ స్వార్థం కోసం కేవలం మట్టి పోసి డబ్బు తీసుకున్నారు. చాలా మంది డబ్బు దోచుకుని ఎటువంటి ఇర్రిగేషన్ లేకుండా చేశారు. ఈ రాష్ట్రంలో ఐ.టి.డి.డి కానీ నీరు-మీరు కానీ, డి.పి.ఎ.పి కానీ వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఒక విషయం సభ దృష్టికి తెస్తున్నాను. ప్రాక్టికల్‌గా చూశాను. ఈ కార్యక్రమాలన్నీ వారి ఇష్టానుసారంగా చేశారు. అవసరం లేని చోట రు. 25 వేలు, రు. 20 వేలు ఖర్చు చేసి చేసిన పనులు ఇర్రిగేషన్‌కు ఉపయోగించకుండా, సాగు కాకుండా చేస్తున్నారు. ఈ రకంగా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇవన్నీ ఒకే దాని క్రింద తయారు చేసి చిన్న చిన్న ప్రాజెక్టులు కడితే,వాటి క్రింద వాటర్ లెవెల్ పెరిగి డెవలప్ కావడానికి ఉంటుంది. అటువంటి కార్యక్రమం తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది. మా ప్రాంతంలో మూడు జీవనదులు ఉన్నాయి. పెనుగంగ, గోదావరి, ప్రాణహిత. వాటికి నిధులు కేటాయించి, ఇరిగేషన్‌ను కొంత స్పీడప్ చెయ్యాలి. మహారాష్ట్ర వారు వాటికి పెద్దయెత్తున నిధులు కేటాయించి ఇర్రిగేషన్‌ను స్పీడప్ చేస్తున్నారు. మన ప్రభుత్వం కూడా వాటికి ఎక్కువ నిధులు కేటాయించివలసిన బాధ్యత ఉంది. ఆంధ్ర ప్రాంతంలోపెద్ద పెద్ద ప్రాజెక్టులు ఉన్నందున అక్కడ అగ్రికల్చర్ కనెక్షన్స్ పెద్దగా అవసరం లేదు. కానీ తెలంగాణాకు వస్తే, ముఖ్యంగా అదిలాబాదుకు ఎక్కువ కనెక్షన్స్ అవసరం. రాష్ట్రంలో రెండు సంవత్సరాలలో50 వేల కనెక్షన్స్ ఇచ్చారు. అదిలాబాదులో 2100 కనెక్షన్స్ ఇచ్చారు. దానిలో ఐ.టి.డి.డి కి, ఎస్.సి., బి.సిలకు కొన్ని ఇచ్చారు తప్ప ఏ ఒక్కరికీ ఇవ్వలేదు. తెలంగాతా ప్రాంతానికి ముఖ్యంగా మా జిల్లాకు కనీసం 10 వేలు, 20వేల అగ్రికల్చర్ కనెక్షన్స్ ఇవ్వాలి.కాస్తో, కూస్తో పంట పండించుకునే అవకాశం ఉంటుంది కనుక కరవు లేకుండా

చేసే అవకాశం ఉంటుంది.రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా అదిలాబాదుకు అగ్రికల్చర్ కనెక్షన్స్ 20 వేలు ఇస్తే, బాగు పడే అవకాశం ఉంది. సెపరేట్‌గా ప్రభుత్వం తెలంగాణాకు అందులో అదిలాబాదుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ ఎన్. ఆంజనేయులు(ఎల్లారెడ్డి): అధ్యక్షా, రాష్ట్రంలో ఏర్పడిన కరవు పరిస్థితి, వర్షాభావ పరిస్థితి వల్ల సుమారు 941 మండలాలలో తీవ్రంగా కరవు వచ్చింది. అనుకోని విధంగా కరవు మన మీద పడింది. గత సంవత్సరం కరవు వచ్చింది. మళ్లీ ఈ సంవత్సరం కూడా కరవు రాడం అనుకోకుండా వచ్చింది. గతంలో కూడా ముఖ్యమంత్రిగారు కరవు వచ్చినప్పుడు ఈ రాష్ట్ర ప్రజలను ఏ జిల్లా వారిని కూడా వలస పోకుండా పెద్ద యెత్తున కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. కార్మికులు కానీ, వ్యవసాయ కూలీలు కానీ ఎవరూ కూడా వలస పోకుండా చూశారు. ప్రధాన జలాశయాలలో పూర్తిగా నీటి మట్టం తగ్గిపోయింది. 258 ఎం.ఎం వర్షపాతం ఉండవలసినది, 50 శాతానికి పడిపోయింది. దాంతో తీవ్రమయిన నీటి ఎద్దడి వచ్చి, కరవు పరిస్థితులు వచ్చాయి. అటువంటి సమయంలో వ్యవసాయ కూలీల మీద వ్యవసాయాధారిత పనుల కార్మికుల పైన కరవు ప్రభావం పడుతుంది. కనుక సహాయ కార్యక్రమాలు పెద్దయెత్తున చేపట్టడానికి ముఖ్యమంత్రిగారి ఎన్నో చర్యలు తీసుకున్నారు. తరచుగా ఈ రాష్ట్రం కరవుకి గురి అవుతోందని, శాశ్వత కరవు నివారణ కార్యక్రమాలు చేపట్టడానికి మూడు, నాలుగు సంవత్సరాల నుంచీ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. నీరు–మీరు కానీ డీసిల్టింగ్ కార్యక్రమం కానీ, పెర్క్యులేషన్ ట్యాంకుల నిర్మాణం కాని, వాటర్ షెడ్ కార్యక్రమాలు కానీ దూరదృష్టితో గత కొన్ని సంవత్సరాలుగా జరిగిన అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ప్రభుతవం కార్యక్రమాలను చేపడుతున్నది. వర్షం పడితేనే అవి ఉపయోగిస్తాయి, ఫలితం ఉంటుంది. అనుకోకుండా వర్షాలు లేకపోతే తీవ్రమైన కరవు పరిస్థితి వస్తుంది. రాబోయే కాలంలో కూడా ఇటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, వర్షం పడితే నిలువ పెట్టుకోడానికి చేసే కార్యక్రమాలు కొనసాగించాలి. ఇటీవల రాష్ట్రంలోకరవు వస్తే, 31 లక్షల 50 వేల టన్నుల బియ్యం తెప్పించి కూలీలు వలస పోకుండా ఆదుకోవడం జరిగింది. రాబోయే కాలంలో కూడా అదే రకంగా ఆదుకోవాలి. కేంద్ర ప్రభుత్వానికి రు. 610 కోట్ల ప్రణాళికను పంపవలసిన అవసరం ఉంది. పశుగ్రాసం కోసం కానీ కొద్ది పాటి పంటలు వేసుకున్నా కూడా పండలేని పరిస్థితి ఉంది. రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితుల పట్ల ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు స్పందించి ఈ కార్యక్రమాలన్నీ తీసుకున్నారు. జిల్లా స్థాయిలో వర్షాభావ పరిస్థితుల వల్ల త్రాగు నీటి ఎద్దడి నివారణకు ఎక్కువగా నిధులు కేటాయించి, గతంలో తీసుకున్న ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమం క్రింద మరొక రు. 10 లక్షల టన్నుల బియ్యం వస్తుందని కేంద్రాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమాల ద్వారా ఈ కరవు ప్రభావాన్ని అధిగమించాలి. గతంలో కూడా విద్యుత్ కొరత ఉన్నా కూడా, అత్యంత శ్రమకు ఓర్చి, పంటలు పోకుండా కరెంటు సరఫరా చెయ్యడం జరిగింది. ఎక్కడా కూడా ఒక్క ఎకరం కూడా కరెంటు లేకపోవడం వల్ల ఎండిపోలేదు.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

భూగర్భంలో నీరు లేక ఎండిపోయి ఉండవచ్చును కానీ కరెంటు లేక కాదు. రాజకీయం చేస్తూ మాట్లాడడం కాదు. కరవు పరిస్థితిపై ప్రజలకు మనం మెసేజ్ ఇవ్వాలి. విద్యుచ్ఛక్తి వాడకంలో అనవసరంగా కరెంటు వాడరాదని చెప్పాలి. సరైన సూచనలు వారికి మనం ఇవ్వాలి. కరెంటు లేదని ధర్నాలు చెయ్యడం, రాజకీయం చెయ్యడం కాకుండా, వ్యవసాయానికి వాడుకోండి, మిగతా విషయాలకు వాడరాదని మెసేజ్ ఇవ్వాలి. త్రాగు నీటికి ఎక్కువ నిధులు కేటాయించాలని కోరుతన్నూను.

మ 2.50

డా. ఎమ్.ఎస్. పార్థసారధి:– అధ్యక్షా, కరవు గురించి చర్చ చేసుకునే పరిస్థితి ఇదే ఆఖరు కావాలని మొట్టమొదట ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను. గత ప్రభుత్వాల యొక్క దూరదృష్టి లేని విధానాల కారణంగా వనరులు ఉన్నప్పుడు ––

శ్రీ డి. శ్రీనివాస్:– ఏ ప్రభుత్వాలు?

డా. ఎమ్.ఎస్. పార్థసారథి:– బోత్, కాంగ్రెస్ అండ్ తెలుగు దేశం. నో డౌట్ ఎబౌట్ ఇట్. రాయలసీమలో అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఖర్చు పెట్టి ఉంటే ప్రాజెక్టులు అక్కడ కట్టి ఉంటే అక్కడ భూమిలో నీటి మట్టం తగ్గి ఉండేది కాదు. ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది అన్న మాట వాస్తవం. తెలుగు దేశం ప్రభుత్వం కూడా 1983 నుంచి వచ్చిన తరువాత పారిశ్రామిక రంగానికి, మిగతా రంగాలకు మొట్టమొదట ప్రాధాన్యత ఇచ్చారు. నీరు–మీరు కార్యక్రమాలు తెలుగు దేశం ప్రభుత్వం గత రెండు మూడు సంవత్సరాల నుంచీ చేపట్టారు. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి ఉంటే ఈ రోజు ఈ కరవు ఉండేది కాదని మనవి చేస్తున్నాను. అయితే నేను దీనిని విమర్శగా భావించడం లేదు. కేవలం ఇది రాజకీయ నాయకులు ఒకరి పక్షాన ఒకరు వేసుకునే పద్ధతి కాదు. అన్నిటికన్నా ప్రజానీకానికి ఈ యొక్క నీటి అవసరాన్ని, నీటిని వినియోగించుకునే విధానాన్ని, నీటిని నిలువ చేసుకునే విధానాన్ని తెలియచెప్పడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీ, బిజెపి, కమ్యూనిస్ట్ పార్టీలు ముఖ్యంగా ప్రతి ఒక్కరూ విఫలం అయ్యారు కాబట్టి ఈ రోజు ఈ కరవు పరిస్థితి ఇంత దుర్భరంగా ఉందని నేను భావిస్తున్నాను. అనంతపురం జిల్లాలో కరవు గురించి చెప్పి ఉండక పోదుము. కానీ గత సంవత్సరం వచ్చిన వర్షపాతంలో ఉన్న వర్షం ద్వారా వచ్చిన నీటిని నిలువ పెడితే ఈ రోజు మరో రెండు సంవత్సరాల వరకు మాకు వర్షం పడకపోయినా నీటికి కరవు ఉండేది కాదు. ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే ఇదివరకు ప్రభుత్వాలు మిగతా విషయాలలో చూపించిన శ్రద్ధ ఈ యొక్క నీటి మీద చూపించ లేదు. ఆ రోజు నీళ్లు ఉన్నాయి కదా అని నిర్లక్ష్యం చేశాము. అయితే ఆ నీటిని విపరీతంగా తోడుకోవడం వల్ల అవసరం అయిన దానికన్నా ఎక్కువ ఖర్చు పెట్టడం ద్వారా ఈ రోజు అక్కడ దుర్భరమైన పరిస్థితులు ఉన్నాయి. అయినా కూడా నాకు ఈ రోజు చాలా సంతోషంగా ఉంది. ఒక ఆశాభావం ఉంది. ఎందుకంటే నీరు–మీరు కార్యక్రమంలో దాదాపుగా రు.14 కోట్లు ఈ మూడు సంవత్సరాలలో ఖర్చు పెట్టాము కాబట్టి నాకు నమ్మకం ఉంది. ఇదే కార్యక్రమం 5, 6 సంవత్సరాలు ఖచ్చితంగా ముందుకు తీసుకు వెళితే కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో మరొకసారి 40 అడుగుల నీళ్లు పెరిగే పరిస్థితి ఉంటుంది అన్నది నేను విశ్వసిస్తున్నాను. రైతాంగ ం కూడా ఆ విధంగా ఆశతో ఉంది. అయితే ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేయాలనుకున్నది ఆఫ్ఘనిస్థాన్ యుద్ధం కాని, మరో కారణం కాని వస్తే మనం ఏమీ చేయలేము కానీ రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో ఎటువంటి పరిస్థితిలు వచ్చినా వారిని ఆదుకోవడానికి ఖచ్చితంగా హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులు అమలు చేయవలసిన అవసరం ఉంది. దురదృష్టం ఏమంటే నిన్న ముఖ్యమంత్రి గారు కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ 450 టిఎమ్‌సి ల నీరు గోదావరి జలాలు సముద్రం పాలవుతున్నాయి, ఈ 450 టిఎమ్‌సిలు తెలంగాణా, ఉత్తరాంధ్ర ప్రయోజనాల నిమిత్తం ఇచ్చంపల్లి, పోలవరం ప్రాజెక్టులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో చాలా బాధ పడుతున్నాను. రాయలసీమలో ఉన్న హంద్రీ–నీవా గురించి రాయలసీమకు అవసరమైన సమాంతర కాలువ గురించి ఇందులో ఏ మాత్రం ప్రస్తావన లేదు. దయచేసి రాయలసీమను నిర్లక్ష్యం చేయవద్దు. అన్నిటికన్నా అతి తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతం కాబట్టి దానిని సదా గుర్తు పెట్టుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మరొక చిన్న మార్పు చేసినట్లయితే ఈ రోజు ఈ పరిస్థితి ఉండేది కాదు. చాలా చక్కటి మంచి కార్యక్రమం ఆనాడు ఎన్.టి. రామారావు గారు ప్రవేశ పెట్టిన కిలో రెండు రూపాయల బియ్యం పథకం. కానీ దురదృష్టవశాత్తు ఆ రోజు కిలో రెండు రుపాయల బియ్యానికి బదులు కిలో రెండు రూపాయలకు ధాన్యం అని పెట్టి ఉంటే నాకు తెలిసినంతవరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రమాదం జరిగి ఉండేది కాదు. ఈ రోజు అత్యధికంగా నీటిని వినియోగించే వరి వంగడాలకు ప్రాధాన్యత వహించాము తప్ప తక్కువ నీటితో పండే రాగి, సజ్జ ఇటువంటి విషయాలలో నిర్లక్ష్యం వహించిన దాని వల్ల దాని ఫలితం ఇప్పుడు అనుభవిస్తున్నాము. ఈ రోజు డాక్టర్ దగ్గరకు వెళితే అన్నం తినేది కాస్త తగ్గించి రాగులు, సజ్జలు, జొన్నలు తీసుకుంటే మీ ఆరోగ్యం బాగుంటుంది అంటున్నారు. నాకు తెలిసినంత వరకు ఇదివరకటి రోజులలో రైతులు, రైతు కూలీలు రాగులు, సజ్జలు తిన్నప్పుడు వారికి ఉన్న శక్తి

ఇప్పుడున్న ఆ రైతు కూలీలలో లేదు. నేను ఎందుకు ఈ విషయం చెబుతున్నానంటే ఈ రోజు బియ్యం కొనడానికి 4, 5 రూపాయలు సబ్సిడీ ఇచ్చే బదులు రాగులు పండించే వారికి 5 రూపాయలు సబ్సిడీ ఇస్తే రు.400 లేక 500 లకు రాగులు వస్తాయి. అవసరం అయితే ఇటువంటి కరవు వచ్చినప్పుడు పేద రైతాంగానికి రైతు కూలీలకు కాని, వ్యవసాయ కూలీలకు కాని వారికి ఉచితంగా ఇవ్వవచ్చు. ఇటువంటి ఆలోచనా విధానంలో మార్పు రావలసినఅవసరం ఉంది. ఈ కిలో రెండు రూపాయల బియ్యాన్ని రు.5.90 లకు ఎలా చేశారో ఆ విధానంలో కాస్త వరి పంట తగ్గించి తక్కువ వర్షపాతానికి పంటలు పండే రాగి, సజ్జ వంగడాలను మనం అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉంది.

నల్గొండ జిల్లాలో త్రాగు నీరు 10 లీటర్లు 20 రూపాయల చొప్పున ప్రతి ఒక్క షాపులో అమ్మే పరిస్థితి మనం దీనిని ఎదుర్కోవడానికి రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్లవలసిన అవసరం ఉందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా ఎలక్ట్రిసిటికి సంబంధించి కరవు ప్రాంతాలలో, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో అత్యధిక తక్కువ స్లాబ్ రేటును నిర్ణయించవలసిన అవసరం ఉంది. అలాగే పనికి ఆహారం పథకంలో మామూలుగా మీరు అన్ని పనులు చేసుకోవాలంటే మనం ఎక్కువగా రోడ్లు వేయడానికి, మిగతా విషయాలకు ఖర్చు పెడుతున్నాము. అలా కాకుండా రాబోయే రోజులలో ప్రతి ఒక్క చోట వాటర్ హార్వెస్ట్‌కు మాత్రమే ఖర్చు పెట్టాలన్న నిర్ణయం తీసుకోవాలని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. అవకాశం ఇస్తే చిన్న కార్యకర్త దగ్గర నుంచి కంట్రాక్టర్స్ వరకు రోడ్ల నిర్మాణాకి ప్రాధాన్యత ఇస్తున్నారు కాని వాటర్ హార్వెస్టింగ్‌కు ఇవ్వడం లేదు. అన్ని పార్టీల వారికి నేను ఈ సభా ముఖంగా విజ్ఞప్తి చేసేది రాబోయే 10 లక్షల టన్నుల బియ్యం కేవలం వాటర్ హార్వెస్టింగ్ కొరకే ఖర్చు పెట్టే విధంగా ఒక తీర్మానం పాస్ చేస్తే బాగుంటుంది.

శ్రీ సి.సి. వెంకట్రాముడు:- అధ్యక్షా, ముఖ్యంగా కరవు ప్రాంతంగా ఉన్న మా జిల్లా భారత దేశంలో రెండవ స్థానం మా అనంతపురం జిల్లా. అనంతపురం జిల్లా ఎప్పుడూ కరవు కాటకాలకు నిలయం కావడం వల్ల, కరవు ఎప్పుడు వచ్చినా దానికి అలవాటు పడ్డాము కాబట్టి కరవు గురించి ఎక్కువగా ప్రస్తావించనక్కర్లేదు. ఈ రోజు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు, నీరు-మీరు, పచ్చదనం-పరిశుభ్రత, అదే కాకుండా పాత చెరువుల రిపేర్, వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కాని ఇవన్ని అనంతపురం జిల్లాను సశ్యశ్యామలం చేయాలని శాశ్వతంగా కరవు నివారణ పనులు చేయాలని ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి ఒక్కరు ప్రజలకు రైసు గురించి మాట్లాడుతున్నారు. మా చిన్నప్పుడు అనంతపురం జిల్లాలో కొపెళ్లతో సేద్యం చేసేవారు. కొపెళ్లు పోయాయి. బోరు బావులు వచ్చాయి. అవీ ఎండిపోయాయి. ఈ రోజు 550 అడుగుల లోతుకు పోయినా బోరు బావులలో నీళ్లు పడడం లేదు. ఎక్కడ చూసినా పచ్చదనంతో ఉండే చెట్లు, అడవులు నశించిపోయాయి. ఈ రోజు రైతులు కూడా చెట్లు నరికి అమ్ముకోవాలి. పిల్లవాడు స్కూలుకు పోవాలన్నా చెట్లు నరికి అమ్ముకోవాలి. పెళ్లిళ్లు జరగాలన్నా చెట్లు నరికి అమ్ముకుంటున్నారు. అలా కాకుండా ప్రతి ఒక్క రైతు తను గురుతర బాధ్యతగా చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలి. ప్రభుత్వ భూములు కాని, ఇళ్లలో కాని ఎక్కడ కాని చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలి.

ముఖ్యమంత్రి గారు శాసన సభ్యులను విదేశాలకు పంపుతున్నారు. ఎక్కడకు వెళ్లినా కూడా నీటికి చెందిన ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కాబట్టి నీటికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వవలసిన గురుతర బాధ్యత మన అందరిపైనా ఉంది. ఈ రోజు బంగారం దొరుకుతుందేమో కాని నీటికి కరవుగా ఉంది. నీటిని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది. నూటికి నూరు శాతం అనంతపురం జిల్లాను కరవు జిల్లాగా డిక్లేర్ చేయడం లేదు. శాశ్వతంగా అనంతపురం జిల్లాను కరవు జిల్లాగా డిక్లేర్ చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా ప్రభుత్వం తెస్తున్న కార్యక్రమాలు కూడా శాశ్వత కరవు పోగొట్టే విధంగా మంచి నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారు ఈ రోజు గాలేరు-నగరి, హంద్రీ-నీవా, తుంగభద్రా ఈ మూడు ప్రాజెక్టులు త్వరితగతిని పూర్తి చేసినట్లయితే అనంతపురం జిల్లాను శాశ్వత కరవు నుంచి కాపాడవచ్చు. వేస్టేజ్ వాటర్ 33 శాతం ఉన్నది. దానిని కాపాడాలి. వాతావరణంలో తేమను కాపాడడానికి అడవుల పెంపకాన్ని విధిగా చేపట్టాలని కోరుతున్నాను.

మ.3.00

అనంతపురం జిల్లాకు ప్రత్యేకమైన ప్యాకేజ్ యిచ్చారు. ప్రతి సంవత్సరం లక్ష ఎకరాల చొప్పున పండ్ల తోటలు , చెట్లు వేయడం మొదలైన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ముఖ్యమంత్రిగారు, జిల్లా కలెక్టర్ గారు ఎంతో శ్రద్ధ వహించి ప్రభుత్వ భూములలో చింతచెట్లు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందువల్ల గ్రామ పంచాయతీలకు యిన్‌కం రావడమే కాకుండా, పేదవారికి కూడా యిన్‌కం వస్తుంది. ఇట్లాంటి కార్యక్రమం రైతాంగానికి కూడా పనికి వస్తుంది. ముఖ్యంగా ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమాన్ని నీటివనరుల ఏర్పాటుకు ఉపయోగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ముఖ్యమంత్రిగారి హయాంలో తప్పితే , గతంలో ఎవరూ యిటువంటి కార్యక్రమాన్ని చేపట్టలేదని తెలుపుతున్నాను. ఇకముందు కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. జై జన్మభూమి.

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ): అధ్యక్షా, ఈనాడు వర్షాకాలంలో కరువు గురించి మాట్లాడుకునే దురదృష్టకరమైన పరిస్థితి వచ్చినందుకు ఎంతో బాధపడుతున్నాను. ఈనాడు రాష్ట్ర రైతాంగమంతా దిక్కుతోచని పరిస్థితిలో వున్నారు. గత మూడు సంవత్సరాలుగా మన రైతాంగం ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి మీదనో, మరెవరి మీదనో నెపం పెట్టడం మంచిది కాదు. ప్రకృతి మనకు సహకరించడం లేదు. ప్రకృతి కన్నెర్ర చేయగా, దాని పరిణామాలను నేడు మనం ఎదుర్కొంటున్నాము. ప్రకృతిని పూర్తిగా వశపరచుకునే స్థాయికి మానవుడు ఎదగలేదు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడం కోసం కావలసిన వనరులను సమకూర్చుకునే అవకాశం మనకు వుంది కాబట్టి , ఆవైపు మనం దృష్టిని సారించవలసిన అవసరం వుంది. మనకు సగటున 50 శాతం వర్షపాతంలో లోటు వున్నది. మన రిజర్వాయర్స్‌లో ఎక్కడా నీరు లేదు. చెరువులు ఎండి పోతున్నాయి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరొక రెండు మూడు నెలల్లో మనం మంచినీటి సమస్యను ఎదుర్కోవలసి వుంటుంది. రైతాంగం జూన్ మొదటి వారంలో వర్షాలు వచ్చినప్పుడు ఎంతో ఆశతో విత్తనాలు వేసుకోవడం జరిగింది. ఆ తరువాత వర్షాలు లేకపోవడం వల్ల, రైతులు విత్తిన విత్తనాలలో కొన్ని మాత్రమే మొలకెత్తాయి. మొలకెత్తిన మొలకలు కూడా, ఆ తరువాత వర్షాలు లేకపోవడం వల్ల ఎండిపోవడం జరిగింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ శాఖ మంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు కేంద్రాన్ని రు. 610 కోట్ల సహాయం కొరకు అభ్యర్థించడం జరిగింది. అంతేకాకుండా ముఖ్యమంత్రిగారు గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడం కోసం యస్‌జిఆర్‌వై కోసం 10 లక్షల టన్నుల బియ్యం కావాలని కేంద్రాన్ని అడగడం జరిగింది. ముఖ్యమంత్రిగారు బాధ్యత తీసుకొని పనికి ఆహార పథకాన్ని రాష్ట్రంలో తీసుకొని రాకపోయి వుంటే ఈ రాష్ట్రంలోని రైతు కూలీలకు, పనిపాటలు చేసుకుని బ్రతికే వారికి కడుపు నిండా తినడానికి తిండి కూడా దొరకని పరిస్థితి వుండేది. ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఈ రకంగా చొరవతీసుకోలేదు. ఈ అవకాశాన్ని కూడా ముందుగా ఆంధ్ర రాష్ట్రమే ఉపయోగించుకుందనే విషయం సభాముఖంగా మనవి చేస్తున్నాను. ఇందుకుగాను ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. నేడు రాష్ట్రంలో నెలకొని వున్నటువంటి కరువు పరిస్థితులను ఎదుర్కోవాలంటే , మన రాష్ట్రంలో మనకున్న వనరులు సరిపోయే పరిస్థితి లేదు కాబట్టి కేంద్ర ప్రభుత్వం మీద మరింత ఒత్తిడి తెచ్చి , 10 లక్షల టన్నుల బియ్యం ఏమాత్రం సరిపోవు కాబట్టి మరింత ఎక్కువ బియ్యం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

( బెల్ )

అదే విధంగా వర్షపాతం తక్కువగా వున్న మా రాయలసీమ ప్రాంతానికి '' నీరు–మీరు'' క్రింద వచ్చే నిధులను, కరువు క్రింద వచ్చే నిధులను ఎక్కువగా మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు రాష్ట్రంలో ''నీరు–మీరు'' కార్యక్రమం చేపట్టకపోయి వుంటే త్రాగునీటి సమస్యను కూడా ఎదుర్కొనవలసి వచ్చేది. ముఖ్యంగా మా రాష్ట్రంలో యిప్పటికీ త్రాగునీటి సమస్య రాలేదంటే, అందుకు ప్రధాన కారణం ''నీరు – మీరు'' క్రింద చెరువులు, కుంటలను ఎక్కువగా తవ్వుకోవడమే. రాయలసీమ ప్రాంతానికి

ఎక్కువగా నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. సహకార బ్యాంకులకు ప్రభుత్వం ఆదేశాలు యివ్వవలసి వున్నది. ఇటువంటి కరువు పరిస్థితుల్లో కూడా అధికారులు రైతుల మీద ఎంతో ఒత్తిడి తెస్తున్నారు. వెంటనే అధికారులకు ఆదేశాలు యిచ్చి సహకార రుణాల వసూళ్లను ఆపవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా విత్తనాలకు సబ్సిడీ యివ్వవలసిన అవసరం వుంది. ఖమ్మం జిల్లాలో కెసి కెనాల్ క్రింద పొలాలు వున్న రైతాంగం వరి నారు వేసుకోవాలా, వద్దా అనే సందిగ్ధ పరిస్థితిలో వున్నారు. నీరు వస్తుందా రాదా అనే అయోమయ పరిస్థితి వారిలో వుంది. నారు వేశాక నీరు లేకపోతే విత్తనాలు వృధా అవుతాయనే డోలాయమాన పరిస్థితిలో వారు వున్నారు. విత్తనాల కొరకు సబ్సిడీ యివ్వవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా క్వాలిటీ విద్యుత్తు యివ్వవలసిందిగా కోరుతున్నాను. రెండు గంటలో, మూడు గంటలో కరెంట్ వచ్చి పోయే పరిస్థితులు వున్నాయి. అటువంటి పరిస్థితులు కొనసాగకుండా క్వాలిటీ విద్యుచ్ఛక్తి యివ్వవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

( శ్రీ సి. ముత్యం రెడ్డి అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ పి. కిష్టారెడ్డి(నారాయణ్‌ఖేడ్): అధ్యక్షా, తమరు నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు. ఈనాడు రాష్ట్రంలో అనావృష్టి, కరువు పరిస్థితులు తాండవిస్తున్నాయి. ప్రభుత్వం సమర్పించిన రిపోర్ట్‌లో 1126 మండలాలకు గాను 941 మండలాల్లో కరువు వున్నట్లు చెప్పడం జరిగింది. అధ్యక్షా, తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. 1126 మండలాలలో కూడా కరువు వున్న విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఉదాహరణకు మెదక్ జిల్లాలో 45 మండలాలకు గాను 44 మండలాల్లో వర్షపాతం 65 శాతం మైనస్ వున్నట్లు రిపోర్టులు తెలుపుతున్నాయి. ఆ వొక్క మండలం ఎక్కడుందో చెప్పలేను కాని అక్కడ కూడా మైనస్ 65 శాతం వర్షపాతం వుంది. ఆ మండలాన్ని కూడా కరువు మండలంగా డిక్లేర్ చేయవలసిందిగా తమ ద్వారా ముఖ్యమంత్రిని కోరుతున్నాను. గత సంవత్సరం యిదే ప్రభుత్వం మా జిల్లాలోని 45 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, పనులు చేపట్టింది. ఏ మండలమో రిపోర్టు తెలుపలేదు. పనికి ఆహార పథకానికి సంబంధించి '' ఏవైనా పనులు చేసుకోవచ్చు. స్కై ఈజ్ ది లిమిట్'' అని చెప్పారు. మన ముఖ్యమంత్రి కేంద్రాన్ని 10 లక్షల టన్నుల బియ్యం అడిగారు. ఆ బియ్యం వస్తే, ఆ బియ్యాన్ని సక్రమంగా ఉపయోగించి కరువు నివారణ కొరకు వెచ్చించవలసిన అవసరం వుంది. మిషన్స్ పెట్టి మొరుం వేసుకుంటే కరువు నివారణ కాదు. ఈ సంవత్సరం లేబర్‌కు పని కల్పించడమే కాకుండా , రైతులు రైతు కూలీలుగా మారకుండా చూడవలసిన అవసరం వుంది. రైతులు రైతు కూలీలుగా మారారు. మెదక్ జిల్లాలో జూన్‌లో విత్తనాలు విత్తగా, పైర్లు ఎండిపోయాయి. ఇంక వర్షాలు పడే ఆశ లేదు. విత్తనాలు, డబ్బు, ఎరువులు, పెట్టిన పెట్టుబడి మొత్తం వృధా అయింది. ఆల్టర్‌నేటివ్‌గా ఏమి చేయాలనే ఆలోచనలో రైతు వున్నాడు. రైతులకు పనికి ఆహార పథకాన్ని ఎక్స్‌టెండ్ చేయవలసిన అవసరం వుంది. తమ స్వంత భూముల్లో పర్కొలేషన్ ట్యాంక్స్, చెక్‌డ్యామ్స్, ఇండివిడ్యువల్ హార్టికల్చర్ డవలప్ చేయవలసిన అవసరం వుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, తమరికి గుర్తుండే వుంటుంది. మెదక్ జిల్లాలోని చిన్న ట్యాంక్స్ కానివ్వండి, పెద్ద ట్యాంక్స్ కానివ్వండి ఏవీ నిండలేదు. నిజాంసాగర్ ప్రాజెక్ట్ కానీ, ఈదులపల్లి, కుస్నూర్, నల్లవాగు ప్రాజెక్టు కానీ, జిల్లాలోని ఏ చెరువు, ఏ కుంట నిండకపోవడం వల్ల ఒక్క ఎకరంలో కూడా నాట్లు వేయడం జరగలేదు. చెక్ డ్యామ్స్, యిండివిడ్యువల్ హార్టికల్చర్ డెవలప్‌చేయవలసిన అవసరం వుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, మెదక్ జిల్లాలో వున్న చిన్న ట్యాంక్స్, పెద్ద ట్యాంక్స్ కానివ్వండి, నిజాంసాగర్ కానివ్వండి జిల్లాలోని ఏ చెరువు, ఏకుంట నిండకపోవడం వల్ల ఒక్క ఎకరం భూమిలో కూడా నాటు వేయడం జరగలేదు.

మ.3.10

అదే విధంగా మన మెదక్ జిల్లా గురించి మీకు బాగా తెలుసు. మీకు బాగా అనుభవం ఉంది. మెదక్ జిల్లా రైతాంగం అంతా తను సాగునీటి అవసరాల కొరకు బోర్లపైనే ఆధారపడి ఉంటున్నది. వేసవి కాలంలోనే బోర్లల్లో గ్యాప్ వచ్చింది. గత రెండు,

మూడు సంవత్సరాలుగా వర్షాలు లేనందు వల్ల బోర్లన్నీ డ్రై అప్ అయిపోయి, ఈ సంవత్సరం ఒక కుంటలో కూడ వరి నాట్లు వేయలేదు. అదే విధంగా మెట్ట పంటల గురించి చెప్పవలసి వస్తే చాల బాధాకరం . ఈ పంటల కొరకు ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేస్తున్నట్లుగా ఈ రిపోర్టులో చెప్పడం జరిగింది. అధ్యక్షా, ఒక విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. గతంలో ఎ.పి. సీడ్స్ కార్పోరేషన్ ద్వారా కొనుగోలు చేసిన విత్తనాల్లో చాల వరకు బోగస్ విత్తనాలుగా తేలాయని చెప్పడం జరిగింది. దయచేసి దీని మీద చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం సీడ్స్ ఇస్తుందని చెపుతున్నారు. వర్షాలే లేనప్పుడు ఆ సీడ్స్ తీసుకొని ఏమి చేయాలి? కరవు పీడిత ప్రాంత రైతులకు ఎక్కడయితే ఫాడర్ ఉంటుందో, దానిని రైతులకు సప్లయ్ చేయవలసిన అవసరం ఉంది. ఎ.పి. సీడ్స్ కార్పోరేషన్ అమ్మే విత్తనాలు నాణ్యమైనవిగా ఉంటాయని భావించి రైతులు విత్తనాలు కొంటే చాల వరకు బోగస్ అని తేలాయి. అగ్రికల్చర్ డిపార్టుమెంట్, ఎ.పి. సీడ్స్ కార్పోరేషన్ అధికారులు, డీలర్లు కుమ్మక్కు కావడం వల్ల రైతులకు తీరని నష్టం కల్గింది. కాబట్టి ఒకవేళ ప్రభుత్వం దీని గురించి కూడ యాక్షన్ ప్లాన్ తయారుచేస్తున్నట్లయితే, షార్ట్ డ్యూరేషన్‌లో మొలకెత్తే మంచి విత్తనాలను అమ్మించే విధంగా ప్రయత్నం చేయాలి. లేకపోతే ఈ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది.

అధ్యక్షా, ఇక డ్రికింగ్ వాటర్ గురించి మీకు బాగా తెలుసు. మెదక్ జిల్లాలో అసలు త్రాగేందుకే నీరే దొరకడం లేదు. సమస్య చాల జటిలంగా ఉంది. జిల్లా వాసుల త్రాగునీటి సమస్యను ఎదుర్కోవడానికి 2 కోట్ల 80 లక్షల రూపాయాలతో ప్రతిపాదనలు పంపితే, డబ్బు లేనందువల్ల ఇంతవరకు దానిపైన ఎటువంటి చర్య తీసుకోలేదు. ఈ రోజున మంచి నీటి బోర్లు కూడ డ్రై అప్ అయిపోయాయి. కాబట్టి త్రాగునీటి కోసం ఆల్టర్‌నేటివ్‌గా ఏదైన పథకాన్ని రూపొందించి, నీటిని అందించవలసిన అవసరం ఉంది. పట్టణాలల్లో కూడ త్రాగునీటికి చాల ఇబ్బందిగా ఉంటున్నది.

ఎంప్లాయిమెంట్ జనరేషన్ స్కీమ్‌ను లేబర్‌కే కాకుండా, రైతులకు దానిని వర్తింప చేయవలసిన అవసరం ఉంది. వాటర్‌షెడ్ కార్యక్రమాలను ఇంకా ఎక్కువుగా తీసుకోవాలి. గ్రౌండ్ వాటర్ లెవల్‌ను పెంచేందుకు చర్యలు తీసుకోవాలి. నీరు–మీరు కార్యక్రమాన్ని ఇంకా రెండు నెలలు పాటు కొనసాగించి, గ్రౌండ్ వాటర్ పెంచడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

పనికి ఆహార పథకాన్ని రైతులకు కూడ ఎక్స్‌టెండ్ చేసి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రీ––షెడ్యూల్‌మెంట్ ఆఫ్ లోన్స్ చేయాలని, విద్యుత్ బకాయిలను స్టాప్ చేయించాలని కోరుతునా, సెలవు తీసుకొంటున్నాను.

డా.పి.వి. రత్నయ్య (సూళ్లూరుపేట):– అధ్యక్షా, ఈనాడు కరవుపై ఇంత సుదీర్ఘంగా చర్చించడాకి ప్రభుత్వం అనుమతి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

డా.పి.వి. రత్నయ్య (సూళ్లూరుపేట):– అధ్యక్షా, ఈనాడు కరవుపై ఇంత సుదీర్ఘంగా చర్చించడాకి ప్రభుత్వం అనుమతి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

ఈనాడు నెల్లూరు జిల్లాలో దాదాపు నాలుగైదు మండలాలు తప్పిస్తే, మిగతా 40 మండలాల్లోనూ కరవు విలయతాండవం చేస్తున్నది. కీర్తిశేషులు నందమూరి తారక రామారావుగారికి ముందుగా మా జిల్లా తరఫిన థ్యాంక్స్ చెప్పుకోవాలి. ఈ రోజున తెలుగుగంగ ద్వారా మద్రాస్‌కు నీటిని పంపుతున్న సందర్భంగా నెల్లూరు జిల్లాకు కూడ రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీటిని కూడ కల్పించే ఏర్పాటు చేశారు. తెలుగుగంగ వల్ల నెల్లూరు జిల్లాలో ఒకటి నుండి తొమ్మిది కాలువల వరకు కూడ ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ అంతా ఈ రోజు ప్రభుత్వం ద్వారా అనుమతి పొంది, త్రాగునీటికి గాను నీటిని పారింప చేసి, అనేక వందల వేళ్ల ఎకరాలు సాగవుతున్నది. ఆ నీటిని వాడుకొంటున్నాం. దానికి గాను మన ముఖ్యమంత్రి

చంద్రబాబునాయుడుగారికి కూడ ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను. ఈ రోజు వెంకటగిరి, సూళ్లూరుపేట ప్రాంతాల్లో ఉన్న మంచినీరు, సాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తెలుగు గంగ ద్వారా వచ్చే నీటిని భద్రపరచుకొనే వీలుగా అక్కడ రిజర్వాయర్లు ఏర్పాటు చేయగల్గితే భవిష్యత్‌లో మంచినీటికి, త్రాగునీటికి ఇబ్బంది ఉండదని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకొంటున్నాను.

ఈనాడు కరవు ప్రాంతాల్లో రైతులందరూ ఖాళీగా ఉన్నారు. కూలీలు అంతా ఖాళీగా ఉన్నారు. కాబట్టి కాలువలు త్రవ్వుకోవడానికి ప్రభుత్వం ఏదైన కొంత ఫండ్స్ ఏర్పాటు చేస్తే అది రైతులందరికీ కూడ సంతోషకరమైన వార్త అవుతుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

అదే విధంగా ఈ రోజు ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియచేసుకొంటున్నాను. ఎందుకంటే సోమశిల ప్రాజెక్టును ఎఐబిపి క్రింద చేర్చి, ఫండ్స్ ఏర్పాటు చేసినందుకు. దాని వల్ల ఈ రోజున 40 టి.ఎం .సి.ల నీటి సామర్థ్యం ఉన్న దానిని 78 టి.ఎం .సి.లకు పెంచుకోవడానికి అవకాశం ఏర్పడింది. దాని వల్ల భవిష్యత్‌లో 7 లక్షల చిల్లర ఎకరాలను సాగు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా ఈ రోజున కండలేరులో 15 టి.ఎం .సి.ల నీటిని వాడుకోవడానికి అవకాశం ఉంది. దానిని 60 టిఎంసిల వరకు పెంచుకోవడానికి అవకాశం ఉంది. కాబట్టి దీనిని కూడ ఎఐబిపి ప్రాజెక్టు క్రింద చేర్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కొండబాల కోటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా ఇది చాల దురదృష్టకరం . ఈనాడు రాష్ట్రమంతటా మనం ఒకసారి చూసినట్లయితే కరవు విలయతాండవం చేస్తున్నది. ఏదో ఒక ప్రాంతానికో, ఒక జిల్లాకో పరిమితమైన కరవుగా ఇది లేదు. గత సంవత్సరం కూడ కరవు పరిస్థితులు చాల ఘోరంగా ఉన్నాయి. అయితే గత సంవత్సరం చాల సమర్థవంతంగా ప్రభుత్వం కరవు పరిస్థితులను ఎదుర్కొన్నది. ఎక్కడా ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏ గ్రామంలో కూడ చేసుకొంటే పని లేదనే అవకాశం, మాట లేకుండా చాల పెద్ద ఎత్తున ఉపాధి కల్పన కార్యక్రమాలను చేపట్టి, అందులో పాల్గొన్న నిరుపేదలకు గాను కేంద్రప్రభుత్వం ద్వారా 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తీసుకొని రావడం ద్వారా చాల సమర్థవంతంగా మనం కరవును ఎదుర్కొన్న విషయం మీ అందరికి తెలుసు. కాని ఈ సంవత్సరం చూస్తే, ప్రకృతి మీద విశ్వాసంతో బ్రతికేటటువంటి ప్రజలు, గ్రామీణ ప్రజలు, రైతాంగం ఈసారి మోసపోయారు. మన అందరికీ తెలుసు, గత సంవత్సరం బాగా లేకపోతే, అంతకు ముందు ఉన్న సంవత్సరం కూడ బాగోపోతే, దాదాపు 960 మండలాలను ఒకేసారి కరవు మండలాలుగా ప్రకటించవలసిన దురదృష్టకరమైన పరిస్థితి వచ్చింది. ఈ సంవత్సరం మొదట్లో కురిసిన వర్షాలను చూసి ఈ సంవత్సరం బాగుంటుందనే ఆశావహంతో ఇప్పటివరకు ఉన్నాము. ఈ సంవత్సరం అయినా రాష్ట్రంలో మంచి పరిస్థితులు వచ్చాయి, రైతాంగానికి మంచి రోజులు వచ్చాయి, ప్రకృతి మన మీద దయ చూపింది, మంచి పంటలు పండే అవకాశం ఉంది, గత సంవత్సరపు కరవు పరిస్థితులు మళ్లీ రావు అనుకొని అందరం ఆశించాం . కాని అందుకు భిన్నంగా తిరిగి ఆ 960 మండలాలతోబాటు ఇంకా అనేక మండలాల్లో కరవు తాండవిస్తున్నది. ఈ మండలాల్లోని వర్షపాతాన్ని ఒకసారి చూస్తే, 50 శాతం మాత్రమే వర్షపాతం నమోదయింది. ఇది చాల దురదృష్టకరం . ప్రకృతి మనల్ని ఎప్పుడూ మోసం చేయదు అనే నమ్మకంతో ఉండేటటువంటి రైతాంగానికి ఈ కరవు అశనిపాతమయింది. వర్డ్స్‌వర్త్ మాటల్లో చెప్పాలంటే nature never betrays man అని ప్రకృతి గురించి ఆశావహంతో ఉంటాం . కాని దానికి భిన్నంగా ఇదే అమెరికా కవి చెప్పాడు. తన రచనల ప్రకారం తలెత్తుతున్నటువంటి ఈ నెచరల్ కెలామిటీస్‌ను ఎక్స్‌పోజ్ చేస్తూ అతను ఇలా వ్రాస్తున్నాడు.
He had also exposed very much about the natural calamities that were lost, in his writings.
మ.3.20

ఇదీ ఈనాడు మనం చూసే రాష్ట్ర పరిస్థితి. ప్రధానంగా ఈనాడు వ్యవసాయాధారమైన రాష్ట్రం మనది. వ్యవసాయం మీద 70 శాతం ప్రజలు జీవిస్తూ, వారి జీవనాధారమై ఉంది. అందుకని ప్రధానంగా ఈనాడు ప్రభుత్వం కరువు మీద శాశ్వత ప్రాతిపదికపై దీనిని ఎదుర్కోడానికి చర్యలు తీసుకోవాలి. ఆ ఆలోచనతో కార్యక్రమాలు తీసుకునే విధంగా ప్రభుత్వం ఉంది.

రక్షిత మంచినీటి పథకాల ద్వారా త్రాగునీటిని ప్రజానీకానికి అందించగలిగే ప్రయత్నాలలో ప్రభుత్వం ఉంది. గత 3 సంవత్సరాలుగా నీరు-మీరు కార్యక్రమాలు చాలా భారీ ఎత్తున రూ.1400 కోట్లతో ప్రభుత్వం చేపట్టినందుకు ముందుగా చంద్రబాబునాయుడు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

వ్యవసాయానికి సంబంధించి చూస్తే, మనకర్థం అవుతుంది. తొలకరి పంటలు వేశాం. విత్తనాలు రైతుల వద్ద అయిపోయాయి. చిరుజల్లులు పడినా విత్తనాలు నాటితే తప్ప అవకాశం లేని రైతాంగాన్ని ఆదుగాలానికి వ్యవసాయశాఖ అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఎక్కడ విత్తనాలు దొరికినా భారీ ఎత్తున ప్రొక్యూర్ చేయాల్సిన అవసరం ఉంది. పూర్తి సబ్సిడీతో వారికి ఇవ్వడమే కాకుండా కావలసిన అనేక సదుపాయాలు, ఋణాలు సమకూర్చాలి.

లిఫ్ట్ ఇరిగేషన్సు గాని, సప్లిమెంటరీ ఛానల్సు గానీ, చిన్న నీటి వనరులు గానీ నీరు-మీరు కార్యక్రమంలో భారీ ఎత్తున తీసుకుంటే రాబోయే కాలానికి కూడా శాశ్వత పరిష్కార మార్గం ఈ సంవత్సరంలోనే కనుక్కున్నవాళ్లం అవుతాం. అందుకు కృషి సలుపుతారనే ఆశాభావంతో ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్(డోర్నకల్) :- అధ్యక్షా, వరంగల్ జిల్లాలో ఇప్పటివరకూ సాధారణ వర్షపాతం 353 మిల్లీమీటర్లు పడాలి గానీ ఇప్పటికి 115 మిల్లీమీటర్లు మాత్రమే పడింది. సుమారు 70 శాతం తక్కువ వర్షపాతం నమోదయింది. మా జిల్లాలో 20 శాతం నాట్లు పడలేదు ఈ డ్రైస్పెల్ వల్ల.

ప్రభుత్వం తక్షణమే పశుగ్రాసానికి నిధులు కేటాయించాలి. రైతులు పశువులను కళేబరాలకు అమ్ముకుంటున్నారు. వాటికి మేత లేదు. వర్షాలు లేకపోవడం వల్ల పచ్చగడ్డి లేదు. పశుగ్రాసం గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగిన దానిలో ఉందని మీరన్నారు. విత్తనాలు ఇప్పుడు వచ్చినా ఉపయోగం లేదు వర్షాలు లేవు కాబట్టి. పశుగ్రాసానికి జిల్లాకు రూ.5 కోట్లు కేటాయించి, మండలానికి రూ.10 లక్షలు ఇస్తే తప్ప న్యాయం జరగదు. కాబట్టి వెంటనే కేటాయించాలి.

వరంగల్ జిల్లాలో 400 మినీ పిడబ్ల్యుఎస్ స్కీమ్సు ఇన్‌కంప్లీట్‌గా ఉన్నాయి. నిధులు లేక మూలపడి ఉన్నాయి. వెంటనే మా వరంగల్ జిల్లాకు రూ.10 కోట్లు కేటాయించి, ఈ 400 స్కీమ్సును వెంటనే చేపట్టాలి.

మంచినీటి బావులు ఎండిపోయాయి. అరగంట కంటే నీళ్లు రావడం లేదు. లోతు చేయడానికి నిధులు ఇవ్వాలి. మూలిగే నక్క మీద తాటికాయ పడితే చస్తుంది. రైతు పరిస్థితి అలాగే ఉంది. కరువొచ్చి పంటలు లేవు. ఆదాయం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో కరెంటు బిల్లులు నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే బిల్లులు కట్టలేదని, ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వడం లేదు. అవి కాలిపోతే వెంటనే ఇవ్వాలి. ఇంప్రూవ్డ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వాలి. బిల్లులు కడితేనే ఇస్తామని చెప్పడం మంచిది కాదు.

అలాగే కోఆపరేటివ్ లోన్సు నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. కరువు వస్తే వాయిదా వేయడం పోయి, నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. రైతు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి. కాబట్టి వెంటనే నిర్బంధ వసూళ్లు బందు చేయాలి. ఈరోజు వరంగల్ జిల్లాలో 2 లక్షల 50 వేల కనెక్షన్సు ఉన్నాయి. బిల్లులు నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. కనికరం లేదు. ఎమ్మెల్యేలు అడిగితే మీరే వసూలు చేసి ఇవ్వండని అధికారులు చెబుతున్నారు.

అధ్యక్షా, వెంటనే ఆదేశాలు ఇవ్వండి. రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. పెద్ద మనసుతో ముఖ్యమంత్రి గారు ఆలోచించాలి.

వయోవృద్ధులు, వికలాంగులు, వితంతువులకు కరువు సందర్భంగా పెన్షన్సు ఇవ్వాలి. గతిలేని వాళ్లకి తప్పనిసరిగా ఇవ్వవలసిన అవసరం ఉంది. అలాగే పౌల్ట్రీలకు సీడ్ ఇవ్వాలి.

శ్రీ పి. బ్రహ్మయ్య :- అధ్యక్షా, ప్రస్తుతం ఆంధ్రలో కరువు విలయతాండవం చేస్తున్నదని అందరి ముందు రాష్ట్రప్రభుత్వం ఉంచగలిగింది. మీకు తెలుసు, ఆంధ్ర అంటే అన్నపూర్ణ అనుకుంటాము. ఆ రోజు గలగలా పారిన గోదావరి ఇప్పుడు పారడం లేదు. బిరబిరా పరుగిడిన కృష్ణమ్మ పరుగిడటం లేదు. ఎంత పిలిచినా పెన్నా, పినాకినీ రావడం లేదు. ఇంక అన్నపూర్ణ అయితే ఆంధ్రను వదిలి వారణాసి చేరుకుందేమో. అయితే ఇది ఎవరి దెబ్బ వల్ల ఇలా పారిపోయిందో ప్రజలకు తెలుసు.

ఆరోజు ఎన్‌టి రామారావు గారి మరణానంతరం పేదవాడి కంచం వణికిందని ప్రపంచ పత్రికలు, పేదవాళ్లు అనుకున్నారు. 50 సంవత్సరాల నుంచి వస్తున్న ఈ కరువు సందర్భంగా పాత కాలంలో అయితే 'గంజి పోస్తాం, గంజి కేంద్రాలను స్థాపిస్తాం ' అనేవారే గానీ ఇంత అన్నం పెడతామని ఎవరూ గతంలో అనలేదు. కాని ఎన్.టి.రామారావు మహానుభావుడు ఆనాడు కిలో రెండు రూపాయల బియ్యం పథకం పెట్టి, పేదవాడికి ఇంత అన్నం పెట్టబట్టే ఇప్పటికీ ఆ పార్టీ మీద ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.

అధ్యక్షా, రాయలసీమ అంటే రాళ్లసీమ. ముఖ్యంగా కడపలో ఏ ప్రొద్దుటూరు, మైదుకూరు వంటివి తప్ప మిగతా 9 నియోజకవర్గాలూ వర్షాభావంతో బాధపడుతూ ఆకాశం వంక ఎదురుచూసే పరిస్థితి. శనక్కాయలు వేసుకున్నా విత్తనం చేతికి వస్తుందని ఆశ ఉన్నా ఏ పురుగో, జబ్బో వస్తుందన్న భయం కూడా ఉంది. ఇటువంటి పరిస్థితులున్న రైతు కూలీలు ఎంతో క్షోభ పడిన సందర్భంలో ఎన్.టి.రామారావు గారి దయవల్ల పేద రైతు కంచం అన్నంతో కళకళ లాడింది గత ఆరు నెలల వరకూ.

చంద్రబాబు గారి గురించి నేను చెబితే ఏదో పొగుడుతున్నారంటారు గానీ, వాస్తవం ఏమిటో మా జిల్లాలో మాకు తెలుసు. ప్రొద్దుటూరు, మైదుకూరు వంటి కొద్ది చోట్ల తప్ప మిగతా 9 నియోజకవర్గాలలో గత 40 సంవత్సరాలుగా ఉన్న విషయాన్ని చెబుతున్నాను. నేను ఎప్పుడూ తెల్లన్నం తినలేదు ఎవరో పెద్ద కోటీశ్వరులు తప్ప. ఇది వాస్తవం. తిరిగి ఈరోజు కరువు పరిస్థితుల్లో కూడా మా రైతు కూలీలు కూడా రాష్ట్రం అంతా కరువు వచ్చినా కడుపు నిండా అన్నం తిన్నారంటే ఆ ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది.

నేను చిన్నపుడు స్కూలుకు వెళ్లేటప్పుడు చూశాను. కొండజాతి వాడు కోతిని ఆడిస్తూ ' ఏం కోతెమ్మా, నీ తల్లి వద్ద సంసారం ఎట్లా చేస్తావు, అత్త గారింట్లో ఎట్లా చేస్తావు' అని అడిగితే కోతి నోరు లేని జంతువు.

(అంతరాయం)

రాష్ట్రం గురించి చెప్పాల్సివచ్చింది చెబుతున్నాను. అది నేను తల్లి వద్ద సంసారం అంటే నేనిక్కడే పుట్టి పెరిగాననే ఉద్దేశంతో కంచం జాగ్రత్తగా దాచిపెడుతుంది. అత్త గారింటి వద్ద సంసారం గురించి అడిగితే కంచాన్ని ధడేల్న నేల మీద పడేస్తుంది. ఈ రోజు రాష్ట్రానికి బియ్యం ఎంతో కష్టపడి తెచ్చుకున్నాం.

( అంతరాయం)

( పోడియం వద్దకు శ్రీ వై.జి. శివరామిరెడ్డి, ఎం. మారెప్ప వెళ్లి, తిరిగి తమ స్థానాలకు వచ్చి కూర్చున్నారు.)

మ 3 . 30

ఎక్కువ ప్రాధాన్యత కలిగిన అభిమానం కలిగిన కడప జిల్లాకు ఎక్కువ నిధులు ఇవ్వాలి . గత అక్టోబరు నెలలో రెండు మూడు నియోజకవర్గాలలో 164 చెరువులు తెగిపోయాయి . వాటిని ముఖ్యమంత్రిగారు కూడా పరిశీలించారు . తెగిపోయిన చెరువులకు ప్రాధాన్యం ఇవ్వాలనీ, రైతులకు షెడ్యూలు కోపరేటివ్ లోన్లు ఇవ్వాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఆర్ పాపారావు (సిరిసిల్ల)ః ముఖమంత్రిగారు, వ్యవసాయ మంత్రిగారు కేంద్రానికి వెళ్లి కరువు పరిస్థితులు తెలియజేసి నిధులు మంజూరు చేయించుకుని వచ్చినట్లుగా పేపర్లలో చూడడం జరిగింది . సర్టిఫైడ్ సీడ్స్ కాకుండా ట్రూత్‌ఫుల్ సీడ్స్ రైతులకు ఇచ్చేవిధంగా అనుమతి తీసుకున్నట్లుగా కూడా తెలిసింది . ఈ విధానం వలన రైతులను రెస్‌మిల్లర్లు ముంచే పరిస్థితి ఉంది . అది జరగకుండా సర్టిఫైడ్ సీడ్స్‌ను మాత్రమే తెప్పించాలని కోరుతున్నాను . అక్టోబరు నుండి సౌత్ ఈస్ట్ మాన్‌సూన్ వస్తుంది కాబట్టి రబీకి కూడా సిద్ధంగా ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను . నీరు మీరు కార్యక్రమంలో కరువుతో అల్లాడుతున్న ప్రజానీకాని 20 శాతం కంట్రిబ్యూషన్ అడుగుతున్నాను . ఆ విధంగా కాకుండా ఫీడర్ ఛానల్స్‌ను ఇతర కార్యక్రమాలకు వినియోగించండి . అనేక గ్రామాలలో మంచినీటి బోర్లు ఎండిపోయాయి . గత సంవత్సరరం జిల్లా కలక్టరుగారు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు . వోర్‌వెల్ సోర్స్ పోయినవాటికి వెంటనే నిధులు మంజూరు చేయించాలి . అదేవిధంగా క్యాటిల్ డ్రింకింగ్ పాయింట్లను కూడా ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను .

శ్రీ వై జి శివరామిరెడ్డి (ఉరవకొండ)ః జైసల్మేరు తరువాత దేశంలోనే అత్యల్ప వర్షపాతం కలిగిన అనంతపూర్ జిల్లాకు ప్రత్యేకంగా నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది . చాలా పెద్ద ప్రాజెక్టులకు కొద్దిగా నిధులు మంజూరుచేస్తూ అనంతపూర్ జిల్లాను పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకరం . హంద్రీ నీవా, గాలేరు నగరి, మద్దిలేరు వంటి రకరకాల స్కీములను శంకుస్థాపనల వరకే పరిమితం చేయడం జరిగింది . విపరీతమైన కరువుతో గత సంవత్సరం 100 నుండి 150 మంది రైతులు మా జిల్లాలో ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది . మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేది, కరువు నుండి మా జిల్లాను కాపాడడానికి దీనిని ఒక మోడల్ జిల్లాగా తీసుకుని అభివృద్ధి చేయాలి . గత 5 సంవత్సరాల నుండి కావలసిన నిధులు లేకపోవడం వలన 14 వేల ఎకరాలు సాగు కావలసిన ఉరవకొండ నియోజకవర్గంలోని గుత్తి బ్రాంచి కెనాల్ యధాస్థితిలో కొనసాగుతున్నది . రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా, బలవంతపు వసూళ్లు ఆపివేసి , కోపరేటివ్ సొసైటీల వడ్డీ మాఫీచేయాలని కోరుతున్నాను . ప్రస్తుత పరిస్థితిలో రైతులను ఆదుకోడానికి వేరే ఇన్‌కం సోర్స్ వచ్చేవిధంగా టూరిజంను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను . మేజర్ జరిగేషన్‌కు ప్రాముఖ్యత ఇవ్వకుండా మైనర్, లిఫ్ట్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇస్తూ, భవిష్యత్తులో ఉపయోగపడే స్కీములు ఇంప్లిమెంట్ చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను .

డా డి శివరాం (కందుకూరు) ః  అనాదిగా మా ప్రకాశం జిల్లా కరువు జిల్లా . ఈ సంవత్సరం ఇంతవరకు గత మూడు నెలల నుండి  29 శాతం రైన్‌ఫాల్ ఉంది . 56 మండలాల్లో 52 మండలాలు కరువు ప్రాంతాలుగా రికమండ్ చేశారు . మీ ద్వా రా ముఖ్య మంత్రిగారికి విన్నవించేది ఏమిటంటే, ఎన్నో కార్యక్రమాలు వారు చేపడుతున్నారు . గత సంవత్సరం ఈ కరువు ప్రాంతాన్ని ఆదుకున్న ఘనత వారికే దక్కుతుంది . సంవత్సరం మా జిల్లా మంచినీటి స్కీములకు రు 1 కోటి 50 లక్షలు ఇచ్చారు . ఇప్పుడు మా జిల్లా యంత్రాంగం మరో రెండున్నర కోట్లకు ప్లాన్ చేసి పంపారు . దానికి వెంటనే పర్మిషన్ ఇస్తే మరి కొన్ని ప్రాంతాలకు త్రాగునీటి అవకాశం కలుగుతుంది . మంచినీటి సౌకర్యం లేని ప్రాంతాలు కూడా వున్నాయి . సబ్సిడీ సీడ్స్ ఇప్పుడయినా ఇవ్వగలిగితే ఈ రెండు నెలల్లో కొంత చేసుకుని ఆ తరువాత వచ్చే కొద్దో గొప్పో వాటర్ సోర్స్ ద్వారా చేసుకుంటారు . మరొక విషయం మనవి చేసేది ఏమిటంటే, ప్రతి సంవత్సరం మిగతాప్రాంతాలు బాగా పంటలు పండినా, మా జిల్లా కరువు ప్రాంతంగా ఉంటున్నది . ఇప్పుడు తాత్కాలికంగా ఇచ్చాము . రాబోయేకాలంలో శాశ్వత ప్రాతిపదికన భారీ నీటి ప్రణాళికలను, త్రాగు నీటి ప్రాజెక్టులను ఇవ్వాలనీ , పూర్తిస్థాయిలో సహాయం చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

డా ఎస్ అరుణ ః అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో నదులలో నీటిమట్టం మైనస్ పర్సంటేజిలో ఉంది . గ్రామాలకు వెళితే రైతులు బ్యాంకు లోన్లు ఇప్పించవలసిందిగా అడుగుతున్నారు . ఒక్కొక్క గ్రామంలో కొంతమంది రుణాలు చెల్లించలేదనే కారణంతో మిగతా వారికి బ్యాంకు రుణాలు ఇవ్వడంలేదని చెప్పారు .
మ.3.40

అందువల్ల, ఆ విధంగా కాకుండా కరువు వచ్చిన నేపద్యంలో అందరికీ రుణాలను ఇప్పించేటట్లుగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. పంటలు వేసి నష్టపోయిన రైతులకు పూర్తిగా సబ్సిడీతో విత్తనాలను సరఫరా చేయాలని కోరుతున్నాను. రైతు కుటుంబాల పిల్లలు కాలేజీలలో చదువుకుంటున్నారు. ఆ స్టూడెంట్స్ కాలేజ్‌కు కట్టవలసిన ఫీజులు, వారు కట్టే పరిస్థితుల్లో లేరు కనుక ప్రైవేటు సెక్టార్‌లో కాని, గవర్నమెంట్ సెక్టార్‌లో కాని, కట్టనక్కరలేకుండా రాయితీ కల్పించినట్లయితే వారు చదువుకోగలుగుతారు. ఇంకా గౌరవ సభ్యులు కొంత మంది చెప్పారు. పనికి ఆహార పథకం కార్యక్రమాన్ని ముఖ్యంగా చెరువుల మరమ్మతులకు ఉపయోగించినట్లయితే బాగుంటుందని చెప్పడం జరిగింది. దానిని కూడా దృష్టిలో వుంచుకుని తగు చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి గారికి తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఆర్.శోభ ః అధ్యక్షా, మన ఆంధ్ర రాష్ట్రంలో గత 3, 4 సంవత్సరాల నుంచి వర్షాభావ పరిస్థితులు నెలకొని వుండడం వల్ల ప్రజలందరూ కూడా కరువుతో బాధపడుతున్నారు. దురదృష్టవశాత్తు ఈ సంవత్సరం కూడా కరువుతో బాధ పడుతున్నాము. గత మాసంలో చూస్తే మొదటి రెండు వారాలు వర్షాలు పడినప్పుడు ప్రజలందరూ హర్షం వ్యక్తం చేసారు కాని, తరువాత లాంగ్ డ్రై స్పెల్స్ వచ్చి కరువుతో బాధ పడుతున్నారు. ముఖ్యంగా రైతులు, రైతు కూలీలు నీటి కొరతతో, పశుగ్రాసం కొరతతో పశువులు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతోంది. ఈ సంవత్సరం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు గారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ క్రింద దాదాపు రు.3000 కోట్ల విలువల గల బియ్యాన్ని తెప్పించి ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. తత్ఫలితంగా మా ప్రాంతంలో లాంగ్ డ్రై స్పెల్స్ వచ్చినప్పటికీ కూడా ఇప్పటికీ త్రాగునీటి సమస్యను ఎదుర్కోవడం లేదని సగర్వంగా చెబుతున్నాను.

డ్రౌట్ మెజర్స్ విషయానికి వస్తే, పర్మనెంట్ రిలీఫ్ మెజర్స్‌ను, టెంపరరీ రిలీఫ్ మెజర్స్ కూడా తీసుకోవలసిన అవసరం వుంది. పర్మనెంట్ రిలీఫ్ మెజర్స్ విషయానికి వస్తే, థాయ్‌లాండ్‌లో చూస్తే, ప్రతి రైతు తన ల్యాండ్ హోల్డింగ్‌లో దాదాపు 30

శాతం మేరకు వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ కంపల్సరీగా ఏర్పాటు చేయాలని ఒక చట్టం చేసారు. అట్లాగే ఇక్కడ మన ప్రభుత్వం కూడా ప్రతి ఫార్మర్ కనీసం 10 శాతం కాని, 20 శాతం కాని ల్యాండ్ హోల్డింగ్‌లో వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ఏర్పాటు చేసే విధంగా చట్టం చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా ప్రతి సంవత్సరమూ ప్రకృతి వైపరీత్యాలవల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము కనుక, డ్రౌట్ రిలీఫ్ మెజర్స్ పటిష్టంగా తీసుకోవడం కోసం సి.ఎం. డ్రౌట్ రిలీఫ్ ఫండ్‌ను కాని, సి.ఎం. వాటర్ హార్వెస్టింగ్ ఫండ్ ను కాని ఏర్పాటు చేసి, ఆ ఫండ్స్‌కు కంట్రిబ్యూట్ చేసే ఐ.టి. పేయర్స్‌కు ఇన్‌కమ్ టాక్స్ ఎగ్జెంప్షన్ ఇచ్చి, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ నిర్మాణం కోసం ఆ ఫండ్‌ను ఉపయోగించాలని కోరుతున్నాను.

రైతులు 20 సంవత్సరాలుగా ఆర్గానిక్ ఫెర్టిలైజర్స్, బయో ఫెర్టిలైజర్స్, ఆర్గానిక్ పెస్టిసైడ్స్ ఎక్కువగా వాడడం వల్ల క్రాప్స్ ఎక్కువగా నీరు తీసుకుంటున్నాయి కాబట్టి ఆర్గానిక్ ఫెర్టిలైజర్స్, బయో ఫెర్టిలైజర్స్, ఆర్గానిక్ పెస్టిసైడ్స్ వాడకంలో తగు జాగ్రత్తలు తీసుకునేలా రైతులను ఎడ్యుకేట్ చేసేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం.మారప్ప : అధ్యక్షా, కర్నూలు జిల్లాకు ఒక ప్రత్యేకమైన ఘనత వుంది. ఎందరో ప్రధాన మంత్రులను రాష్ట్రపతులను, ముఖ్యమంత్రులను అందించిన జిల్లా కర్నూలు జిల్లా. ఆ జిల్లాలో పవిత్రమైన దేవుళ్లు కూడా వున్నారు. అటువంటి కర్నూలు జిల్లాలో, కర్నూలు పట్టణంలో నీటి ఎద్దడి ఎంత వుందో ప్రత్యక్షంగా మన ముఖ్యమంత్రి గారు తన పర్యటనలలో కళ్లారా చూసి రు.11 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఆయన కేవలం కర్నూలు పట్టణంలో మాత్రమే చూసారు. జిల్లాలోని 13 నియోజక వర్గాలలో త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా వుంది. దానిని తీర్చేందుకు ఎన్ని బోర్లు మంజూరు చేస్తారు ? కరువుతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎండిపోయిన బావులకు కరెంట్ బిల్లులు రద్దు చేస్తారా ? కరువు పెన్షన్లను ఎన్ని మంజూరు చేస్తారు ?

రోడ్ల మరమ్మతుల కోసం, నీరు మీరు క్రింద చేపట్టే పనుల కోసం ఎన్ని నిధులను మంజూరు చేస్తారో కూడా చెప్పాలని కోరుతున్నాను. విద్యార్థులకు ఫీజులు రద్దు చేస్తారా అని కూడా అడుగుతున్నాను. లిఫ్ట్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ ............

శ్రీ ఎస్. వెంకటేశ్వర రావు : అధ్యక్షా, ఈ రోజు కరువు మీద చర్చించుకుంటున్న సందర్భంలో ముఖ్యమంత్రి గారి దృష్టికి కొన్ని విషయాలను తీసుకువస్తున్నాను. నల్గొండ జిల్లాలోని 3 నియోజక వర్గాలు మాత్రం ఆయకట్టుకు సంబంధించిన నియోజక వర్గాలు కాగా 9 నియోజక వర్గాలు నాన్ ఆయకట్టు ప్రాంతంలో వున్నాయి. ఆ 3 నియోజక వర్గాలలో కూడా ప్రకృతి సహకరించకపోవడం జరిగింది. నాగార్జున సాగర్‌లో నీటి మట్టం పూర్తిగా పడిపోవడంతో ఈ రోజు కరువు నెలకొంది. గత సంవత్సరం కూడా కరువుతో మా జిల్లా ఇబ్బంది పడి, తీవ్రమైన నీటి ఎద్దడి, అదే మాదిరిగా అక్కడ సాగు, త్రాగు నీరు సమస్య తీవ్రంగా వున్న సందర్భంలో ముఖ్యమంత్రి గారు గత సంవత్సరం 31.50 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇప్పించడానికి కేంద్రాన్ని ఒప్పించి కరువు పనులను చేపట్టడం జరిగింది.

కాని, ప్రధానంగా ఈ 3 సంవత్సరాల నుంచి కరువు వుండడంవల్ల భూగర్భ జలాలు పూర్తిగా పడిపోవడం జరిగింది. ఈ రోజు త్రాగునీరు, సాగునీరు కూడా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పనికి ఆహార పథకం క్రింద కొంతమేరకు వ్యవసాయ కూలీలకు పని కల్పించడం జరిగింది. కాని రైతాంగం మొన్న జూన్‌లో వర్షాలు పడినపుడు విత్తనాలు వేసుకోగా, మెట్ట ప్రాంతాలలో పంటలు పూర్తిగా ఎండిపోవడం జరిగింది. అదే కాకుండా పశుగ్రాసం కొరత తీవ్రంగా వుంది కనుక పశువుల మేత కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను తెప్పించి, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాటు చేసి పగడ్బందీగా చర్యలను తీసుకోవలసిన అవసరం వుంది.

అంతే కాకుండా ఈ రోజు రైతాంగానికి సంబంధించిన వ్యవసాయ బావులు కూడా పూర్తిగా ఎండిపోవడం జరిగింది. 10,000 మెట్రిక్ టన్నుల బియ్యం కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నాయని ...........

శ్రీ గద్దె బాబూరావు : అధ్యక్షా, మీద్వారా ముఖ్యమంత్రి గారికి కొన్ని విషయాలను మనవి చేస్తున్నాను. మా విజయనగరం జిల్లా గురించి చెబుతాను. విజయనగరం జిల్లా బాగా వెనుకబడిన జిల్లా. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో మొత్తం 10,000 చెరువులు వున్నాయి. విజయనగరం జిల్లా ఎప్పుడూ వర్షం మీదనే ఆధారపడిన జిల్లా. 3 సంవత్సరాల నుంచీ వరుసగా కరువుకు గురైన జిల్లా. నా నియోజక వర్గంలోని 4 మండలాలు పూర్తిగా 3 సంవత్సరాల నుంచి కరువు మండలాలుగా గుర్తించబడ్డాయి. త్రాగునీటికి కూడా జల్లాలో చాలా సమస్యగా వుంది. నేను ఒకటే ఒక విషయం మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో కరువును శాశ్వతంగా పరిష్కరించడానికి అక్కడ తోటపల్లె రెగ్యులేటర్‌ను బ్యారేజ్ కమ్ రిజర్వాయర్‌గా మార్చాలి. ఎలాగూ అది నిర్మించబడి 100 సంవత్సరాలైపోయింది, అది పడిపోవడానికి సిద్ధంగా వుంది. దానిని పునర్నిర్మించవలసిన అవసరం వుంది. రెగ్యులేటర్‌కు బదులుగా బ్యారేజ్-కం-రిజర్వాయర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

(కాంగ్రెస్ బెంచెస్ వైపు చూస్తూ) నవ్వకండి సార్, ఇక్కడ కరువు మీద చర్చ జరుగుతోంది. మీ పార్టీనుంచి ఎంతమంది వున్నారో చూడండి. దానిని బట్టే సబ్జక్ట్‌పై మీకు ఎంత ప్రేమ వుందో తెలిసిపోతోంది. మీరు ఎవర్ని చూసి నవ్వుతున్నారో కాని ప్రజలందరూ చూస్తున్నారు. శ్రీనివాస్ గారు ప్రజలు కరువుతో ఏడుస్తున్నారు. మనం ఇక్కడ నవ్వాల్సిన పని లేదు.
మ. 3.50

(అంతరాయం )

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. నా పర్సనల్ రిక్వెస్ట్ ఏమంటే, ఈ హౌజ్‌లో వివిధ పార్టీల వారు ఉంటారు. వారి వారి నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యల గురించి చెప్పుకొంటారు. మీ విప్ గార్కి సూచనను ఇవ్వండి. సభ సాఫీగా సాగుతోంది. సభ్యులు వారి వారి సమస్యలను చెప్పుకొంటున్నారు. ఆయన ప్రొవోకేట్ చేస్తున్నారు. మా పార్టీకి సంబంధించి ఇంకా మాట్లాడేవారు ఉన్నారు. మేము సభలో ఉండి సరిగా డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేయకుండా ఉంటే ప్రజలు చూస్తున్నారు. ఆయన అన్నెససరీగా ప్రొవొక్ చేస్తున్నారు. సుధీర్ఘమైన చర్చ జరుగుతుంటే వారు ఈ విధంగా మాట్లాడడం సబబుగా లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ టి.వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్):- అధ్యక్షా, మా జిల్లాలోని బూర్గం పహాడ్ నియోజకవర్గం లో ఎక్కువగా నదీ పరీవాహక ప్రాంతం ఉంది. అయినప్పటికీ, గోదావరి నదికి వరదలు వస్తే నష్టం ఎక్కువగా జరిగి ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తోంది. వర్షాలు లేకపోతే పంటలు పండించలేని పరిస్థితి ఉంది. మన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు దుమ్ముగూడెం ప్రాజక్టు సర్వే చేయించి ప్రజలకు ఉపయోగపడేట్లు చేయించాలి. ఈ ప్రాజక్టుని నిర్మిస్తే, నా నియోజకవర్గంలోని మణుగూరు, అశ్వాపురం, బూర్గంపహాడ్, నా నియోజకవర్గం ప్రక్కన ఉన్న కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ, సత్తుపల్లి తదితర గిరిజన ప్రాంతాల్లో వ్యవసాయం చేసుకోడానికి అవకాశం ఉంది. కాబట్టి ఈ ప్రాజక్టుని వెంటనే తీసుకోవాలి.

గోదావరి పరీవాహక ప్రాంతములో ఉన్న కుక్కనూరు, వెల్తేరుపాడు, మిగతా మండలాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ మంజూరు చేస్తే ఆ ప్రాంతాల ప్రజలకు సౌకర్యాన్ని కలుగజేసినట్లు అవుతుంది.

కిన్నెరసాని ప్రాజక్టు నా నియోజకవర్గంలో సగం ఉంది. ఆ నీటిని వ్యవసాయ పరంగా వాడుకోడానికి ప్రభుత్వం ఈ మధ్య ప్రకటన చేసింది. ఆ నీటిని వ్యవసాయ పరంగా మళ్లించగలిగితే మా బూర్గం పహాడ్ నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజలకు వ్యవసాయం చేసుకోడానికిఅవకాశం ఉంటుంది. తప్పనిసరిగా కిన్నెరసాని నీటిని ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు(బుగ్గారం):- అధ్యక్షా, కరువు కొన్ని మండలాల్లో ఉంది, కొన్ని మండలాల్లో లేదని కొంత మంది సభ్యులు చెపుతున్నారు. రాష్ట్రం మొత్తంలో కరువు ఉంది. కరువుని నివారించడానికి కొన్ని శాశ్వతమైన కార్యక్రమాలు చేస్తే తప్ప, వేరే గత్యంతరం లేదు. సప్లిమెంటరీ స్కీమ్స్, చెక్‌డ్యామ్స్‌ని తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఫుడ్ ఫర్ వర్క్ క్రింద బియ్యం ఉంది. అది సరైన విధంగా కూలీలకు అందేట్లు చేయాలని కోరుతున్నాను. రాష్ట్రం మొత్తం మీద కరువు ఉన్నది. విత్తనాలు చెడిపోయాయి, మెలకెత్తిన పంటకి నష్టం వాటిల్లింది. రాష్ట్రం మొత్తం పై కరువు ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ పి. రమేష్ కుమార్‌రెడ్డి (లక్కిరెడ్డిపల్లి):- అధ్యక్షా, కరువు పరిస్థితులను అధిగమించడానికి శాశ్వతంగా ఒక కార్యక్రమమైతేనేమి, తాత్కాలికంగా ఉపశమన నిమిత్తం చేయాల్సిన పనుల గురించి సభ్యులు చెప్పారు. వర్షాధారంగా పండించే భూమి విస్తీర్ణం ఎంత మేరకు తగ్గించగల్గుతామో అంత కరువుని ట్యాకిల్ చేయవచ్చు. ఇది కేవలం పట్టా భూములున్న రైతులను భాగస్వాములను చేసి చెట్లు పెంచేట్లు చేయాలి. వర్షాధార పంటలను వేసుకోవడం తగ్గిస్తూ, చెట్లు పెంచడం వల్ల లాభం ఉంటుందని తెలియజేస్తూ, ఈ కార్యక్రమం ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను. ఎక్కడ వీలైతే అక్కడ రైతులను భాగస్వాములను చేసి చెట్లు పెంచే కార్యక్రమాన్ని చేయాలి. డిపిఎపి లో చెట్లు పెంచుతున్నారు. నాన్ డి.పి.ఎ.పి. ప్రాంతాల్లో కూడా చేయాలి. రైతుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి జె. దుర్గాంబ(మాచెర్ల) :- అధ్యక్షా, గత మూడు సంవత్సరాలుగా మాచర్ల నియోజకవర్గంలో విపరీతమైన దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నాము. మా ప్రాంతం వర్షపాతంలోనూ, శీతోష్ణ స్థితిలోనూ, వర్షాభావ పరిస్థితుల్లోను, దుర్భిక్షాన్ని ఎదుర్కోవడంలోనూ రాయలసీమను పోలి ఉంది. కృష్ణా నది మా ప్రాంతం ప్రక్కనే ఉంది. దానిపై నాగార్జున సాగర్ డ్యామ్ కట్టారు. అయినప్పటికి మాకు త్రాగు, సాగు నీరు లేదు. మాది ఎగువ పల్నాడు కావడం వల్ల నీరు ఎక్కడం లేదు. అక్కడ జర్రి వాగు లిఫ్ట్ ఇరిగేషన్, వీరస్వామిగుడి వాగు స్కీమ్ రూ. 13 కోట్లతో సాంక్షన్ చేశారు. దీని పని పూర్తి కావస్తోంది. దీని ద్వారా 3,200 ఎకరాలకు సాగు నీటి కొరత తీరుతుంది. మా ప్రాంతంలో నీటి కొరత ఉంది. ప్రజలు ముఖ్యంగా చెరువులు, బోర్స్‌పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. దుర్గి మండలంలోని ఆత్మకూరు చెరువు 480 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉంది. 650 ఎకరాల ఆయకుట్ట దీని క్రింద ఉంది. పొలగూడు, కంచరగుంట గ్రామాల రైతులు ఇక్కడ ఆయిల్ ఇంజనుల ద్వారా నీటి పారుదల చేస్తుకొంటుంటారు. మిగతా ఐదు, ఆరు గ్రామాల వారు వ్యవసాయ భూముల్లో ఈ బోర్‌వెల్స్ ద్వారా చేస్తున్నందున ఈ చెరువు ఎండిపోకుండా ఉంటుంది. మాచర్ల, చంద్ర వంక నది ఈ చెరువు వల్ల జీవనదిగా ఉంటుంది. ఇది వంద సంవత్సరాల క్రితం నిర్మించారు. కాలక్రమేణా మేట వేయడం వల్ల అది పూడుకు పోయింది. రైతుల ఆర్థిక పరిస్థితి దిగజారడం వల్ల వారు కాంట్రిబ్యూషన్ ఇవ్వడానికి ముందుకు రాలేకపోతున్నారు. కాబట్టి ప్రభుత్వం ముందుకు వచ్చి ఈ చెరువు పూడిక తీత కార్యక్రమాన్ని చేస్తే ఆరు గ్రామాల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందిని తెలియజేస్తున్నాను.

శ్రీమతి హైమవతి దేవి, శోభ :- అధ్యక్షా, పెద్దలు బాబూరావు గారు చెప్పినట్లు గత మూడు సంవత్సరాలుగా విజయనగరం జిల్లా కరువు జిల్లాగా ప్రకటించబడుతోంది. మన గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వం నుండి ఫుడ్‌ఫర్ వర్క్ కార్యక్రమం రప్పించడం వల్ల చాలా వరకు వలసలు తగ్గిపోయాయి. విశాఖపట్టణం జిల్లాలో ఉన్న గిరిజన ప్రాంతాల్లో సన్న చిన్నకారు రైతులు ఉన్నారు. ఏజన్సి ప్రాంతములో చెక్ డ్యామ్స్ నిర్మాణం చేయుటకు ఆదేశాలు ఇచ్చి ముఖ్యమంత్రి గారు

భవిష్యత్తులో కరువుని రానీయకుండా ప్రయత్నం చేస్తున్నారు. ''నీరు – మీరు'' కార్యక్రమం లాంటివి చేస్తున్నారు. అదే విధంగా భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాలు ఎక్కువగా చేయాలని కోరుతున్నాను. వీటి వల్ల చాలా ఉపయోగం ఉంది. నా నియోజకవర్గంలో చూస్తే, సుమారు నాలుగు వేల ఎకరాలకు ఆయకట్టు వచ్చే చిలకలగడ్డ వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గురించి ఇన్‌వెస్టిగేషన్ గురించి ఆర్డరు చేశారు. చాలా సంతోషం. జిల్లాలో వెనుకబడిన ప్రాంతంగా ఉన్న లేపాడు మండలంకి సంబంధించి విజయరామ సాగర్ ప్రాజక్టుని రిజర్వాయరుగా మార్చడానికి ఇన్‌వెస్టిగేషన్‌కి ఆర్డరు వేశారు. అది పూర్తి అయింది. రైవాడ క్రింద నాలుగువేల ఎకరాల ఆయకట్టు ద్వారా అక్కడున్న చిన్న సన్నకారు రైతులకు లాభం కలిగేట్లుగా ముఖ్యమంత్రి గారు ప్రామిస్ చేశారు. భవిష్యత్తులో ఇరిగేషన్‌కి ఇంపార్టెన్స్ ఇస్తున్నారు, కాబట్టి ఈ కార్యక్రమాలకు ఫండ్స్ రిలీజ్ చేసి పూర్తి చేసి శాశ్వత కరువు నివారణ చర్యలు తీసుకోవాల్సినదిగా ముఖ్యమంత్రి గార్ని కోరుతున్నాము. '' నీరు – మీరు '' కార్యక్రమం కి ఎక్కువగా నిధులు మంజూరు చేసి చెరువులు మరింత బాగు పడడానికి ప్రయత్నం చేయాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వి.వరద రామారావు (తెర్లాం):– రాష్ట్రములో ఉన్న తీవ్ర కరువు పరిస్థితుల గురించి, దుర్భిక్ష పరిస్థితుల గురించి మనం చర్చించుకోవాల్సి రావడం దురదృష్టకరం. విజయనగరం జిల్లాలో మూడు సంవత్సరాల నుండి కరవు పరిస్థితి తీవ్రంగా ఉంది. అక్కడున్న ప్రజానీకానికి కనీసం త్రాగునీటి సమస్య నేటికి పరిష్కారం కాకుండా ఉందని మనవి చేస్తున్నాను.
సా.4.00

ఈ రోజు మా నియోజక వర్గంలో పిడబ్ల్యు స్కీమ్స్ కట్టినా అవి ఫంక్షన్ చేయడం లేదని ఎన్నో సార్లు డిడిఆర్‌సి దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ఉపయోగం లేకపోయింది. ఇక్కడ ఇచ్చిన రిపోర్ట్‌లో 329 పిడబ్ల్యు స్కీమ్స్ ఉన్నాయి. రెండు బ్రేక్ డౌన్ అయ్యాయి. ఒకటి రిపేర్ చేశారు. ఇది పూర్తిగా అసత్యం . 329 లో పని చేయనివి నా నియోజక వర్గంలో కనీసం 6 ఉన్నాయి. వాటికి సోర్స్ ఇవ్వక పోవడం వల్ల ఫంక్షన్ చేయడం లేదని మూడు సంవత్సరాలుగా ఎన్నో సార్లు మీ దృష్టికి తెచ్చినప్పటికీ ఇప్పటి వరకు వాటిని మరమ్మతు చేయలేదు. అదే విధంగా కొన్ని చోట్ల బోర్స్ పని చేయడం లేదు.

హరిజన పాలేరు, బోడంగి మండల హెడ్ క్వార్టర్స్, బెర్లాం మండల హెడ్ క్వార్టర్స్‌లో కూడా ఈ రోజు సోర్స్ లేవు. బోర్ వేయడం జరిగిందని, అందులో నీరు పడిందని చెప్పి ఆరు మాసాలయినప్పటికీ త్రాగు నీటి సమస్య పరిష్కారం చేయలేదు. అదే విధంగా రైతాంగానికి తోటపల్లి రిజర్వాయరును బాగు చేసేందుకు నిధులు ఇన్వెస్టు చేయాలని మేము ప్రభుత్వానికి చెప్పాము. వారు రెకమెండ్ చేస్తామన్నారు. తోటపల్లి రిజర్వాయరు బాగు చేసేందుకు రెకమెండ్ చేసినట్లయితే, దాని వల్ల తప్పకుండా అక్కడ ఉన్న ప్రజానీకానికి, రైతాంగానికి ఉపయోగకారి అవుతుంది. ఈ నాడు ఇక్కడ కరువు పరిస్థితి చాలా దుర్భరంగా ఉంది. కాబట్టి మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి తోటపల్లి రిజర్వాయరును శాంక్షన్ చేసి విజయనగరం రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కె. రేవతీపతిః– రెస్పెక్టెడ్‌ఛైర్మన్, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత మూడు సంవత్సరాలుగా మనం చూసినట్లయితే రాష్ట్రంలో వస్తే వరదలు, లేక పోతే కరువు అనే విధంగా కొట్టుమిట్టాడుతున్న పరిస్థితులు ఉన్నాయి.

గౌరవ ముఖ్యమంత్రి గారి సమర్థవంతమైన నాయకత్వంలో ఈ రోజు కరువు లేదా వరదల పరిస్థితులను చక్కగా టాకిల్ చేయడమే కాకుండా తగు విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. క్రితం సంవత్సరం ఆంధ్ర రాష్ట్రంలో పనికి ఆహార పథకం కింద తీసుకున్న 30.50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంతో ఈ రోజు ప్రజల వలసలను నివారించుకొనడం జరిగింది.

ఈ సంవత్సరం కూడా జూన్‌లో రావలసిన నైరుతి రుతు పవనాలు ఇప్పటికీ రాక వర్షాభావ పరిస్థితుల మూలంగా 941 మండలాలలో మళ్లీ కరువు పరిస్థితి ఏర్పడింది దానిని నివారించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ముఖ్యమంత్రి గారు తీసుకున్న చర్యలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా 60 లక్షల మంది సుమారు ఈ పాటికి ఉపాధి కలిగి ఉండాలి. ఈనాడు ఈ కరువు మూలంగా ఉపాధి కోల్పోయారు. కనుక ఈనాడు మనకు వచ్చిన నిధులతో మనం చేపట్టే కార్యక్రమాలు ముఖ్యంగా ఫీడర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్‌కు ప్రధానంగా ఖర్చు చేస్తే మనకు శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసున్నాను.

నీరు మీరు కార్యక్రమాలలో కొన్ని చెరువులను బాగుచేసుకోవడం జరిగింది వాటికి ఉన్న ఫీడర్ ఛానల్స్ చాలా ముఖ్యమైనవి. 1937 వ సంవత్సరంలో సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్ మనం తీసి పరిశీలన చేసి ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ ద్వారా సర్వే చేసి వాటిని రెనొవేట్ చేస్తే , మనం ఈ రోజు వర్షం పడితే క్యాచ్‌మెంట్ ద్వారా చెరువులు నిండే అవకాశం ఉంది. చెరువులకు ఉన్న ఫీడర్ ఛానల్స్ అన్నీ బాగు చేసుకుంటే బాగుంటుంది. అదే విధంగా ఈ రోజు చెరువుల మరమ్మతులు చేపడుతున్నాము. గత మూడు సంవత్సరాలుగా చెరువులు కనీస నీరు లేకుండా ఉన్నాయి. పూడుకు పోయిన చెరువులను గుర్తించి వాటికి ప్రాధాన్యం ఇచ్చే ఈ కార్యక్రమాలను చేపడితే , ఆ చెరువులలో నీరు చేరి గ్రౌండ్ వాటర్ లెవల్ పెరుగుతుంది. కరువు నివారణ చర్యలు చేపట్టడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది అని మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఈ రోజు రైతులకు సంబంధించిన విషయంలో వారికి లోన్స్ ఇచ్చే ప్రొసీజరును సింప్లిఫై చేయాల్సి ఉంది. సకాలంలో రైతులకు లోన్స్ అందజే సే విషయాలను పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఆల్టర్నేట్ క్రాప్స్‌ను వేసుకునే విషయంలో రైతులకు అవగాహన కలిగే విధంగా అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్స్ వారు సరైన శ్రద్ధ వహించాలి. రైతులకు పంటల విషయంలో అవగాహన సదస్సులు మనం చర్యలు చేపట్టినంత మేరకు ఏర్పాటు చేయడం లేదు. రైతు సదస్సులను ఏర్పాటు చేయడం, వారికి ఇచ్చే పనిముట్లు , విత్తనాలు నాణ్యమైనవిగా ఉండే విధంగాను ప్లస్ వాటిని సబ్సిడీ పద్ధతిలో సరఫరా చేసే విషయంలో ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను.

ఈ నాడు చేపట్టిన కార్యక్రమాలలో హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ ముఖ్యంగా ఏ ఏ ప్రాంతాలలో వరి పంటకు ప్రత్యామ్నాయ పంటలు వేస్తే బాగుంటుంది అన్న విషయాలను గురించి ఆలోచించవలసి ఉంది. అలాగే తక్కువ నీరు మరియు తక్కువ ఎరువుల ఖర్చుతో పంటలు వేసే విధంగా రైతులకు అవగాహన కల్పించవలసిందిగా మంత్రి గారికి మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (నల్లమడ):- అధ్యక్షా, రాష్ట్ర చరిత్రలో కనీ వినీ ఎరుగని విధంగా భయంకరమైన కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. చాలా మంది పేదలు తినడానికి తిండి, త్రాగడానికి నీరు లేక నానా అవస్థలు పడుతున్నారు. రాష్ట్రంలో తీవ్ర దుర్భి క్షం తాండవిస్తున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే కరువు రక్కసి కరాళ నృత్యం చేస్తున్నది. పల్లెలలో పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. హృదయ విదారకమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. దానికి ఒకరు బాధ్యులు అని నిందించి ఉపయోగం లేదు. ప్రకృతి వైపరీత్యాలు, రుతుపవనాల వైఫల్యం అందుకు కారణాలు. మనం ఎక్కడయినా పొరపాటు జరిగితే , మనకు ఏదైనా కష్టం వస్తే, నష్టం వస్తే, బాధ కలిగితే మనం వాటి నుండి దూరం చేయమని భగవంతుడిని సహాయం చేయమని కోరుకుంటాము. సాక్షాత్తు ఆ భగవంతుడే సహాయం చేయకపోతే, మనపై కినుక వహిస్తే మనం ఎవరికి

చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితులలో నేడు ప్రజలు విలవిలాడుతున్నారు. ఈ నాడు ఈ రాష్ట్రంలో ఏర్పడిన అసాధారణ పరిస్థితులను ఏ పార్టీ వారూ తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోకుండా ఈ కరువును జాతి విపత్తుగా భావించి పార్టీలకు అతీతంగా పని చేయాలి . విమర్శలు చేయకుండా తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను.

దక్షిణ భారత దేశంలో అనంతపురం జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం. అత్యంత వర్షాభావం గల ప్రాంతం . మా దగ్గర ఒక జోక్ చెబుతారు. ' ఎక్కడయినా పిల్లవాడు పుడితే కేర్ కేర్ అంటూ ఏడుస్తూ పుడతాడు. కానీ అనంతపు౯ం జిల్లాలో పుట్టిన పిల్లడు మాత్రం పుడుతూనే కరువు కరువు అంటూ అరుస్తూ, కేకలు పెడుతూ పుడతాడు 'అని. అనంతపురం జిల్లాలో ఉన్న తీవ్రమైన కరువు పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మన ముఖ్యమంత్రి గారు ఇక్కడ పంట నష్ట పరిహారాన్ని ఇవ్వడం జరిగింది. ఇంతకు ముందు కూడా గంజి కరువు, పెద్ద కరువు, డొక్కల కరువు అంటూ ఎన్నో కరువులు వచ్చాయి. కానీ గతంలో ఏ రోజూ, ఏ పాలకులూ ఏ ప్రభుత్వం కూడా ఒక్క పైసా కూడా దీనికి నష్టపరిహారం అంటూ ఇవ్వలేదు. కనీసం పంటకు కూడా నష్ట పరిహారం ఇవ్వలేదు. ఈనాడు ఈ ముఖ్యమంత్రి గారు మాత్రం పంటల నష్ట పరిహారంగా మొదటి పర్యాయం రూ. 42 కోట్లు, రెండవ పర్యాయం రూ. 55 కోట్లు, మూడవ సారి రూ. 63.75 కోట్లు ఇచ్చారు. అందుకుగాను వారికి మా జిల్లా తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదే విధంగా వేరుసెనగ విత్తనాలను కూడా గతంలో ఏ పాలకులూ మాకు ఇవ్వలేదు. ఈ ముఖ్యమంత్రి గారు మాత్రం మొదటి సారి 10 వేల క్వింటాల్స్ విత్తనాలను, తర్వాత ఒకసారి లక్షా పది వేల క్వింటాల్స్ విత్తనాలు, రెండవ సారి లక్షా 70 వేల క్వింటాల్స్ విత్తనాలను ఇచ్చారు. ఈ సంవత్సరం 2.55 లక్షల క్వింటాల్స్ విత్తనాలను సరఫరా చేస్తున్నారు.

గత శాసన సభ సమావేశాల సందర్భంలో మా అనంతపురం జిల్లా వేరుసెనగ పంటకు మొవ్వ తెగులు పడితే ముఖ్యమంత్రి గారు వెంటనే మమ్మల్ని అందరినీ శాసన సభలో పిలిచి ముందుగా మీ మీ జిల్లాకు వెళ్లండని చెప్పడమే కాకుండా ఆయన కూడా వచ్చి ఆ ప్రాంతాలను విజిట్ చేశారు.

కరువు వచ్చినపుడు గానీ, వరదలు వచ్చినపుడు గానీ ఈ ముఖ్యమంత్రి గారు స్పందించిన తీరు రాష్ట్ర చరిత్రలోనే ఇదివరలో ఎక్కడా ఇంతకు ముందు లేదని తెలియజేస్తున్నాను. ఆయన కరువు కాటకాలకు రూ. 383 కోట్ల ప్యాకేజీని ప్రకటించడం చాలా సంతోషదాయకం. వారికి మా జిల్లా ప్రజలందరి తరఫునా నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

రాష్ట్రంలో నేడు కరువు పరిస్థితి చాలా ప్రాంతాలలో ఉంది. అన్ని ప్రాంతాలలోనూ నీటి కొరతను ఎదుర్కొంటున్నారు. ప్రజలు నీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. అనంతపురంలో కరువు తీవ్రంగా ఉండటం మూలంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నీటి వనరులు లేని చోట్ల అదీ నీరు తక్కువగా వుండే నల్లమడ, కదిరి, గోరంట్లలో కరువు నివారణకు నీటి వనరుల నిమిత్తం ఎక్కువ నిధులను ఇవ్వాలని కోరుతున్నాను. డిపిఎపి క్రింద , నాబార్డ్ కింద దాదాపు రూ. 550 కోట్లు సాగు పథకం కింద అనంతపురం జిల్లాకు ప్రభుత్వం నిధులను ఇచ్చింది . అనంతపురం జిల్లాకు నీటి సోర్స్ చిత్రావతీ బ్యాలెన్సింగ్ రిజర్వాయరు. దానిని కనీసం ఒక మీటరు ఎత్తు కట్టినా మాకు తాగు నీటి పథకం పూర్తి అవుతుంది. కాబట్టి ముఖ్యమంత్రి గారు , పరిస్థితిని గుర్తించి త్వరలో పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. అందువల్ల ఈ ప్రాంతానికి తాత్కాలిక ప్రయోజనాలే కాకుండా శాశ్వత ప్రయోజనాలు కలుగుతాయి. కనుక దానిని పూర్తి చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

ఈ మధ్య కాలంలో కరువు మూలంగా ఈ ప్రాంతంలోని విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. కనుక ముఖ్యమంత్రి గారు వారికి ఫీజులలో రాయితీలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

సా.4.10

అనంతపురం జిల్లాను మిల్క్, సిల్క్ తప్ప కాపాడలేవని మిల్క్‌కు, సిల్క్‌కు కావలసిన ప్రత్యేకమైన కార్యక్రమాలు రూపొందించవలసిందిగా తెలియచేస్తున్నాను. ఈ పిఎఓ సిస్టమ్‌వల్ల రైతులకు కొద్దిగా ఇబ్బందికరంగా వుంది. కాబట్టి కలెక్టర్లకు, అధికారులకు ఆ కార్యక్రమాలు ఇస్తే తొందరగా జరుగుతాయి. ఇన్సూరెన్స్ కొన్ని మండలాలకు రాలేదు, కనీసం 10 కోట్ల రూపాయలు ఇస్తే ఇన్సూరెన్స్ రాని రైతులకు ఉపయోగపడుతుందని సభాముఖంగా తెలియచేస్తున్నాను. అనంతపురం జిల్లాకు ఎన్నో కోట్ల రూపాయలతో సహాయం చేసినటువంటి ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.అశోకగజపతిరాజు: అధ్యక్షా, చాలా క్లుప్తంగా చెబుతాను. దాని తరువాత అగ్రికల్చర్ మినిష్టర్‌గారు వ్యవసాయం సంగతి విషయాలు చెబుతారు, తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారిని మీరు విడిచి పెట్టలేరని తెలుసు. అంటే మీకు అందరికి కాస్త సంతృప్తికరంగా ఉంటుందనే విషయం కూడా నాకు తెలుసు. అధ్యక్షా, దురదృష్టవశాత్తు

(అంతరాయం)

అంటే కరువు అదృష్టం అని నేను అనుకోవడం లేదు

(సభలో నవ్వులు)

మైసూరారెడ్డిగారు అనుకుంటే నేను చెప్పలేను. దురదృష్టవశాత్తు పోయిన సంవత్సరం కూడా we had 995 affected Mandals. Now we have 941 Mandals. Against the State average of 256.3 mm. or rainfall, we have received 128.5 mm, a deviation of about 50%. Reservoir levels are very alarming. There has been a reduction in crop area by about 17%. Sown seeds also are showing systems of withering away. We are going to have a problem of fodder also for cattle. Cattle itself is going to be one type of problem. Then employment generation is going to be another type of problem. Then we have tremendous strain on drinking water.

Sir, last year we declared drought in August. Drought has till today not been declared in our State. But for the first time when monsoon itself is threatening, Union Agriculture Minister called Relief Ministers and Agriculture Ministers of all the affected States and had an interaction with them. So, probably for the first time Government of India has acted even before the drought when drought itself is threatening. ఒక అప్పుడు కరువు వస్తే ఆ కరువు సంవత్సరంలో బాధపడడం కరువు అంతా అయిపోయిన తరువాత ప్రభుత్వాలు ప్రకటించడాలు. Then in the second or third accounting year there used to be some work going on. It is coming closer and closer to real time, Sir. This is one thing very very encouraging.

In our State with regard to the drinking water, there is a definite improvement. Few days back we have debated on Neeru-Meeru issue. I need not go deep into it. But last year on 22.7.2001 seasonal bores reported in Panchayat Raj were 10781. This year, on 22.7.2002 seasonal bores reported were 4265. This is despite the deficit rainfall and 995 Mandals being declared drought last year. So, there has been an improvement and we have to continue to work in this direction. Permanent work on watershed itself has been there and that there are 7135 watersheds in our State covering 31.60 lakhs people. Besides this we have Vana Samrashana Samithis and we are restoring our degraded forest. So, lot of permanent work is being done besides irrigation projects. So, that is an encouraging trend.

Sir, the concern shown by all the members is very good because in the time of our people's needs this House is literally rising to the occasion and the Government is also rising to the occasion.

With regard to the insurance, Sir money on total claim amounting to Rs.87.23 crores is being released to the nodal banks and Anantapur district is likely to get an amount of Rs.42.89 crores, Cuddapah district Rs.15.95 crores, Nizamabad district Rs.8.85 crores and Srikakulam district Rs.4.85 crores. So, like this even the crop insurance claim is also getting activated. In the meet of the Ministers with the Union Minister this issue also received prominence. We have made a representation to the Union Minister, the details of which were given in my note about what we have requested the Government of India. We have requested for an assistance of an amount of Rs.100 crores on agriculture front, an amount of Rs.250 crores for rural drinking water, an amount of Rs.100 crores for urban drinking water supply and an amount of about Rs.61 crores for animal husbandry for growing fodder seed and transportation of fodder etc., We have also made a request for cash component through employment generation programme. We are closely watching the situation. We feel that in a week or so if we have rains, part of the situation can definitely be salvaged. So, we are working on that.

Sir, with regard to electricity, drought has put a strain on the hydro power generation also. That adds to the strain on the State also. So, this is one thing that we should keep in mind. We cannot afford to see that the system collapses because if it collapses we will face more serious problems than the troubles which we are already facing. Everyday we are seeing clouds and hoping that it would rain. But it has not yet happened the way we would like. In June we got good early rains, but coming to July we are in problems.

Sir, lot of suggestions have emerged and several members have spoken. I thank all those who have participated in the debate and given their valuable suggestions.

Thank you.

శ్రీ వడ్డే శోభనాదీశ్వరరావు:అధ్యక్షా, గౌరవ సభ్యులు అందరు కూడా ఈ నాడు రాష్ట్రం ఎదుర్కొంటున్న తీవ్రమైనటువంటి దుర్భిక్ష పరిస్థితులు గురించి ఆవేదన వ్యక్తం చేశారు ఆంధోళన వ్యక్తం చేశారు. దాదాపు 10 సంవత్సరాలు చూసుకొంటే ఈ సంవత్సరంతో సహా 7 సంవత్సరాలలో మన రాష్ట్రం డిగ్రీ ఆఫ్ డిఫరెన్సుతో డ్రౌట్ సిట్యువేషన్‌ని ఎదుర్కొంటు వచ్చింది.

సా.4.20

అలాగే శాశ్వత ప్రాతిపదికన, ఈ దుర్భిక్ష పరిస్థితులు తిరిగి తలెత్తకుండా నివారించడానికి తగు పద్ధతులు అవలంభించాలని కొంత మంది గౌరవ సభ్యులు చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకొనే ముఖ్యమంత్రి గారు నీరు-మీరు కార్యక్రమాన్ని తీసుకు వచ్చారని తెలియజేస్తున్నాను. ఇంకా మనం హార్నెస్ చేయాల్సిన మేజర్, మీడియం నదులు, ప్రాజక్టులు ఉన్నాయి. అవి టేకప్ చేసి పూర్తి చేసినా, 50 శాతం కంటే ఎక్కువ ఏరియా, వరుణ దేవుని కరుణా కటాక్ష వీక్షణాలపై ఆధారపడే పరిస్థితి ఉంది. ఆ ఏరియాల్లో వర్షాభావ పరిస్థితుల్ని ఎదుర్కోవాలంటే, "నీరు-మీరు" కార్యక్రమాన్ని కొన్ని సంవత్సరాలపాటు కొనసాగించి వర్షం పడినప్పుడు, నీటిని కన్‌సర్వ్ చేసుకోవడమే కాకుండా, అండర్ గ్రౌన్డ్ యాక్విఫోర్స్‌ని రీఛార్జ్ చేసుకొని చేయాలి. అటువంటి సూచనలు పాటిస్తే వనం కొంతవరకు ఒడ్డున పడడానికి ఆస్కారం ఉంటుంది. ఇది ఈ నీరు-మీరు కార్యక్రమం ఫేజ్ 5 లో కొనసాగిస్తున్నాము. రాబోయే మూడు, నాలుగు సంవత్సరాల్లో అదే స్థాయిలో చూసుకొంటూ, ముందుకు వెళితే, తప్పకుండా ముందుకు వెళ్లవచ్చనే విశ్వాసం నాకు ఉంది. అనంతపూర్ జిల్లా వర్షపాతాన్ని భారతదేశ వర్షపాతం అతి తక్కువతో పోలిస్తే

రెండవ స్థానములో ఉంది. అందువల్ల రాబోయే కాలంలో నీరు మీరు మరియు వాటర్‌షెడ్ కార్యక్రమాలను అధికంగా టేకప్ చేశాము. రీ ఫారెస్టేషన్‌కి ముఖ్యమంత్రి గారు ఎఫర్ట్స్ పెట్టడం వల్ల ఫారెస్ట్ ఏరియాని థిక్ ఫారెస్ట్ ఏరియాగా అభివృద్ధి చేశాము. అందువల్ల భవిష్యత్తులో గౌరవ సభ్యులు ఆశించిన విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగే అవకాశం ఉంది.

గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు గత సంవత్సరం ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమంలో 311/2 లక్షల టన్నుల బియ్యం వినియోగించుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకొని, భూమిలేని నిరుపేదలకు ఉపాధి కల్పించామని చెప్పారు. రైతాంగానికి, గ్రామీణ ప్రజానీకానికి ఉపయోగపడేటట్లు అనేక కార్య క్రమాలు చేపడుతున్నాము. చేలల్లోకి ఇన్‌పుట్స్‌ని తీసుకువెళ్లేందుకు చాలా చక్కని రహదారులను, కంకర రోడ్లతో వేసుకొని అభివృద్ధి చేసుకొన్నామని తెలియజేస్తున్నాను. చాలా చోట్ల పంట కాలువలు, మురుగు కాల్వలు, డ్రెయిన్స్, అప్ ల్యాండ్ డ్రెయిన్స్‌ని అభివృద్ధి చేయాలని చెప్పారు. చాలా డ్రెయిన్స్‌ని, అలాగే సప్లయి ఛానల్స్‌ని బాగు చేసుకున్నాము. చెయిన్ ఆఫ్ ట్యాంకులను చేసుకొన్నాము. వరుణదేవుడు కరుణించలేదు. ఏ మాత్రం వర్షం ఉన్నా ఈ పొలాలు ముంపుకి గురి కాకుండా, ఆ వర్షపు నీటిని చెరువుల్లో నింపుకొనే విధంగా బ్రహ్మాండముగా చేసుకొన్నాము. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ గ్రామీణ ప్రజానీకానికి, రైతాంగానికి మరింత ఉపయోగపడే పద్ధతిలో జరుగుతోందని తెలియజేస్తున్నాను. రెవెన్యూ మంత్రి గారు నేషనల్ ఇన్స్యూరెన్స్ పథకం గురించి చెప్పారు. వివిధ జిల్లాల్లో ఖరీఫ్ 2001వసంవత్సరంలో, రబీ 2001లో వచ్చిన నష్టపరిహారం గురించి చెప్పారు. మొన్న ఢిల్లీలో జరిగిన కేంద్ర వ్యవసాయ శాఖ సమావేశంలో ఈ ఇన్స్యూరెన్స్ విషయమై చెప్పాము. ఈ పంటల భీమా పథకం కొన్ని వాణిజ్య పంటలైన ప్రత్తి, మిరప వంటి వాటికి ప్రీమియమ్ ఎక్కువగా ఉంటోందని, చిన్న, సన్నకారు రైతాంగం బ్యాంకుల్లో ఋణాలు తెచ్చుకొని, వడ్డీ కట్టడానికి, ఇన్యూరెన్స్ ప్రిమియం చెల్లించడానికి ఇబ్బంది పడుతున్నారని వారికి తెలిపాము. రాష్ట్రంలోని సగానికి సగం మంది ప్రత్తి రైతులు లోన్స్ తీసుకోకుండా దూరంగా ఉంటున్నారని తెలిపారు. ఈ ఇన్స్యూరెన్స్ ప్రిమియం లెవల్ తగ్గించాలని కోరాము. డబ్ల్యు.టి.ఓ. పంటల బీమా పథకం క్రింద ఖర్చు చేసే డబ్బు గ్రీన్ బాక్స్‌లో ఎగ్జంప్షన్‌లో ఉంది. కాబట్టి, కేంద్ర ప్రభుత్వం మరీ సన్‌సెట్ పద్ధతి లో ఈ ఇన్స్యూరెన్స్ ప్రీమియం రైతులపై పెంచుతూపోతుంటే బాగాలేదని తెలిపాము. సెల్ఫ్ సస్టేనింగ్‌లో వెళ్లే ఆలోచనలో తప్పులేదని చెపుతున్నాను. అభివృద్ధి చెందిన దేశాల్లో పెద్దఎత్తున ఇన్స్యూరెన్స్ స్కీమ్‌లకు, నేషనల్ గవర్నమెంట్స్ సబ్సిడీ ఇస్తుండడం,భారతదేశంలో సబ్సిడీ ఇవ్వకపోవడం జరుగుతోంది. సబ్సిడీని ఇవ్వాలని, రైతులకు తక్కువ ప్రీమియంతో ఇన్స్యూరెన్స్ పథకం ఉండాలని చెప్పాము. న్యాచురల్ కలామెటీస్ సంభవించినప్పుడు ప్రభుత్వ పక్షంగా కొంత రిలీఫ్ ఇస్తున్నాము. వాస్తవంగా చెప్పాలంటే అది నిజమైన రిలీఫ్ కాదు. అక్కడ జరిగిన నష్టంకి సరి సమానంగా కాంపెన్‌సేట్ చేయడం లేదు. రైతులు తిరిగి విత్తనాలు, ఎరువులు కొనుక్కోడానికే అవి సరిపోతున్నాయి. నష్టం పూర్తిగా పూడ్చడం లేదు. సరైన పద్ధతిలో ఆదుకొనేది కేవలం పంటల బీమా పథకం మాత్రమే. ఈ ఇన్స్యూరెన్స్ గురించి సరైన అవగాహన కల్పించాలి.

ప్రభుత్వం వ్యవసాయానికి సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని గౌరవ సభ్యులు ఒకరు చెప్పారు. అది పొరపాటు అవగాహన అని తెలియజేస్తున్నాను. **" స్వర్ణాంధ్ర ప్రదేశ్ "** సాధించాలంటే, తప్పనిసరిగా, **విజన్ 2020** గోల్ సాధించాలంటే, అగ్రికల్చర్, హార్టీకల్చర్, డెయిరీ, పౌల్ట్రీ, ఆగ్రో ఇండస్ట్రీస్ ని గ్రోత్ ఇంజన్స్‌గా ప్రభుత్వం గుర్తించింది. వీటి అభివృద్ధికి కావాల్సిన అన్ని చర్యలను తీసుకొంటున్నాము. ముఖ్యమంత్రి గారు అనేక పర్యాయాలు చెపుతూ వచ్చారు. నూటికి 60 మంది వ్యవసాయాన్నే జీవనాధారంగా చేసుకొని బ్రతుకుతున్నారు. వ్యవసాయాన్ని ఉపేక్ష, నిర్లక్ష్యం చేయడం అన్నది జరగదు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కోట్లాది రైతుల ఆదాయం పెరిగి, వారి కొనుగోలు శక్తి పెరిగినప్పుడు, పారిశ్రామిక రంగం గానీ, పెరిఫెరీ సెక్టర్ గానీ అభివృద్ధి అవుతాయి. తప్పకుండా వ్యవసాయాభివృద్ధికి ఈ ప్రభుత్వం నిర్విరామ కృషి సలుపుతోంది. అవసరమైన సీడ్స్ ఉన్నాయి. వాటిని పొసెషన్ చేయడం జరుగుతోంది. వర్షాలు పడక ముందే మా శాఖ ప్లాన్ చేసి పొసెషన్ చేయడం జరిగింది. చాలా హోప్‌ఫుల్‌గా మొదలుపెట్టాము. 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు చెదురుమొదురుగా వర్షాలు పడ్డాయి. దాని వల్ల, సోయింగ్స్ చేసిన చోట క్రాప్స్ వీడింగ్ అయ్యే పరిస్థితి వచ్చింది. ఆ పరిస్థితుల్లో కాంటిన్‌జన్సీ ప్లాన్ నిమిత్తం ఆలోచన చేశాము. వేరు వేరు జిల్లాల్లో

అక్కడున్న పరిస్థితుల్లో వరి పంట ఆలస్యమైతే ఏమీ చేయలేము. వర్షాలు పడని పరిస్థితులు ఉంటే ఏమి చేయాలి, ఆలస్యమైతే ఏమి చేయాలా అని ఆలోచిస్తున్నాము. ఐ.డి. క్రాప్స్ విషయంలొ ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్లాన్ ఇచ్చారు. దానిని దృష్టిలో పెట్టుకొని, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారి ఆధ్వర్యములో అన్ని జిల్లాల్లో చేపట్టాల్సిన పంటలు, వాటి విస్తీర్ణం, వాటికి కావాల్సిన విత్తనాలు తదితరాలను సమగ్రంగా పంపించడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకొని కాంటిన్‌జన్సీ ప్లాన్ తయారుచేశాము. సీడ్ సబ్సిడీ 50 శాతం పైన ఇచ్చాము. దాదాపు 19లక్షల 70వేల హెక్టార్లలో కాంటిన్‌జన్సీ ప్లాన్ ప్రకారం 7లక్షల58వేల క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేయడానికి రూ.60 కోట్లు అవసరమౌతాయని అంచనా వేశాము. రూ. 40 కోట్ల ఖర్చు వరి ధాన్యానికి వస్తుంది. సజ్జ, అపరాలు, ఆయిల్ సీడ్ క్రాప్స్‌కి కావాల్సి వస్తాయి. అంతేకాకుండా, నేను ఈ కాంటిన్జన్సీ ప్లాన్‌ని అమలు చేయాలంటే, పెద్దఎత్తున రైతుల దృష్టికి ఈ ప్లాన్‌ని తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది. దానికి, అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటిలు, ఫార్మర్స్‌కి ట్రెయినింగ్ సెంటర్స్‌లో, పెద్ద ఎత్తున ట్రెయినింగ్ ప్రోగ్రామ్ పెట్టి, అవేర్‌నెస్ తీసుకువచ్చి ఏఏ పంటలు వేసుకొంటే బాగుంటాయో తెలియజెప్పి చేయడానికి పది కోట్ల రూపాయలు కావాలి. అది మా ప్లాన్‌లో ఆలోచిస్తున్నామని తెలియజేస్తున్నాను. సాధారణముగా వర్షాభావ పరిస్థితులు ఎక్కడైతే ఉన్నాయో, ప్లాంట్స్ సరిగా ఎదగవో, ఇన్‌సెక్ట్స్‌కి, పెస్ట్స్‌కి గురయ్యే పరిస్థితి ఎక్కడైతే ఉందో అటువంటి పరిస్థితుల్లో చీడపీడల నివారణకు, దిగుబడిని పెంచడానికి రూ.15 కోట్లతో, ఇన్‌సెక్టిసైడ్, పెస్టిసైడ్‌కి ఒక హెక్టారుకి రూ.500లు మించకుండా సబ్సిడీతో అందించే విధంగా ఒక కార్యక్రమానికి అయ్యే ఖర్చుని అంచనా వేశాము.

సా.4.30

ఇక చెరువుల క్రింద ఎక్కడయితే వ్యవసాయం ఎక్కువగా సాగుతుందో ఆ ప్రాంతాలో అంటే ఎక్కువగా నార్త్ కోస్టల్ ఏరియాస్‌లోనూ, ఇంకా సాగర్ కెనాల్స్ క్రింద తదితర క్యాచ్‌మెంట్ ఏరియాస్‌లో ఎక్కువగా వరి పంట పండిస్తున్న చోట డైరెక్ట్ సోయింగ్ చేసుకొని టైమ్ గ్యాప్‌ను కవరప్ చేసుకునేవిధంగా చర్యలు తీసుకోవాలనే ఆలోచన చేయడం జరిగింది. అట్లాగే డైరెక్ట్ సోయింగ్ చేసుకునే చోట పంట దిగుబడిని కలుపుమొక్కలు దెబ్బతీసే ప్రమాదముంది కాబట్టి దానిని నివారించడానికి వి.డి.సైడ్స్ అప్లై చేయడానికి కూడా తగిన ఆలోచన చేయడం జరిగింది. ఇక పశువుల మేత గురించి కూడా కొందరు గౌ.సభ్యులు ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. ఫాడర్ సప్లై గురించి కాని, ఫాడర్‌కు సంబంధించిన సీడ్ సప్లై గురించి కాని తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను. ఒక వేళ ఈ రెండింటికి అవకాశం లేని చోట్ల పశువుల మేత కోసం అవసర మవుతాయన్న ఉద్దేశంతో ఆ పరిస్థితులను అధిగమించడానికి రు.60 కోట్లను ప్రతిపాదించడం జరిగింది. ఇక కొంతమంది గౌ.సభ్యులు సోయింగ్ చేయడానికి అవసరవమైనసీడ్‌కు కొరత వుందని సప్లై చేస్తున్న సీడ్ వల్ల కూడా పంటలు దెబ్బ తింటున్నాయని కూడా వారు చెప్పడం జరిగింది. ప్రస్తుతం దేశంలోని పన్నెండు రాష్ట్రాలలో వర్ష్యాభావ పరిస్థితులున్నాయి. ఈ పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వం కంటింజెన్సీ ప్లాన్‌ను అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకుంది. ఇక సీడ్ సప్లై గురించి కూడా సర్టిఫైడ్ సీడ్స్ మాత్రమే సబ్సిడీకి అర్హత కలిగినదని కాకుండా ట్రూత్‌ఫుల్‌లేబుల్ సీడ్స్ కూడా సబ్సిడీకి అర్హమైనవని కేంద్ర మంత్రి గారు చెప్పడం జరిగింది. గౌ.సభ్యులు పాపారావు గారన్నట్లు ఇది నేను చెప్పడం కాదు. ట్రూత్‌ఫుల్ లేబుల్ సీడ్స్ కూడా సబ్సిడీకి అర్హమైనవని సెంట్రల్ మినిస్టర్ గారే ప్రకటించడం జరిగింది. వీటన్నిటికీ స్మాల్, మార్జినల్ ఫార్మర్స్ అని కాకుండా అందరు రైతులూ ఎలిజిబుల్ అని కూడా ప్రకటించడం జరిగింది. ఇక గత సంవత్సరం సప్లై చేసిన సీడ్స్ నాణ్యత గురించి కొంతమంది గౌ.సభ్యులు కొన్ని అంశాలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కొన్ని విషయాలు నేను వారి దృష్టికి తీసుకువస్తున్నాను. 2001–02 లో 8,29,200 క్వింటాళ్ల పంట విస్తీర్ణానికి సంబంధించి ప్యాడీ విత్తనాలు సప్లై చేయగా అందులో 483.25 క్వింటాళ్ల విస్తీర్ణానికి సంబంధించి మాత్రమే కంప్లైయింట్స్ రావడం జరిగింది. అంటే సప్లై చేసిన దానిలో 0.058 శాతం మాత్రమే కంప్లైయింట్స్ వచ్చాయి. ఇక మెయిజ్‌కు సంబంధించి 46,863 క్వింటాల్స్ సప్లై చేయగా అందులో 33.60 క్వింటాళ్లకు మాత్రమే అంటే 0.007 శాతం కంప్లైయింట్స్ వచ్చాయి. అదేవిధంగా ఆముదాలకు సంబంధించి 10,107 క్వింటాళ్లకు గాను కేవలం 14 క్వింటాళ్లపై మాత్రమే అంటే 0.001 శాతం కంప్లైయింట్స్ వచ్చాయి. ఇక సన్‌ఫ్లవర్ 10,450 క్వింటాళ్లపై 84.74

క్వింటాళ్లకు మాత్రమే అనగా 0.81 శాతం కంప్లెయింట్స్ వచ్చాయి. ఇక చిల్లీస్‌కు సంబంధించి దాదాపు 2.35 లక్షల హెక్టార్లలో పంట వేయగా అందులో కేవలం 63 హెక్టార్ల పంటకు మాత్రమే కంప్లెయింట్స్ వచ్చాయి. కాటన్‌కు సంబంధించి 8.40 లక్షల హెక్టార్లకు గాను 1940 హెక్టార్లకు మాత్రమే అనగా 0.23 పర్సెంట్ మాత్రమే కంప్లెయింట్స్ వచ్చాయి........

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు జర్మినేషన్ గురించి చెబుతున్నారా? అంటే జెర్మినేషన్ గురించి చెబుతూఅల్టిమేట్‌గా క్వాలిటీ ఆఫ్ ప్రొడక్షన్ అంటే దిగుబడి కూడా బాగా వచ్చిందని చెబుతున్నారా? మార్కెట్లో టెండర్ల ద్వారా ప్రొక్యూర్ చేసిన సీడ్స్‌కు ఖచ్చితంగా జెర్మినేషన్ వస్తుంది.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావుః జెర్మినేషన్ ఆర్ జనటిక్ ఇంప్యూరిటీ ఏదైనా సరే.... అధ్యక్షా, ఒక జనరల్ ఫీలింగ్ ఏమిటంటే.... మార్కెట్లో దొరికేవన్నీ నాసి రకం విత్తనాలు అన్న అభిప్రాయాలు చాలామంది వ్యక్తం చేశారు. కాని ఆ అభిప్రాయం వాస్తవానికి చాలా దూరమని మనవి చేస్తున్నాను. అంటే మేము సప్లై చేసినవి నూటికి నూరు శాతం చాలా గొప్పవని నేను చెప్పబోవడం లేదు. కాని నాసిరకం విత్తనాలు సప్లై చేశారన్న ప్రచారం చేయడం మంచిది కాదని అది కేవలం తప్పు అభిప్రాయమని నేను మనవిచేస్తున్నాను. ఇక అనంతపురం జిల్లాకు సంబంధించి గత సంవత్సరం క్రాప్ ఇన్సూరెన్స్ మాత్రమే కాకుండా దాదాపు రు.63.75 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రైతాంగ ప్రయోజనాలు కాపాడడం కోసం ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. ముఖ్యంగా.... ఇక నేను ఎక్కువ సమయం తీసుకోదలచుకో లేదు. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు కూడా ఈ వర్షాభావ పరిస్థితులపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించవలసివున్నది. కాబట్టి నేను క్లుప్తంగా వివరిస్తాను. ఈ కంటింజెన్సీ ప్లాన్ అనేది వేర్వేరు జిల్లాలలో ఆయా పరిస్థితులను బట్టి వేర్వేరు పద్ధతుల్లో అమలు చేయవలసివుంటుంది. ఎందుకంటే వర్షాభావ పరిస్థితి ఈ నాడున్న విధంగా రేపు ఉండకపోవచ్చు. ఆ తరువాత మారిపోవచ్చు. ఈ రోజు డ్రై స్పెల్‌గా వున్నది రేపు అశాజనకంగా వుండవచ్చు. ఏదియేమైనా ఈ నెలాఖరు నాటికి కాని నెలాఖరు తరువాత కాని మంచి వర్షాలు వస్తాయన్న ఆశాభావంతో ప్రభుత్వం వుంది. ఆ విధమైన ఆశాభావంతోనే వర్షాలు వచ్చిన తరువాత రైతులకు పంటలు వేసుకోవడానికి వీలుగా సబ్సిడీ మీద సీడ్స్‌ను అందించడానికి అవసరమైన చర్యలు కూడా తీసుకుంటున్నది.ఒకవేళ వర్షాలు రావడం కాస్త ఆలస్యంగా జరిగినా పంటల దిగుబడి కాస్త తగ్గవచ్చునేమో కాని వర్షాలు బాగానే వస్తాయన్న ఆశాభావంతో వున్నాము. తప్పనిసరిగా మన గౌ.ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో రైతాంగ ప్రయోజనాలు కాపాడడం కోసం అవసరమైన అన్ని చర్యలనూ తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, రైతులు, విత్తనాలు, కంటింజెన్సీ ప్లాన్... ఇవీ ప్రస్తుతం మన ముందున్న ముఖ్యమైన సమస్యలు. ఈ రోజు రైతులకు సరఫరా చేస్తున్న విత్తనాలు జెర్మినేషన్ వున్నాయని చెబుతున్నారు. ఈవిధంగా టెండర్ల ద్వారా మార్కెట్లో కొన్నవిత్తనాల వల్ల పంట దిగుబడి సరిగావుండనట్లయితే మీరు రైతులకు కాంపెన్జేషన్ ఇస్తారా? ఈ రోజు విత్తనాలు బాగున్నాయని మనమే చెప్పి రేపు పంట దిగుబడి సరిగా రాకపోయినట్లయితే వర్షాలు సరిగా రాలేదు కాబట్టి పంట దిగుబడి తగ్గిపోయిందని చెప్పి తప్పించుకునేవిధంగా మీరుముందే ప్లాన్ చేసి సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ను భుజాన వేసుకుని మోసే ప్రయత్నాలు చేస్తున్నారా? ఈ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వాళ్లు నాసిరకం విత్తనాలు కొనుగోలు చేసి అవి రైతులకు అంటగట్టి వాళ్లను మోసం చేస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా ఖచ్చితంగా చెప్పండి. వర్షాలు లేట్‌గా కురవడం వల్ల ఈ తక్కువ సమయంలో రైతులకు పంటలు చేతికొచ్చేవిధంగా వారు ఏ పంటలు వేసుకోవాలి, ఏ జాగ్రతలు తీసుకోవాలి ఇలాంటి విషయాలపై వాళ్లను సక్రమంగా ఎడ్యుకేట్ చేయవలసిన అవసరముంది. ఇలాంటి వాటిపై రైతులను ఎడ్యుకేట్ చేయాలంటే ఆ బాధ్యత వహించవలసిన అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్లను ముందుగా ప్రభుత్వం ఎడ్యుకేట్ చేయాలి. అలాంటి వాటికి సంబంధించి ప్రభుత్వం తగినవిధంగా ప్లాన్ చేసుకుందా?

సా. 4.40

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావుః అధ్యక్షా, ఇందులో మీకు ఇచ్చిన నోట్‌లో కూడా ఉంది. వ్యవసాయానికి సంబంధించి 13 లక్షల హెక్టార్స్‌లో ధాన్యానికి 58 వేల క్వింటాల్స్ సీడ్ అవసరం ఉంటుంది. దానికి రు. 39.48 కోట్లు సబ్సిడీ కావాల్సి వస్తుందని అంచనా. ఇతర పంటలకు రు. 60 కోట్లు కావాలని చెప్పడం జరిగింది. వేరు వేరుగా అన్ని పంటలకు వివరంగా ప్లాన్ తయారు చేశాము. గోధుమ, రాగులు, జొన్నలు, మొక్కజొన్న, వేరుశెనగ , రెడ్ గ్రామ్, గ్రీన్‌గ్రామ్, బ్లాక్‌గ్రామ్, సన్ ఫ్లవర్ అన్ని పంటలకు తయారు చేశాము. ఇందాక సభ్యులు చెప్పారు. ఎం.వో.యులు ఉండబట్టే రాష్ట్రంలో ఈ మాత్రమయినా రైతులకు సహాయం చెయ్యగలిగాము. సీడ్ యాక్ట్ సెంట్రల్ గవర్నమెంట్‌ది. దానిని మార్చాలి. ఇంకా పదును చెయ్యాలని సంట్రల్ గవర్నమెంట్‌ని కోరాము. పార్లమెంట్‌లో బిల్లు పెట్టారు. యాక్ట్ ఇంకా రావాలి. ఒకే కోణంలో ఆలోచించడం మంచిది కాదు. కరెక్ట్ కాదు. జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో కమిటీలున్నాయి. కొన్ని కోట్ల రూపాయలు కాంపెన్‌సేషన్‌గా ఇప్పించడం జరిగింది. వరంగల్ జిల్లాలో రు. 2 కోట్లు ఎక్సెల్ కంపెనీతో ఎక్సెల్ సీడ్ గురించి ఇప్పించాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అడిగింది వేరు, చెప్పేది వేరు.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావుః అడిగిన దానికే చెబుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః గవర్నమెంట్‌కు సంబంధించి సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా రైతులు నష్టపోయారని ఎం.డికి వ్యతిరేకంగా రెజల్యూషన్ పాస్ చేశారు. సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎక్కడయినా పే చేశారా?

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావుః ఎ.పి. సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కూడా మిగతా ప్రైవేట్ కంపెనీల మాదిరిగా కంపల్సరీగా ఇవ్వవలసిందే. దానికి మినహాయింపు లేదు. చాలా సందర్భాలలో ఇచ్చారు. నేను వివరాలు ఇస్తాను. ఆ సమాచారం సభ్యులకు పంపుతాను. జర్మినేషన్‌లో తప్పు ఉంటే సీడ్ రీప్లేస్‌మెంట్ , కొంత వరకూ కల్టివేషన్ కాస్ట్ కూడా ఇస్తాము. అట్లాగే ఇంప్యూరిటీ ఉంటే, ఈల్డ్ లాస్ ఉంటే దానికి కూడా కాంపెన్‌సేషన్ ఇవ్వడానికి నిర్ణయం జరుగుతున్నది. ఇంకా కొన్ని డెఫిషియన్సీస్ ఉన్నాయని అనుభవం మీద తెలిసింది. 2001 నుంచీ అంటే 1 సంవత్సరం అయింది. 2001 ఖరీఫ్ సీజన్ నుంచీ అమలులో ఉంది. అంతకు ముందు కన్జ్యూమర్ ఫోరమ్‌కు పోవాలి తప్ప వేరే మార్గం లేదు. గవర్నమెంట్ ప్రెషరైజ్ చేసి రైతులకు సహాయం చెయ్యాలని చేశాము. దీనిలో డెఫిషియెన్సీకవర్ చేసి, ఎక్కువ సెక్యూరిటీ డిపాజిట్ చేయడం కానీ బ్యాంక్ గ్యారంటీ ఇవ్వడం పెట్టాలి. అట్లాగే ప్రైవేట్ కంపెనీలతోకూడా చర్చించి, హైబ్రీడ్ సీడ్ కంపల్సరీగా యూనివర్సిటీకి పంపి, టెస్ట్ చేయించి, వారు శాటిస్‌ఫై అయిన తరువాతే మార్కెట్‌కు పంపాలి అని చెప్పాము. ఈ సంవత్సరం మళ్లీ వ్యవసాయ శాఖ కార్యదర్శిగారు, కమీషనర్‌గారు కూడా అసోసియేషన్స్‌తో మాట్లాడారు. ఏ విధంగానూ రైతులను ప్రొటెక్ట్ చెయ్యడంలో కాంప్రమైజ్ కావడం జరగదు. వారికి ఇంపార్టెన్స్ ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. వెంకటరమణా రెడ్డి(మెట్‌పల్లి)ః షుగర్‌కేన్ గ్రోయెర్స్ గురించి ఒక్క మాట చెప్పలేదు.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇంతకు ముందు ఇద్దరు మంత్రులు చెప్పారు. ఆ పాయింట్స్‌కు పోకుండా ఒకసారి మనం డేటా చూస్తే, రిజర్వాయర్స్ ఇప్పటికి కూడా చాలా భయంకరంగా ఉన్నాయి. కృష్ణా బేసిన్‌లో ఆల్‌మట్టికి ప్రస్తుతం 355 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. మిగతావి చూస్తే, పోయిన సంవత్సరానికీ, ఈ సంవత్సరానికీ గోదావరి తప్ప ఎస్.ఆర్.ఎస్‌పి కాకుండా దాని క్రింద కొంత వాటర్ ఫ్లో అవుతోంది అంటే బ్యారేజ్‌కి వాటర్ వస్తుంది తప్ప పైన రాలేదు. గత సంవత్సరానికీ ఈ

సంవత్సరానికి కంపేర్ చేస్తే, ఒక వైపున రెయిన్ ఫాల్ చాలా వరకూ ఆశాజనకంగా లేదు. 52 శాతం తక్కువ ఉంది. నిన్నా, ఈ రోజు కొంత వర్షం వచ్చినా, స్కాటర్డ్‌గా పడడం వల్ల కొంత ఇంప్రూవ్ అయింది. రాబోయే రోజులలో ఏ విధంగా ఉంటుందో తెలియని పరిస్థితి. ఒక వైపున రెయిన్ ఫాల్ చాలా తక్కువగా ఉంది. మరొక వైపు గత సంవత్సరం కంటే రిజర్వాయర్స్ అన్నిటిలో కూడా నీటిమట్టం తగ్గింది. పోయిన సంవత్సరం ఇదే సీజన్‌లో కరవు భయంకరంగా ఉంది. వర్షాలు ముందు బాగా వచ్చి, మధ్యలో లాంగ్ డ్రైస్పెల్ వచ్చి, మెట్ట ప్రాంతాలు దెబ్బతిన్నాయి. రిజర్వాయర్స్‌లో వాటర్ వల్ల కొంత వరకూ పంటలు వేశాము. పోయిన సంవత్సరం కంటే ఈ సారి రిజర్వాయర్‌లో నీరు తగ్గింది. శ్రీశైలంలో పోయిన సంవత్సరం 53 టి.ఎం.సి ఉంటే ఇప్పుడు 37 టి.ఎం.సి ఉంది. నాగార్జునసాగర్‌లో అప్పుడు 184 టి.ఎం.సి ఉంటే ఇప్పుడు 193 ఉంది. సింగూర్‌లో తక్కువ ఉంది. నిజాంసాగర్ అయితే చాలా తక్కువ ఉంది. శ్రీరాంసాగర్‌లో మాత్రం కొంత వర్షం పడి 20 టి.ఎం.సి వచ్చింది. సోమశిల, కందలేరులో లాస్ట్ ఇయర్ లేట్‌గా వర్షం పడడం వల్ల కొంత వచ్చింది. తుంగభద్రలో చాలా బాధాకరంగా ఉంది. కృష్ణా బేసిన్‌లో ఇన్‌ఫ్లో చాలా తక్కువగా ఉంది. గోదావరిలో చత్తీస్‌ఘడ్‌లో వర్షం పడడం వల్ల కొంత ఇన్‌ఫ్లో పెరిగింది తప్ప మరొక రకంగా కాదు. రాష్ట్రంలో అన్ని మండలాల పరిస్థితి భయంకరంగా ఉంది. కొన్ని చోట్ల నార్మల్‌గా పడినా, సఫిషియెంట్‌గా రాలేదు. అదే విధంగా 23 జిల్లాలు చూస్తే, 20 శాతం నుండి 59 శాతం వరకూ డెఫిసిట్ ఉంది. ఆ రకంగా 13 జిల్లాలున్నాయి. 60 శాతం నుండీ 99 శాతం వరకూ 7 జిల్లాలున్నాయి. నార్మల్ వచ్చి 19 ప్లస్ కానీ 19 మైనస్ కానీ పర్సంటేజ్ చూస్తే, దానిలో 3 జిల్లాలున్నాయి. ఆ విధంగా శ్రీకాకుళం, విజయనగరం, హైదరాబాద్‌లలోనార్మల్ ఉంది తప్ప రాష్ట్రమంతా డెఫిసిట్ కానీ స్కేర్సిటీ కానీ ఉంది. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా చూస్తే, 1997 నుంచీ 1998 వరకూ కరవు 11.9 శాతం మైనస్ ఉంది. 1998-1999లో 21.8 శాతం ప్లస్ వచ్చింది. మళ్లీ 1999-2000లో 16.6 శాతం మైనస్ వచ్చింది. 2000-01లో 1.5 శాతం మైనస్ వచ్చింది. 2001-02లో మైనస్ 7 శాతం వచ్చింది. 1997-98 నుంచీ 5 సంవత్సరాలు చూస్తే, నాలుగు సార్లు డెఫిసిట్ వచ్చింది. ఒకసారి మాత్రం సర్‌ప్లస్ వచ్చింది. ఈ సంవత్సరం ఈ రోజు వరకూ 49 శాతం డెఫిసిట్ ఉంది. ఆ విధంగా చూస్తే, 1997-98లో 929 మండలాలలో డ్రౌట్ డిక్లేర్ చేశారు. 1998-99లో అన్ని మండలాలు బాగా ఉన్నాయి. 1999-2000లో 689 మండలాలలో డ్రౌట్ ఉంది. 2000-01లో 142 మండలాలలో డ్రౌట్ వచ్చింది. 2001-02లో 995 మండలాలలో డ్రౌట్ వచ్చింది. ఇప్పటి వరకూ 941 మండలాలలో డ్రౌట్ ఉంది. ఎక్స్‌టర్నల్ ఎకానమీ చూస్తే 1997-98లో 111 లక్షల హెక్టార్లలో పంటలు వేయాల్సి ఉంటే 95.21 లక్షల హెక్టార్లలో పెట్టాము. 2000-01లో 95.21 లక్షల హెక్టార్లలో పెట్టాము. రెండు సంవత్సరాలు ఎకానమీ మెరుగయి గ్రోత్ రేట్ కానీ పెర్‌క్యాపిటా ఇన్‌కం కానీ పెరిగాయి. ఆ రెండు సంవత్సరాలు తప్ప మిగతా సంవత్సరాలలో అధికంగా దెబ్బతిన్నాము. గ్రోత్ పేరా మీటర్స్‌లో కానీ మిగతా వాటిలో కానీ కొంత దెబ్బతిన్నాము. ఈ రోజున మన రాష్ట్రంలో ప్రధానంగా వ్యవసాయం ఉంది. అది లేకపోతే మనకు ప్రగతి లేదు. ఆ విధంగా కూడా దెబ్బతిన్నాము. లేకపోతే ఇప్పటికి మనం సాధించిన ప్రగతి లో జి.ఎస్.డి.పి గ్రోత్ రేట్ ఇంకా బాగా ఉండేది. అందుకే ఈ సంవత్సరం కంపేర్ చేసుకుంటే, ఇంతకు ముందు చెప్పాను. కొన్ని పరిస్థితుల వల్ల పోయిన సంవత్సరం కంటే కొంత ఎక్కువగా పంట పెట్టినా కానీ మధ్యలో ఎండిపోయింది. ఈ రోజు మొత్తం రాష్ట్రంలో 81.80 లక్షల హెక్టార్లలో పంటలు పెట్టాలి. 75.12 లక్షల హెక్టార్లలో గత సంవత్సరం పెట్టాలి.

సా.4.50

గత సంవత్సరం 25 లక్షల హెక్టార్లలో పెట్టాము. ఒక లక్ష హెక్టార్లలో ఎక్కువగా పంట పెట్టామని అనుకున్నాము కాని, లాస్ట్ ఇయర్ చాలా వరకు పెట్టాము కాని ఎండిపోవడం జరిగింది. ఆ విధంగా దెబ్బతిన్నాము. ఈ మధ్య పడ్డ వర్షాల వల్ల దిగుబడి కొద్దిగా రివైవ్ అవుతున్నా ఎంతవరకు ఉంటుందో చూడాలి. రాబోయే రోజులలో మరల వర్షాలు లేకపోతే మరల పంటలు ఎండిపోయి దెబ్బతినే అవకాశం ఉంది. డ్రింకింగ్ వాటర్ పరిస్థితి కూడా చాలా అలార్మింగ్‌గా ఉంది. రిజర్వాయర్ క్రింద కూడా చాలా భయంకరంగా ఉంది. 2000-01లో 5 లక్షల 31 వేల హెక్టార్లలో పంట పెడితే, ఈ సంవత్సరం 3 లక్షల 29 వేల హెక్టార్లలో పెట్టాము. పోయిన సంవత్సరం ఖరీఫ్ 3లక్షల 54 వేల ఎకరాలలో పెట్టాము. అందుకని సభ్యులందరూ ఆలోచించవలసిన అవసరం ఉంది. సౌత్ ఇండియా చూస్తే ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రలలో ప్రతి సంవత్సరం

కరువు రావడం నీళ్ల కోసం బాధ పడడం జరుగుతుంది. ఇండియాలో చాలా వరకు వర్షాలు పడని పరిస్థితి ఉంది. నేచర్‌ను కాపాడలేకపోతున్నాము. ఆ విధంగా చాలా సమస్యలు వస్తున్నాయి. మామూలుగా వర్షాలు చాలా తక్కువగా వస్తున్నాయి. తుఫాన్లు వస్తే తప్ప వర్షాలు ఎక్కువగా పడడం లేదు. అందువల్ల కరువు వచ్చే పరిస్థితి వస్తుంది. నేచర్‌ను ప్రొటెక్ట్ చేయకపోతే రాబోయే రోజులలో మనం చాలా ప్రాబ్లమ్స్ ఫేస్ చేయవలసి వస్తుంది. దీర్ఘకాలికంగా ఏమి చేయాలో, తాత్కాలికంగా ఏమి చేయాలో ప్రజలకు తెలియ చేసి, ఆ విధంగా వారిని సమాయత్తం చేయవలసిన అవసరం ఉంది. అందుకని ఇరిగేషన్‌లో పెద్దయెత్తున డబ్బులు ఖర్చు పెడుతున్నాము. 1989-94 వరకు రు.2,380కోట్లు ఖర్చు పెడితే, 1995-2002 వరకు రు.7,500కోట్లు ఖర్చు పెట్టాము.

వీలైనంత వరకు ఎపి-3 ప్రాజెక్ట్ కాని, వరల్డ్ బ్యాంక్ నుండి వచ్చిన ప్రాజెక్ట్సు ఎఐబిపి కానివ్వండి, ఈ రకంగా అనేక విధాలుగా ఎక్స్‌టర్నల్ ఏజన్సీల ద్వారా డబ్బు తీసుకువస్తున్నాము. ఎపిఇఆర్‌పిలో ఖర్చు పెట్టాము. మనం మోబిలైజ్ చేస్తున్నాము. ఎక్స్‌టర్నల్ ఎయిడ్ క్రింద తెచ్చిన డబ్బుతో కొన్ని ప్రాజెక్టులను చేస్తున్నాము. తెలుగు గంగ, ఎస్ఎల్‌బిసిలో ముందుకు పోతున్నాము. ఈ ప్రాజెక్టులతో కొంతవరకు ముందుకు పోగలుగుతున్నాము. నిన్న మొన్న డిస్కషన్ వచ్చినప్పుడు ఎస్ఎల్‌బిసి గురించి చర్చించడం జరిగింది . హై కాస్ట్ వాటర్‌ను తెస్తున్నాము.

లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వచ్చినపుడు మహబూబ్‌నగర్ జిల్లా ఆ వాటర్‌ను ఉపయోగించుకోవడం కోసం ఆ మినిస్టరుతో మాట్లాడినప్పుడు ఒక కంక్లూజన్‌కు వచ్చారు. డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ పెట్టుకొని ఆ వాటర్‌ను సమర్థవంతంగా ఎక్కువ పంటలకు ఏ విధంగా ఉపయోగించాలో ఆ విధంగా ఉపయోగించుకుంటామని నల్గొండ జిల్లాలో శాసనసభ్యులు ఒక సమావేశంలో అన్నారు. ఇది చాలా శుభ పరిణామము. రాబోయే రోజులలో ఈ విధానాన్ని తప్పకుండా అందరూ ఆచరించాలి. ఇరిగేషన్ ప్రాజెక్టులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం, ఆ వాటర్‌ను సమర్థవంతంగా మానేజ్ చేసుకొని అవసరమైతే డ్రిప్ కాని, స్ప్రింక్లర్ విధానాలను మెట్ట ప్రాంతాలలో ఉన్న వరికి, పండ్ల తోటలకు, వెరైటీ క్రాప్స్‌కు వాడినట్లయితే కొంతవరకు మంచి ఫలితాలనిస్తాయి. ఇంకొక ప్రక్క నీరు మీరు కార్యక్రమాన్ని పెట్టాము. పోయిన సంవత్సరం నీరు మీరు కార్యక్రమం చేయడం వల్ల వర్షం తక్కువ పడ్డా త్రాగునీటి సమస్య అంతగా లేదు. పోయిన సంవత్సరం మూడు వేల లక్షల క్యూబిక్ మీటర్ల పని చేశాము. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని పెద్దయెత్తున చేపట్టాము. ఈ సంవత్సరం ఇప్పటి వరకు8,573లక్షల క్యూబిక్ మీటర్ల పని జరిగింది. దానికిగాను రు.1350కోట్లు ఖర్చు పెట్టాము. దీని వల్ల ఎక్కడైనా వర్షాలు పడితే అవన్నీ భూగర్భ జలాలుగా మారతాయి. మేజర్ ఇరిగేషన్, మీడియమ్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా అవసరం . ఈ ప్రాజెక్టులన్నీ చేస్తున్నా ఎప్పటికప్పుడు భూగర్భ జలాలను పెంచడం కోసం వాటర్ కన్‌సర్వేషన్ కోసం ముందుకు పోకుంటే రాబోయే రోజులలో చాలా ఇబ్బంది పడతాము. నీరు మీరు కార్యక్రమం చేస్తున్నా, గ్రీన్ మెన్యూర్‌ను, కవర్ క్రాప్స్‌ను పెద్దయెత్తున పెంచవలసిన అవసరం ఉంది. కొన్ని సమస్యలున్నాయి.

అనంతపూర్‌లో పోయిన సంవత్సరం రు. 64 కోట్లు ఇన్‌పుట్ కోసం సబ్సిడీ ఇచ్చాము. ఆ జిల్లాలో పది, పదిహేను రోజులు వర్షం పడకుంటే పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయి. సాయిల్‌లో మాయిశ్చర్ లేదు. భూమిలో తేమ లేకుంటే చాలా భయంకరమైన పరిస్థితులున్నాయి. కవర్‌క్రాప్స్ ఒకటి లేక రెండు సంవత్సరాలలో అయిపోతాయి . కాబట్టి కవర్ క్రాప్స్‌ను నాలుగైదు సంవత్సరాలు కంటిన్యూగా వేయగలిగితే , సాయిల్ మాయిశ్చర్ పెంచే అవకాశం ఉంటుంది. ఒక ప్రక్క నీరు మీరు చేస్తూనే ఇంకో ప్రక్క వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ గురించి చెప్పారు. రాష్ట్రంలో వంద లక్షల హెక్టార్లలో రాబోయే పది సంవత్సరాలలో రు.4000 కోట్లు ఖర్చు పెట్టి ఈ కార్యక్రమాన్ని చేయాలని అనుకున్నాము. ఇప్పటికే 32 లక్షల 20 వేల హెక్టార్లలో ఈ కార్యక్రమాన్ని స్టార్ట్ చేశాము. రు.900కోట్లు మోబిలైజ్ చేశాము. 8,574 వాటర్ షెడ్ డెవలప్‌మెంట్సును ఏర్పాటు చేసుకున్నాము.

సా.5.00,

8574 వాటర్ షెడ్ డెవలప్‌మెంట్స్ మనం ఏర్పాటుచేసుకున్నాము. వీటిని ఎక్కడయితే సక్రమంగా సద్వినియోగం చేస్తున్నారో అక్కడ మంచి ఫలితాలు వస్తున్నాయి. దురదృష్టం ఏమంటే ఎక్కడ చూసినా సద్వినియోగం కావడంలేదు. దీనికి సంబంధించి ప్రజల్లో కూడా చైతన్యం తీసుకురావలసిన అవసరం వున్నది. వారిలో యింకా చైతన్యం వస్తే తప్ప యిది సాధ్యం కాదు. కొన్ని చోట్ల రు. 20 లక్షల నుండి రు.25 లక్షల వరకు వాటర్ షెడ్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన డబ్బు వుంది కాబట్టి కొంతమంది అక్కడ కూడా దుర్వినియోగం చేసే పరిస్థితికి వస్తున్నారు. అక్కడ మనం కాన్‌సెన్‌ట్రేట్ చేస్తే తప్ప రాబోయే రోజుల్లో మనకు సమస్య పరిష్కారం కాదు. ఇది మనం ఓపెన్ మైండ్‌తో రాజకీయాలకు అతీతంగా అందరం ఆలోచించవలసిన అవసరం వుంది. అదేమాదిరిగా మరొక పక్క ఎపి రూరల్ లైవ్‌లీహుడ్ ప్రోగ్రామ్ క్రింద డియఫ్ఐడి కోసం మనకు రు. 310 కోట్లు వచ్చాయి. ఎగ్జిస్టింగ్ వాటర్ డెవలప్‌మెంట్స్ కాని, కొత్తవి గాని మహబూబ్‌నగర్, కర్నూల్, అనంతపురం, నల్గొండ, ప్రకాశం జిల్లాలలో దీన్ని స్ట్రీమ్‌లైన్ చేయడం కోసం , స్ట్రెంగ్తెన్ చేయడం కోసం రు. 310 కోట్లు మనం ఖర్చు చేసే అవకాశం వుంది. దీన్నికూడా మొబిలైజ్ చేసుకున్నామని మీకు తెలియజేసుకుంటున్నాను.

ఈరోజు ఫారెస్ట్ ఏరియా వుంది. ఫారెస్ట్ ఏరియా చూసినట్లయితే గడచిన సంవత్సరాల్లో, 1997-1999 సంవత్సరాల్లో గ్రోత్ యిన్ ఫారెస్ట్ కవర్ క్రింద భారతదేశం మొత్తం సర్వే చేస్తే 3896 స్క్వేర్ కిలోమీటర్స్ మొత్తం మీద కవర్ పెరిగింది. అందులో 939 కిలోమీటర్స్ ఆంధ్రప్రదేశ్‌లో వుంది. ఆవిధంగా 25 శాతం గ్రీన్ కవరేజ్ ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే పెరిగింది. ఈ రకంగా మనం కంట్రిబ్యూట్‌చేయడం మనకు గర్వకారణమని తెలియజేసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మరొక వంక రు. 217 కోట్లు ఖర్చు చేసి ఫారెస్ట్ ఏరియాలో మేము ట్రీట్‌మెంట్ యిస్తున్నాము. ఇంతకుముందు కొంతమంది మిత్రులు చెప్పారు. ఒకప్పుడు ఫారెస్ట్ ఏరియా పూర్తిగా తగ్గింది. వనసంరక్షణ సమితుల క్రింద 40 లక్షల ఎకరాల్లో వీకర్ సెక్షన్స్ ద్వారా గ్రీనరీ డెవలప్ చేస్తున్నాము. మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ విధంగా ఫారెస్ట్‌ను పెద్ద ఎత్తున డెవలప్ చేస్తున్నాము. ఈ విధంగా ''నీరు-మీరు'' క్రింద , నాబార్డ్ క్రింద రు. 630 కోట్లతో మరొక ప్రాజెక్టును తీసుకువచ్చాము. ఆ ప్రాజెక్టు ద్వారా రాబోయే రోజుల్లో అన్ని ఫారెస్ట్ ఏరియాస్‌లో వాటర్ కన్‌జర్వేషన్ కార్యక్రమం అడవులను, చెట్లను పెంచే కార్యక్రమం భారీ ఎత్తున చేపట్టాలని అనుకుంటున్నాము. ఫారెస్ట్ బాగున్న చోట కొంతమటుకు ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్ట్ చేయగలుగుతున్నాము. నేను నిన్న ఢిల్లీలో మాట్లాడినప్పుడు ఎందుకు వర్షాలు రాకుండాపోయాయనే దానిపై డిస్కస్ చేయడం జరిగింది. అందుకు మనం వేరియస్ ఫ్యాక్టర్స్‌ను ఎట్రిబ్యూట్ చేస్తున్నాము. ఈ నాడు వాతావరణ సమతౌల్యం పూర్తిగా దెబ్బతినడం ఒక కారణం . ఎక్కడ చూసినా పొల్యూషన్ విపరీతంగా పెరగడం మరొక కారణం . అంతేకాకుండా ఆఫ్ఘనిస్థాన్‌లో జరిగిన యుద్ధంలో బాంబులు, మిసైల్స్ ప్రయోగించడం కూడా మరొక కారణం . అక్కడ యుద్ధం జరిగినప్పుడు ప్రయోగించిన ఆయుధాలవల్ల , ఆ ప్రభావం యిండియాపై కూడా పడిందని డిస్కస్ చేసే పరిస్థితి వుంది. ప్రపంచం మొత్తం మీద ఎక్కడ ఏమి జరిగినా వాటి పరిణామాలు ఆదేశానికి మాత్రమే పరిమితం కాకుండా వేరే దేశాలకు కూడా వ్యాప్తిచెందే అవకాశం వుంది. వీటన్నింటినీ మనం ఎనలైజ్ చేయవలసి వుంటుంది. ఈనాడు వర్షాలు ఎందుకు పడలేదంటే, కారణాలు నిర్దుష్టంగా చెప్పే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం భారతదేశం మొత్తం మీద మంచి వర్షాలు పడతాయని , సకాలంలో వర్షాలు పడతాయని అందరూ ఎదురుచూశారు. సైంటిస్ట్స్ చెప్పింది కూడా జరగకుండా పోయే పరిస్థితి వుంది. నేడో, రేపో వర్షాలు పడతాయని ప్రజలంతా ఎదురు చూస్తున్నారే తప్ప, ఈ సంవత్సరం వర్షాలు ఏవిధంగా పడతాయనేది చెప్పలేకపోతున్నారనేది తెలియజేసుకుంటున్నాను. నేను నిన్న ఢిల్లీలో వున్నాను. ఈరోజు ఢిల్లీలో వాతావరణం ఎండాకాలంలో ఎలా వుంటుందో ఆ రకంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రతతో , చాలా వుక్కపోతగా వుంది.

కరెంట్ ఫ్రీక్వెంట్‌గా పోతూ, ఢిల్లీలో భయంకరమైన పరిస్థితి వుంది. దేశరాజ ధానిలో పరిస్థితి ఈ రకంగా వుంది. అనేక సమస్యలు వున్నాయి. ఒక రాష్ట్రంలో అని కాదు, దేశం మొత్తం మీద అనేక రాష్ట్రాలలో ఇదే పరిస్థితి వుంది. రాజస్థాన్‌లో యిప్పటివరకు వర్షాలు పడక భయంకర పరిస్థితులు వున్నాయి. నాలుగైదు రాష్ట్రాలలో తప్ప మిగతా అన్ని రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి వుంది. అందువల్ల లాంగ్ టరంలో యివన్నీ మనం చూసుకుంటే తప్ప సాధించే పరిస్థితి లేదు. ఇవ న్నీ మనం ఆలోచించాలని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా ఈరోజు వర్షాలు లేకపోవడం వల్ల రైతాంగం పూర్తిగా దెబ్బతింటున్నారు. సాగునీటి సమస్యతోబాటు త్రాగునీటి సమస్య కూడా వస్తూ వుంది. లేబర్‌కు ఎంప్లాయ్‌మెంట్ లేకుండా పోయే పరిస్థితి , వారి బ్రతుకులు దెబ్బతినే పరిస్థితి వస్తోంది. మనం మానవ ప్రయత్నం ఎంత చేసినా ప్రకృతి వక్రీకరిస్తే , సరియగు వర్షాలు లేకపోతే మనం అనుకున్న ప్రణాళికలు తలక్రిందులయ్యే ప్రమాదం వుందని తెలియజేసుకుంటున్నాను. రైతులను ఆదుకునే విషయంలో వేరే రాష్ట్రాలకంటే మనం ఎక్కువ సహాయం చేయగలిగాము. పోయిన సంవత్సరం రైతులు యిబ్బందుల్లో వున్నారని, కరువు విపరీతంగా వుందని, కోఆపరేటివ్ రుణాలన్నింటిని స్ట్రీమ్‌లైన్ చేసి 15 శాతం, 16 శాతం వడ్డీ వుంటే 12 శాతంగా చేయడం జరిగింది. ఆ రకంగా త12 శాతం కంటే ఎక్కువ వడ్డీని ఎవరూ ఛార్జ్ చేయకూడదని రిస్ట్రిక్షన్ పెట్టాము. అదే మాదిరిగా రైతులకు హెల్ప్ చేయడం కోసం 5 శాతం వడ్డీ రాయితీని యిచ్చాము. ఐదు శాతం వడ్డీ రాయితీ యివ్వడం వల్ల రు. 83 కోట్ల ఫెసిలిటీని రైతులందరూ ఉపయోగించుకుంటున్నారు. రు. 25 కోట్లు యిచ్చాము, మరొక రు.30 కోట్లు నేడో, రేపో రిలీజ్ చేస్తామని తెలియజేసుకుంటున్నాను. ఈరకంగా రు. 83 కోట్లు వారు కష్టంలో వున్నప్పుడు వారికి ఉపయోగపడే పరిస్థితి వుంది. ఆవిధంగా వడ్డీ మాఫీ క్రింద ఈ సంవత్సరం పంరు. 83 కోట్లు వారు ఉపయోగించుకుంటున్నారని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రంలో 25 లక్షలమందికి క్రెడిట్ కార్డ్స్ యిచ్చాము. అవే కాకుండా 30 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను నిల్వ చేసుకోవడానికి గోడౌన్స్ వున్నాయి. మనం రైస్ పెట్టుకోలేకపోతున్నామనే వుద్దేశంతో మరొక 15 లక్షల మెట్రిక్ టన్స్ యాడ్ చేస్తూకొత్తగా గోడౌన్స్ కట్టాము. మనకు ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ రావడం, పిడియస్ తెచ్చుకోవడం , వీటన్నిటి ద్వారా అన్ని గోడౌన్స్‌లో వుండే రైస్ మనం ఉపయోగించుకునే పరిస్థితి వచ్చింది. రబీ రైస్ కూడా మనం పూర్తిగా ఫుడ్ ఫర్ వర్క్‌కు, పిడియస్‌కు ఉపయోగించుకున్నామని మీకు తెలియజేసుకుంటున్నాను. రాబోయే రోజుల్లో ఎక్కువ రైస్‌ను ప్రొక్యూర్ చేయాలన్నా మనం గోడౌన్స్ సిద్ధం చేసుకునే పరిస్థితి వచ్చింది. ఈరోజు రైతులెవరైనా 90 రోజుల వరకు వారి పంటను పెట్టుకోవాలంటే వడ్డీ లేకుండా , ఆవిధంగా రు. 100 కోట్లు మార్కెట్ కమిటీనుండి ప్రొవైడ్ చేశాము ''రైతుబంధు'' పథకం క్రింద. అదే మాదిరిగా ఈనాడు మార్కెట్ యార్డులకు వచ్చే ఉత్పత్తులకు సంబంధించి ఏది అవసరమైతే అది చేస్తూ వచ్చాము. మొక్కజొన్న పైన రు. 5 యిచ్చాము, ఇవన్నీ యిచ్చాము. ఫుడ్ ఫర్ వర్క్ గురించి చెప్పవలసిన పని లేదు. ఆ కార్యక్రమం లేకపోతే పోయిన సంవత్సరం కరువు, ఈ సంవత్సరం కరువు రెండింటివల్ల రైతాంగం కానీయండి, రైతు కూలీలు కానీయండి చాలా భయంకరమైన పరిస్థితులను ఫేస్ చేసే వారని తెలియజేసుకుంటున్నాను. సకాలానికి ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ తీసుకురావడం వల్ల 31 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల రైస్ ఉపయోగించుకునే పరిస్థితికి మనం వచ్చాము. ఆవిధంగా కూడా కొంతవరకు ఉపాధి కల్పించాము. చాలావరకు పనులు చేసుకోవడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను. సహకార రుణాలకు సంబంధించి వన్ టైమ్ సెటిల్‌మెంట్ కొరకు అనుమతి యిచ్చాము. కొంతమంది ఆ సదుపాయాన్ని ఉపయోగించుకోగా, కొందరు ఉపయోగించుకోలేదు. మళ్లీ డిసెంబర్ వరకు దీన్ని పొడిగిస్తున్నాము. కొత్తగా అప్లికేషన్ తీసుకోవాలంటే సెప్టెంబర్ 2002లో తీసుకుంటారు.డిసెంబర్ 31, 2002 నాటికి కంప్లీట్ చేయవలసి వుంటుంది. ఆవిధంగా రైతులు కష్టంలో వున్నప్పుడు వారిని ఆదుకోవడం కోసం ఈ నిర్ణయం తీసుకుని ముందుకుపోతున్నామని తెలియజేసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

కొందరు సభ్యులు పవర్ విషయం చెప్పారు. ఒకసారి మనం ఆలోచించినప్పుడు, రాష్ట్రంలో పవర్ డిమాండ్ ఏవిధంగా పెరుగుతున్నదో ఆలోచించవలసిన అవసరం వుంది. పోయిన సంవత్సరం ఎక్కడా కూడా ఒక్క ఎకరం పంట ఎండకుండా పూర్తిగా పంటలను కాపాడిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

బారో చేసి, వేరే రాష్ట్రాల నుండి తెచ్చి వారి డిమాండ్‌ను ఫుల్‌ఫిల్ చేశాము. ఆవిధంగా చూస్తే పోయిన సంవత్సరం రాష్ట్రంలో 2001-02 సంవత్సరంలో వ్యవసాయానికి రు. 1933 కోట్లు గవర్నమెంట్ సబ్సిడీ , క్రాప్ సబ్సిడీ, రెండూ యిస్తున్నాము. ఆవిధంగా రు. 850 కోట్లు బడ్జెట్‌లో పెట్టుకొని క్రాప్ సబ్సిడీ యిచ్చాము. ఆరోజు హైడల్ ప్రొడక్షన్ మొత్తం దెబ్బతిన్నది. విపరీతంగా డ్రై స్పెల్స్ వచ్చాయి. రైతులు విపరీతంగా రబీ పంట పెట్టారు. రైతులు బాధల్లో వున్నందున వారి పంటలను ఎలాగైనా కాపాడాలనే వుద్దేశంతో రు. 824 కోట్లు అదనంగా ఖర్చు పెట్టి రైతాంగాన్ని ఆదుకున్నాము.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

రు. 824 కోట్లు అదనంగా యిచ్చిన విషయం తెలియజేసుకుంటున్నాను. ఈ నెలలో 9, 10, 11,12,13,14 తేదీలలో తప్ప మిగతా రోజుల్లో చాలావరకు లోడ్ మేనేజ్ చేయగలిగాము. 125 మిలియన్ యూనిట్స్ విద్యుత్తును మనం ఎవ్విరీ డే యిస్తున్నాము. వర్షాలు పడ్డ తరువాత కూడా ఈనాడు వున్న డిమాండ్ 126 నుండి 129 మిలియన్ యూనిట్స్ వుంది. ఎక్కడా లోడ్ రిలీఫ్ తీసుకోకుండా చాలావరకు మనం డిమాండ్‌ను మేనేజ్ చేస్తున్న విషయం తెలియజేసుకుంటున్నాను. ఈరోజు యన్‌టిపిసి నుండి 500 మెగావాట్ల విద్యుత్తు వస్తున్నది. ఈ 500 మెగావాట్ల విద్యుత్తుతో మనం చాలావరకు మేనేజ్ చేస్తున్నాము. ఆగస్టు 10, 15 తేదీల నాటికి మరొక 500 మెగావాట్ల విద్యుత్తు వచ్చే పరిస్థితి వుంది. ఆ విధంగా పైన తెలిపిన తేదీలలో కూడా విపరీతంగా డ్రై స్పెల్స్ రావడం , హైడల్ విద్యుత్తు మొత్తం ఎగ్జాస్ట్ కావడం వల్ల చేయలేకపోయినాము. మైసూరారెడ్డిగారూ, కావాలంటే మిమ్ములను పది మందిని ఒక టీమ్‌గా ఢిల్లీకి, కర్నాటకకు, మహారాష్ట్రకు పంపిస్తాను. ఐదారు రాష్ట్రాలు తిరిగి రాండి. వారందరి కంటే నూటికి నూరు శాతం మెరుగైన కరెంట్‌ను మనం యిస్తున్నామో లేదో మీరే చెప్పండి, మేము ఒప్పుకుంటాము.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

పార్లమెంట్‌లో పరిస్థితి అలాగే వుంది. ఈవెన్ ప్రధానమంత్రిగారి యింట్లో పరిస్థితి అలాగే వుంది. అక్కడ మీ గవర్నమెంటే వుంది. రాజధానిలో అంత భయంకరమైన పరిస్థితులు వున్నాయంటే, అంతకంటే బాధాకరం మరొకటి వుండదు. అనవసరంగా, బ్లేమ్ చేయాలి కాబట్టి చేయడం మంచిది కాదని తెలియజేసుకుంటున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ గుమ్మడి నర్సయ్య: ఆంధ్రప్రదేశ్ విషయాలు చెప్పండి. అక్కడి విషయాలు ఎందుకు?

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: వేరే దేశాలకు మిమ్ములను అందుకే పంపుతున్నాము. వేరే దేశాల్లో ఏమి జరుగుతున్నదో మనం చూస్తున్నాము. ఇంకా మెరుగైన పరిస్థితులను గురించి మీరు నేర్చుకోవాలనే వుద్దేశంతో చెబుతున్నాను. 1995-96లో వ్యవసాయం కోసం క్రాప్ సబ్సిడీ కాని, గవర్నమెంట్ యిచ్చే సబ్సిడీ కాని రు. 2287 కోట్లు యిచ్చాము. 1996-97లో రు. 2265 కోట్లు యిచ్చాము. 1997-98లో రు. 2743 కోట్లు యిచ్చాము. 1998 -99 సంవత్సరంలో రు. 2892 కోట్లు యిచ్చాము. 1999-2000 సంవత్సరంలో రు.2128కోట్లు యిచ్చాము. 2000-01లో రు. 2650 కోట్లు యిచ్చాము. 2001-02లో రు. 2437 కోట్లు యిచ్చాము. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు. 1947 కోట్లు పెట్టుకున్నాము. నేను పదేపదే చెప్పాను. ఒక పక్క వర్షాలు లేకుండా హైడల్ విద్యుత్తు పూర్తిగా తగ్గిపోవడం, డ్రై స్పెల్స్ ఎక్కువగా పెరగడం, వ్యవసాయానికి విద్యుత్ కంజమ్షన్ ఎక్కువగా పెరగడం జరిగింది. ఆగస్టులో థర్మల్ విద్యుత్తును ఎక్కువగా తేవడం, అంతేకాకుండా ఎక్స్‌పేన్షన్ క్రింద ట్రాన్స్‌మిషన్ , డిస్ట్రిబ్యూషన్ కొరకు వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది. అవన్నీ స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాము.

సా.5.10

ఈరోజు కరెంటు విషయం ఆలోచిస్తే, చాలావరకు రైతాంగం ఎవరు అయితే కరెంటు వాడతారో వారు బిల్లు కట్టాలి . ఎన్నో సార్లు చెప్పాను . అది కూడా కలక్టు చేయకపోతే, చాలా వరకు రావలసిన డబ్బు రాదు . డబ్బు రాకపోతే మనం ఉత్పత్తి చేయలేము . డిస్ట్రిబ్యూషన్ చేయలేము . చాలా భయంకర పరిస్థితి వుంటుంది . పదేపదే చెప్పాను - మీరు వినడం లేదు . దీనిని ఏవిధంగా కాపాడాలని ముందుకు తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తున్నాము . మీ విజ్ఞతకే వదిలిపెడుతున్నాను . ఒకటే ఆలోచిస్తున్నాము . క్వాలిటి పవర్ కావాలని, దీనివిషయంలో అయితే, పవర్ కట్ లేకుండా వుండాలి చూస్తున్నాము . ఎప్పటినుంచో పవర్ కట్ వుంది . చాలావరకు మేనేజ్ చేయగలిగాము . భగవంతుడు కరుణించి వర్షాలు పడితే ఈ రాష్ట్రంలో పవర్ కట్ లేకుండా చేయడానికి ప్రభుత్వం అన్నీ విధాలుగా ప్రయత్నం చేస్తున్నది . ఆ విధంగా పోతుంటె, మీరు దీనిని ఏ విధంగా తప్పు తీయాలనో మీరు ప్రయత్నం చేసే పరిస్థితికి విచ్చారు . ఈసందర్భంగా వారు ఈ రోజు చంద్రగిరి విషయం మాట్లాడారు . ఆరోజు స్పష్టంగా చెప్పాను . సమస్యలు ఉన్నాయి, దయచేసి అర్థం చేసుకోండి? కరెంటు బిల్లు కట్టకుంటే, చాలా కష్టాలు వస్తాయని, కరెంటు లేకుండా పోయే పరిస్థితి వస్తుందని, అన్నాను . ఎన్నికల సమయంలో మావారు అడిగితే చెప్పాను . ఆ రోజు ఒకటే మాట చెప్పాను . మనం ఒకసారి తప్పుడు పనులు చేసి, అసత్యాలు చెప్పి ఎన్నికల్లో ఒట్లు వేయించుకుని, ప్రజలను మోసం చేస్తే ప్రజలు నమ్మరు . నేను వాస్తవం చెప్పాను . సాధ్యం కాదని చెప్పాను . మీరు ఉచితంగా ఇవ్వలేరు . కావాలని, మోసం చేయాలని అంటున్నారు . ప్రజలను మోసం చేయలేరు . మిమ్మల్ని నమ్మరు . అది మీకు సాధ్యం కాదు . చాలా స్పష్టంగా చెప్పుతున్నాను . 15 రాష్ట్రాలలో అధికారంలో వుంది . కాంగ్రెసు పార్టీ ఆల్ ఇండియా పార్టీ అన్నప్పుడు, 15 రాష్ట్రాలలో మీరు ఇవ్వండి? ఆ రోజు చెప్పండి - మీ మాట అప్పుడు ప్రజలు నమ్ముతారు తప్ప అసత్యాలు చెప్పి నమ్మించకూడదు .

( శ్రీ పి.గోవర్దన్ రెడ్డి నుంచి అంతరాయం )

ప్రజలు మీ కంటె చాలా తెలివైన వారు . నిన్న మొన్న మాట్లాడారు . ఆంధ్ర రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బ్రహ్మాండంగా వుందని అంటున్నారు . మరొక పక్క అప్పులు విపరీతంగా పెంచారు అంటున్నారు . కర్ణాటకలో వారు ఏ సబ్సిడి ఇవ్వలేదు . బియ్యం సబ్సిడి ఇవ్వలేదు . మనకంటె తక్కువ ఇచ్చారు . ఆర్థిక పరిస్థితి బాగా వుంది . అయినా కూడా ఉచితంగా కరెంటు ఇచ్చే పరిస్థితి లేదు . ఆల్ ఇండియా సెక్రటరి వచ్చి ఆంధ్ర రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగా వున్నాయి అని మాట్లాడారు అంటె, ఇది దివాళాకోరు తనం కాకపోతే ఏమిటి అని అడుగుతున్నాను . మీరు ఆలోచించుకోండి? ప్రజలు ఆలోచిస్తున్నారు . 3 వేల కోట్లు సబ్సిడి బియ్యం తీసుకొచ్చాము రాష్ట్రం కోసం . ఎక్కడా లేనివిధంగా డబ్బులు ఖర్చు

చేస్తున్నాము. ఇరిగేషన్‌లో ఖర్చు చేశాము . ఎగ్జాంపుల్ చెప్పుతాను . మీరు ప్రజలను మోసం చేయాలని అంటున్నారు . కాని మీ మాటను వినే పరిస్థితిలో లేరు – వినరు – మీరు చూస్తారు అని తెలియచేసుకుంటున్నాను . ఏది అయితే నిన్న మొన్న జరిగిందో, చిత్తూరు జిల్లాలో చెప్పాను . రాష్ట్రం మొత్తం మీద చెప్పాను . సర్‌ఛార్జి తీసెయ్యకుండా పేమెంటు చేస్తాను అంటె ఇన్‌స్టాల్‌మెంట్లు కావాలంటె ఇవ్వాలని చెప్పాము . ఆవిధగా ముందుకు పోతున్నాము . ఒకరిద్దరు మాట్లాడుతూచెప్పారు . పాల బకాయిలు ఇవ్వలేదని చెప్పారు . చిత్తూరు జిల్లా డేరీ నష్టాల్లో నడుస్తున్నది. వారు డబ్బులు ఇవ్వలేకపోతే, రాష్ట్రప్రభుత్వం రు.5 కోట్లు ఫెడరేషన్ ద్వారా ఇప్పించాము . రైతులకు ఇవ్వాల్సిన పాల బకాయిలను మొత్తం డిస్ట్రిబ్యూషన్ చేశాము .

(ఇంటరప్షన్ )

ఈరోజు రాష్ట్రంలో ఇంకా కొన్ని షుగర్ ఫ్యాక్టరీలు కొన్ని బాధల్లోకి వచ్చాయి . దీనిని వెంకట్రామిరెడ్డిగారు చెప్పారు . ఈ షుగర్స్ ఫ్యాక్టరీలకు బ్యాంకు గ్యారంటి ఇచ్చే పరిస్థితి లేకుంటె, మొత్తం 32 కోట్లు బ్యాంకు గ్యారంటి ఇచ్చి రైతులకు ఇవ్వవలసిని బకాయిలు అన్నీ ఇచ్చాము . ఈ నెలలోపల ఇస్తామని తెలియచేసుకుంటున్నాను ఈ పనులన్ని చేసుకుంటూ ముందుకు పోతున్నాము . ఈరోజు అక్వా కల్చరు గురించి మన మిత్రులు మాట్లాడారు . 90 పైసలు రేటు పెట్టుకుని, పోయిన సంవత్సరం 1.25 పైసలు వుండా 35 పైసలు రేటుకు ఇచ్చారు . 760 కోట్ల రూపాయలు సబ్సిడి ఇచ్చాము . ఫిక్సుడు చార్జెస్ ఉన్నాయో దానిని 3 7 వుంటె ఏప్రిల్ మే నెలలో కలక్టు చేశారు . ఎగ్జంప్షన్ ఇచ్చాము . ఆ విధంగా ఎగ్జంప్షన్ ఇచ్చి డబ్బులు ఇచ్చాము . రిబేటులో అడ్జస్టు చేస్తామని చాలా స్పష్టంగా చెప్పాను . పోయిన సంవత్సరం 1 . 25 వుంది . ఈరోజు 90 పైసలు కు తీసుకొచ్చాను . 37 కోట్ల రూపాయలు ఫిక్సుడు ఛార్జి కూడా తీసేస్తున్నారని తెలియచేసుకుంటున్నాను . ఆ విధంగా అక్వా కల్చరు రైతులను ఆదుకొంటున్నాము . ఎక్సుపెండిచరును గవర్నమెంటు పే చేస్తున్నది . డ్రింకింగు వాటర్ విషయం మాట్లాడారు .
సా 5.20

అదే విధంగా ఎక్కడైనా సరే బోర్ వెల్స్ గాని, ఓపెన్ వెల్స్‌గాని నీరు లేక డ్రై అయితే వెంటనే కరెంటు సర్వీసులను సరెండర్ చేస్తే వారికి సహాయం చేస్తాం, మళ్లీ నీళ్లు వచ్చినపుడు సర్వీసు కనెక్షన్ తీసుకోవచ్చు . దేశంలో వున్న మొత్తం నదులను ఇంటిగ్రేట్ చేస్తే బాగుంటుందని సూచన ఇచ్చారు. ఇది చాలా మంచి సూచన. దీని గురించి మనం ఆలోచించాలి, అదే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా దీనిపై ఆలోచించవలసిన అవసరం వుంది. నార్త్ ఇండియాలో గంగ, బ్రహ్మపుత్ర నదులకు వరదలు వస్తున్నాయి. కాని సౌత్ ఇండియా రాష్ట్రాలలో పూర్తిగా కరువు వచ్చింది. ఈ నదులన్నింటినీ అనుసంధానం చేయగలిగితే చాలా బాగా వుంటుంది. దీని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. ఈరోజు మనం కొన్ని వేల కోట్లు ఖర్చు చేసి రోడ్లు వేస్తున్నాం, అదే విధంగా నదులను పెద్ద ఎత్తున ఇంటిగ్రేట్ చేయవలసిన అవసరం వుంది. కేంద్రపై ఒత్తిడి తీసుకువచ్చే డైరెక్షన్‌లో మనమందరమూ ఆలోచించాలి. కరువుకు సంబంధించి జిల్లాలలో సీనియర్ ఆఫీసర్స్‌ను పెట్టి మానీటర్ చేయమన్నారు కొంతమంది గౌరవ సభ్యులు . తప్పకుండా చేస్తాం . జిల్లాల వారీగా ప్రత్యామ్నాయ పంటలు ఏవైతే వున్నాయో వాటి ని ఫైనలైజ్ చేస్తున్నాం . ఏవిధంగానైతే మొత్తం రైస్‌ను ఫుడ్ ఫర్ వర్క్‌లో పెడుతున్నామో, దాన్ని మొత్తం వాటర్ కన్జర్వేషన్‌లో పెడితే బాగుంటుందని కొంతమంది చెప్పారు. ఇది చాలా మంచి సజెషన్. నేను ఈ విషయం గురించి అనేక పర్యాయాలు కలెక్టర్లకు చెబుతూనే వచ్చాను. ఈరోజు మనం ఇచ్చే డబ్బును వాటర్ కన్జర్వేషన్‌కు పెట్టండి, చాలా ఉపయోగం వుంటుందని చాలా సందర్భాలలో చెప్పాను. దీన్ని ఫాలో అప్ చేయవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డిగారికి ఆయన అనుకున్న పాయింట్ తప్ప వేరే వాళ్లు ఏమి చెప్పినా హేళన చేస్తారు, అవహేళన చేస్తారు. ఆయనను చూస్తుంటేనే అర్థం అవుతోంది. ఎప్పటికపుడు ఆయన నిజ స్వరూపం బయట పడుతోంది. ఆయన ఒకసారి కూడా మంచిగా ఆలోచించరు, మంచిగా ఆలోచించడం ఆయన ఎప్పుడో మరచిపోయారు. ఆయన అనుకున్నదే జరగాలి. దానికోసం ఏమైనా సరే చేస్తారు. మనం చెబితే పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఒక్కొక్కసారి నాకే భయమేస్తుంటుంది. నేను ఏదైనా మంచిగా చెప్పినపుడు కూడా ఆయన నవ్వుతుంటే, నేనేదైనా తప్పు చేశానా? అనే ఆలోచన వస్తుంది. తర్వాత లేదు, లేదు నేను తప్పుచేయలేదు, రాజశేఖర్ రెడ్డిగారిలోనే తప్పు వుందని నేను అనుకుంటాను. మా మిత్రులు రాజశేఖర్‌రెడ్డి గారిని చూస్తుంటే, ఆయనకు ఫ్యామిలీ ప్లానింగ్ అవసరం లేదు, ఎయిడ్స్ అవసరం లేదు, నీరు-మీరు కార్యక్రమం, లిటరసీ కార్యక్రమం అవసరం లేదు. ఆయనకు కావలసిన ప్రయారిటీస్ ఆయనకున్నాయి. అసెంబ్లీలో ప్రయారిటీస్ తప్ప రాష్ట్రానికి మంచి జరిగే పనుల్లో ఆయన వుండరు. చాలామంది కాంగ్రెస్ సభ్యులు పాపం ఆయనను కాదనలేక మనసులోనే తిట్టుకుంటూ బయటకు పోతున్నారు. ఇది వాస్తవం .

అధ్యక్షా, రాజకీయాలు వున్నది ప్రజల కోసం . ప్రజలు చాలా విజ్ఞత గల వ్యక్తులు . వారికి చదువు లేకపోయినా కామన్ సెన్స్ చాలా ట్రెమెండస్‌గా వుంది. వారు చాలా క్లియర్‌గా, ఫెయిర్‌గా ఆలోచిస్తున్నారు. ఇక్కడ వున్న వారికే లైక్స్, డిస్‌లైక్స్ వుంటాయి గాని సామాన్య ప్రజలకు అవన్నీ ఏమీ వుండవు. ఎవరు మంచి చేస్తే వారితో వుంటారు, మంచి చేయకపోతే వారికి సహకరించే పరిస్థితే వుండదు. అదే ఇప్పుడు జరిగింది, అదే భవిష్యత్తులో జరగబోతోంది. రమేష్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ప్లాంటేషన్ గురించి చెప్పారు. పోయిన సంవత్సరం కూడా దీని గురించి చర్చించాం అవసరమైతే పట్టా భూముల్లో కూడా ప్రతి సంవత్సరం రూ. 1500 లు ఎకరానికిచ్చి చెట్లు పెట్టించి, ఏడున్నర ఎకరాలకు పైన వుంటే కంపల్సరీగా అందులో మూడవ వంతు చెట్టు పెట్టుకుంటే చాలా ఉపయోగకరంగా వుంటుందని అనుకున్నాం . ఈరోజు మనం ల్యాండ్, ట్రీ మరియు వాటర్ యాక్ట్ తీసుకొచ్చాం . గ్రామీణ ప్రాంతాలలో, అర్బన్ ప్రాంతాలలో మానీటర్ చేయమన్నాం . ఆ చట్టాన్ని ఉపయోగించి ఎంత చేయగలిగిత అంత బాగుంటుంది. చాలా సార్లు నేను వేరే టౌన్స్‌కువెళ్లి హైదరాబాదుకు వస్తే, హైదరాబాదులో పచ్చదనం చూసినపుడు నాకు చాలా ఆనందం కలుగుతోంది, అది నాకు గర్వకారణం . ఎందుకంటే హైదరాబాదులో చెట్లు బాగా పెరిగాయి. నగరానికి ఎవరు వచ్చినా ఇక్కడ వున్న పచ్చదనాన్ని చూసి చాలా సంతోషిస్తున్నారు. ఈ ఐదారు సంవత్సంపాలలో ఎంత గ్రీనరీ వచ్చిందో మీకు తెలుసు, మీరంతా కూడా దానికి ప్రత్యక్ష సాక్షులు . ఈ హైదరాబాదు నగరమే గాకుండా రాష్ట్రం మొత్తం మీద గ్రీనరీ రావలసిన అవసరం వుంది. మొన్న నేను నల్గొండకు హెలికాప్టర్‌లో వెళ్లినపుడు పైనుంచి చూశాను. నల్గొండలో బ్రహ్మాండమైన గ్రీనరీ వచ్చింది, అక్కడ చెట్లు బాగా పెరిగాయి. నాకే ఆశ్చర్యం వేసింది. చెట్లు బాగా పెంచాలనే కాన్షియస్‌నెస్ ప్రజల్లో పెరిగింది. చెట్లు అధికంగా వుంటే వాతావరణం కూడా బాగా వుంటుంది. ప్రజల్లో ఈ విషయంపై మంచి అవేర్‌నెస్ వచ్చింది, రాజకీయ నాయకులు కూడా దాన్ని ముందుకు తీసుకెళ్ల వలసిన అవసరం వుంది. మీమీ నియోజకవర్గాలలో చెట్లను ఎలా పెంచాలి, ఎన్విరాన్‌మెంటును ఏవిధంగా ప్రొటెక్ట్ చేయాలనే దాని గురించి ఆలోచించి ఆమేరకు చర్యలు తీసుకోవాలి. వాతావరణ సమతుల్యానికిఅందరూ పాటు పడాలని నేను ఈసందర్భంగా కోరుతున్నాను. ఈరోజు తాత్కాలికంగా ఏమేమి చేయగలమో వాటిని ఇమ్మీడియేట్‌గా చేయడం, దాన్ని ఆసరాగా తీసుకుని ముందుకు వెళ్లాలి. ఈ కరువును అందరమూ కలిసి సమిష్టిగా ఏవిధంగా ఫేస్ చేయాలో ఆలోచించవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద, సీడ్ సబ్సిడీ క్రింద ఇమ్మీడియేట్‌గా రూ. 20 కోట్లు ఇచ్చి ఆల్టర్‌నేటివ్ ప్లాన్స్ తయారు చేసుకుంటున్నాం . అవసరమైతే ఎంత డబ్బు ఇవ్వడానికైనా మేము సిద్ధంగా వున్నాం . ఏవిధంగా ఆల్టర్‌నేటివ్ ప్లాన్స్ వస్తాయి, కాంటిన్‌జెన్సీ ప్లాను ఎలా వస్తుంది, ఎప్పటికపుడు ఏ సీడ్స్ కావాలన్న విషయాలను డిపార్టుమెంటు వాళ్లు చూసుకుంటున్నారు. కాంటిన్‌జెన్సీ ప్లాన్ తయారు చేయాలనుకున్నప్పుడు మనం సీడ్‌ను పెద్ద ఎత్తున ప్రొక్యూర్ చేయవలసిన అవసరం వుంది. ఇంతకు ముందే ఇంద్రసేనారెడ్డిగారు చెప్పారు. సీడ్‌కు సంబంధించి ఈరోజు రాష్ట్రంలో మొదట ప్రిపేర్

కాలేదు. ఏదో ఒకటి, రెండు జిల్లాలలో కరువు వస్తే దాన్ని ఫేస్ చేయగలంగాని, ఈవిధంగా దేశంలో, రాష్ట్రంలో పెద్ద ఎత్తున కరువు వస్తే చాలా సమస్యలు వస్తున్నాయి. ఎంతవరకు చేయగలమో అంత వరకు చేయాలని చాలా స్పష్టంగా చెప్పాం . ఆవిధంగా రూ. 20 కోట్లు ఇచ్చాం, ప్రతిరోజూ మానీటర్ చేస్తున్నాం, అవసరమైతే ఎక్కువ నిధులు ఇస్తాం .

డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి మనం ఇంకా ముందుకెళ్ల వలసిన అవసరం వుంది. దీనికి ఇప్పటికే రూ. 20కోట్లు వుంది, మరొక రూ. 25కోట్లు అదనంగా ఇచ్చి రాష్ట్రంలో ఎక్కడా కూడా త్రాగునీటి సమస్య లేకుండా చూస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. ఫాడర్‌ను మనం ట్రాన్స్‌పోర్ట్ చేయలేము గాని, ఫాడర్ విషయంలో విత్తనాలకు 75శాతం సబ్సిడీ ఇస్తున్నాం . ఈవిధంగా సబ్సిడీతో సీడ్‌ను తీసుకుని మనం ఫాడర్‌ను డెవలప్ చేసుకోవలసిన అవసరం వుంది. ఫాడర్ డెవలప్‌మెంటు కోసం రూ. 5కోట్లు ఇస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. ఫాడర్‌కు రూ. 5కోట్లు, డ్రింకింగ్ వాటర్‌కు రూ. 25కోట్లు, సీడ్స్‌కు రూ. 20 కోట్లు ఇవ్వడమే గాకుండా కోఆపరేటివ్ సొసైటీలలో వన్ టైమ్ సెటిల్‌మెంటు గడువును డిసెంబర్ వరకు పొడిగిస్తున్నాం . ఈ విషయాలన్నింటినీ కూడా ప్రతి రోజూ మానీటర్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. పది లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇస్తామని సూత్రప్రాయంగా కేంద్ర ప్రభుత్వం వాళ్లు ఒప్పుకున్నారు కాని ఇంకా ఎక్కువ రావలసి వుంది. మన రాష్ట్రంలోరబీలో పోయిన సంవత్సరం కూడా ప్రొక్యూర్ చేశాం పిడిఎస్ మరియు ఫుడ్ ఫర్ వర్క్ ఈ రెండింటికీ బియ్యం అవసరం వుంది. మిమ్మల్నందరినీ ఒక్కటే కోరుతున్నాను, ప్రభుత్వం అన్ని విషయాలను ప్రతిరోజు మానీటర్ చేస్తోంది. దయచేసి మీరందరూ ప్రభుత్వానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను. ప్రతి సంవత్సరం కరువు రావడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. దీన్ని మనం గమనించ వలసిన అవసరం వుంది. దీర్ఘకాలికంగా కొన్ని ఆలోచించుకుంటూ, తాత్కాలికంగా ఏమి చేయాలో దాన్ని చేయడానికి సిద్ధంగా వున్నాం . ఎప్పటికపుడు కాంటిన్‌జెన్సీ ప్లాన్ తీసుకుంటున్నాం, కావున మీరందరూ ప్రభుత్వానికి సహకరిస్తూ ముందుకు పోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః స్పీకర్ సార్, మంత్రులు అదే విధంగా ముఖ్యమంత్రిగారి ప్రసంగాలు విన్న తర్వాత, ఇంక ఏమీ లేదు, అంతా బాగానే వుందని అనిపించింది. తప్పంతా ప్రతిపక్షంలో వున్న కాంగ్రెస్‌ది, దేవుడిచ్చిన ప్రకృతిది. ప్రభుత్వానిదేమీ తప్పు లేదు. ఛాన్స్ దొరికితే ప్రతిపక్షాల మీద, ప్రకృతి మీద తోసేస్తున్నారు. అయిదు సంవత్సరాలుగా కరువు వస్తోందని అంటున్నారు. తీవ్రమైన కరువు మళ్లీ రాబోతోందని అంటున్నారు. మా ప్రాంతంలో ఒక మాట అంటుంటారు. అదేమంటే '' ఉప్పోడు పులిసె, పప్పోడు పులిసె, తమలపాకోడు తమామ్ పులిసె'' అని అంటారు. దీని అర్థం ఏమంటే, వర్షం వస్తే ఉప్పు తడిసి కరిగిపోతుందని ఉప్పోడు పులిసాడు, పప్పు తడిస్తే చెడిపోతుందని పప్పోడు పులిసాడు, చివరికి తమలపాకోడు కూడా తమామ్ పులిసాడట. మెట్ట ప్రాంతాలలో వున్న వాళ్లు ఇరిగేషన్ ప్రాజెక్టులు వున్న వాళ్లు అందరూ ఒక్కటే. రెండు వేల మిల్లీమీటర్ల వర్షపాతం కురిసిన ప్రాంతం , వెయ్యి, అయిదు వందల మిల్లీమీటర్ల వర్షపాతం కురిసిన ప్రాంతం ఒక్కటే. ఈ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతా ఒక్కటే . నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, మండలాలను డిక్లేర్ చేసేటపుడు మెట్ట ప్రాంతాలు, వెనుకబడిన ప్రాంతాలను ఆదుకోవడానికి సెపరేటుగా కంటెన్‌జెన్సీ ప్లాన్ తయారు చేయడానికి, అటు వర్షపాతాన్ని, ఎక్కువ సార్లు కరువు వచ్చిన ప్రాంతాలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు లేని ప్రాంతాలను ఇతర ప్రాంతాలనుంచి విడదీసి పరిశీలించి వాటికి ప్రత్యేకతను ఇస్తారా? అన్నది ఒకటవ ప్రశ్న .

సా 5.30

తరువాత కంటింజెన్సీ ప్లాన్ అని చెప్పి గత 5 సంవత్సరాలలో 4 సంవత్సరాలు కరవు అంటున్నారు. మీరు ఈ సంవత్సరం విపరీతమైన కరవు అని ఇక్కడే అంటున్నారు. ఎందుకంటే ఈ ప్రభుత్వం ముందుకు ముందే ఆలోచన చేస్తున్నదట. కానీ వెనుకటిది ఆలోచన చేయదు. పాపం చాలా మంది ఈ ప్రాజెక్టుల క్రింద వరినాళ్లు నాటిన తరువాత ఈ విద్యుత్ శాఖా మంత్రి గారు, ఇరిగేషన్ శాఖా మంత్రి గారు మేము నీరు ఇవ్వలేము అన్న మాట వాస్తవమా? అలాగే వ్యవసాయ శాఖా మాత్యులు

నారు నాటిన తరువాత మీరు వరి వేసుకోవద్దని పత్రికా ప్రకటనలు ఇచ్చిన మాట వాస్తవమేనా? ఇదా మరి స్పెషల్ కంటింజెంట్ ప్లాన్ అని నేను అడుగుతున్నాను. రాబోయే కరవు గురించి పూర్తిగా (నా దగ్గర పేపర్లు ఉన్నాయి ఇవ్వమంటే కూడా తమకు పంపిస్తాను) పత్రికా ప్రకటనలలోవచ్చింది. ఇదేనా స్పెషల్ కంటింజెంట్ ప్లాన్? కరవు వచ్చినప్పుడల్లా కేంద్రాన్ని నిధులు అడగడం ప్రధాన మంత్రి గారికి ముఖ్యమంత్రి గారికి ఉత్తరాలు రాయడం. 30 లక్షల టన్నులు తెచ్చాము అంటున్నారు. మంచిదే కాని శాశ్వత ప్రాతిపదిక మీద ఏమైనా ప్రాజెక్టుల గురించి ఆలోచన చేశారా? అప్పుడేదో చెప్పారు. 2400 కోట్లు అప్పుడు ఉండె, రు.700 లు నాబార్డ్ నుంచి అక్కడ నుంచీ తెచ్చాము అన్నారు. కానీ నాకు కనపడడం లేదు. 1996 సంవత్సరంలో గాలేరు–నగరి ప్రాజెక్టులో అంతర్భాగం అయిన గండికోట ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు. కానీ ఇప్పటివరకు ఆ ప్రాజెక్టు కు అతీగతీ లేదు. కనీసం ఆ జిల్లాలో ఉన్న ప్రాజెక్టుల గురించి మాట్లాడదామని మా జిల్లా నాయకులం అంతా కలసి ముఖ్యమంత్రి గారితో ఇంటర్వ్యూ కావాలంటే ఇంతవరకూ దొరకలేదు. ఈ ప్రాజెక్టు ల గురించి తమరు ఏమి ఆలోచన చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. ఇతర రాష్ట్రాల గురించి సౌత్ ఇండియా గురించి ఇండియా అంతా కరవు ఉంది కాని దయచేసి క్షమతో మమ్ములను అర్థం చేసుకోమని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టులు, నీరు–మీరు ఎట్లా అయ్యా దురదృష్టం అని చెప్పి రెవిన్యూ మినిస్టర్ గారు అన్నారు. రాజు మంచి వారు అయితే పాడిపంటలు బాగుంటాయి అన్నారు. పాలలో ఏమి లోపం ఉన్నదో నాకు తెలియదు కాని నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. యజ్ఞాలు, క్రతువులు ఈ ఆంధ్రదేశంలో చేయడానికి స్పెషల్ బడ్జెట్ ఏదైనా ఇస్తారా?

తరువాత విద్యుచ్ఛక్తి కొరత గురించి ఆయన ఏమీ అనుకోకపోతే మేము ఉచిత విద్యుత్తు అనగానే మా మీద విరుచుకుపడతారు. మేము భయపడేట్టు ఉంది. కాబట్టి మేము ఉచిత విద్యుత్ జోలికి పోము. పవర్ కట్ మాత్రమే పోతున్నాము. ఈ సంవత్సరంలో ముందే ఊహించి కంటింజెన్సీ ప్లాన్ తయారు చేస్తున్నారు. కరవు వస్తే రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది కాబట్టి. విద్యుత్ కొరత గురించి శాసన సభలో చాలా సుదీర్ఘంగా చర్చ జరిగింది కాబట్టి ఎక్కువ అడగను. 125 మిలియన్ యూనిట్స్ అని ముఖ్యమంత్రి గారు కూడా ఒప్పుకున్నారు. గతంలో కూడా 160 మిలియన్ యూనిట్స్ ఇచ్చామన్నారు. నేను ఆ దినం కూడా ఆరోపణ చేశాను. నష్టాలు తగ్గించడం కోసం సబ్సిడీ భారం తగ్గించడం కోసం ఇంత కరవు వచ్చినా కూడా ప్రభుత్వం దయతో లేకుండా, విద్యుత్ కొనకుండా ఉన్నందు మూలాన విద్యుత్ కొరత ఏర్పడిందని ఇది ప్రభుత్వం స్వయంకృతాపరాధమని నేను అనడం కాదు. ఈనాడు పత్రికలో వచ్చింది. స్వయం కృతాపరాధమని ఈనాడు పత్రికలో వచ్చింది. వారి డైరెక్టరే చెప్పారు. ఈ మాట వాస్తవం కాదా? మన వాటా విద్యుత్ మనకు వస్తున్నది అని ముఖ్యమంత్రి గారే, ఈ రాష్ట్రాన్ని పరిపాలించే వారే, సత్యదూరమైన మాటలు అనడం మూలానే కరవు వస్తున్నదేమోనని నాకు అనుమానం వస్తున్నది. ఎందుకంటే నేను మొన్న అడిగినప్పుడు లేదు అన్ని వాటాలు వస్తున్నాయి, రాకుండా పోయే పరిస్థితి లేదు అన్నారు. ట్రాన్స్‌కో డైరెక్టర్ బిరించి గారు మన వాటా విద్యుత్‌ను కేంద్ర మంత్రిత్వ శాఖ తమిళనాడుకు మళ్లించడం ఈస్టరన్ రీజియన్ విద్యుత్‌ను తగ్గించడానికి ప్రయత్నించిన వాస్తవాన్ని ట్రాన్స్‌కో అంగీకరించింది. ట్రాన్స్‌కొ డైరెక్టర్ ఎమ్.వి.ఎస్. బిరించి గారు అధిక ధర విద్యుత్ అని వివరణ పత్రికలలో స్టేట్‌మెంట్ రిటెన్‌గా ఇచ్చారు. అంటే డబ్బు పోతుంది అని చెప్పి ప్రజలు కష్టాలలో ఉన్నప్పుడు, కరవు వచ్చినప్పుడు విద్యుత్తు తగ్గించడం వల్ల విద్యుత్ కొరత ఏర్పడి రైతు నష్టపోయిన మాట వాస్తవం. దాని పర్యవసానమే ఈ ధర్నాలు, పికిటింగ్‌లు. వారిని ఆదుకోవడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? పవర్ కట్ వచ్చి నష్టం జరిగినప్పుడు ఒక మాట ముఖ్యమంత్రి గారు అన్నారు. ఈ రాష్ట్రంలో పవర్‌కట్ తగ్గించాము అన్నారు. తగ్గించారో, లేదో కాని పవర్ ఇచ్చేదే లేకపోతే పవర్ తగ్గించింది ఎక్కడ? 24 గంటలు పవర్ ఇస్తామంటున్నారు. ఇప్పుడు 9 గంటలు ఇవ్వండి మహానుభావా అంటే ఆ 9 గంటలు కూడా 3 సార్లు ఇస్తాము అంటున్నారు. పవర్ కట్ అంటే మేము లోడ్ షట్‌డౌన్ అని ముద్దుపేరు పెట్టుకున్నాము. పవర్ కట్ అనడం లేదు. ఈ విద్యుత్ మళ్లించడం మీద ట్రాన్స్‌కో డైరెక్టర్ చెప్పిన మాట వాస్తవమా? వాస్తవం అయితే ప్రభుత్వం బాధ్యత వహించవలసిన అవసరం ఉంది. ఆ నష్ట పరిహారం మీరు చెల్లిస్తారా? ఏమైనా అంటే అది ప్రకృతి వైపరీత్యం మేము ఏమీ చేయలేము అన్నారు. కంటిజెన్సీ ప్లాన్స్ అవన్నీ పోయాయి. దేశాన్ని అందరూ చూస్తున్నారు. కాని

మంత్రి గారు క్రాప్ ఇన్స్యూరెన్స్ గురించి చెప్పారు. ఈ దినం క్రాప్ ఇన్స్యూరెన్స్ ఏ విధంగా తగ్గించాలా అని, ఏ విధంగా క్రాప్ ఇన్సూరెన్స్ ఎగగొట్టాలా అని ఇన్సూరెన్స్ కంపెనీలు నానా విధాలుగా కండిషన్స్ విధించినందు వల్ల లాస్టియర్, ఈ సంవత్సరం కూడా ఖరీఫ్ సీజన్‌లో కరవు వచ్చినప్పుడు కొన్ని మండలాల్లో ఇన్సూరెన్స్ కంపెనీలు అంగీకరించకుండా పోయాయి. మీరు విత్తనాలు కొన్నది కూడా పక్కన మిత్రులు చెప్పారు. ట్రేడ్ మార్క్ లేకుండా కొంటున్నారు. ఏపి సీడ్స్‌తో, ప్రైవేటు కంపెనీలతో కాని ఎమ్ఓఇ లు ఎంటర్ అవుతున్నారు. మేము సబ్సిడీలు ఇస్తాము అంటున్నారు. విద్యుత్ అంటేనే మా మీద విరుచుకుపడుతున్నారు. ఇవన్ని లేకుండా డైరెక్టుగా రైతులకు అందడానికి రైతులు వేసే పంటల మీద ప్రీమియం కట్టండి. ఏ సబ్సిడీ అవసరం లేదు. ఉచిత విద్యుత్ అవసరం లేదు. ఎరువుల మీద సబ్సిడీ అవసరం లేదు. విత్తనాల మీద సబ్సిడీ అవసరం లేదు. పూర్తి ఎకరానికి ఇంత అని రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం చెల్లిస్తే పంట నష్ట పోయినప్పుడు రైతుకు ఆ నష్ట పరిహారం రావడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా చేయడానికి ఇన్సూరెన్స్‌ను రీమోడల్ చేయడానికి కొత్త గైడ్‌లైన్స్ చేయడం కోసం ఈ శాసన సభలో ఏమైనా తీర్మానాం తెస్తారా? సబ్సిడీలు తగ్గించి ప్రీమియం కట్టండి. లారీ గాని, కారు కాని కొంటే ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రీమియం కడితేనే రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అదే విధంగా ప్రతి ఎకరం నేలకు ఇంత ప్రీమియం అని చెల్లించాలి. ఎంత యావరేజ్ ఈల్డ్ ఉంటే అంత యావరేజ్ ఈల్డ్ తీసుని దాని ప్రకారం రైతు నష్టపోయిన దానికి నష్ట పరిహారం ఇవ్వడానికి సగటున మార్పు చేసే విధంగా చేస్తారా? గైడ్‌లైన్స్ మార్పు తెస్తారా? లోనీస్‌కు అని ఉన్న దానిని ఈ మధ్య గైడ్ లైన్స్ మార్చి అన్ లోనీస్‌కు ఇస్తాము అంటున్నారు. కానీ చెల్లించడానికి పోతే ఏ బ్యాంకులోనూ మాకు ఏమి పని ఇవన్నీ తీసుకోము అంటున్నారు. కొత్తగా చట్టం చేయడానికి కేంద్ర పభుత్వాన్ని కోరడానికి ప్రతి ఎకరాకు ప్రీమియం ఇంత అని ప్రభుత్వం చెల్లించి వర్షాలు లేన్నప్పుడు, పంట నష్టపోయినా, నేరుగా రైతుకు నష్టపరహారం అందేలా క్రాప్ ఇన్సూరెన్స్ గురించి ప్రభుత్వం రిజల్యూషన్ ఏమైనా ఈ ప్రభుత్వం ఈ సభలో సమర్పిస్తారా? మేము అందరమూ రికమెండ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఆ మేరకు ముఖ్యమంత్రి గారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, ఇచ్చిన నోట్‌లో చెప్పిన విషయాలలో రిజర్వాయర్లలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మూడు రిజర్వాయర్లలో నీళ్లు తక్కువగా ఉన్నాయి. మిగతా వాటిలో గత సంవత్సరం కంటే ఎక్కువ ఉన్నాయి అన్నారు. కానీ ఆ ఏరియాలలో కూడా విత్తనాలు వేసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. దానికి గల కారణాలు ఏమిటి? ప్లాంటేషన్ సక్రమంగా జరగడం లేదు. దానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నది? ఎందుకు ఆ రకంగా జరిగిందో చెప్పాలని కోరుతున్నాను. అ రకంగా మండలాలను డ్రౌట్ మండలాలుగా డిక్లేర్ చేస్తున్నాము. డిక్లేర్ చేస్తున్నప్పుడు ప్లస్ ఆర్ మైనస్ 19 శాతం అన్న దానికి ఒక స్టాండర్డ్ క్రింద తీసుకున్నాము. ఆ ప్రకారం మూడు తప్ప మిగతావి డ్రౌట్ మండలాల క్రింద వస్తాయి. కానీ సివియర్ డ్రౌట్ ఉన్న వాటి గురించి మనం ప్రత్యేకంగా ఐడెంటిఫై చేసి వాటి కొరకు ఒక స్కీమ్ టేకప్ చేయండి. అన్నిటినీ కూడా ఒకే క్యాటగిరీలో చేయడం కాదు. మీరు ఇచ్చిన డబ్బు కాని స్కీమ్స్ కాని పక్కన ఎంతమంది ఎమ్ఎల్ఏలు ఉంటే అంత మంది మండలాల వారీగా పంచుకుంటున్నారు. మండలాల వారీగా పంచుకోవాలనే ఆలోచన కాకుండా సివియారిటీ ఎక్కడ ఉంటే అక్కడ ఆ రకంగా డిక్లేర్ చేద్దాము అనే ఆలోచన ఎందుకు చేయలేక పోయాము?

సా. 5.40

కాబట్టి ఆరకంగా కొంత గ్రేడింగ్ చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం . అదేవిధంగా కంటింజెన్సీ ప్లాన్‌లో విత్తనాలు కావాలంటే తీసుకోవచ్చని అన్నారు. ఈనాడు మనం ఇంటర్నెట్‌లో చూసి ఎక్కడెక్కడ ఏ విత్తనాలు ఉన్నాయనేది ఐడెంటిఫై చేసినట్లయితే వాటిని కొనవచ్చు. ఇక ఫలానా పంట నాలుగు నెలల పంట, ఫలానా పంట మూడు నెలల పంట అని టెక్నికల్ పర్సన్స్ అయిన ఎగ్రికల్చరల్ ఆఫీసర్స్ రైతులను గైడ్ చేయడానికి ప్రిపేర్ అయితే బాగుంటుంది. అయితే వాళ్లకే సరిగా తెలియని పరిస్థితులు ఉన్నాయి. దానివల్ల రైతులను ఎడ్యుకేట్ చేసే అవకాశం లేదు. ఈ పరిస్థితిని మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇక గోదావరి జలాలు చాలామటుకు సముద్రంలో కలిసిపోతున్నాయి, వాటిని సద్వినియోగం

చేసేందుకు పర్మినెంట్‌గా ప్లాన్ చేస్తున్నారా? దేవాదుల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసారు కాని అది ముందుకు వెళ్లలేదు. ఇలాంటివి ఇక ముందు జరగకుండా, గోదావరి నీరు సముద్రంలోకి వృధాగా పోకుండా ఏ స్కీమును ఆలోచిస్తున్నారో ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ఇంతకుముందు మా సభ్యులు ధర్మారావుగారు రెండు విషయాలు చెప్పారు. పంపు సెట్స్ విషయంలో ముఖ్యమంత్రిగారు యాక్సెప్ట్ చేసారు, అందుకు వారికి ధన్యవాదాలు. ఈనాడు పౌల్ట్రీ ఫార్మర్స్‌కు ఫీడ్ దొరకకపోవడంవల్ల ఇబ్బందిపడుతున్నారు కాబట్టి పి.డి.ఎస్. ద్వారా సప్లయి చేయాలని అడిగారు. ఈ విషయంలో కూడా సమాధానం చెప్పాలని వారిని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు జవాబు చెపితే ఇది కాంగ్రెస్ పార్టీకి, తెలుగుదేశం పార్టీకి మధ్య ఉన్న తగాదా మాదిరిగా చెప్పారు. 14 రాష్ట్రాలు, 15 రాష్ట్రాలు అన్నారు. అదికాదు మౌలికమైన సమస్య. కరెంట్ వాడుకొనే రైతుల మీద ముఖ్యమంత్రిగారికి ఎంత ప్రేమ? మోటారు సరెండర్ చేస్తే ఇస్తామన్నారు, రైతులమీద అంత దయ ముఖ్యమంత్రిగారికి. మోటారు సరెండర్ చేయాలి....

(అంతరాయం)

సరే, మోటారు కాదు, సర్వీస్. తన్ని పడేస్తే ఏంది? పడేసి తంతే ఏంది? రెండూ ఒకటే. అధ్యక్షా, కరెంటు వాడుకొనే రైతులకు మేము 1900 కోట్లు ఇచ్చాము, 2000 కోట్లు ఇచ్చాము, 3000 కోట్లు ఇచ్చామని ముఖ్యమంత్రిగారు చాలా పెద్ద గొంతు పెట్టుకొని చెపుతున్నారు. వారేమైనా బెగ్గర్సా, వారికి మెహర్బానీ చేస్తున్నామా? ఇటీజ్ ది డ్యూటీ ఆఫ్ ది గవర్నమెంట్. రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులకు మీరు ఖర్చుపెట్టింది టోటల్‌గా 8 వేల కోట్ల రూపాయలు. అయితే ప్రభుత్వం పెట్టిన ఈ పెట్టుబడి నీటి తీరువా రూపంలో రైతులనుంచి తీసుకొన్నది. అయితే 20 లక్షల పైచిలుకు వుండే పంప్‌సెట్స్‌తో , వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో రైతులు తమ మెయింటెనెన్స్ తామే చేసుకొంటున్నారు. వారికి మీరు ఇచ్చే మహా గొప్ప కరెంటు, వారికి బంగారం ఇచ్చినట్టుగా, ఈ రాష్ట్రంలో వారు మనుషులే కారన్నట్టుగా మాట్లాడుతున్నారు. ఎక్కడి ఫిలాసఫీ అండీ ఇది? ......

(అంతరాయం)

మీరు మాట్లాడదలచుకొంటే మాట్లాడండి, మా వాదన మేము చెపుతున్నాం, మీ వాదన కరెక్ట్ అయితే మైకు తీసుకొని మాట్లాడండి, ఇంటరప్షన్స్ ఎందుకు? కరెంటు లేనప్పుడు ఎక్కువగా నష్టపోయేది మెట్ట ప్రాంతాలలో కరెంటు వాడుకొనే రైతులు. మెట్ట ప్రాంతాలలో ప్రాజెక్టులు లేక రైతులు ఇబ్బందిపడుతున్నారు. కాదండీ, మేము ప్రాజెక్టులు కట్టి కాలువలద్వారా నీరు ఇస్తామంటే వద్దండీ, మేము బోర్లు త్రవ్వుకొంటాము అన్నారా వారు? దిక్కు లేక వారు ఈరోజున భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నారు. రెండు, మూడు సంవత్సరాలనుంచి డ్రౌట్ వస్తున్నది. ముఖ్యమంత్రిగారు గమనించవలసింది ఏమిటంటే ఈరోజున సర్వీస్‌ను సరెండర్ చేయమంటున్నారు. అయితే ఈరోజున కరెంటు మీద ఆధాపడి వున్న ప్రాంతాలు ఏవైతే ఉన్నాయో అక్కడ చాకలివాళ్లు బట్టలు ఉతకాలన్నా భూగర్భ జలాలే శరణ్యం . అక్కడ వుండే రెండు పశువులకు నీళ్లు పెట్టుకోవాలన్నా కరెంటు వుంటే తప్ప దిక్కు లేదు. ధర్మారావుగారు అడిగిన దానిలో ఉద్దేశం ఏమిటంటే కొన్ని ప్రాంతాలలో బోర్లు వున్నా మొత్తం నీరు డ్రా కాదు, కొద్దో గొప్పో నీళ్లు మిగిలి ఉంటాయి. పశువులకు నీళ్లు పెట్టుకోవాలంటే సర్వీస్‌ను మీకు సరెండర్ చేస్తే వాడి గతి ఏం కావాలి? వాడు ఎక్కడికి పోవాలి? బ్రతకవద్దా? ఎవరు కష్టాలలో ఉన్నారు, ఎవరి భూమి కల్టివేట్ అవుతోంది, ఎవరి భూమి కల్టివేట్ కావడంలేదు అనేది తెలుసుకొనడానికి మీకు అధికారులు ఉన్నారు, డిపార్ట్‌మెంట్ ఉంది, ఒక డిపార్ట్‌మెంట్ కాదు, అనేక డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి, ఎం .ఆర్.ఓ. ఉన్నారు, ఎగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉన్నారు, ట్రాన్స్‌కో అధికారులు ఉన్నారు,

ఫలానా రైతుకు పంట పండిందా లేదా అనేది మీకు లెక్కలు తెలియవా? ఆరకంగా దున్నకాలు జరిగి నార్లు ఎండిపోయి పంటలు పండనప్పుడు వాడికైనా మాఫీ చేయండి మహాప్రభో అని అడిగితే దానిపై స్పష్టమైన సమాధానం రావాలి. రెండవది ముఖ్యమంత్రిగారు కొఆపరేటివ్ లోన్స్‌మీద రిబేటు ఇచ్చాం, అది ఇచ్చాం అని అంటున్నారు కాని మేము స్పష్టంగా అడిగింది ఏమిటంటే కాన్సిక్యూటివ్‌గా మూడు సంవత్సరాల పాటు డ్రౌట్‌కు గురైన మండలాలు ఉన్నాయి, అవి మెట్ట ప్రాంతాలలో ఉన్నాయి, అందువల్ల కొఆపరేటివ్ రుణాలను రీషెడ్యూల్ చేస్తారా లేదా? ఈనాడు రైతు బంధు పథకం క్రింద రాష్ట్రంలో వంద కోట్ల రూపాయల నిధిని ఏర్పాటుచేసామన్నారు ముఖ్యమంత్రిగారు, చాలా సంతోషం . ముఖ్యమంత్రిగారి దగ్గర వివరాలు ఉంటే ఈ వంద కోట్లలో రైతులు వాడుకొన్నది ఎంత? వారి ఉపయోగంలోకి వచ్చింది ఎంత? ఈ ట్రాన్సాక్షన్ వివరాలు గవర్నమెంట్ దగ్గర ఉంటే తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ యం . ధర్మారావు : అధ్యక్షా, రెండు అంశాల గురించి అడిగాము. రేపు ఆగస్టునుంచి 24 గంటలు కరెంటు ఇస్తామంటున్నారు. గ్రామాలలో, హాబిటేషన్స్‌లో ఇళ్లకు కావలసిన కరెంటు ఇస్తామంటున్నారు. నేను అనేది గ్రామాలలో ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీమ్స్ ఉన్నాయి, హాబిటేషన్స్‌నుంచి 3,4 కిలోమీటర్ల దూరంలో వాటర్ సోర్సెస్ ఉన్నాయి . వాగులు, వంకలు, చెరువులు ఉన్నాయి. కాబట్టి వాటర్ సోర్సెస్ వున్న చోట్ల పవర్ సప్లయి లేనట్లయితే గ్రామాలకు మంచినీరు సప్లయి ఉండదు. ఇప్పటికే గ్రామాలలో మంచినీరు దొరకని పరిస్థితి ఉంది, ముందు ఇంకా అధ్వాన్నంగా ఉంటుంది. కాబట్టి నేను అడిగేది మీరు గ్రామాలకు, హాబిటేషన్స్‌కు 24 గంటలు పవర్ సప్లయి చేసినప్పుడు 2,3,4 కిలోమీటర్ల దూరంలో వుండే వాటర్ సోర్స్‌కు కూడా తప్పనిసరిగా కరెంటు ఇచ్చేట్టు చూడండి. రెండవది రాష్ట్రంలో ఉండే వేలాది మంది పౌల్ట్రీ రైతులు మొక్కజొన్నలు దొరక్క చాలా తిప్పలు పడుతున్నారు ఇప్పుడు మార్కెట్లో రూ. 700 లకు కూడా మొక్కజొన్న దొరకని పరిస్థితి ఉంది. అందువల్ల సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా ప్రొక్యూర్ చేసిన 4 లక్షల మెట్రిక్ టన్నుల వీట్‌ను పి.డి.ఎస్. ద్వారా రూ.5.50 పైసల చొప్పున ఇప్పించి రాష్ట్రంలోని వేలాది మంది పౌల్ట్రీ రైతులను వెంటనే ఆదుకోవాలని కోరుతున్నాను.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, బోర్లు, బావులు ఎండిపోయిన చోట్ల రైతులు సర్వీస్‌ను వాపస్ చేసినట్లయితే కరెంటు బిల్స్ వసూలు చేయము, మళ్లీ బావులలోగాని, బోర్లలోగాని నీళ్లు వస్తే తిరిగి వెంటనే కనక్షన్ ఇస్తామనే మాట ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇంకో సమస్య తమద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఈ ఎండిపోయిన బావులనుగానీ, బోర్లనుగానీ రైతులు కొఆపరేటివ్ బ్యాంక్స్‌నుంచి అప్పులు తీసుకొని త్రవ్వుకొన్నారు. బావులలో నీళ్లు లేక వ్యవసాయం చేసుకోలేక అప్పులు తిరిగి కట్టలేకపోవడంవల్ల వడ్డీ, చక్రవడ్డీ పెరిగి తడిసిమోపెడైంది. రైతులు బకాయిలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి ఎండిపోయిన బావులకు సంబంధించి రుణాలను మాఫీ చేసే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా అని మీద్వారా అడుగుతున్నాను. ఇక వర్షాలపై ఆధారపడిన మెట్ట ప్రాంతాలలో వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోయి రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి సందర్భంలో వ్యవసాయాన్ని ఇంటిగ్రేటెడ్ వ్యవసాయంగా చేయడానికి, అంటే కేవలం భూమిపైనే ఆధారపడకుండా దానికి అనుబంధంగా డెయిరీగాని, పౌల్ట్రీగాని, సెరికల్చర్‌గాని – ఇలాంటివి చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? అదేవిధంగా మెట్ట ప్రాంతాలలో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్స్ వల్ల నీరు ఆదా అవుతుంది, గతంలో వాటి కొరకు 90 శాతం సబ్సిడీ ఉండింది, ఈనాడు అది 50 శాతానికి వచ్చింది, ఇప్పుడు 35 శాతానికి తగ్గింది. దీనిని మళ్లీ 90 శాతం చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?
సా.5.50

దాని తరువాత మనం కొన్ని మండలాల్ని కరవు మండలాలుగా ప్రకటిస్తున్నాం . కాని ఏలాంటి రాయితీలను ప్రభుత్వం ప్రకటించడం లేదు. కరవు మండలాలుగా ప్రకటించినపుడు రైతుల నుండి విద్యుత్ బకాయిలు వసూలు చేయడం ఎంతవరకు న్యాయం? కాబట్టి, విద్యుత్ బకాయిలను తక్షణమే వాయిదా వేయడానికి ప్రభుత్వం ఏమైన ఆలోచిస్తున్నదా? అదే మాదిరిగా

కోఆపరేటివ్ లోన్స్‌ను కూడ వాయిదా వేయాలి. ఈ లోన్స్ రికవరీ ఎంత హీనంగా ఉందంటే, రైతుల ఇళ్లలోకి చొరబడి ఆస్థులు స్వాధీనం చేసుకొంటున్నారు. ఈ రోజున జిల్లా హెడ్ క్వార్టర్స్‌ల్లోని డి.సి.సి.బి. కాంపౌండ్ వాల్స్ అన్నీ ట్రాక్టర్లతో నిండిపోయి ఉన్నాయి. కాబట్టి కోఆపరేటివ్ అప్పుల్ని, విద్యుత్ బకాయిల చెల్లింపును వాయిదా వేయాలని, పంటలు పండాక తిరిగి మీరు తీసుకోవచ్చు. పూర్తిగా మాఫీ చేయమని చెప్పడం లేదు.

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి :– అధ్యక్షా, డ్రికింగ్ వాటర్ స్కీమ్స్‌కు ఉన్న కరెంట్ కనెక్షన్స్ కట్ చేయడం జరుగుతున్నది. దాని వల్ల ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ప్రొద్దుటూరులో కంటిన్యూస్‌గా రెండు రోజుల పాటు మంచి నీళ్లు సరఫరా కాలేదు. కాబట్టి డ్రికింగ్ వాటర్ స్కీమ్స్‌కు తప్పనిసరిగా కరెంట్ ఇవ్వాలని కోరుతున్నాను. ఇందాక ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, చిత్తూరు జిల్లాలో పాల బకాయిలన్నింటిని చెల్లించడం జరిగిందని చెప్పారు. ఫ్యాక్టరీ మూసి ఆరు సంవత్సరాలైంది. ఎంప్లాయిస్ అంతా వి.ఆర్.ఎస్. తీసుకున్నారు. కాని ప్రొద్దుటూరులోని పాల ఉత్పత్తిదార్లకు 65 లక్షల రూపాయల వరకు ఇంకా బకాయిలు చెల్లించవలసి ఉంది. గత అసెంబ్లీ సెషన్‌లో అడిగితే, త్వరలోనే చెల్లిస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. రాయలసీమలోనే అతి వెనుకబడిన ప్రాంతం మాది. పాల పోసుకొని అక్కడి రైతులు బ్రతుకుతుంటారు. ఆరు సంవత్సరాల నుండి బకాయిలు చెల్లించడం లేదు. వాటిని చెల్లించమని కోరుతున్నాను. అదే విధంగా కరవు ప్రాంతాల్లో విత్తనాలు సప్లయ్ చేస్తామంటున్నారు. ఇంతకు ముందు ప్రభుత్వం ఇచ్చిన విత్తనాలు నాసిరకంగా ఉండి, ఎక్కడా ఒక్క విత్తనం కూడ మొలిచే పరిస్థితి కనపడలేదు. మళ్లీ అటువంటి విత్తనాలే సప్లయ్ చేసే పరిస్థితి ఉండకుండా, రైతులకు విత్తనాలమీద సబ్సిడీ కన్నా, డబ్బులు ఇస్తే బాగుంటుంది.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి :– అధ్యక్షా, ఈ రోజు కరవును ఎదుర్కోవడానికి షార్ట్ టర్మ్ మరియు లాంగ్ టర్మ్ యాక్షన్ ప్లాన్స్ మనం తయారుచేసుకున్నాం . అదే విధంగా కరవు పరిస్థితులను తాత్కాలిక పద్ధతిలో ఏ విధంగా ఎదుర్కోవాలి అనే దాని మీద కూడ చాల వరకు ఆలోచన చేశాం . నెల్లూరు జిల్లాకు ఒక ప్రత్యేక పరిస్థితి ఉంది. ఆగష్టు, సెప్టెంబరు మాసాల్లో కూడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 2001, అక్టోబరు నుండి జనవరి వరకు వచ్చిన వరదల వల్ల దాదాపు 272 మైనర్ ఇరిగేషన్, పి.డబ్ల్యూ .డి. చెరువులు తెగిపోవడం జరిగింది. ఆ సందర్భంగా ముఖ్యమంత్రి వచ్చినపుడు, ఈ చెరువుల బ్రీచెస్‌కు మరమ్మతులు చేయడానికి గాను 23 1/2 కోట్ల రూ.లను నేచరల్ కెలామిటీ ఫండ్ క్రింద ఇవ్వడం జరిగింది. అయితే అప్పట్లో అధికారులు తమ రిపోర్టులో 217 చెరువులను మాత్రమే చూపించారు. ఆ తరువాత, మళ్లీ సెకండ్ లిస్ట్‌లో 65 చెరువులను చేరుస్తూ, వాటికి కూడ నిధులు మంజూరు చేయవలసిందిగా జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కాబట్టి ఈ మిగిలిన చెరువుల బ్రీచెస్‌ను క్లోజ్ చేయడాకి 3 కోట్ల రూ.లను అదనంగా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

తరువాత, అధ్యక్షా, ఈనాడు నెల్లురు జిల్లాలో ఒక్క ఉదయగిరి నియోజకవర్గం తప్ప, మిగతా 10 నియోజకవర్గాల్లో ప్రాజెక్టుల ద్వారా సాగునీరు, త్రాగు నీరు వచ్చే అవకాశం లేదు. సోమశిల ప్రాజెక్టును ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులో పెట్టి ఎక్కువ నిధులు కేటాయిస్తున్నారు. అదే విధంగా కండలేరు , దాని డిస్ట్రిబ్యూటరీస్ కు ఈ సంవత్సరం ప్రాధాన్యత ఇచ్చి, డిస్ట్రిబ్యూటరీస్‌ని డెవలప్ చేయగల్గితే ఆ నియోజకవర్గాల్లో కూడ శాశ్వతంగా కరవు పరిస్థితులు లేకుండా చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి మీరు తయారుచేయబోయే ప్లాన్‌లో దీనిని కూడ దృష్టిలో ఉంచుకోవాలని నేను మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

అదే విధంగా ప్రస్తుతం మనం వ్యవసాయవసరాల కొరకు పగలు 6 గంటలు, రాత్రి 3 గంటలు చొప్పున మొత్తం 9 గంటలపాటు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం . మా దగ్గర నిమ్మ, మామిడి, చీని తోటలు వేసుకున్న మెట్ట రైతులు ఏమంటున్నారంటే, రాత్రి ఇస్తున్న 3 గంటల కరెంట్ మాకు ఉపయోగంగా ఉండటం లేదు, కాబట్టి పగలు ఇస్తున్న ఆరు గంటల కరెంట్‌ను అయినా మధ్యలో ఎటువంటి అంతరాయం లేకుండా సరఫరా చేస్తే చాలంటున్నారు. పగలు ఇస్తున్న కరెంట్ సరఫరాలో

గంటకు ఒకసారి కరెంట్ కట్ అయిపోతున్నది, అట్లా కాకుండా అంతరాయం లేకుండా సరఫరా చేయాలని కోరుతున్నారు. కాబట్టి ఆ విధంగా చేసి మెట్ట ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఇప్పుడే మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ, బ్యాక్‌వర్డ్ మండలాల్ని, మెట్ట మండలాల్ని ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకోవాలన్నారు. అటువంటి మండలాల మీద స్పెషల్ కాన్‌సన్‌ట్రేషన్ పెడుతున్నాం . అదే విధంగా ఏ మండలాల్లో అయితే బాగా కరవు ఉండటం గాని, లేదా గ్రౌండ్ వాటర్ బాగా డిప్లీట్ అయిందో, వాటిని క్యాటగిరి 4 మరియు 5 క్రింద పెట్టుకుని, వాటి మీద కాన్‌సన్‌ట్రేషన్ పెడుతున్నాం . 15 నుండి 20 మీటర్ల వరకు ఎక్కడయితే వాటర్ డిప్లీట్ అయిందో, అటువంటి మండలాల మీద కాన్‌సన్‌ట్రేషన్ పెడుతున్నాం . అదే విధంగా పవర్ గురించి మళ్లీ మైసూరారెడ్డిగారు చెప్పారు. 128 మి.యూ.లకు బదులు 165 మి.యూ. అన్నారు. అది వాస్తవం . మామూలుగా వర్షా కాలంలో తక్కువ వాడతాం . అదే రబీ సీజన్ జనవరి నుండి ఏప్రిల్ వరకు ఎక్కువ వాడతాం అయితే ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో రానందు వల్ల విద్యుత్ వాడకం ఎక్కువ అయింది. ఈ సంవత్సరం మనకు అదనంగా ఎన్.టి.పి.సి. వచ్చింది. అయితే ఛత్తీస్‌గడ్ లో కూడ కరవు రావడం వల్ల, వాళ్లు కూడ ఇవ్వలేకపోతున్నారు. నేను ఇవన్నీ చెప్పితే, ఆయన మళ్లీ మొదటికి వస్తాడు. ఒకసారి మనం ఆలోచిస్తే, 1994-95 లో 364 కె.వి. విద్యుత్‌ను వాడితే, 2001 సం .లో 540 కె.వి. వాడుతున్నాం ఆ విధంగా అయిదు సంవత్సరాల్లో 180 కె.వి. విద్యుత్‌ను పెంచుకోగలిగాం . అంటే దాదాపు 48.24 శాతం మనం పెంచుకున్న మాట వాస్తవం . ఈ రోజున పర్ క్యాపిటా కంజంప్షన్ పరంగా భారతదేశంలో కర్ణాటక, తమిళనాడు, కేరళ, వెస్ట్ బెంగాల్, రాజస్థాన్ రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే ఎక్కువుగా ఉందని కూడ మీకు నేను తెలియచేసుకొంటున్నాను.

అదే మాదిరిగా పెంచిన విద్యుత్ ఉత్పత్తినంతా వ్యవసాయం కొరకే వాడుతున్నాం . పవర్ కొనకుండా రైతుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాం అన్న మాట వాస్తవం కాదు. నేను ఇంతకు ముందే చాల స్పష్టంగా చెప్పాను. 8, 12 రోజులు తప్ప మిగిలిన రోజుల్లో మనం మేనేజ్ చేయగల్గుతున్నాం . వర్షాలు పడితే ఆ సమస్య కూడ వచ్చేది కాదు. పీక్ లోడ్ లో 125 మి.యూ.లు వాడుతుంటే, ఇప్పుడు వర్షాలు లేనందు వల్ల 140,145 మి.యూ. ల వరకు వాడుతున్నాం . ఈరోజు మాత్రం 120 మి.యూ.లు ఉంది. ఈ విధంగా అన్ని స్టేషన్లు పనిచేస్తున్నాయి.

అదే విధంగా యజ్ఞాలకు స్పెషల్ బడ్జెట్ పెట్టమని మైసూరారెడ్డిగారు చెప్పారు. ఎవరి నమ్మకాలు వారివి. గుళ్లు అందుకే ఉన్నాయి. పూజలు చేసుకోవడంలో తప్పు లేదు. యజ్ఞాలు గురించి హేళన చేస్తూ మాట్లాడటం మంచిది కాదు. ఎవరైనా నమ్మకం ఉండి చేస్తే నష్టమేమి లేదు. దేవుడి మీద నమ్మకం ఉండబట్టే ఈ రోజున టి.టి.డి.కి భారతదేశంలోని అన్ని టెంపుల్స్ కంటే, ఎక్కువుగా 700 కోట్ల రూ.ల ఆదాయం వస్తున్నది. కడపలో ఉండే మీకు దేవుడి మీద నమ్మకం లేదు. మనుష్యుల పైన నమ్మకం లేదు, ఎవరి మీద మీకు నమ్మకం లేదు. మీకు ఉన్న నమ్మకం అంతా మీ మజిల్ పవర్ మీదే. ఆ నమ్మకాల్ని వమ్ము చేసే పరిస్థితి వస్తే చాల ప్రమాదం వస్తుంది.
సా.6.00

సెంటిమెంటును గౌరవిద్దాం. అనవసరంగా లేనిపోని రాజకీయాలు చేయొద్దని తెలియజేసుకుంటున్నాను. యజ్ఞాలు చేయడం వంటివి ఎవరికి నచ్చిన పనులు వారు చేసుకోవచ్చు. ప్రభుత్వం కండక్టు చేయడం లేదు. కొంతమంది ప్రభుత్వాలు కండక్టు చేస్తున్నారు. వారి నమ్మకం అది.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- ఒక్క విషయం సార్. నేనన్నది వర్షాలు లేకున్నా ఈతిబాధలు వచ్చాయన్నారు. నేను నమ్మకం లేదని అనలేదు, ఉందని అనలేదు. ప్రభుత్వం కొంత ధనం ఇస్తే మా నియోజకవర్గంలో కూడా యజ్ఞాలు, క్రతువులూ చేస్తామని, ప్రభుత్వానికి మంచి జరుగుతుందని చెప్పడం జరిగింది. నాగఫణి శర్మ గారు చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- నా భయం అంతా వేరే యజ్ఞాలేవైనా చేస్తారేమోనని. యజ్ఞాలకు టెంపులున్నాయి, వాళ్లు చేసుకుంటారు. ఎవరి నమ్మకాలు వారివి. ఇప్పుడు వెంకటేశ్వరస్వామి మీద నమ్మకం పెట్టుకోబట్టే రూ.400 కోట్లు పైన ఆదాయం వస్తోంది ఆ టెంపుల్‌కి. భారతదేశం ఎక్కడెక్కడి నుంచో వస్తున్నారు. అది వారి నమ్మకం. వారు పూజలు చేస్తే అవహేళన చేసే పరిస్థితి వస్తే మనం ఎక్కడకు పోతున్నామో తెలియని పరిస్థితి. దయచేసి, అవహేళన చేయవద్దు. కొంతమందికి దేవాలయాలు, కొందరికి మసీదులు, కొందరికి చర్చిలు. ఇలా ప్రపంచ వ్యాప్తంగా ఉంది. మీరు నాస్తికులైతే నేనేమీ మాట్లాడను. నాస్తికులైనా ఇతరులను అవహేళన చేయవద్దు. నేను కూడా తెల్లవారేక ఒక్క నిముషం నా రూము నుంచి బయటకు వచ్చే ముందు దణ్ణం పెట్టుకుని, మైసూరారెడ్డి గారి లాంటి వారికి మంచి మనసు ఇవ్వాలని కోరుకుంటాను. అక్కడ నుంచి నా పని చేసుకోడానికి పోతాను, వెనక్కి తిరిగి చూసే పని లేదు. రేపూ ఆ పని చేస్తాను.

ఈరోజు ఇంద్రసేనారెడ్డి గారు సీడ్ గురించి ప్రత్యామ్నాయం గురించి చెప్పారు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, మిగతా సబ్జెక్టులోకి పోకుండా ఒక పాయింటు పెర్టినెంటుగా అడిగేను. క్రాప్ ఇన్సూరెన్సు గురించి చెప్పండి. క్రాప్ ఇన్సూరెన్సు 'లోనీ' కి ఉంది, ఈ సంవత్సరం సవరించిన దాని వల్ల 'అన్‌లోనీ' కి కూడా వచ్చింది. ప్రీమియం కట్టేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఏవరేజ్ చేస్తారు సంవత్సరం సంవత్సరం. గత 3 సంవత్సరాల ఏవరేజ్ తీసుకున్నా ప్రతి సంవత్సరం కరువు వచ్చింది. ఈ సంవత్సరం ప్రతి చోట 23 శాతం, 20 శాతం వచ్చింది. ఎందుకంటే గత 4 సంవత్సరాల నుంచి కరువు వుంది. అది ప్రభుత్వం ఒప్పుకుంది. ఏవరేజ్ ఈల్డ్ తగ్గిపోయింది. ఇన్సూరెన్సు కూడా తగ్గిపోతుంది. దానివల్ల రైతుకి నష్టం కలుగుతోంది. ఏవరేజ్ ఈల్డ్ తగ్గిపోయినందువల్ల త్రెష్‌హోల్డు తగ్గిపోయింది.

రెండవది, ప్రతి ఒక్కరికి కూడా ప్రీమియం, ల్యాండ్ రెవెన్యూ మాదిరి, టాక్సేషను చేసి ఈ సబ్సిడీలన్నీ ఎరువులకు, విత్తనాలకు ఇచ్చేవి చాలా అవినీతి మయం అయినందున దుర్వినియోగం అయి, ఇవి రైతుకు అందుబాటులో లేవు. ఆ ఖర్చు చేసే డబ్బు ప్రభుత్వం విత్‌డ్రా చేసుకునైనా ఈ ప్రీమియం మాత్రం రైతుల తరపున కడితే, రైతుకు ఇన్సూరెన్సు డైరెక్టుగా వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వం గాని ఎరువులు, విత్తనాలకు సబ్సిడీల కింద ఖర్చు చేసే వేలాది రూపాయలు, కోట్లాది రూపాయలు రైతుకు అందడం లేదు. గత 4 సంవత్సరాలలో రైతుకు ఒక్క మేలు కూడా జరగలేదు. మేలు జరగాలంటే, ప్రభుత్వం ఇచ్చిన దానిని సద్వినియోగం చేయాలంటే ఈ ఇన్సూరెన్సును సడలించేట్లు, ప్రతి ఒక్కరికి ప్రీమియం కట్టేట్లు సవరణ తెచ్చి, తీర్మానం ప్రవేశపెడతారా? రైతుకు డైరెక్టుగా మేలు కలిగేలా ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, మైసూరారెడ్డి గారు చెబుతున్నారు. రాష్ట్రంలో 3-4 సంవత్సరాలు కంటిన్యూస్‌గా కరువు రావడం, అందులో ఏవరేజి తీసుకుని కరువు ఉంది కాబట్టి, దాని కంటే తక్కువ అయితే తప్ప ఇన్సూరెన్సు ఇవ్వడం లేదు. మేము టేకప్ చేశాం, మళ్లీ చేస్తాం. నార్మల్ ఇయర్స్ తీసుకుని, దానికి ఏవరేజ్ చేసి, కాలిక్యులేట్ చేస్తే జస్టిస్ జరుగుతుంది. తప్పకుండా ఈ ఇష్యూ టేకప్ చేస్తాము. ఇంకో ఇష్యూ వారు చెప్పింది, ఇన్సూరెన్సు ప్రీమియంలో మనం 1/3 కడితే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 2/3 కట్టేవాళ్లు. ఇప్పుడు మనం 50 శాతం , గవర్నమెంటాఫ్ ఇండియా 50 శాతం పే చేశారు. ఆ విధంగా మనం చేసే ప్రీమియం పెరిగింది. మనమే అంటే, గవర్నమెంటే పే చేయాలంటే కష్టం అవుతుంది. గవర్నమెంటాఫ్ ఇండియాతో నెగోషియేట్ చేద్దాం. దానిని ఎప్పుడూ ప్రొటెస్టు చేశాం. దాన్ని కూడా మనం టేకప్ చేసి, ఫైట్ చేద్దాం.

శ్రీ ఆర్. పాపారావు :– ఇన్సూరెన్సు కంపెనీలు డబ్బు ఇవ్వడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– మనం కేస్ బై కేస్ చేయాలి. ఎస్టాబ్లిష్ చేయాలి. పకడ్బందీగా ట్రీమ్‌లైన్ చేయాలి. ఎస్టాబ్లిష్ చేద్దాం. ఇంద్రసేనారెడ్డి గారు అడిగారు ట్రీమ్ లైన్ ఎట్లా చేయాలో అట్లా చేద్దాం.

ఆరు గంటలకి డిఎఫ్ఐడి రిప్రజెంటేటివ్‌తో నేను మీట్ కావాలి. ఆయన ఫ్లైట్‌కి వెళ్లాలి. 5 గంటలకే వస్తానని చెప్పాను. పోలేకపోయాను. వీలైనంత వరకూ 4 గంటలకు క్లోజ్ చేద్దామనుకున్నాం. ఆ ఎపాయింట్‌మెంట్ ఫుల్‌ఫిల్ చేయాలి. ఆయన ఫ్లైట్‌లో వెళ్లాలి.

ఆ విధంగా సివియర్ డ్రాట్ ఉన్న మండలాలకు ఫండ్సు నిర్దిష్టంగా పెట్టుకుని, రాజకీయాలలో ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్సు పంచుకునే విధంగా కాకుండా చేద్దాం . అలాగే సీడ్ ఎక్కడ దొరికితే అక్కడ తెద్దాం. కంటింజెన్సీ ప్లానుతో ట్రై చేద్దాం.

చంద్రశేఖరరావు గారు మాట్లాడుతూ పోయిన సంవత్సరం ఎంతిచ్చారని అడిగేరు. రైతుబంధు కార్యక్రమంలో రూ.36 కోట్లు మనం ఇచ్చాం. ఈ సంవత్సరం ఇప్పటికి రూ.22 కోట్లు ఉపయోగించాం. ఈ సంవత్సరం రూ.100 కోట్లు పెడుతున్నాం. అది ఉపయోగించుకునే అవకాశం ఉంది.

కోఆపరేటివ్ ఋణాల కింద డ్రాట్ గత 3 సంవత్సరాలు కంటిన్యూగా ఉంటే, రీషెడ్యూల్ చేయమని అడిగేరు. వన్‌టైం సెటిల్మెంటు చేస్తున్నాం. అదే విధంగా 5 శాతం ఇంట్రెస్టు రేపు ఇచ్చి 3 శాతం కాస్టు ఇవ్వడం వల్ల 8 శాతం అవుతుంది. 7 శాతం అతను పే చేసే పరిస్థితి వస్తుంది. ఇంకా మీరు చెప్పే ఆలోచన ఏదైనా ఉంటే ఎగ్జామిన్ చేద్దాం.

మంచి ఉద్దేశంతో చెప్పాను గానీ ఎవరైనా సర్వీసు ఉంటే లెక్కలు వేయలేము. మన ఆఫీసు పెర్ఫెక్టుగా ఉంటే సమస్యలే లేవు. ఒకవేళ మనం ఎనౌన్సు చేస్తే, అన్ని బావులకు అదే పరిస్థితి వస్తుంది. అందుకని నీళ్లు లేక సరెండర్ చేస్తే ఎప్పుడు కావాలంటే అప్పుడు ఒకటి రెండు రోజుల్లో చేసుకోవచ్చు. అన్ని బావులలో పశువులకు నీళ్లు ఉపయోగిస్తారని నేను అనుకోవడం లేదు. ఎక్కడైతే పూర్తిగా ఇబ్బంది అవుతుందో ఆ బావులు, బోర్లు ఉపయోగపడతాయి.

ధర్మారావు గారడిగేరు, మెయిజ్, పౌల్ట్రీ ఫార్మర్సు గురించి చెప్పారు. తప్పకుండా ఆలోచించాలి. వర్షాలు పడితే మెయిజ్ వస్తుందా రాదా ఎనలైజు చేసుకోవాలి. ఒకవేళ ముందు ఎరేంజ్ చేస్తే ఇక్కడ రేట్సు పడిపోయే పరిస్థితి వస్తుంది. ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తామని మనవి చేస్తున్నాను.

అదే మాదిరిగా ఇంతకు ముందు బోర్లు, బావులు ఎండిపోతే దానికి కోఆపరేటివ్ ఋణాలు ఉంటే, వన్‌టైం సెటిల్మెంటు చేసుకువచ్చాం. ఆ విధంగా సెటిల్మెంటుకు అవకాశం ఉంటుంది. మాఫీ అంటే ఎస్టిమేట్ చేయకుండా హామీ ఇవ్వలేం. వివరాలు తెప్పించి మాట్లాడతాం. ఇప్పుడు చాలా బోర్సు అన్నీ రివైవ్ అవుతున్నాయి, నీరు– మీరు కార్యక్రమం వల్ల. వారు చెప్పిన దానిలో ఎ.పి. లైవ్లీహుడ్ రూ.300 కోట్లు పెట్టి, వ్యవసాయానికే కాకుండా దానికి అనుబంధ యాక్టివిటీకి కూడా ఏ విధంగా చేయాలో ఆలోచిస్తాం. మీ జిల్లా కూడా ఉంది. ఆ విధంగా రూ.310 కోట్లు ఖర్చు చేసి ఆ పని చేస్తున్నాం.

మీరు ఆలోచిస్తే, నాబార్డు రీఫైనాన్సింగ్ కోఆపరేటివ్ ప్రాబ్లెం మీరు చెప్పినట్లు వన్‌టైం సెటిల్మెంటు కాకుండా టోటల్‌గా చేయాలంటే ఒక సమస్య వచ్చింది. నిన్న గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎనౌన్సు చేశారు. మనం కోఆపరేటివ్ మొత్తం నాబార్డు ద్వారా రీఫైనాన్సింగ్ తీసుకుంటున్నాం. అందుకని ఒకవేళ డబ్బు కట్టకపోతే రీఫైనాన్స్ ఇచ్చే పరిస్థితి లేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎనౌన్సు చేశారు. దాని ప్రకారం రీఫైనాన్సు చేయమని, రీషెడ్యూల్ చేయమని దానిని వర్కవుట్ చేస్తున్నాము.

ఇంతకు ముందు విద్యుత్ బకాయిల మీద స్పష్టంగా చెప్పాను.

సా . 6 . 10

విద్యుత్ బకాయిలపై స్పష్టంగా చెప్పాను . ఎందుకంటే రైతుల ఇంటరెస్ట్ కోసం, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం కోసం రాబోయే రోజులలో డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌మిషన్ ఎక్స్‌పాన్షన్‌కు పోలేము . వచ్చే డబ్బులు ఆగిపోయే సమస్య ఉంటుంది కాబట్టి దయచేసి కోపరేట్ చేయాలని మరొకసారి కోరుతున్నాను . రామ నారాయణ రెడ్డిగారు ఒకటి అడిగారు . 217 చెరువులు తెగిపోయాయి . 65 ఉన్నాయని అన్నారు . వాటన్నింటికీ డబ్బులు పెట్టాము . రు . 23 కోట్లు శాంక్షన్ చేశాము . ఇంకా 3 కోట్లు ఎక్కువ అవుతుంది . రు . 26 కోట్లు ఖర్చుపెట్టి బ్యాంకుల బ్రీచెస్ క్లోజ్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను . సోమశిల అయితే రు 83 కోట్లు ఖర్చు చేస్తున్నాము . ఫాస్ట్‌ట్రాక్ పెట్టి ల్యాండ్ ఎక్విజిషన్, రిజర్వాయరు ఫిలప్ చేయడానికి ముందుకు పోతున్నాము . పోయిన సంవత్సరం సోమశిలలో 4 రోజులలో వచ్చిన వాటర్ స్టోర్ చేసుకుంటే రాబోయే నాలుగయిదు సంవత్సరాలకు డ్రౌట్ వచ్చినా సరిపోయే వాటర్ వచ్చింది . కండలేరుకు రు . 14 కోట్లు ఖర్చుచేసి ప్యారలల్ రోడ్ కంప్లీట్ చేస్తాము . దీనిపై కూడా కాన్‌సన్‌ట్రేట్ చేస్తాము .

పవర్ విషయం చెప్పారు . 6 గంటలు కంటిన్యూగా ఇస్తాము . 9 గంటలు ఇవ్వలేకపోతాము . గడచిన వారం మళ్లీ ఎంక్వయిరీ చేయించి, ఏ సబ్ స్టేషనయినా ఇవ్వకపోతే ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తూ, మరొకసారి అందరినీ వీలయినంతవరకు అన్ని విషయాలు చేయడానికి ఆలోచిస్తామని మీరంతా పూర్తిగా సహకరించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 6.12 P.M to meet again at 8.30 A.M on Saturday, the 27th July, 2002.)